27-2Pg1fBV.qxd:27-2Pg1fBV.qxd 1/1/02 7:09 AM Page 1

సాహిత్ గత వారం పుస్తకాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
27-2-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 27 పేజీలు: 16 వెల: 6.50

ఇడి విచారణకు కేజ్రీవాల్ మళ్లీ డుమ్మా 5లో

ప్రముఖ గజల్ గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత




# సురభిని మించిన 'జగన్నా'టకం

- రాష్ట్రాన్ని రాక్షస పాలననుంచి విడిపిద్దాం
- వైఎస్సార్సీ పాలనలో నేనుకూడా బాధితుడినే
- ఎర్రన్నాయుడు ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ
- 'రా.. కదాలిరా' బహిరంగసభలో చంద్రబాబు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ నేతృత్వంలోని వైఎస్సార్సీ రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించేందుకు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. సిఎం జగన్ ఆడుతున్న నాటకం సురభి నాటకాన్ని మించిపోయిందని ఆయన ఆక్షేపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన రా..కదలిరా.. సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జగన్ పైనా, వైఎస్సార్సీ పాలనపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు సంధించారు. జగన్ అరాచక పాలనకు స్వస్తి చెబుతూ వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్వర్గీయ ఎర్రన్నాయుడిని ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా, బిసిల నేతగా చంద్రబాబు అభివర్ణించారు. వైఎస్సార్సీ పాలనలో అందరితోపాటు తానుకూడా బాధితుడినేనని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావుల అరెస్టులను ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. రాష్ట్ర విభజన కంటే జగన్ విధ్వంసక పాలనలో రాష్ట్రం మరింత నష్టపోయిందని విమర్శించారు.
త్వరలో రాజకీయ తుఫాన్ రాబోతోందని, జగన్ పని అయిపోయిందని, మార్పు మొదలైందని చెబుతూ 2024లో గెలుపు టిడిపి-జనసేన కూటమిదేనని ధీమా వ్యక్తంచేశారు. సంక్షేమం పేరుతో జగన్ పదిరూపాయలు ఇచ్చి వంద రూపాయలు దోచేస్తున్నాడని ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 35 యేళ్లు వెనక్కి వెళ్లిపోయిందని విమర్శించారు. మళ్లీ తగుదునమ్మా అంటూ కోడి కత్తి కమలాసన్ జగన్ కొత్త నాటకానికి తెర తీశాడని ఎద్దేవా చేశారు. జగన్‌ని కలియుగ భస్మాసురుడిగా చంద్రబాబు ఈ సందర్భంగా అభివర్ణించారు. జగన్ ఆడుతున్న నాటకం ముందు సురభి నాటకం కూడా పనికి రాదని అపహాస్యం చేశారు. జగన్ పాలనలో తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు, మూడు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో >>2


సోమవారం శ్రీకాకుళంలో జరిగిన 'రా.. కదలి రా' సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు. సభకు హాజరైన జనం


సోమవారం కుప్పం బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం వైఎస్ జగన్, హాజరైన జనం

# ప్రజలకూ బాబు వెన్నుపోటు

- వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అమలు
- కుప్పం బహిరంగసభలో సిఎం జగన్
- కృష్ణాజలాలకు పూజచేసి విడుదల చేసిన సిఎం

**కుప్పం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల్ని తాను గుండెల్లో పెట్టుకుని మంచి చేస్తున్నానని, కులమతాలు, ప్రాంతాలు, పార్టీలు చూడక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం కుప్పం నియోజకవర్గం రాజుపేటలో కృష్ణాజలాలకు పూజలుచేసి నీటిని విడుదల చేశారు. అలాగే పాలారు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లిలో జరిగిన బహిరంగసభలో సిఎం జగన్ ప్రజలను ద్దేశించి ప్రస ంగించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుపై నిప్పులు చెరిగారు. పేదలకు మంచి చేయని చంద్రబాబు రాష్ట్రానికి సిఎంగా, శాసనభ్యుడిగా అర్హుడా?అని ప్రశ్నించారు. వంచన, మోసం, కుట్ర, వెను న్నుపోటు చంద్రబాబు మార్క్ రాజకీయాలు అని విమర్శించారు. ప్రజలకు మేలు చేసి ఉంటే చంద్రబాబుకు పొత్తులు ఎందుకని ప్రశ్నిస్తే సమాధానం ఉండదన్నారు. 75 ఏళ్ల వయసులో నలుగురితో పొత్తుతో ఎన్నికల్లో దిగారని 14 ఏళ్లు సిఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఫలానా మంచి చేశానని చెప్పగలరా?అని ప్రశ్ని ంచారు. దత్తపుత్రుడితో తలుపులు బిగించి >>2

## పత్తిపాడు జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### నలుగురు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పాదాలమ్మ గుడి వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒడిశా నుంచి బాపట్ల జిల్లా ఉల్లికురవ మండలం నక్కబొక్కలపాడు వెళ్తున్న రెండు లారీలలో ఒక లారీకి టైర్ పంచర్ అయ్యింది. దీంతో రెండు లారీలను డ్రైవర్లు రోడ్డు ప్రక్కన ఆపి టైర్‌ను మారుస్తుండగా విశాఖపట్నం నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న ఎపిఎస్ ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు వారిపై నుంచి దూసుకుపోవడంతో ముగ్గురు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. మృతులు పేర్లు దాసరి కిషోర్, దాసరి ప్రసాద్, నాగయ్య, గుర్తించారు. అలాగే పాదాలమ్మ తల్లి గుడి వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న విడిది లోవరాజును ఢీకొట్టింది. దీంతో లోవరాజు కూడా అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మొత్తం నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాలు సైతం నుజ్జు నుజ్జు అయ్యాయి. దీంతో రెక్కాడితే గాని డొక్కాడని ఆ నలుగురు జీవితాలు తెల్లవారక ముందే వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.


సోమవారం కొత్తూరులో జరిగిన బహిరంగ సభలో అభివాదం చేస్తున్న కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల. హాజరైన జనసందోహం

# పేదలకు ప్రతినెల 5 వేలు

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇస్తామని పార్టీ అధ్యక్షుడు ఖర్గే హామీ
- సభలో జగన్, చంద్రబాబుపై నిప్పులు చెరిగిన షర్మిల
- సభకు కాంగ్రెస్‌తోపాటు వామపక్ష నేతలు హాజరు

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడి అకౌంట్‌లో నెలకు 5వేలు వేస్తామని ఈ విధంగా సంవత్సరానికి 60వేలు వేసి ఆయా పేద కుటుంబాలను ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ తరుపున ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రకటించారు. ఈ ప్రకటనకు సభలోని జనాల నుంచి మంచి స్పందన లభించింది. వేదికపై నున్న నాయకులు చేతులు ఊపుతూ ప్రజలకు అభివాదం చేయగా ప్రజల నుంచికూడా మంచి స్పందన లభించింది. అనంతపురం లోని కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ ఎత్తున జనం విచ్చేశారు. కాంగ్రెస్‌తోపాటు సిపిఐ, సిపిఎం పార్టీల నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. సభలో కాంగ్రెస్ జెండాలతోపాటు సిపిఐ, సిపిఎం జెండాలుకూడా రెపరెపలాడాయి. బహిరంగసభ జరిగిన ప్రాంగణంలో అనంతపురంలోని వివిధ కూడళ్లలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధినేత వైఎస్.షర్మిల ఫ్లెక్సీలు ఎక్కడ చూసినా కనిపించాయి. ఈ సభ >>2

# టిడిపిలోకి పార్థసారధి

- ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైఎస్సార్సీకి బిగ్‌షాక్
- మరికొందరు కూడా టిడిపిలో చేరిక


సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరిన పెనమలూరు ఎంఎల్‌ఎ పార్థసారధి

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్‌కి రాజీనామా చేసిన మాజీమంత్రి కొలుసు పార్థసారధి సోమవారం అధికారికంగా తెలుగు దేశంలో చేరారు. విజయవాడలో టిడిపి జాతీయ కార్యదర్శి నారాలోకేష్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు.ఇప్పటికే టిడిపి కొలుసు పార్థసారధికి నూజివీడు నియోజకవర్గ బాధ్యతలను అప్పగించింది.అధికారిగా ఆ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించింది.ఆయన మాత్రం నేడు టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విజన్ భావితరాలకు ఎంతో అవసరమన్నారు."బీసీ,ఎస్సీ,ఎస్టీలకు వైకాంగ్రెస్ పార్టీలో ఏ మాత్రం ప్రాధాన్యత లేదు.బలహీన వర్గాలకు వైకాంగ్రెస్ పార్టీలో అన్ని అవమానాలే అన్నారు. ఎవరి పెత్తనంపైనో ఆధారపడాల్సి వస్తే, ఆత్మాభిమానం మాత్రం చంపుకోలేమన్నారు.నూజివీడులో అందరితో కలిసి వెళ్తూ తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తానన్నారు, పార్థసారధితో >>2

## రేపో మాపో వసంత కృష్ణ ప్రసాద్! 2లో

## 'అమృత్‌భారత్'తో 553 స్టేషన్ల ఆధునీకరణ

### -ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** నవీన భారతావని కన్న కలలు సాకారంచేసేందుకు పగలనక రాత్రనక కృషి జరుగుతోందని ప్రధానిమోడీ అన్నారు. సోమవారం సుమారు రెండువేలకుపైగా రైల్వే మౌలిక వనరులప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల మొత్తం విలువ 41వేల కోట్లు రూపాయలని మోడీ పేర్కొన్నారు. మూడో విడత తమ ప్రభుత్వం జూన్‌నుంచి ప్రారంభం అవుతుందని, అందుకు తగినట్లుగానే మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులతోముందుకు వస్తామన్నారు. అమృత్ భారత్ రైల్వేస్టేషన్లతో స్థానిక సంస్కృతి, చేతివృత్తులకు కూడా ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. రైల్వేలకు ఆర్థికనష్టం అనేది సర్వసాధారణంగా గతంలోభావించారని, ఇపుడు ఈ జాతీయ రవాణా వ్యవస్థ పరివర్తనం దిశగా ముందుకుపోతున్నదని మోడీ పేర్కొన్నారు. భారతీయ యువత కలలను సాకారంచేయడమే తన ప్రధాన పరిష్కార లక్ష్యమన్నారు. గతంలో ప్రభుత్వ నిధులు లూటచేసారని, తన హయాంలో ప్రభుత్వ ప్రతిపైసా కూడా రైల్వే సేవల ఆధునీకరణ, అభివృద్ధికే వినియోగించామన్నారు. మొత్తం 27 రాష్ట్రాల్లోని 300 జిల్లాల్లో 554 రైల్వేస్టేషన్లను ఆధునీకరణ చేస్తున్నామని, ఉత్తరప్రదేశ్‌లోని గోమ్‌తీ నగర్ రైల్వే స్టేషన్ ఇప్పటికే ప్రారంభించామన్నారు. అలాగే రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్‌బ్రిడ్జిలు భారతీయ రైల్వేల్లో 1500కుపైగా నిర్మించామని మోడీ చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం జూన్‌నుంచి మళ్లీ పాలనపగ్గాలుచేపడుతుందని, రైల్వేల్లో జరిగిన వేగవంతమైన అభివృద్ధిని మళ్లీ దేశప్రజలంతా చూస్తారని మోడీ అన్నారు. గడచిన పదేళ్లలో నవీనభారతావని నిర్మాణం జరిగిందని, వికసిత్‌భారత్‌తో యువత కలలు అన్నీ సాకారం చేసే విధంగా కృషిచేస్తానని ఇది మోడీ ఇస్తున్న హామీ అన్నారు. అమృత్‌భారత్ స్టేషన్ స్కీం కింద దేశంలోని 553 స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఈప్రాజెక్టులవల్ల ప్రజలకు సులభ తర జీవనశైలి ఏర్పడుతుందని మోడీ స్పష్టంచేసారు.

## కడప రెడ్ల పెత్తనమేంటి?

### -మంత్రి ధర్మాన



**శ్రీకా కుళం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి ధర్మాన ప్రసాద రావు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో డైరెక్ట్‌గా కాకపోయినా ఇన్ డైరెక్ట్‌గా సెటైర్లు వేస్తున్న ఆయన ఈసారి ఏకంగా కడప రెడ్ల మీద విమర్శలు, ఆరోపణలు సంధించారు. శ్రీకాకుళం జిల్లాలో భూములు కొంటామంటూ కడప రెడ్లు అంటున్నారని, ఎవడు రమ్మన్నాడని ప్రశ్నించారు. అంతేకాకుండా.. శ్రీకాకుళం జిల్లా అంటే మీ అబ్బ సొత్తా అని కూడా నిలదీశారు.. ఇక్కడ భూములు కొనడం ద్వారా జిల్లా ప్రజలపై అజమాయిషీ చేద్దామని అనుకుంటున్నారని, కడప రెడ్ల తీరు జిల్లా ప్రజలను అవమా నించేదిగా ఉందని వ్యాఖ్యానించారు. వాళ్లెవరో కూడా తనకు తెలియ >>2


సోమవారం తిరుమలలో జరిగిన టిటిడి పాలకమండలి సమావేశం దృశ్యం

## శ్రీవారి ఆలయ నిర్మాణానికి టిటిడి సలహాలు

- రూ. 3.72 కోట్లతో 5 భాషల్లో భగవద్గీత
- జమ్ము ఆలయంలో ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఎలు పెంపు
- టిటిడి పాలక మండలి కీలక నిర్ణయాలు

# కొలంబోలో తిరుమలేశుడు

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేయడంలో భాగంగా, శ్రీలంక దేశంలోని కొలంబో సమీ పంలో దేవదేవుడి ఆలయ నిర్మాణానికి టిటిడి సూచనలు సలహాలు ఇవ్వాలని నిర్ణయించింది. అక్కడ ఆలయ నిర్మాణానికి కొలంబోలోని మయూరపతి భద్రకాళి అమ్మన్ ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు సుందరలింగం పుట్టాలం జిల్లాలో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించేందుకు సుముఖత చూపారన్నారు. అందుకు అవసరమైన సూచనలు, సలహాలు మాత్రమే తిరుమల తిరుపతి దేవ స్థానం అధికారులు ఇస్తారన్నారు. అలాగే శ్రీలంకలో త్వరలో శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించేందుకు నిర్ణయించారు. బాలబాలికల్లో ధార్మిక,నైతిక విలువలు పెంపొందించడంలో భాగంగా సులభశైలిలో రూపొందించిన భగవద్గీతను తెలుగు,తమిళం, కన్నడ,హిందీ,ఆంగ్ల భాషల్లో 98లక్షలు కాపీలు ముద్రించేందుకు 3.72కోట్లు రూపాయలు మంజూరుకు ఆమోదించారు.
జమ్మూలో తిరుమల తిరుపతిదేవస్థానం నిర్మించిన శ్రీవారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ప్రస్తుతం మంజూరుచేస్తున్న ఇంటి అద్దె అలవెన్స్‌ను (హెచ్‌ఆర్‌ఎ)కొంత పెంచేందుకు ఆమోదం.తిరుమలలో ఎస్వీ నిత్యాన్నప్రసాద విభాగంలో భక్తుల రద్దీకి అనుగుణంగా సేవలందించేందుకు అవసరమైన సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకోసం అనుమతికోరుతూ ప్రభుత్వానికి ప్రతిపా >>2

27-2pg2exHMNWJQE.qxd:27-2pg2exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1





రిక్రూట్‌మెంట్‌ను త్వరగా చేపట్టాలని సోమవారం కోల్‌కతాలో ఆందోళన చేస్తున్న టీచర్లు

# సురభిని మించిన 'జగన్నా'టకం

>> ప్రచారం కోసం జగన్ 20 కోట్లు వెచ్చించి మూడు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. మంత్రి ధర్మాన ప్రసాదరావును, స్పీకర్ తమ్మినేని సీతారామ్‌ను ఇసుక దొంగలుగా అభివర్ణించారు. మద్యం రేట్లు పెంచేసి జగన్ ప్రజల రక్తం తాగుతున్నాడని ఆరోపించారు. ఎక్కడ పడితే అక్కడ ప్యాలెస్‌లు కట్టుకుంటున్న జగన్ ఏరకంగా పేదవాడవుతాడని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. పూర్వాశ్రమంలో రుషులుండే రుషి కొండలో ఐదు వందల కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడని ఆరోపించారు. రోడ్డెక్కి సైకిలెక్కడంతో పాటు గ్లాసు పట్టుకోవాలని ఆయన ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక యువతకు బంగారు భవిష్యత్తు చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. జగన్ పాలనలో తెలంగాణ-ఎపిల తలసరి ఆదాయంలో 44శాతం మేరకు వ్యత్యాసం ఏర్పడిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రాలో సుజల స్రవంతికి జగన్ ప్రభుత్వం ఖర్చు పెట్టింది కేవలం కోటి రూపాయలేనని విమర్శిస్తూ మంత్రి ధర్మానకు, స్పీకర్ తమ్మినేనికి సిగ్గుందా అని ప్రశ్నించారు. గతానికి భిన్నంగా ప్రజలు ఆమోదించిన వారికే టిక్కెట్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. మంత్రి సీదిరి అప్పలరాజుని కొండల్ని మింగేసే అనకొండ గాను, పాతపట్నం ఎమ్మెల్యే శాంతిని నియోజకవర్గానికి పట్టిన అశాంతిగాను, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను జగన్‌కు భజన దాసుగాను చంద్రబాబు అభివర్ణించారు.

# ఎపిలో కొత్తగా 34 అమృత భారత్ రైల్వే స్టేషన్లు

## రూ.843,54కోట్లుతో ఆధునీకరణ, వర్చువల్‌గా ప్రధాని మోడీ శంకుస్థాపన

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రూ.843.54కోట్లుతో కొత్తగా 34 భారత్ రైల్వే స్టేషన్లను కేంద్రం నిర్మిస్తోంది. వీటికి ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసారు.అమృత్ భారత్ స్టేషన్ల పునారాభివృద్ధిఓ భాగంగా ఏపీలో 34 రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తుంది.ఇదే సందర్భంలో తెలంగాణా 15 రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది.వర్చువల్ విధానంలో వీటికి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శంకుస్థాపన చేసారు.దేశ వ్యాప్తంగా ప్రధాని మోడీ దేశ వ్యాప్తంగా నేడు 500లపైగా అమృత్ భారత్ స్టేషన్ల వర్చువల్ విధానంలో ప్రధాని శంకుస్థాపన చేసారు.1500 రైల్వే ఫ్లైవోర్లు, అండర్‌పాస్‌లకు ప్రధాని శంకుస్థాపన చేసారు. తొలి దశలో అనకాపల్లి.ఏలూరు, కాకినాడతో పాటు సింగరాయకొండ, తాడేపల్లిగూడెం, తెనాలి,తుని రైల్వే స్టేషన్లను అమృత్‌భారత్ స్టేషన్లుగా తీర్చిదిద్దాలని కేంద్రం నిర్ణయించింది. అనంతపురం, అనపర్తి. ఆదోని, బాపట్ల.చీరాల,చిత్తలూరు,కంభం,ధర్మవరం,డోన్, యలమంచిలి, గిద్దలూరు,గుత్తి,గుడివాడ, గుణదల,గుంటూరు,కడప, మాచర్ల,మచిలీపట్టణం, అమృత్‌భారత్ స్టేషన్లుగా ఎంపిక చేసారు.మంగళగిరి, మంత్రాలయం,మార్కాపురం, నడికుడి,నంద్యాల, నర్సరావుపేట, పాకాల, రాజమండ్రి, రాజంపేట, రాయనసాడు,సామర్లకోట, సత్తెనపల్లి, శ్రీకాళహస్తి, తాడిపత్రి, వినుకొండ రైల్వేస్టేషన్లుగా ఎంపిక చేసారు.

# ప్రజలకూ బాబు వెన్నుపోటు

>> పా ్యకేజీలు మాట్లాడుతారని విమర్శించారు. అసలు కాపులకు చంద్రబాబు చేసిన మేలేంటి, వంగవీటి ర ంగాను హత్య చేయించింది మీరే కదా అని అడిగితే మాట్లాడరని పేర్కొన్నారు. రంగురంగుల మేనిఫెస్టోతో వచ్చి చంద్రబాబు మరలా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తారని అవసరమైతే కిలో బంగారం, బెంజ్‌కారు ఇస్తానని కూడా హామీలు ఇస్తారన్నారు.

**మరలా గెలిస్తే పేదల భవిష్యత్తు బాగు చేస్తా**

వచ్చే ఎన్నికల్లో మరలా ముఖ్యమంత్రి కాగానే పేదల భవిష్యత్తు బాగు చేస్తానని అందుకు అవకాశం కల్పించాలని దేవుడ్ని, ప్రజల్ని కోరుతున్నట్లు సిఎం జగన్ పేర్కొన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా నవరత్నాలు సంక్షేమ పథకాల్లో నేరుగా అక్కచెల్లమ్మల ఖాతాల్లోకి జమ చేశామన్నారు. ప్రతి పేద కుటుంబం బ్యాంకుకు వెళ్లి తమ పదేళ్ల బ్యాంక్ స్టేట్‌మెంట్ అడిగితే గతంలో చంద్రబాబు వారి ఖాతాల్లో ఒక్కరూపాయి కూడా వేయలేదన్న విషయం తెలుస్తుందన్నారు. ఎవరిది మనసున్న పాలన,పేదల ప్రభుత్వం అనేది ప్రజలు ఆలోచించాలని కోరారు. పారదర్శకంగా అర్హులకు పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఫలానా మంచి చేశా అని చెప్పగలరా అని ప్రశ్నించారు. 14 ఏళ్ల సిఎంగా ఉన్నచంద్రబాబు హంద్రీ-నీవా కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు ఎందుకుపూర్తి చేయలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టు పనులను భారీ వాటా ఇచ్చే వారికి ఇచ్చి తన జేబుల్లోకి నిధులు నింపుకున్నారన్నారు. హంద్రీ-నీవా జలాల కోసం కుప్పం, పలమనేరు ప్రజలు కలలుగన్నారని వారి పట్ల చిత్తశుద్ధి చూపించి నేడు కృష్ణాజలాలు అందిస్తున్నామన్నారు. 2015లో మొదలైన హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ అంచనాలు 565కోట్లకు పెంచిన బాబు బినామీలకు పనులు అప్పగించారన్నారు. 2022 సెప్టెంబర్ 23న కుప్పంలో ఇచ్చిన మాటను తాను నిలబెట్టుకున్నానని ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన రోజు అన్నారు.దేవుడి దయ, ప్రజలదీవెనలతో కుప్పం ప్రజలకు నీళ్ల అందించడం జరిగిందన్నారు. కుప్పానికే ప్రయోజనం లేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం అని ప్రశ్నించారు. కార్యక్రమాల్లో డిప్యూటీ సిఎం నారాయణ స్వామి,మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అంబటి రాంబాబు, రోజా, ఎంపిలు మిథున్‌రెడ్డి, రెడ్డెప్ప, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీలు భరత్, డా॥ సిపాయి సుబ్రమణ్యం, తలశిల రఘురాం, ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ విజయానందరెడ్డి, రెస్కోఛైర్మన్ సెంధిల్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, కార్పోరేషన్ ఛైర్మన్లు వనిత శ్రీను, భవానమ్మ, డిసిసిబి ఛైర్మన్ రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొలంబోలో తిరుమలేశుడు

>> దనలు పంపాలని తీర్మానించారు. క్రింది స్థాయి పోస్టులను కార్పొరేషన్,ఔట్‌సోర్సింగ్ ద్వారా నియమించుకునేందుకు ఆమోదం. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్,ఎన్నికల కోడ్‌కు ముందు సోమవారం ఉదయం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం జరిగింది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, శిద్దా వీరవెంకటసుదీర్‌కుమార్, వై.సీతారామి రెడ్డి, బాలసుబ్రమణియన్, పళనిస్వామి, సిద్దవటం యానాదయ్య, ఆర్,వెంకటసుబ్బారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం పాల్గొన్నారు. టిటిడిలో వివిధ విభాగాల్లో అన్‌స్కిల్డ్, సెమీస్కిల్డ్, స్కిల్డ్, హైస్కిల్డ్ కేటగిరీల్లో పనిచేస్తున్న కార్పొరేషన్,కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న 9వేల మందికి వేతనాలు పెంచేందుకు పాలకమండలి నిర్ణయించింది. వెంకన్నఆలయం లోపల జయవిజయుల ద్వారపాలకులు ఉన్న తలుపులు అరిగిపోవడంతో 1.69కోట్ల రూపాయలతో నూత నంగా బంగారు తాపడం తలుపులు ఏర్పాటుకు ఆమోదించారు. భక్తులకు శ్రీవారి వివాహకానుకగా పలు నమూనాలలో మంగళసూత్రాలు,లక్ష్మీకాసులు 4గ్రాములు, 5,10 గ్రాములతో ఏడు నమూనాలలో తయారుచేయాలని తీసుకున్న నిర్ణయంతో 4కోట్ల రూపాయలతో నాలుగు ప్రముఖ బంగారు ఆభరణాలు తయారీ సంస్థలకు అనుమతివ్వాలని నిర్ణయించి ఆమోదించారు. తిరుపతి అలిపిరి వద్ద ఉన్న సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమంకోసం భక్తుల సౌకర్యార్థం శ్రీవాణి ట్రస్ట్‌నుండి 4.12కోట్ల రూపాయలు మంజూరుచేసి శాశ్వత యాగశాల నిర్మాణానికి ఆమో దించారు. ఇందుకు 1.38కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు దాత శేఖర్‌రెడ్డి ముందుకు వచ్చారు. తిరుమలలో మరిన్ని ఎక్కువ సంఖ్యలో లడ్డూల తయారీకి శ్రీవారి పోటులో అదనంగా 15మంది పోటు సూపర్‌వైజర్ల పోస్టుల ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని తీర్మానించారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తులకు నూతన బంగారు కవచాలు తయారీ,15లక్షల రూపాయలతో రెండు తండ్లకు బంగారు మలాంవేసిన రాగిరేకులు ఏర్పాటుకు ఆమోదం. టిటిడి ఆస్థాన సిద్దాంతి తంగిరాల వెంకటకృష్ణప్రసాద్ సిద్దాంతి పదవీకాలం మరో మూడు సంవత్సరాలు పొడిగిస్తూ ఆమోదించారు.



నోనియా, బిన్ద్, బేల్దార్‌లను ఎస్టీల జాబితాలోకి తీసుకువాలని సోమవారం పాట్నాలో ఆందోళన చేస్తున్న మహిళలు

# పార్థసారథి

>> పాటు వైకాంగ్రెస్ పార్టీ నేతలు బొప్పన రవికుమార్,ఇటీవలే పార్టీ, పదవికి రాజీనామా చేసిన కమ్మ కార్పోరేషన్ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని),శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, కొల్లు రవీంద్ర,కొనకొళ్ళ నారాయణ, వర్లకుమార్ రాజా,బోడె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం- జనసేన కూటమి ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో పార్థసారథికి చోటు దక్కింది. ఏలూరు జిల్లా నూజివీడు నుంచి ఆయన పోటీ చేయనున్నారు.

రాష్ట్ర రాజధాని ప్రాంతంలో కీలకమైన విజయవాడ, మచిలీపట్టణం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో పలువురు తెలుగుదేశం నేతలు అయోమయంలో ఉన్నారు.విజయవాడ, మచిలీపట్టణం పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను 10 మంది అభ్యర్థుల తొలి జాబితాను ఇటీవల ఆపార్టీ నేత చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ పశ్చిమ, అవిని గడ్డలు పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారంటున్నారు. మిగిలిన పెనమలూరు, మైలవరం స్థానాలకు సంబంధించి అభ్యర్దులు ఎవ్వరన్నదనే అంశంపై స్పష్టత లేదు.లభించిన సమాచారం ప్రకారం విజయివాడ వెస్ట్‌ను జనసేన ఆశిస్తోంది. ఇక్కడ గత ఎన్నికల్లో అభ్యర్థిగా నిలిచిన పోతిన మహేష్‌కే టిక్కెట్టు లఃభిస్తుందంటున్నారు. అయితే చంద్రబాబు ఈ స్థానంలో పవన్ కల్యాణ్‌ను నేరుగా పోటీచేయమన్నట్లు సమాచారం. లేని పక్షంలో అవనిగడ్డనుంచి పోటీ చేయాలని పవన్‌కు కొందరు సూచించినట్లు చెబుతున్నారు. జనసేన మాట అలా ఉంచితే తెలుగుదేశం మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్న ఆ సీటు టిడిపికే ఇస్తారని, తానే పోటీ చేస్తారంటున్నారు.లేని పక్షంలో ఏలాంటి త్యాగాలకైనా సిద్ధమని చెబుతున్నారు. విజయవాడ పశ్చిమ, అవనిగడ్డ వైకాంగ్రెస్ కంచుకోటలు లాంటివంటున్నారు.ఇక్కడ అభ్యర్థులు ఆషామాషీ స్థాయిలో ఉంటే గెలవరనే భావన ఉంది.అవనిగడ్డలో మండలి బుద్ద ప్రసాద్‌కు సీటు లేదనే చెబుతున్నారు.ఇక పెనమలూరుపై మాజీ ఎంఎల్‌ఏ బోడే ప్రసాద్ ఆశలు పెట్టుకున్నారు. అయితే ఇక్కడ నుంచి మైలవరం శాసనసభ్యుడు కృష్ణ ప్రసాద్ పోటీ చేసే అవకాశాలున్నాయంటున్నారు. సిట్టింగ్ ఎంఎల్ఏ,బీసీ వర్గానికి చెందిన కొలుసు పార్థసారథి,టీడీపీలో చేరి నూజి వీడు నుంచి పోటీ చేస్తున్నారు.ఇక్కడ నుంచి పోటీ చేస్తే జనసేనతో పొత్తున్నందున రెండు అగ్రవర్ణ సామాజిక కోట్లు టిడిపికే పడతాయనే ఆశతో ఆ పార్టీ ఉంది.1

# రెడ్ల పెత్తనమేంటి?

>> దని అంటూనే ఇలాంటి చర్యలను తాను ఉపేక్షించబోనని చెబుతూ పార్టీ అని కూడా చూడనని హెచ్చరించారు. కాగా ధర్మాన చేసిన వ్యాఖ్యలు స్థానికంగానే కాకుండా ఉత్తరాంధ్రా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

ఎవరిని ఉద్దేశించి ఆయన ఈ విధమైన కామెంట్స్ చేసి ఉంటారనేది చర్చనీయాంశమైంది.

# రేపో మాపో వసంత కృష్ణ ప్రసాద్ టిడిపిలోకి!

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మరో రెండు రోజుల్లో టిడిపిలో చేరబోతున్నారు.తాను రాజకీయ కుటుంబం నుంచి వచ్చానన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమేనన్నారు. తరువాత ప్రత్యర్థి పార్టీ విధానాలను విమర్శించాలని,వ్యక్తిగతం కాదని,అందరితో మంచి సంబంధాలుండాలని నమ్ముతానన్నారు. వైఎస్సార్సీలో ఆ వాతావరణం లేదన్నారు.సంక్షేమ పథకాలు అందరికి బర్త్‌డే కేక్‌లు మాదిరిగా ప్రభుత్వం అందిస్తోందన్నారు.అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లుకు మాత్రం బిల్లులు ఇవ్వడం లేదన్నారు. సిఎం జగన్ విధానాలపై మరిన్ని విమర్శలు ఆయన చేసారు.తాను చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో రెండు రోజుల్లోపు చేరుతానన్నారు. వైకాంగ్రెస్ పార్టీలో ఉండలేకే టిడిపిలో చేరుతున్నానని తెలిపారు. విపక్షనేతలను తిట్టేవారికి వైకాంగ్రెస్ పార్టీలో టిక్కెట్లు ఇస్తారని దుయ్యబట్టారు. టిడిపిలో చేరిన తరువాత చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావుతో తనకు వ్యక్తిగత విబేధాలు లేవన్నారు.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:26/02/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 625921
2nd Prize Rs.7000/- 24625
3rd Prize Rs.3500/-
03905 21089 22475 41687 43733
49899 55657 65608 72803 78712
4th Prize Rs.200/-
0420 1638 2360 2718 4081 5683 6751
6764 7771 9879
5th Prize Rs.100/-
1351 2023 2597 3917 4509 5137 8132
8674 8765 9788
6th Prize Rs.50/-
0161 1264 2574 3868 5945 7792 9274
0271 1565 2584 3880 6198 7814 9281
0359 1639 2690 4058 6260 7960 9282
0368 1666 2694 4211 6633 7975 9456
0421 1715 3158 4554 6701 8274 9619
0433 1723 3193 4684 6755 8462 9635
0715 1732 3205 4752 6793 8636 9902
0803 1774 3282 4910 6910 8686 9904
0818 1819 3350 4962 7042 8826 9947
0855 1878 3529 5026 7053 8827 9952
0885 1885 3653 5142 7072 8923
0963 1937 3688 5307 7265 8968
0981 2182 3714 5314 7335 9082
1068 2251 3792 5600 7339 9204
1174 2426 3813 5667 7359 9248

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 939234
2nd Prize Rs.7000/- 54714
3rd Prize Rs.3500/-
12359 14034 14631 16848 16856
26781 36401 36416 74590 89970
4th Prize Rs.200/-
0057 2257 2489 2673 2695 4852 5149
6610 6611 8653
5th Prize Rs.100/-
4369 4816 5234 5339 5770 7054 7336
7397 8298 9170
6th Prize Rs.50/-
0017 1378 2599 4189 5545 7364 8696
0050 1477 2668 4353 5552 7389 8835
0100 1536 2747 4517 6077 7400 9050
0394 1622 2908 4518 6136 7454 9205
0438 1800 3000 4542 6184 7463 9347
0590 1897 3206 4557 6283 7563 9578
0734 1942 3238 4615 6289 7737 9602
0837 2069 3350 4813 6348 7814 9621
0854 2088 3445 5103 6365 7831 9638
0942 2128 4073 5117 6375 7872 9881
1099 2145 4081 5192 6530 7978
1167 2185 4124 5290 6907 8279
1192 2373 4163 5366 7150 8306
1198 2437 4165 5475 7246 8553
1256 2548 4168 5477 7337 8661

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:26/02/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 122463
2nd Prize Rs.7000/- 31766
3rd Prize Rs.3500/-
04542 18095 39796 58451 69405
86136 87049 91395 92578 94661
4th Prize Rs.200/-
0209 3233 3560 3675 4525 4662 6955
7126 7286 9558
5th Prize Rs.100/-
0190 0523 1333 1820 5027 6547 6641
7752 8216 8809
6th Prize Rs.50/-
0130 1601 3482 5368 6143 7058 9240
0300 1932 3705 5423 6145 7080 9344
0402 2041 3753 5514 6163 7345 9416
0598 2211 3900 5573 6214 7668 9490
0735 2311 3984 5591 6303 7704 9572
0778 2352 4017 5736 6425 7755 9691
1025 2518 4090 5821 6488 7937 9770
1050 2796 4190 5859 6562 8025 9810
1166 2860 4356 5884 6565 8369 9813
1181 2862 4548 5935 6632 8465 9937
1271 2932 5091 5985 6642 8550
1330 2978 5119 5997 6685 9045
1345 3030 5124 6113 6691 9117
1358 3270 5167 6131 6747 9118
1535 3408 5318 6140 6915 9153

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 368986
2nd Prize Rs.7000/- 56331
3rd Prize Rs.3500/-
02829 04500 26108 26212 31294
37129 37847 57240 74439 90053
4th Prize Rs.200/-
0296 2372 2598 3159 4841 4939 6114
6626 7793 9936
5th Prize Rs.100/-
0173 1061 1215 2735 2982 6143 6558
8115 8535 9734
6th Prize Rs.50/-
0131 1539 2737 4803 6218 7549 9156
0160 1664 3562 4894 6329 7593 9351
0209 1901 3679 4935 6394 7662 9460
0213 1943 3772 4965 6458 7753 9488
0429 2107 3795 4978 6615 7931 9531
0431 2183 3947 5029 6624 8423 9571
0467 2280 4047 5371 6773 8440 9671
0580 2517 4070 5522 6839 8484 9769
0651 2582 4073 5625 6844 8584 9856
0708 2591 4142 5666 6918 8669 9925
0863 2616 4369 5673 6953 8752
0866 2631 4397 5756 7037 8857
1262 2639 4472 6036 7141 8967
1263 2646 4544 6149 7471 8988
1266 2656 4592 6198 7494 9075

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:26/02/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 854670
2nd Prize Rs.7000/- 15472
3rd Prize Rs.3500/-
07251 07292 12565 20709 58040
64321 65886 71065 80345 81964
4th Prize Rs.200/-
1783 2507 2861 5443 5478 6286 7898
8775 9827 9940
5th Prize Rs.100/-
1638 2450 3157 4744 5092 6681 7045
7256 8024 9188
6th Prize Rs.50/-
0080 0712 2021 4310 5564 7131 8936
0095 0715 2134 4377 5573 7400 9095
0101 0822 2219 4502 5608 7440 9155
0238 0846 2586 4616 5927 7445 9170
0262 0908 2609 4748 6196 7476 9262
0271 1030 2833 4831 6298 7480 9605
0279 1034 2931 4874 6339 7626 9755
0332 1059 2964 4947 6509 7679 9826
0419 1176 2994 5070 6755 7817 9949
0500 1213 3214 5215 6811 8220 9960
0550 1425 3438 5248 6889 8455
0571 1435 3575 5258 6895 8480
0589 1467 3661 5279 6932 8519
0645 1540 4126 5349 6972 8752
0701 1596 4232 5451 6982 8798

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 795272
2nd Prize Rs.7000/- 75092
3rd Prize Rs.3500/-
06103 26119 26990 34292 34611
53248 55659 57575 60942 68561
4th Prize Rs.200/-
2021 2755 3291 4753 6174 7355 7405
8166 8516 8930
5th Prize Rs.100/-
0289 1016 1733 3324 3485 5213 5732
5780 8302 9082
6th Prize Rs.50/-
0069 1556 2905 4668 5644 7750 8817
0114 1653 3088 4685 5737 7755 8879
0234 1761 3279 4754 5793 7841 8989
0340 1855 3310 4778 5885 7933 9014
0342 1909 3506 4822 6014 8123 9024
0562 2006 3542 4835 6236 8126 9128
0567 2137 3613 4875 6427 8224 9417
0660 2234 3769 4876 6500 8252 9494
0697 2285 3788 4937 6643 8435 9591
1008 2457 3887 4939 6752 8438 9706
1329 2490 3899 5176 6976 8605
1350 2611 4243 5348 7034 8639
1353 2619 4308 5364 7372 8674
1395 2728 4374 5442 7374 8690
1457 2803 4648 5595 7678 8693

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:26/02/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 216141
2nd Prize Rs.7000/- 06576
3rd Prize Rs.3500/-
01426 08158 20285 27209 45210
47093 63385 64906 79744 97754
4th Prize Rs.200/-
1432 1753 2357 2919 5497 7170 7526
7600 8037 8901
5th Prize Rs.100/-
0367 0737 2471 2743 5650 5845 5888
6122 7622 9567
6th Prize Rs.50/-
0178 1977 3370 4962 5806 7095 9363
0268 2310 3410 4964 5822 7522 9387
0429 2412 4004 4980 5909 7572 9392
0482 2435 4060 5016 6200 7630 9534
0527 2532 4118 5040 6252 7764 9588
0645 2856 4223 5080 6399 7902 9630
0738 2946 4353 5138 6434 8417 9670
0779 2991 4395 5184 6715 8664 9885
0936 3048 4428 5236 6742 8686 9914
1097 3124 4446 5353 6783 8739 9998
1153 3159 4486 5451 6784 8798
1172 3182 4559 5480 6799 8830
1232 3212 4635 5601 6925 8947
1664 3252 4792 5626 7031 9225
1973 3255 4840 5723 7084 9234

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 527729
2nd Prize Rs.7000/- 83201
3rd Prize Rs.3500/-
05526 15160 18626 40622 55726
66720 73407 73738 76951 80148
4th Prize Rs.200/-
1355 1683 1741 2212 8058 8585 8796
9064 9391 9968
5th Prize Rs.100/-
0864 1444 1479 2159 2163 5001 6301
7734 8947 8964
6th Prize Rs.50/-
0054 1876 2963 4498 5768 6946 8573
0080 2119 3041 4556 5948 6983 8794
0268 2173 3181 4589 6055 6990 9012
0341 2245 3242 4592 6225 7007 9158
0594 2298 3301 4628 6260 7159 9499
0707 2397 3392 4875 6268 7169 9580
0744 2424 3574 4970 6329 7355 9816
1259 2486 3641 4987 6331 7363 9827
1293 2487 3702 5232 6360 7405 9870
1326 2552 3737 5429 6461 7496 9893
1492 2564 3840 5527 6642 7521
1586 2583 3997 5528 6679 7980
1603 2743 4126 5540 6780 8272
1773 2790 4328 5559 6792 8467
1833 2961 4417 5713 6861 8513

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:26/02/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 457218
2nd Prize Rs.7000/- 72920
3rd Prize Rs.3500/-
04880 15998 30005 46871 49159
56545 69781 72841 92187 97693
4th Prize Rs.200/-
0167 0693 1867 2107 3443 3587 4948
7074 8335 9543
5th Prize Rs.100/-
1828 2058 2896 4702 5193 6688 7695
8085 8201 8970
6th Prize Rs.50/-
0021 1319 2783 4924 6322 7305 9129
0031 1578 2947 4930 6562 7362 9196
0094 1605 3026 4939 6574 7381 9338
0199 1636 3040 4981 6578 7592 9469
0270 1637 3122 5046 6647 7787 9498
0389 1783 3168 5176 6682 7967 9614
0492 1912 3334 5190 6808 7986 9801
0557 1979 3388 5320 6831 8279 9939
0678 2110 3645 5453 6861 8412 9949
0826 2220 3791 5505 6895 8432 9994
0849 2334 3971 5557 6965 8478
1002 2513 4181 5649 7014 8621
1214 2524 4239 5745 7121 8632
1288 2603 4268 5912 7176 8909
1312 2629 4874 6200 7269 9047

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 845703
2nd Prize Rs.7000/- 35613
3rd Prize Rs.3500/-
09517 29015 33581 55431 57135
73019 75044 77784 78723 84683
4th Prize Rs.200/-
1587 2417 2484 2524 3459 4607 5154
5723 6282 7788
5th Prize Rs.100/-
1271 1359 4152 4941 6247 6303 6381
6893 8104 8767
6th Prize Rs.50/-
0058 1750 3447 4506 6338 7926 8962
0079 1790 3537 4826 6350 7989 8977
0323 1797 3644 4837 6436 8008 9047
0397 1844 3723 4850 6511 8112 9109
0689 2054 3750 5270 6552 8155 9644
0806 2163 3862 5274 6799 8197 9672
0809 2175 3912 5317 7181 8219 9731
0877 2803 4022 5470 7305 8333 9782
0980 2838 4137 5484 7422 8364 9861
1188 2923 4139 5558 7513 8389 9944
1220 2973 4234 5604 7561 8408
1289 3070 4296 5661 7645 8420
1455 3095 4352 5748 7679 8744
1504 3132 4369 5929 7708 8802
1573 3230 4497 6266 7841 8937

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:26/02/24

DAY - SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 241675
2nd Prize Rs.7000/- 96529
3rd Prize Rs.3500/-
17412 17603 28970 39226 39884
52355 52979 63376 74372 85489
4th Prize Rs.200/-
3125 5409 6005 6074 7328 7811 7939
8420 8900 9265
5th Prize Rs.100/-
0609 0800 1757 2969 4246 5217 6737
7738 9167 9301
6th Prize Rs.50/-
0016 1533 3225 4287 5563 6955 8531
0129 1582 3233 4347 5598 6994 8678
0166 1739 3326 4351 5657 7071 9097
0219 1762 3363 4458 5722 7186 9254
0260 1769 3375 4532 5745 7332 9340
0280 2070 3410 4689 5754 7621 9558
0311 2105 3484 4772 5891 7702 9637
0428 2120 3687 4786 6371 7857 9664
0439 2213 3723 4961 6479 8132 9807
0604 2576 3770 5011 6488 8210 9886
0617 2650 3782 5127 6580 8217
0695 2718 3848 5156 6601 8270
0895 2830 4019 5488 6606 8379
1429 2879 4029 5536 6781 8434
1432 3093 4132 5544 6929 8474

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 527671
2nd Prize Rs.7000/- 73208
3rd Prize Rs.3500/-
16326 27501 38319 49584 51449
62549 73703 84261 95104 95372
4th Prize Rs.200/-
1111 1454 4644 4660 4786 4895 4898
8731 9634 9841
5th Prize Rs.100/-
0119 0229 1608 1745 5802 6991 7781
7988 9274 9341
6th Prize Rs.50/-
0005 1717 3120 4593 5670 6730 7916
0037 1744 3129 4619 5672 6759 8483
0138 1968 3441 4629 5682 6796 8503
0277 2173 3507 4651 5685 6977 8660
0286 2191 3711 4732 5687 7125 8669
0324 2203 3734 4760 5778 7207 8911
0562 2226 4000 4764 5916 7352 8924
0617 2327 4173 4963 5963 7390 9501
0697 2362 4256 4980 6335 7448 9751
0757 2414 4333 4990 6351 7686 9879
0852 2728 4530 5062 6390 7702
1139 2736 4533 5159 6401 7721
1325 2756 4563 5196 6498 7798
1632 2889 4566 5385 6688 7820
1680 2965 4583 5667 6701 7902

# జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు సోమవారం జనసేన పార్టీలో చేరారు.హైదారాబాద్‌లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను నేరుగా కలుసుకున్నారు.ఆయనకు జెఎస్పీ కండువా కప్పి పార్టీలోకి పవన్ ఆహ్వానించారు.పవన్‌కు సుబ్బారాయుడు పుష్పగుచ్ఛం అందజేసారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కృషి చేయాలని కోరారు.కొత్తపల్లి చేరికతో పశ్చిమగోదావరి జిల్లాలో జనసేనకు కొత్త ఉత్సాహం వస్తుందని ఆయన సేవలు పార్టీకి ఎంతో అవసరమని పవన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీతో గతంలో అత్యంత సన్నిహిత సంబంధాలు కొత్తపల్లి సుబ్బారాయుడు నేరపారు. ఉమ్మడి ఎపికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన విద్యుత్తు శాఖా మంత్రిగా పనిచేసారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో కీలకంగా వ్యవహరించారు. పార్టీ కాంగ్రెస్‌లో వీలనం కావడంతో ఆ పార్టీలో కొనసాగారు. ఉపఎన్నికల్లో ఎమ్మెల్యే అయ్యారు.



శనివారం హైదరాబాద్‌లో పవన్ సమక్షంలో జనసేనలో చేరిన కొత్తపల్లి సుబ్బారాయుడు

2014 నాటికి తిరిగి టిడిపిలో చేరారు.కాపు కార్పోరేషన్ చైర్మన్ చేసారు.అనంతర పరిణామాలో తిరిగి వైకాంగ్రెస్‌లో చేరారు.జిల్లా పునర్విభజన సమయంలో ఆయన పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభియోగంపై వైకాంగ్రెస్‌ను సస్పెండ్ అయ్యారు. ఇప్పుడు జనసేనలో చేరారు.

# పేదలకు ప్రతినెల 5 వేలు

>> ద్వారా కాంగ్రెస్ క్యాడర్‌లో ఉత్సాహం కనిపించింది. సభలో మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ప్రత్యేకంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రసంగానికి తెలుగులో అనువాదం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అనంతపురం నుంచి ఎన్నికల సంగ్రామం పూరించేందుకు సోమవారం వామపక్ష పార్టీలతో కలిసి కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ జన సమీకరణ చేశారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రతి పేదవానికి నెలకు రూ.5వేలు అకౌంట్‌లో వేస్తామని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, వామపక్ష అభ్యర్థులను గెలిపించి ప్రధాని మోడీకి బుద్ధి చెప్పాలని ఎఐసిసి అధినేత మల్లిఖార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షురాలు షర్మిల ప్రకటించడం విశేషం. సభలో ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.5వేలు ఇస్తామని ప్రకటించడంతో ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కలిసి వైఎస్.షర్మిల కూడా చప్పట్లతో ఆనందాన్ని పంచుకున్నారు. సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిల కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌తోపాటు కాంగ్రెస్ నేతలు ఎన్.రఘువీరారెడ్డి, పల్లం రాజు, జెడి శీలం, కనుమూరి బాపిరాజు, డా.శైలజానాథ్, రుద్రం రాజు, జంగా గౌతమ్ తదితర నేతలు, కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వరాలు ప్రకటించడం విశేషం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తదితర ముఖ్య నేతలు కూడా ఈ సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, పెనుకొండ కాంగ్రెస్ నేత కెటి.శ్రీధర్, అనంతపురం జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు. అనంతపురం కాంగ్రెస్ సభలో కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి ఎన్నికల్లో ముందుకు పోతున్నట్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపైన, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి పైన ప్రతిపక్ష పార్టీలైన చంద్రబాబుపై సభలో కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే తన ప్రసంగంలో.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వైఎస్ షర్మిల తన ప్రసంగంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న సిఎం జగన్ ప్రభుత్వ తీరును గత ఐదేళ్లలో జగన్ అనుసరించిన విధానాలను తప్పు పడుతూనే మరోవైపు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తీరును కూడా బిజెపితో దోస్తి కొనసాగించడంపై నిప్పులు కురిపించారు. ఓ వైపు జగన్‌ను, మరోవైపు చంద్రబాబునాయుడును సభలో వైఎస్.షర్మిల ఏకి పారేశారు. వైఎస్ షర్మిల ప్రసంగాన్ని సభకు వచ్చిన వారు ఆసక్తిగా ఆలకించారు. శర్మిల ప్రసంగం విమర్శనాత్మకంగా టిడిపి తీరును, అటు వైసీపీ తీరును దుయ్యబడుతూ పలు అంశాలపై మాట్లాడినప్పుడు ప్రజలు ఆసక్తిగా విన్నారు. అయితే ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన మాత్రం కనించలేదని చెప్పవచ్చు.

## వారం - వర్జ్యం

తేది :27-02-2024, మంగళవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
తదియ తె.1.54, హస్త పూర్తి
వ.మ.1.58-3.46, దు.ఉ.8.58-9.45
21) రా.11.03-11.50, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.15
రాహుకాలం-మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఋణం ఇవ్వడం, తీసుకోవడం రెండూ కలిసి రావు. కొనుగోలు అమ్మకాలు సాగిస్తారు.

**వృషభం:** కష్టసాధ్యమైన పనులను కూడా సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు.

**మిథునం:** చర్చలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం:** వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమాలు సానుకూల పడే సూచనలున్నాయి

**సింహం:** ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను, సూచనలను పాటిస్తారు.

**కన్య:** నిజాయితీగా వ్యవహరిస్తారు. గృహ సంబంధమైన విషయముల పట్ల దృష్టిని సారిస్తారు.

**తుల:** మీ అభిప్రాయాలలో రాజీ ధోరణి ఏర్పడుతుంది. క్షణం తీరిక లేకుండా గడుపుతారు.

**వృశ్చికం:** చిన్నపాటి వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు. శ్రమ అధికంగా ఉంటుంది.

**ధనుస్సు:** స్థిరాస్తి వ్యవహారాలలో కీలకమైన నిర్ణయాలను తీసుకుంటారు. ప్రయాణాలు.

**మకరం:** ఆర్థికాభివృద్ధిని సాధించడానికి నూతన మార్గాలను అన్వేషిస్తారు. ధనలాభ సూచన.

**కుంభం:** సులభంగా కావలసిన పనులకు కూడా ప్రయాస పడవలసి వస్తుంది. విందు, వినోదాలు.

**మీనం:** రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. దేవాలయాలను సందర్శిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టిటిడి నుండి రమణదీక్షితులు ఔట్

## టిటిడిపై నిందారోపణలతో గౌరవ ప్రధాన అర్చకుడిగా తొలగింపు

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ,తిరుమల తిరుపతిదేవస్థానానికి పాలనా నిర్ణయాలను వ్యతిరేకంగా ప్రవర్తించిన తిరుమల ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు, గౌరవ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులును ఉద్యోగం నుండి తొలగిస్తూ టిటిడి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం తిరుమలలో జరిగిన ధర్మకర్తలమండలి సమావేశంలో ఆయనను తొలగించాలని తీర్మానం చేసినట్టు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. టిటిడిలో వైఖానస ఆగమం ప్రకారం సాక్షాత్తు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిత్యకైంకర్యాల్లో, సేవల్లో అగ్రగామిగా సుమారుగా నాలుగుదశాబ్దాల పాటు విధులు నిర్వహించిన ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు ఇటీవల ఏకంగా టిటిడి అధికారులు, పాలకమండలి,జియ్యంగార్లు,ఆలయ అర్చకులతో బాటు అహోబిల మఠంపై నిందారోపణలు చేశారు. గతంలోనూ ఈయన ఆలయం లోపల తవ్వకాలు, మరమ్మతులు అనధికారికంగా చేపట్టారని, స్వామివారికి నిత్య కైంకర్యాలు సక్రమంగా నిర్వహించడంలేదని, సమయానికి నైవేద్యం పెట్టడం లేదనే బలమైన ఆరోపణలు మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించి వెల్లడించారు. అంతేగాక స్వామివారి ఆలయ హుండీలో కానుకలు వేయవద్దని కూడా భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఏకంగా మూడు సంవత్సరాలుగా ఆలయంలో విధులు నిర్వహించకుండా దూరంగా ఉన్నారని ఇటీవల ఆలయ ప్రధాన అర్చకులు కూడా వెల్లడించారు. ఈ నేపథ్యంలో రమణ దీక్షితుల బాధ్యతారాహిత్యాన్ని, నిందారోపణలను తీవ్రంగా పరిగణించిన టిటిడి బోర్డు ఎట్టకేలకు సోమవారం ఉద్యోగం నుండి తొలగించింది. ఐదు సంవత్సరాల క్రిందట 2019వ సంవత్సరంలో టిటిడిలో పనిచేస్తున్న అర్చకులు ప్రభుత్వ నిబంధనల మేరకు 60ఏళ్లకు పదవీవిరమణ చేయాలని గత ప్రభుత్వంలోని టిటిడి పాలక మండలి తీర్మానించి నిర్ణయం తీసుకుంది. అప్పట్లో ఈ కోవలో ఆలయ ప్రధాన అర్చకుడుగా ఉన్న రమణదీక్షితులుతోబాటు మరికొందరు అర్చకులు కూడా విధుల నుండి బయటకు వచ్చారు. దీనిపై అప్పట్లో ప్రతిపక్షనేతగా ఉన్న,



ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలసిన రమణదీక్షితులు పలు అంశాలపై చర్చించారు. ఏకంగా హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో మీడియాప్రతినిధుల సమావేశంలో టిటిడిపై నిందారోపణలు చేసిన విషయం కూడా విదితమే. ఇటీవల కొంతకాలంగా ఆయన టిటిడి అధికారులు, పాలకమండలి, జియ్యంగార్లు వ్యవహారంపై వీడియో ఆరోపణలు చేయడం తీవ్రంగా పరిగణించిన టిటిడి ఎట్టకేలకు ఆయనను విధుల నుండి తొలగించింది. మరీ ఆయన జగన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? స్వామివారి సేవలకు దూరంగా ఉంటారా!!అనేది వెల్లడికావలసి ఉంది.

# నియంతపాలనలో నోరువిప్పటం నేరమా?

**టిటిడి ఆలయ గౌరవ ప్రధాన అర్చకుడు**

**రమణ దీక్షితులపై వేటు దారుణం: లోకేష్**

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** నియంత పాలనలో నోరువిప్పటం నేరమా?, తిరుమల ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వైకాపా నాయకులు చేస్తున్న అకృత్యాలను బయటపెట్టిన ఆలయ గౌరవ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులపై వేటు వేయడం దారుణమని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. కొండపై వైకాపా నేతలు, కొంతమంది అధికారులు కలిసి చేస్తున్న దారుణాల గురించి ఆ కలియుగ దైవమే రమణదీక్షితులు నోటి నుంచి భక్తులకు తెలిసేలా చేశారన్నారు. వేసిన తప్పులు, పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సింది పోయి రమణదీక్షితులపై కేసు పెట్టటం, అరెస్టు చేయాలని చూడటం, జగన్ అహం కారానికి నిదర్శనమని అన్నారు. దేవుడి జోలికి వెళ్లినవారు ఎవ్వరూ బాగుపడినట్లు చరిత్రలో లేదన్నారు. దైవంతో ఆటలాడొద్దు అని లోకేష్ వ్యాఖ్యానించారు.

# తిరుమల సమాచారం



## మార్చి 1నుంచి తిరుపతిలో కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

## 8న మహాశివరాత్రి పర్వదినం

**తిరుమల,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్‌కు అనుబంధంగా ఉన్న ప్రసిద్ధ శైవాలయం తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో మార్చి 1వతేదీ నుండి వార్షిక బ్రహ్మోత్స వాలు మొదలుకానున్నాయి.

మార్చి 8వతేదీ శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం వేడుకలు అంగరంగ వైభవంగా జరగనుంది. కపిలేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల పాటు మార్చి 10వతేదీ వరకు ఉదయం,రాత్రి వాహా నసేవలు,భజన కార్యక్రమాలు జరుగుతాయి. వార్షిక బ్రహ్మో త్స వాల్లో మార్చి 1వతేదీ ఉదయం ధ్వజా రోహణం, రాత్రి హంస వాహనం, 2వతేదీ ఉదయం సూర్యప్రభవా హనం, రాత్రి చంద్రప్రభవాహనం, 3న ఉదయం భూతవాహనం, రాత్రి సింహవా హనం, 4న ఉదయం మకర వాహనం, రాత్రి శేషవాహనం, 5న ఉదయం తిరుచ్చి ఉత్స వం,రాత్రి అధికార నందివాహనం, 6వతేదీ ఉదయం వ్యాఘ్రవా హనం, రాత్రి జగవా హనం, మార్చి 7వతేదీ ఉదయం కల్పవృక్షవా హనం, రాత్రి అశ్వవాహ నం, 8న ఉదయం రథోత్స వం(భోగితేరు), రాత్రి నందివాహనం, 9వతేదీ ఉదయం పురు షామృగవాహనం, సాయంత్రం స్వామివారి కల్యాణోత్స వం, రాత్రి తిరుచ్చివాహనం, 10వ తేదీ ఉదయం త్రిశూల స్నానం, సాయం త్రం ధ్వజావరోహణం,రాత్రి రావణాసుర వాహ నంతో ముగుస్తాయి.

# సంపర్క్‌క్రాంతికి పూర్తి స్థాయి విద్యుత్ రైలింజన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు మార్చి 02 నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్-హాజరత్ నిజాముద్దీన్-యశ్వంత పూరుల మధ్య వారానికి ఐదు రోజులపాటు తిరిగే నెంబర్ 12649/50 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు ప్రస్తుతం యశ్వంతపూర్-హుబ్లీ, కాచిగూడ-హాజరత్ నిజాముద్దీన్‌ల మధ్య మాత్రమే విద్యుత్ రైలింజన్‌లతో నడుపుతుండగా, హుబ్లీ, గుంతకల్లు, ద్రోణాచలం, కర్నూలు, గద్వాల, మహబూబ్‌నగర్, కాచిగూడల మధ్య డీజిల్ ఇంజన్‌తో నడుపుతున్నామని, ఈ మార్గంలో పూర్తిస్థాయిలో విద్యుద్దీకరణ అందుబాటులోకి రావడంతో ఈ రైలు సర్వీసులను ఈ చివరి నుంచి ఆ చివరి వరకు (ఎండ్ టు ఎండ్) పూర్తిస్థాయిలో విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వివరించాయి.

# మద్యపాన నిషేధం చేయలేని వైఎస్సార్సీ ప్రభుత్వం

## తిరుపతిలో ప్రజాస్వామ్యపాలన సాగడం లేదు: టిడిపి నేతలు సుగుణమ్మ, నరసింహయాదవ్



సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ

**తిరుపతి,ఫిబ్రవరి 26ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఒకేఒక ఛాన్స్‌అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలన్నీ విస్మరించారని టిడిపి తిరుపతి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహయాదవ్ అన్నారు. ఐదేళ్ళ కాలంలో ప్రజల నడ్డివిరిచేలా విద్యుత్‌ఛార్జీల బాదుడు మోపారని, సామాన్యప్రజలు విద్యుత్‌బిల్లులు చూస్తేనే షాక్ తగిలేలా వైసిపి నేతలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, తిరుపతిలో ఆ ఇద్దరు నేతలు తప్ప మిగిలిన వాళ్ళు ఎవరూ కూడా నోరుతెరిచే అవకాశం లేని పాలన సాగుతోందన్నారు. తండ్రీకొడుకులిద్దరూ తిరుపతిని అభివృద్ధిచేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఏం అభివృద్ధిచేశారో మీడియా సమక్షంలో ప్రజలకు వివరించాలని నిలదీశారు. తిరుపతి నగరంలో మాస్టర్‌ప్లాన్ రోడ్లు ఎవరికోసం వేశారని, దీనివల్ల ఎందరికి ప్రయోజనం అని ప్రశ్నించారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లకు భూములిచ్చిన వాళ్ళకు టిడిఆర్ బాండ్లలో కూడా అక్రమాలు చోటుచేసుకున్నాయని, ప్రతిపనికి కమీషన్‌లు లేనిదే ఆ ఇద్దరు నేతలు అంగీకరించరని, నిద్ర కూడా పోరని ఘాటుగా విమర్శించారు. తిరుపతిలో భూకబ్జాలు పెరిగిపోయాయని, నగర పాలకసంస్థలో ఆయన చెప్పిందే వేదంగా దారాదత్తం చేసేశారన్నారు.

తిరుపతిలో వైసిపి నేతలు, రాష్ట్రప్రభుత్వం మోసాలపై సోమవారం టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నరసింహయాదవ్, పరిశీల కుడు చిట్టిబాబు, నేతలు పుష్పావతియా దవ్, ఆర్‌సి మునికృష్ణ, దంపూరిభాస్కర్, శ్రీధర్ వర్మ, వట్టికుంట చిన్నబాబు తదితరులుతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు.

# స్టేషన్ల పునరభివృద్ధికి శంకుస్థాపన

## గుడివాడ రైల్వేస్టేషన్ అభివృద్ధికి 26.78కోట్లు

**గుడివాడ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** గుడివాడ రైల్వే స్టేషన్‌లో అమృత్ భారత స్టేషన్ల శంకుస్థాపన, పునరాభివృద్ధి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా చేసిన 554 అమృత్ భారత్ స్టేషన్ల ప్రారంభోత్సవ వేడుకల ప్రత్యక్ష ప్రసారం రైల్వే అధికారులు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో రైల్వే అధికారులు విజయవాడ సీనియర్ డివిజనల్ ఎన్విరాన్మెంటల్ కీపింగ్ మేనేజర్ ఎం.కిషోర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ,బిజెపిజిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీరాజ బాబు,జిల్లా ప్రధానకార్యదర్శి అంగడాల సతీష్‌లు మాట్లాడుతూదేశవ్యాప్తంగా 554స్టేషన్ల పురాభివృద్ధి, 15వందల రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌ల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. విజయవాడ డివిజన్ పరిధిలో 22 అండర్ పాస్‌లు, పది రైల్వే స్టేషన్‌లను అమృత్‌స్టేషన్లుగా అభివృద్ధి చెందుతాయన్నారు. గుడివాడ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి రూ.26.78కోట్లనిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రైల్వే స్టేషన్ మాస్టర్ డి.రమేష్‌బాబు, సిసిఐ భగవాన్‌నాయక్, అసిస్టెంట్‌కమిషనర్ కృష్ణారావు, బిజెపి అధ్యక్షుడు ఎర్రపోతు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.100కోట్లతో గీతం 'మూర్తి' పరిశోధనా కేంద్రాలు

## వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** విజ్ఞానశాస్త్ర పరిశోధనలను బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకింగ్‌ను సాధించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రూ.100కోట్ల రూపాయలతో విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో మల్టీ డిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చి ఆన్ ట్రాన్స్ లేషనల్ ఇనిషియేటివ్‌స (మూర్తి) పరిశోధనా కేంద్రాలను అభివృద్ధి చేస్తోందని విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్దవట్టం పేర్కొన్నారు. గీతంమూర్తి పరిశోధన కేంద్రంలో సోమ వారం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. భోదనతో పాటు పరిశోధనలలోను విశ్వవిద్యాఆయాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి ప్రణాళికాయుతంగా కృషిచేస్తు న్నామని ఆయన తెలిపారు. అత్యున్నత స్థాయి పరిశోదనలను నిర్వహించడానికి వీలుగా వివిధ కేంద్ర పరిశోధన సంస్థలలో కీలకస్థానాలలో పనిచేసిన వారిని డీన్‌లుగా, విశిష్టప్రొఫెసర్‌లుగా అలాగే పరిశోధనలలో గుర్తింపు పొందిన పోస్ట్ డాక్టోరల్ పరిశోధకులను గత ఏడాది నుంచి గీతం ప్రాంగ ణాలలో నియమిస్తూ వచ్చామని ఆయన వెల్లడించారు. గీతంలో పరిశోధకులుగా (పిహెచ్‌డి) ప్రవేశం పొందే వారిలో ప్రతిభ గలవారిని గుర్తించి మూర్తి ఫెలోషిప్‌ను సహితం అందచేస్తున్నామని తెలిపారు.

**28న గీతం బెంగళూరుప్రాంగణంలో గీతంమూర్తి పరిశోధన కేంద్రం ప్రారంభం:** ఈనెల 28వ తేదీన గీతం బెంగళూరు ప్రాంగణంలో మూర్తి పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్టు వైస్‌చాన్స్‌లర్ వెల్లడించారు. వివిధ పరిశ్రమలు గీతం ప్రారంగణం చుట్టూ తమ కార్యక లాపాలను విస్తరిస్తున్నాయని, ఈ నేపథ్యంలో గీతం మూర్తి పరిశోధశన కేంద్రం పరిశ్రమలతో కలిసి వారి అవసరాలకు అనుగుణంగా 13 అంశాలపై పెద్దఎత్తున పరిశోధన ప్రయోగశాలలు నెలకొల్పుతుందని తెలిపారు. వీటిలో డ్రోన్ టెక్నాలజీ ల్యాబ్, సాయిల్ రీసె ర్చిల్యాబ్, జిలాయో-స్పేషియల్‌రీసుక్చి లా ్యబ్, స్మార్ట్ ఎగ్రికల్చర్ రీసెర్చిల్యాబ్, నానో సెన్సార్, ఫోటోనిక్స్, బయోసెన్సార్ రీసెర్చి ల్యాబ్‌లు, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికల్ రీసెర్చిల్యాబ్, పరిశోధనలు చేపట్టనున్నట్టు వైస్‌చాన్సలర్ తెలిపారు.

# ఎసిబి శాఖలో అవినీతి అధికారులు నిఘా పెట్టి ఒకేసారి ఐదుగురిపై వేటు

## సమగ్ర విచారణకు ఉన్నతాధికారుల ఆదేశం

**విజయవాడ ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఏసీబీ రేంజి కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు డిఎస్పీలు, ఇద్దరు ఇన్స్ పెక్టర్లు, ఒక కానిస్టేబుల్‌పై ఉన్నతాధికారులు వేటు వేశారు. అవినీతి అధికారులతో కుమ్మక్కు కావడం, కీలక సమాచారాన్ని లీక్ చేయడం, వారి నుంచి ఆర్థికంగా లబ్ది పొందడం, ఇలా పలు ఆరోపణలు రావడంతో వీరిని అనిశా నుంచి తప్పించి, మాతృయూనిట్లకు సరెండర్ చేశారు. ఈ ఉదంతంపై ఏసీబీ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. తుది నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. అనిశానుంచి తప్పించిన డీఎస్పీలు శరత్, శ్రీనివాస్, ఇన్స్ పెక్టర్లు కృపానందం,శివకుమార్, కానిస్టేబుల్ సురేష్లు దాదాపు నాలుగేళ్ళుగా ఏసీబీలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. ఫిర్యాదులపై నామమాత్రపు చర్యలు తీసుకుంటూ అవతలి వ్యక్తులతో కుమ్మక్కు అయినట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి. అవినీతి అధికారుల నుంచి ఆర్థికంగా ప్రయోజనం పొందుతూ కేసులను నీరుగారుస్తున్నట్లు తెలిసింది. వీటిపై రహస్య విచారణ నిర్వహిం చగా ప్రాథమిక ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నిష్పక్షపాత విచారణ నిమిత్తం అయిదుగురినీ అనిశా నుంచి వెనక్కు పంపించారు. డీఎస్పీలను డీజీపీ కార్యాలయానికి, సీఐలను వారి రేంజి కార్యాలయానికి, కానిస్టేబుల్ను జిల్లా యూనిట్కు సరెండర్ చేస్తూ ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ బాలనాగ ధర్మసింగ్ అవినీతిని తొలుత ఈ అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని సమాచారం. అందుకే ఫిర్యాదు దారులు ఆధారాలతో సహా అనిశా సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సీఐయూ) హి విభాగాన్ని ఆశ్రయించినట్లు తెలిసింది. గత ఏడాది నవంబరులో సీఐయూ అధికారాలు సబ్‌రిజిస్ట్రార్ ఆస్తులపై వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేశారు. సబ్‌రిజిస్ట్రార్కు ఈసమాచారం ముందుగా అందడంతో పరారయ్యారు. మూడు నెలలుగా ఆయన ఆచూకీదొరకలేదు.సరెండర్ అయిన వారి నుంచే సబ్‌రిజిస్ట్రార్‌కు సమాచారం వెళ్ళినట్లుగా ఉన్నతాధికారులు అనుమాని స్తున్నారు.


**KURNOOL MUNICIPAL CORPORATION**

**e-Procurement Notice**

Tender Notice No. 76-1 to 76-6/General Funds/EE&SE/Knl/23-24, dt. 26.02.2024 (3 days Short Tender) & Tender Notice No. 76-7 to 76-20/General Funds/EE&SE/Knl/23-24, dt. 26.02.2024 (7 days Short Tender)

| Name of the Scheme | General Funds (3 days Short Tender) | General Funds (7 days Short Tender) |
|---|---|---|
| No. of Works | 06 | 14 |
| Bid document download starting date | 27/02/2024 at 5:30 P.M. | 27/02/2024 at 5:30 P.M. |
| Bid document download end date | 02/03/2024 at 4:00 P.M. | 06/03/2024 at 4:00 P.M. |
| Last Date & Time for receipt of Bids | 02/03/2024 at 5:00 P.M. | 06/03/2024 at 5:00 P.M. |
| Commercial Bid Opening Date | 02/03/2024 at 5:30 P.M. | 06/03/2024 at 5:30 P.M. |

Further details and Corrigendum can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- A. BHARGAV TEJA, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For Contact 9849908497, 9849908470.


# మహాశివరాత్రికి ముఖ్యమంత్రికి ఆహ్వానం



ముఖ్యమంత్రికి స్వామి అమ్మవార్ల కలంకారి కళాఖండాన్ని అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు రావాలని స్వామి అమ్మవార్ల ఆశీర్వచనాలు అందుకోవాలని సోమవారం తిరుపతి జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికలను ఆందించారు.ప్రతి ఏడాది మహాశివరాత్రికి రావా లని స్థానిక నాయకులు ముఖ్యమంత్రిని ఆహ్వా నిస్తున్నారు.ఈ నేపథ్యంలో సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన ముఖ్యమంత్రి ని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూ ధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ కార్యనిర్వహణాధికారి వి.యస్ నాగేశ్వరరావు, నర సింహ రాజు(నంద), వేదపండితులు త్రినాథ్, ఆంజనేయుల అవధాని, రాకీలు ముఖ్యమంత్రిని కలసి ఆహ్వాన పత్రికతో పాటు, స్వామి అమ్మవార్ల కలంకారి కళాఖండాన్ని అందించారు.

**ఉత్సవాలు సంప్రదాయాలకు నిలయాలు:సిఎం**

ఉత్స వాలు సంప్రదాయాలకు, ఆచర వ్యవహారాలకు ప్రతికలు, ఆలయాలు ధార్మికతకతకు నిలయాలు కాబట్టి భారీ ఎత్తును జనం మెచ్చే రీతిలో నిర్వహించాలని సిఎం ఆహ్వాన పత్రికను అందించిన వారికి సూచించారు. తిరుపతి జిల్లాలో తిరుపతి తరువాత శ్రీకాళహస్తికి ప్రాదాన్యత ఉంది. ఇక్కడ శివయ్య పండగను 13రోజులు చేస్తారని కాబట్టి జనం మెచ్చేరీతిలో జరపాలన్నారు. గతం కన్నా భిన్నంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు.ఈ సందర్భంగా మీరు నియమించిన ధర్మకర్తల మండలి రెండేళ్ళ హయాంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించి నివేదికను ముఖ్యమంత్రికి అందిం చారు. ఇంకా బాగా అభివృద్ధి చేయాలని సిఎం సూచించారు.

# కాంగ్రెస్‌ను వెంటాడుతున్న మోడీ ప్రభుత్వం

## ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ధ్వజం

## జగన్, చంద్రబాబులు బిజెపితో దోస్తీపై సమాధానం చెప్పాలన్న షర్మిల



అనంతపురంలో జరిగినసభలో మాట్లాడుతున్న ఖర్గే, షర్మిల

**అనంతపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త బ్యూరో :** ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం కాంగ్రెస్ జపమే చేస్తోంది. కాంగ్రెస్ వల్ల భయం లేకపోతే కాంగ్రెస్‌ను వెంటాడవలసిన అవసరం ఏముందని ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతపురంలోని ప్రభుత్వ కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ హయాంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి కొండంత అండగా నిలబడింది. అందుకే ఇందిరాగాంధీ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ అంటే ఎంతో ఇష్టం. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అపూర్వ పాలన అందించి ప్రజల హృదయాల్లో నిలిచిపోయాడని మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. వైఎస్ ఆశయాలాతో కాంగ్రెస్ పార్టీని బలపర్చేందుకు వైఎస్.షర్మిలారెడ్డి బాధ్యతలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుపడు ఉపాధిహామీ పథకాన్ని అమలు చేసి, దేశంలోనే పేదల జీవితాల్లో వెలుగులు తెచ్చిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధనికుల కోసం పని చేస్తోందని, బిజెపి పాలనలో ఏమైనా ఉద్యోగాలు వచ్చాయా అని ప్రశ్నించారు. రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు ప్రధాని మోదీకి వెన్నుదన్నుగా నిలిచారని, రాష్ట్రాన్ని బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద వానికి ఐదువేలు ఇస్తామని ఈ పథకాన్ని కాంగ్రెస్ నేతలు జనంలోకి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గత పదేళ్లు పరిపాలించిన చంద్రబాబు నాయుడు, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలు రాష్ట్ర హక్కుల కోసం పని చేయలేదని, రాష్ట్రాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి తాకట్టు పెట్టారని, అటు సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు ప్రత్యేక హోదా విషయంలో స్పందించలేదన్నారు. జగన్ కూడా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో హామీలు ఇచ్చాడని ఎంపిలను గెలిపిస్తే.. కేంద్రం మెడలు వంచుతానన్నారు కానీ ఏ ఒక్కటీ చేయలేదన్నారు. చంద్రబాబు, జగన్‌రెడ్డిలు, బిజెపికి ఎందుకు బానిసలుగా మారారో అన్నది ప్రజలకు సమాధానం చెప్పి తర్వాతనే ప్రజలను ఓట్లుఅడగాలని ఆమెడిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకులు అర్జునుడిల్లా జనంలోకి వెళ్లాలని, కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ మంత్రి రఘువీరెడ్డి సూచించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తన ప్రసంగంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు, రాష్ట్రంలో బిజెపి పల్లకి మోస్తున్న వైఎస్ జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాల కూటమి, పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి న అవసరం ఉందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తన ప్రసంగంలో భారతదేశంలో బిజెపి తరపున నరేంద్ర మోదీ పెద్ద మోడీ అయితే ఆంధ్రలో జూనియర్ చిన్నమోడీ వైఎస్. జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు.

సభలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిల కాంగ్రెస్ అగ్రనేతలు కెవిపి రామచంద్రరావు, తెలంగాణ కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏపి కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌తోపాటు కాంగ్రెస్ నేతలు ఎన్.రఘువీరారెడ్డి, పల్లం రాజు, జెడి శీలం, కనుమూరి బాపిరాజు, డా.శైలజానాథ్, రుద్రం రాజు, జంగా గౌతమ్ తదితర నేతలు, కార్యకర్తల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వరాలు ప్రకటించడం విశేషం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, తులసిరెడ్డి తదితర ముఖ్య నేతలు కూడా ఈ సభకు హాజరయ్యారు. కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, పెనుకొండ కాంగ్రెస్ నేత కెటి.శ్రీధర్, అనంతపురం జిల్లాకు సంబంధించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు.


**GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE**
**EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME,**
**STATION HQ (ECHS CELL), SECUNDERABAD**
**Ph.: 7382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com**

**EMPLOYMENT NOTICE**

1. ECHS CELL, Headquarters Telangana & Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana & Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vacancies | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 02 | Nellore, Kadapa |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/- | 02 | Guntur, Secunderabad-I |
| Medical Officer | MBBS | 75,000/- | 10 | Anantapur, Chittoor (02), Giddalur, Kadapa, Mahbubnagar, Nellore, Secunderabad-I (02), Vijayawada |
| Dental Officer | BDS | 75,000/- | 06 | Giddalur, Guntur, Kadapa, Mahbubnagar, Secunderabad-I, Secunderabad-II |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 10 | Anantapur, Chittoor, , Eluru, Golconda, Kadapa, Mahabub-nagar, Secunderabad-I (02) Secunderabad-II, Vijayawada |
| Pharmacist | B Pharmacy **OR** 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 09 | Anantapur, Eluru, Giddalur, Golconda, Karimnagar, Kurnool, Mahbubnagar, Secunderabad-I, Guntur |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 10 | Chittoor, Eluru, Giddalur, Kurnool, Khammam, Mahbub nagar, Nellore , Secunderabad-1, Secunderabad-II, Kadapa |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces) | 28,100/- | 02 | Giddalur, Secunderabad-1 |
| Nursing Assistant | BSc Nursing, GNM/Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 08 | Eluru, Guntur (02), Khammam, Mahbubnagar, Nellore, Secunderabad-I, Vijayawada |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 02 | Guntur, Golconda |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 04 | Eluru, Golconda, Secunderabad-I & Secunderabad-II |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Forces) | 16,800/- | 01 | Golconda |
| Female Attendant | Literate | 16,800/- | 11 | Eluru, Golconda, Giddalur, Guntur, Kurnool, Khammam, Karimnagar, Mahbubnagar, Nellore, Secunderabad-I & Secunderabad-II |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 06 | Chittoor, Giddalur, Kadapa, Khammam, Secunderabad-I, Vijayawada |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 07 | Golconda, Kurnool, Nellore, Secunderabad-I, Secunderabad-II, Vijayawada, Khammam |
| Safaiwala | Literate | 16,800/- | 04 | Chittoor, Guntur, Kurnool, Nellore |

**PLEASE READ ALL INSTRUCTIONS CAREFULLY**

**(2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see website www.echs.gov.in. Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES**. For additional details, contact on Tele No 07382361574 & email ID : echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen.

**(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO) will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **14 Mar 2024 (1800hours).** Any application received after **14 Mar 2024** will not be accepted. **Online applications will not be accepted.**

**(4) Interview Date, Timing & Venue.** Date & Time of interview will be intimated to all Accepted applicant through email. 5. Candidates meeting the Qualitative Requirements will only be called for interview. Candidates must bring all the original educational certificates, along with work experience, and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

Note : Candidates Not Submitting Complete / Incorrect Document Will Not Be Called For Interview

వార్త

ఒక్కసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షల సార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.

-గురునానక్

# మాటలతో ధరలు తగ్గవు!

సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. అదుపుఆజ్ఞలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదే పదే మాటలు చెప్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు.అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదేపరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన,ఆందోళన వ్యక్తంచేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతు న్నారే మోననిపిస్తున్నది. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువులధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమకొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటున్నారు. ఒక్క రోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధరమరో నగరంలో ఉండడం లేదు. ఇలా ఈ ధరలు కొండెక్కడానికి కారకులు ఎవరు? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కూడా కొట్టుమిట్టాడుతున్నారు.పోనీ ఉత్పత్తి చేస్తున్న రైతులకు ధర వస్తుందంటే అదీలేదు. అక్కడ పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు పాతాళలోకానికి పడిపోతుంటే వారి వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా ఆకాశానికి ఎక్కి కూర్చుంటున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడంలేదు. ఎప్పటినుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈవిషయం పాలకులకు తెలియంది కాదు. కొందరు దళారులు కమిషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా కొందరు నిబంధనలను అతిక్రమించి అటురైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధరఇప్పించి వినియోగదారులకు సరైన ధర లకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు, రైతుల భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. దళారులను అదుపు చేయలేకపోగా కొన్ని ప్రాంతాల్లో వారితోనే కుమ్మక్కైపోతున్నారు. రైతుల సమస్య పరిష్కారం వైపు ప్రయత్నాలు చేయడంలేదు. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలు ఎక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిటశాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులు నేతల అనుచరులను, సన్నిహితులను, కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచేత తిరస్క రించబడినవారు, ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపిక పైన పాలకమండళ్ల ఉనికి నామమాత్రమే కాదు. దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి.దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు.అవసరం అనుకుంటే పోటీగా ఇతర ప్రాంతాలనుంచి సరుకులు తెప్పించి స్థానిక రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది.అందుకే ధరలెప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో? ఎందుకు అలా జరుగుతున్నదో చెప్పలేని పరిస్థితి. వాస్తవంగా ఈసారి వరిధాన్యం ఇబ్బడిముబ్బ డిగా పండింది. బియ్యం ధరలు తగ్గాలి. కానీ బియ్యం గతంలో ఎన్నడూ లేనంతగా కిలో రూ.70ల వరకు చేరుకున్నది. పధ్నాలుగు శాతంనుంచి పద్దెనిమిది శాతంవరకు పెరిగినట్లు అధికారవర్గాలేఅంగీకరిస్తున్నాయి. భారత్ 2018-22మధ్య ప్రపంచంలోనే అతిపెద్దబియ్యం ఎగుమతిదారుగా గుర్తింపు పొందింది. వాతావరణ పరిస్థితులు, దిగుబడులు, దేశంలో ధరలనియంత్రణ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని బాస్మతీయేతర, నూకల బియ్యం ఎగుమతులపై కేంద్రం నిషేధంవిధించింది. సరఫరాలు తగ్గడంతో ప్రపంచవ్యాప్తంగా ఒక్కసారిగాబియ్యం ధరలు ఏడుశాతం మేరకు ఎగబాకాయి. అంతర్జాతీయ ధాన్యమండలి లెక్కలప్రకారం థాయిలాండ్‌లో 33శాతం, వియత్నాంలో 44శాతం పెరిగాయి.భారత్ నిషేధం విధించడంవల్ల ప్రపంచ మార్కెట్లోబియ్యం సరఫరాలో దాదాపు కోటిన్నర మెట్రిక్ టన్నుల కొరత ఏర్పడింది. ఆయా దేశాల్లో బియ్యం ధర పెరిగిందంటే అర్థం చేసుకోవచ్చు. కానీ సమృద్ధిగా పంటలదిగుబడి లభించినా భారతావనిలో ఇతర సరుకులతోసహా బియ్యం ధరలు కూడా ఆకాశాన్ని అంటడం సామాన్యులకు అంతుబట్టడం లేదు. అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలు జనజీవ నాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు కూడా అల్లాడిపోతున్నారు. సమస్య లను ఇలానే నిర్లక్ష్యంచేస్తే భవిష్యత్తులో పాలకులు భారీ మూల్యం చెల్లించక తప్పదు.


ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.
సిసిరో


ఎవరూ నీకు ప్రావీణ్యాన్ని సంపాదించి పెట్టలేరు. నీకై నీవే దాన్ని సంపాదించుకోవాలి.
మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# రైతు సమస్యలను ప్రభుత్వాలే పరిష్కరించాలి

**రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు.ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు.**


డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశానికి వ్యవసాయ రంగానికి విడదీయరాని అనుబంధం ఉంది. ఇప్పటికి దరిదాపు 58 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారంటే భారతదేశంలో వ్యవసాయ రంగమే జీవనాధార రంగంగా కొనసాగుతుందని చెప్పాలి. దశాబ్దాలుగా వ్యవసాయ రంగం భారతదేశ ఆర్థికవ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. కానీ దేశంలో 142 కోట్ల జనాభాకి ఆహారం అందిస్తున్న వ్యవసాయ రంగానికి రైతుకిమాత్రం ప్రభుత్వాలు వెన్నుదన్నుగా నిలువలేకపోయాయి. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి బయటపడేయడానికి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు ముందుకు రానినేపథ్యంలో రైతులు తమ సమస్యల పరిష్కారంకోసం ఉద్యమబాట పట్టారు.రైతునుభూమి నుండి దూరం చూసే చట్టాలు, భూమిపై హక్కు కోల్పోయే చట్టాలు, వ్యవసాయం కార్పొరేటీకరణ చేసే విధానాలకు వ్యతిరేకంగా తమసమస్యల పరిష్కారంకోసంరైతులు 2020 లో ఉద్యమ బాటపట్టారు. ఆ సందర్భంగా రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మరొకసారి రైతాంగం ఉద్యమబాట పట్టారు.2020లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడుసాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు పెద్దఎత్తున ఉద్యమించారు. దరిదాపు 16 నెలలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో 32 రైతు సంఘాలు మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించారు. ఆ ఉద్యమంలో దరిదాపు 750మందికిపైగా రైతులు మరణించినా సాగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనకకు తీసుకునే వరకు మొక్కవోని దీక్షతో రైతులు ఉద్యమించి విజయం సాధించారు. సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటానికి దిగివచ్చిన ప్రభుత్వం సాగుచట్టాలను వెనకకు తీసుకోవటమే కాదు సాక్షాత్తు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ కూడా చెప్పారు. వారి డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని చెబుతూ కనీస మద్దతు ధరలకి (ఎంఎస్‌పి)చట్టబద్ధత కల్పించే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి అధికారులు రైతులతో ఒక ఉన్నతస్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేస్తామనే హామీ ఇచ్చారు. 2021లో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన మరోసారి రైతులు ఉద్యమ బాటపట్టారు. రైతు ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న సర్వన్ సింగ్ పందేర్ జగ్జిత్ సింగ్ దల్లేవాల్ నేతృత్వంలోని సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర) కిసాన్ మజ్దూర్ మోర్చాలు ప్రభుత్వం ముందు పది డిమాండ్లను పెడుతూ ఢిల్లీ చలో కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు ఢిల్లీలోకి ప్రవేశించడానికి వేలాది మంది రైతులు పంజాబ్ హర్యానా సరిహద్దులైన శంభుఖనోరి వద్ద మొహరించి తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్నారు. ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని, 2020 విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలుచేయాలని, రైతుకి రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, 2021 ఉద్యమ సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని నిరసనలలో మరణించిన రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని, లాఖీంపూర్ ఖేరి ఘటన బాధితులకు న్యాయం చేయాలని,భారత్ డబ్ల్యూటిఓ నుండి వైదొలగాలని, వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను పెంచి దేశీయ రైతులను కాపాడాలని, సంవత్సరానికి ఉపాధి హామీ పనులను 200 రోజులు కల్పిస్తూ రోజుకి 700రూపాయల వేతనం చెల్లించాలనే ప్రధానమైన డిమాండ్లను రైతు ఉద్యమ నేతలు ప్రభుత్వం ముందు ఉంచారు. రైతుల డిమాండ్లపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా పియూష్ గోయల్ నిత్యానంద రాయ్ మంత్రుల



బృందానికి రైతు సంఘాలకు మధ్య నాలుగు దఫాలుగా చర్చలు జరిగినా ఒక అంగీకారానికి రాలేకపోయినారు. ఎంఎస్‌పి విషయంలో ఐదుసంవత్సరాలపాటు ప్రభుత్వఏజెన్సీల ద్వారా కనీస మద్దతు ధరకి పంటలు కొనుగోలు చేస్తామని పంటల వైవిధ్యం,వ్యవసాయ వ్యర్థాలు లాంటి అంశాలపై ప్రభుత్వ ప్రతిపాదనలు అంగీకారయోగ్యంగా లేవని రైతు సంఘాలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాయి. రైతు సంఘాలు ప్రభుత్వం ముందు ఉంచినా అనేక డిమాండ్లు సహేతుకమైనవి నిర్మాణాత్మకమైనవి, కనీస మద్దతుధరలు, రైతు రుణమాఫీ, కేసుల ఎత్తివేత, ఉద్యమ సందర్భంగా మరణించిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం, స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు లాంటి డిమాండులు అసాధ్యమేమికాదు. రైతుల ప్రధాన డిమాండ్ అయిన 23 పంటలకు ఇస్తున్న కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం వలన ఇరవైఒక్క వేల కోట్ల రూపాయల ఆర్థికభారం పడుతుందని ప్రభుత్వం భావిస్తుంది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించే విషయాన్ని ఆర్థికభారం కోణం నుండి కాకుండా రైతులకు రక్షణ కల్పించేకోణంలో చూడాలి. గతంలో కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలమాఫీ చేసిన విధంగానే దేశవ్యాప్తంగా ఉన్న రైతురుణాలను మాఫీ చేయడంతోపాటు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు అందిస్తున్న పెట్టుబడి సహాయాన్ని ఆరువేల రూపాయల నుండి పదివేల రూపాయలకు పెంచడం ద్వారా రైతులకు కొంత మేరకు ఆర్థిక వెసులుబాటు కల్పించినట్లు అవుతుంది. ఎం.ఎస్.పి.కి చట్టబద్ధత కల్పించిన తర్వాతపంటల వైవిధ్యం విషయంలో ప్రభుత్వం రైతులను ఒప్పించాలి. పప్పుధాన్యాలు, నూనెగింజలు మొక్కజొన్న పత్తిలాంటి పంటలు పండించడం వలన రైతుల ఆదాయం పెరగటమేకాదు.దేశంఈ ఉత్పత్తుల దిగుమతులపై కూడా ఆధారపడటం తగ్గిపోతుంది. కాబట్టి ఈ పంటలు పండించే విధంగా ప్రభుత్వమే రైతులను ప్రోత్సహించాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో భారత్ డబ్ల్యూటిఓ నుండి బయటకు రావాలి. దిగుమతి సుంకాలను పెంచాలి. విద్యుత్ సంస్కరణల బిల్లును ఉపసంహరించుకోవాలిలాంటి డిమాండ్ల విషయంలో రైతులు కూడా ఒక మెట్టు దిగాలి. ఈ హామీల పట్ల ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించడం దాదాపు అసాధ్యమనే చెప్పాలి.వివిధసందర్భాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నాం, కానీ మేము కొత్తగా ప్రభుత్వం ముందు ఏ డిమాండ్లు పెట్టడం లేదని రైతు సంఘాలు వాదిస్తున్నాయి. రైతు సంఘాల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. రైతు సంఘాలు కూడా దేశవిస్తృత ప్రయోజనాల దృష్ట్యా పట్టువిడుపులతో వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికలకు ముందు మరొకసారి ప్రారంభమైన రైతు ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతుందనే చెప్పాలి. ప్రభుత్వం ఒకవైపు రైతు సంఘాలతో చర్చిస్తూనే మరొకవైపు రైతులను ఢిల్లీలోకి ప్రవేశించకుండా శంభుకనోరీ సరిహద్దుల వద్ద భద్రతా బలగాలు నిలువరిస్తున్నాయి. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కోవడానికి రైతులు కూడా ట్రాక్టర్లు బుల్డోజర్లు,ఐరన్ షీల్డ్‌లు మాస్కులు పతంగులు రక్షణ కవచాలుగా ఉపయోగిస్తున్నారు. రైతు ఉద్యమంలోకి సంఘ విద్రోహశక్తులు ప్రవేశించాయని పార్టీలు రైతుఉద్యమాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎగదోస్తున్నాయని ప్రభుత్వం భావించకుండా రైతు సహజ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రైతు ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చకముందే పరిష్కార మార్గాలను వెతకాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. ఆందోళనలో ఇప్పటికే ఒక యువ రైతు మరణించారు. వందలాది మంది రైతులు గాయపడ్డారు. అయినా రైతులు తమ డిమాండ్ల సాధనకు ముందుకే కదులుతున్నారు. ఆరు నెలలైనా ఉద్యమాన్ని కొనసాగించే విధంగా రైతులు సిద్ధపడి వచ్చినట్లుగా కనపడుతుంది.కాబట్టి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. సమగ్రమైన వ్యవసాయ విధానం రూపొందించి ప్రభుత్వం హామీ ఇచ్చినమేరకు రైతుల ఆదాయాలను రెట్టింపు చేసే చర్యలుచేపట్టాలి. రైతు ఉద్యమాలు భారతదేశంలోనే కాదు ప్రపంచంలోని చాలా దేశాలలో రైతులు ఉద్యమాల బాట పట్టారనే చెప్పాలి. రైతు ఉద్యమాలతో యూరప్ దేశాలు కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. సాగు గిట్టుబాటు కావటం లేదని రైతుల రుణాలు మాఫీ చేయాలని దిగుమతులపై సుంకాలు పెంచాలని ఇటీవల జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు.ప్రపంచీకరణ విధానాలు రైతులను అభద్రతా భావంలోకి నెట్టివేసిన వేళ రైతులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. చివరిగా ప్రభుత్వ విధాన నిర్ణేతలు ఒక్క విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన దాఖలాలు లేవు. ●

# చేనేత రంగాన్ని అభివృద్ధిపరచాలి

జి. యోగేశ్వరరావు

వ్యవసాయం తర్వాత ఔళి,చేనేతరంగాలు ఆర్థిక వ్యవస్థలో రెండో అతిపెద్ద రంగాలుగా నిలిచాయి. అధిక సంఖ్యలో ప్రజలకు ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి. చేనేతకార్మికులు, అనుబంధ ఉద్యోగ సంఘాల్లో 70శాతం మంది మహిళలే ఉన్నారు.మహిళా సాధికారితలో ఈ రంగం అతి ముఖ్యపాత్ర పోషిస్తోంది. అదేకాకుండా నాలుగో అఖిల భారత జనాభా గణన 2019-20 ప్రకారం సుమారు 31.45 లక్షల కుటుంబాలు చేనేత,సంబంధిత కార్యకలాపాల్లో జీవనోపాధి పొందుతున్నాయి. చాలా కాలంగా చేనేత, చేతి వృత్తుల పరిశ్రమలు, తమ శ్రమను అందించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలుస్తున్నాయి. చేనేత రంగానికి ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక స్థానంఉంది. ఈరంగానికి చెందిన కార్మికులను గౌరవించడమే కాకుండా వారి సంక్షేమానికి తగిన కార్యాచరణ అవలంబిస్తోంది. ఈ రంగంలో ప్రస్తుత సవాళ్లను కూడా త్వరితగతిన పరిష్కరించింది. మౌలిక సదుపాయాలను బలోపేతం చేసింది. కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న చేనేత అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ చేనేత పరిశ్రమలో ముఖ్యమైన రాష్ట్రాల్లో ఒకటిగా వర్ధిల్లుతోంది. సహకార శాఖలో 2,00,310 మంది చేనేత కార్మికులు,బయట సహకార శాఖలో 1,58,902 మంది ఉన్నారు. రాష్ట్రంలో సుమారు81వేల పవర్‌లూమ్‌లు సహకార, వెలుపల సహకార శాఖలో పనిచేస్తున్నాయి.కాటన్ 896, సిల్క్ 325, ఊలు 61తో కూడిన 1282 వీవర్స్‌కో ఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయి.ఇవికాకుండా166 టైలర్‌సొసైటీలు,193 పవర్లూమ్స్, ఇతర సొసైటీలు ఉన్నాయి. చేతనే ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి ఒక ఉన్నత సహకార సంఘం'ఆప్కో' సమర్థవంతంగా పనిచేస్తోంది.దేశంలో చేనేతరంగాన్ని కాపాడి, అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ప్రయత్నం. ఈ నేపథ్యంలో కేంద్రం చేనేత కార్మికుల సమగ్ర సంక్షేమ పథకాలతోపాటు నూలు సరఫరా పథకాన్ని కూడా అందిస్తోంది. ఈ పథకాల కింద ముడిపదార్థాలు, మగ్గాలు, ఉపకరణాల కొనుగోలు, దేశీయ సంస్థల పరిరక్షణ, అభివృద్ధిలో భాగంగా జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం మీద తీసుకుంటున్న శ్రద్ధతో సమానంగా చేనేత వస్త్ర,పరిశ్రమ మీదా తీసుకుంటోంది. కేంద్రం అందిస్తున్న అభివృద్ధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సంక్షేమాన్ని, సహకారాన్ని అందించి చేనేత రంగాన్ని పరిరక్షిస్తోంది.ప్రభుత్వసంస్థలు ఎంతచేసినా ఇంతపెద్ద కుటీర పారిశ్రామిక రంగం సరైనస్థాయిలో ప్రజల తోడ్పాటు, కొనుగోళ్లు లేకపోతే సుస్థిరంగా నిలదొక్కుకోవడం అసాధ్యం. ప్రతి భారతీయుడు తానుకొనుగోలుచేసే వస్త్రాలలో కనీసం 15-20 శాతం చేనేతతయారీలు వాడగలిగితే మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం నిరంతరం జీవించగలుగుతుంది. చేనేత మీద ఆధారపడిన లక్షలాది కుటుంబాలు మనుగడ సాధించగలుగుతాయి.గ్రామీణ జీవనోపాధిలో అత్యంత ముఖ్యమైనదిగా చేనేత మంచిస్థానంలో నిలిచింది. భారతీయ చేనేత రంగం తక్కువ మూలధనంతో నిర్వహించగలిగిన అంశం. అద్భుతమని అనుకునేదంతా కళాకారుల చేతుల్లోనే ఉంది. ●

# కార్పొరేట్ టాక్స్‌తో నిరుద్యోగానికి చెక్

మేకిరి దామోదర్

నూతన సాంకేతిక, నయా ఉదార విధానాలు నిరుద్యోగాన్ని పెంచాయి. ఉద్యోగ, ఉపాధులను ఒక సార్వత్రిక హక్కుగా గుర్తించాలి.సంపన్నుల సంపదపై పన్నుతోనే నిరుద్యోగ నిర్మూలనమార్గం.ఏ నిరుద్యోగి యాచకుడుకాదు? ఉద్యోగ, ఉపాధుల కల్పన ప్రభుత్వాల బాధ్యత. మనదేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య నానాటికీ తీవ్రరూపం దాల్చడంతో నిరుద్యోగుల జీవితాల్లో, వారి కుటుంబాల్లో కారు చీకట్లు కమ్ముకుంటున్నాయి. దీని మూలంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఈ పరిణామాలు దేశానికి క్షేమం కాదు! విద్యావంతుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతున్నా ఉపాధి, ఉద్యోగాలు కల్పించబడనందువల్ల నిరుద్యోగుల రేటు పెరిగిపోతుంది.కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికలవేళ నిరుద్యోగుల ఓట్లు దండుకోవడానికి ఉపాధి,ఉద్యోగ అవకాశాలు,నిరుద్యోగ భృతి కల్పిస్తామని హామీలవల విసిరి అధికార పీఠాన్ని అధిరోహించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గత పదేళ్ల పాలనలో ఆ ప్రక్రియలను చిత్తశుద్ధితో చేపట్టకుండా కల్లబొల్లి మాటలతో,అనేక లోపభూయిష్ట విధానాలతో నిర్లక్ష్యం చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడినారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో నిరుద్యోగుల పరిస్థితి ఇంతలా దిగజారడం ఇదేప్రథమం. కరోనా సమయంలో లాక్‌డౌన్ కారణంగా లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధులు కోల్పోయారు. వారిలో అనేక మందికి నేటికీ సరైన అవకాశాలు లభించడంలేదు. 2023-24లో స్థూలదేశీయోత్పత్తి (జీడీపీ) 2019-20లో నమోదైన దానికంటే 18% అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నప్పటికీ,గత ఐదు సంవత్సరాల కాలంలో ఉద్యోగ, ఉపాధి కల్పనలో వృద్ధిలేదని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' అనే సంస్థ తెలిపింది. నిరుద్యోగుల పరిస్థితి ఇంత దారుణంగా ఉండడానికి మరో కారణం. నయా సరళీకరణ విధానాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వాల పెత్తనం తగ్గడం, పెట్టుబడిదారీ, ప్రైవేటీకరణ పెరగడంతో ఉద్యోగ కల్పనలో వృద్ధిసగానికి సగం తగ్గిపోయింది.సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వందమంది చేసేపనిని 50 మందితోనే చేయిస్తున్నారు. తక్కువ మందితో పని చేయించుకొని ఎక్కువ లాభాలు ఆర్జించేందుకే ప్రైవేటు,కార్పొరేట్ పెట్టుబడిదారులు ప్రయత్నిస్తున్నారు. ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యం వారికి ఉండదు. నయా ఉదార వాద విధానాలు అమల్లోకి తెచ్చిన ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేటీకరణకు పూనుకున్నాయి.లాభాల బాట నడిపే ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మడంలో మునిగిపోయాయి. ఈ నిరుద్యోగ సమస్య నిర్మూలించబడాలంటే ఉపాధి కల్పనను ఓ హక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది. దేశంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించిన




ప్పటికీ అందుకయ్యే ఖర్చుజిడిపి 3శాతం మించదు. ఉపాధి పెరిగితే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. ఫలితంగా వస్తు ఉత్పత్తి పెరుగుతుంది. దీనివల్ల ఉద్యోగుల కల్పన పెరుగుతుంది. ప్రజలకు ఉపాధి కల్పించాలంటే పార్లమెంటులో చట్టాన్ని చేయవలసి ఉంటుంది. ఇందుకు పాలకులు సంసిద్ధపడతారా అనేది ప్రశ్న? ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండటం అతడు లేదా ఆమె తప్పు కాదు. ముమ్మాటికీ ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థది ఆ తప్పు. ఆవ్యక్తికి ఉపాధి కల్పించడం ఆ వ్యవస్థకు చేతకాదని నిర్ధారణ అవుతుంది. మరి అటువంటప్పుడు ఉపాధి కల్పన విషయంలో ముందుకు తేవలసిన డిమాండ్ ఎలా ఉండాలి. సమీప కాలంలో నిరుద్యోగ సమస్య నుండి కొంత ఊరట కలిగించేదిగా, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలోనే కల్పించగలిగేదిగా ఆ డిమాండ్ ఉండాలి.అంటే ఉపాధి హక్కు ఒక సార్వత్రికమైన హక్కుగాఉండాలి.దానికి రాజ్యాంగపరమైన గారంటీ ఉండాలి.రాజకీయ హక్కులు, పౌరహక్కులు ఏ విధంగా అంటే ఉపాధి హక్కులుగా గ్యారంటీ చేయబడ్డాయో అదే విధంగా ఉపాధిహక్కు కూడా గ్యారంటీ చేయబడాలి.ఉపాధి హక్కును గ్యారంటీ చేసి కనీస ప్రాథమిక ఆదాయాన్ని అమలు చేయడానికి జిడిపిలో 3 శాతం కన్నా ఎక్కువ ఖర్చుకాదు. ఒక నిరుద్యోగికి కనీస వేతనం నెలకు 20 వేల చొప్పున చెల్లించాలనుకుంటే ప్రస్తుతం నిరుద్యోగ రేటు10% ఉంటుందని లెక్కవేస్తే దేశంలో ఉన్న నాలుగు కోట్ల మంది నిరుద్యోగులకు ఏడాదికి రూ.9.6 లక్షల కోట్లు అవసరమవుతుంది. ఇదిమన జిడిపిలో 3.2 శాతం. దేశంలో శ్రామిక వర్గం సంఖ్య పెరుగుదల రేటుకన్నా కూడా ఉపాధి అవకాశాల కల్పన రేటు తక్కువగా ఉంది.ఆర్థిక వ్యవస్థపై నియంత్రణలను తొలగించడంతో ఉపాధిహరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకొని ఉపాధి అవకాశాలను కుదించడం దీనికి కారణం.దీని వలన ఉత్పాదకత వేగంగాపెరిగింది కానీ ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయి. మరొకవైపు రైతాంగానికి వ్యవసాయంలో ఇస్తూ వస్తున్న మద్దతును, సబ్సిడీలను, రుణాలను ప్రభుత్వం ఉపసంహరించుకుంటుంది. దీని ఫలితంగా పెద్దసంఖ్యలో చిన్న రైతులు వ్యవసాయాన్ని మానుకొని పట్టణాలకు వలసలు పోవడం మొదలుపెట్టారు. అది పట్టణాల్లో నిరుద్యోగం మరింత పెరగడానికి దోహదం చేసింది.ఇలాంటివేళ రాజకీయ పార్టీలుసైతం అయిష్టంగా ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని ఒప్పుకోక తప్పడం లేదు. అది వెంటనే సాధ్యం కాదని చెబుతూ ప్రతి ఒక్కరికి కనీసం ప్రాథమిక ఆదాయం కల్పించాలన్న ప్రతిపాదనను ఓట్లు దండుకోవడానికి ముందుకు తెస్తున్నాయి. అది ఒక ఎన్నికల హామీగా ఉండడం చేత కొత్తగా వచ్చే ప్రభుత్వం దాన్ని రద్దుచేసే అవకాశం ఉంటుంది.కనీస ఆదాయం అనేది ప్రభుత్వాలు దయతో ఇచ్చే బిక్షకాదు?నిజానికి ఏ నిరుద్యోగి యాచకుడు కాదు. వారికి ఉద్యోగాలు కావాలి లేదా ఉపాధి కల్పించబడాలి. వాటిని కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడంలో విఫలమవుతున్నప్పుడు ఈ దేశంలో ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం గడిపేహక్కు ఉన్నందున, ఒక హక్కుగా కనీస ప్రాథమిక ఆదాయాన్ని వాళ్లు పొందగలగాలి. ఉపాధిహక్కు ఒక సార్వత్రికమైన హక్కుగా ఉండాలని, దానికోసం దేశంలోని సంప న్నులుగా ఉన్న ఒక్కశాతం సూపర్ రిచ్ మీద ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వడం మానుకొని సంపదపన్నువిధిస్తే సరిపోతుంది. ఏది ఏమైనా ప్రభుత్వాలు ఆ యువతరానికి ఉద్యోగఉపాధిఅవకాశాలు కల్పించి 'యువశక్తి' నిర్వీర్యం కాకుండా చూడాలి. ●

# ప్రజావాక్కు



## మంత్రి పదవులు బిసిలకు కేటాయించాలి

తెలంగాణరాష్ట్రం నూతనంగా ఏర్పడినప్పటినుండి ఇప్పటి వరకు కీలకమైన పదవులు బిసిలకు కేటాయించలేరు. ఏ పార్టీ అధికారంలోకివచ్చినా బిసిలకు తగినన్యాయం చేయలేకపోతున్నారు.రాష్ట్రంలో ఎక్కువజనాభా కలిగిన సామాజికవర్గం బిసి సామాజికవర్గం కానీ 2014 నుండి ఇప్పటివరకు కీలకమైన పదవిలో బిసిలు లేరు. ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇప్పటివరకు రాలేదు. కాబట్టి ఇంకో ఉప ముఖ్యమంత్రి పదవిని ఏర్పాటు చేసి బిసిలకు ఇవ్వాలి. కీలకమైన హోంశాఖని కూడా బిసిలకు కేటాయించాలి. అధికారమిచ్చే సామాజిక వర్గంబిసి కానీ పదవికి మాత్రం అర్హత లేకుండాపోయింది.రాబోయే మంత్రివర్గ విస్తరణలో తప్పకుండా ఒక ఉప ముఖ్యమంత్రి పదవి, హోంశాఖ పదవులుబిసిలకే కేటాయించాలి.అతిపెద్దసామాజిక వర్గం, బిసి సామాజిక వర్గం కాబట్టి రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మంత్రివర్గ విస్తరణ చేసి బిసి సామాజిక వర్గానికి న్యాయం చేయాలి. తెలంగాణ ఏర్పడిన నాటి నుండి బిసిలను ఓటర్లుగానే చూస్తున్నారు. కానీ అధికారం ఇవ్వడం లేదు.

-ముచ్కుర్ సుమన్ గౌడ్, కరీంనగర్

## అన్నీ ఉచితంగా ఇవ్వొద్దు

ప్రతి వస్తువు ఉచితంగా ఇస్తే ఎవ్వరూ కష్టపడరు. అందరూ కష్టపడాల్సిందే. ఉచితంగా భోజనం, విద్య, వైద్యం, పేదరికంతో ఉన్నవాళ్లకి ఇవ్వాలి.అంతేగాని అందరికీకాదు. ఉద్యోగులకు,పెన్షనర్‌లకు ఉచిత పథకాలు రద్దుచేయాలి. సాధారణంగా ఆరోగ్యం, విద్య వంటి వాటి దగ్గర ఎవరూ పసినారితనం చేయరు.డబ్బులు ఖర్చు చేస్తారు. అలాంటి వాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-వి.వివేక్, విశాఖపట్నం

## ఆధార్ అవస్థలు తీర్చాలి

**తెలంగాణలో** ఏ ఆధార్ సెంటర్‌లో చూసినా కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది.అరగంట సమయం కూడా పట్టని పనికి రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ప్రతి పనికి ఆధార్‌అవసరం కావడంతో నిత్యం సెంటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఆన్‌లైన్‌లో సొంతంగా చేసుకునే అవగాహన కల్పించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

## జీవోలు సవరించాలి

**ఎన్నికలు** సమీపిస్తున్న వేళ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా పరిపాలనపై అభిప్రాయాలు ప్రజలకు ఉంటాయి. పాదయాత్రతో ప్రజలకు చేరవై ఒక అవకాశం పేరుతో, అత్యధిక మెజార్టీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్థానాన్ని అధిరోహించిన జగన్మోహన్ చాలా కాలంగా ఎవరితోనూ మాట్లాడడం లేదు. వారి కిందిస్థాయి వ్యక్తులు మాత్రమే మాట్లాడుతూ ఉన్నారు. బొత్స సత్యనారాయణ మాటలు ఎవరికీఅర్థంకాదు.సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్యోగులకు, జగన్మోహన్ రెడ్డికి పెద్ద అగాధాన్ని సృష్టించేవారు.ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఉద్యోగులకు కొన్ని వరాలు ఇవ్వండి.వారి కోరికలు గొంతెమ్మ కోరికలు కానే కాదని మరువకండి, పిఆర్సీ బకాయిలుఇవ్వండి. ఇంటి అద్దె ఎవరైనా పెంచుతారు కానీ తగ్గించరు. హెచ్ఆర్ఏ తగ్గించడం, ప్రకటించిన ఐఆర్ కంటే తక్కువగా పిఆర్సీ ప్రకటించడం పిఆర్సీ నివేదికనే బయట పెట్టకపోవడం. చాలా విడ్డూరంగా అనిపిస్తుంది. చాలా బాధాకరంగా కూడా ఉంది.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## అఖిల భారత విద్యాహక్కు

**అఖిల** భారత విద్యాహక్కు వేదిక విజయం సాధించింది. ఎలాగా అంటారా పోయినా ప్రభుత్వం కేజీ టూ పీజీ ఫ్రీ ఎడ్యుకేషన్ అని అన్నా ఇప్పటి ప్రభుత్వం ఇంటీగ్రేటెడ్ స్కూల్ సిస్టం అన్న మన ఊరు మన బడి అన్న ఇవన్నీ అఖిల భారత విద్యాహక్కు వేదిక పోరాట ఫలితమే. దాని పునాదులు తెలంగాణ రాష్ట్రంలో బలంగా ఉన్నాయి. మరి ఎంత బలంగా అంటే అసలు అఖిల భారత విద్యాహక్కు వేదిక ఏర్పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయం సాక్షిగా ఫామ్ అయ్యేంత తెలంగాణలోను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోను సంఘాలు విస్తృతస్థాయి పోరాటాల ఫలితంగా చాలా పాలిసీలు మార్చుకోవలసి వస్తుంది. ఇవ్వాలా స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి చేత ప్రతి తండాకు ప్రతి గూడెంకి ప్రభుత్వ నినాదంగా మారింది.

-అవినాష్ భారత్, జనగామ

## గురుకుల గురువుల పిల్లలకు ఉచిత విద్య

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. గురుకులాలో ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగింది. వారి పిల్లలు గురుకులలో చదువుకోవడానికి ప్రతి ఉద్యోగికి వారికుటుంబం నుండి ఒకరికి ఉచిత విద్యాసౌకర్యం గురుకులాలలో కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఐఎన్ఎల్డీనేత హత్యలో స్థానిక నేతల హస్తం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** ఐఎన్ఎల్డీ నాయకుడు నాఫేసింగ్ రాథీ కాల్చి హత్యచేయడం వెనుక పాతకక్షలే ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఒక బిజెపి నేత ఆత్మహత్యకు కారకుడయ్యాడన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఇపుడు రాథీ కుటుంబం కూడా బిజెపి నాయకుని బంధువులే రాథీహత్యకు కుట్రపన్నారని ఆరోపిస్తున్నారు. గత ఏడాది జనవరిలో బహదూర్‌ఘర్ బిజెపి నాయకుడు జగదీష్‌రాథీ ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. హర్యానా మాజీ మంత్రి మంగేరామ్ నాంబర్దార్ కుమారుడుగా జగదీష్‌కు మంచి పేరుంది. ఆయన విషం సేవించి చనిపోయే ముందు ఒక ఆడియోనోట్ కూడా విడుదల చేసాడని ఆడియోక్లిప్‌లో అనేకమందిని ప్రస్తావిస్తూ వారిలో రాథీపేరును కూడా చెప్పాడని తేలింది.

2019లో తమ షాపును వారు కబ్జాచేసారని, తమకుచెందిన ఇంటిని కూడా స్వాధీనం చేసుకున్నారని రాథీ మరికొందరిపై కేసులు నమోదు చేసారు. అయితే కోర్టు వారికి ముందస్తు బెయిల్ మంజూరుచేసింది. ఈకేసులో జగదీష్‌రాధి కుమారుడు గౌరవ్, సోదరుడు సతీష్‌లపేర్లు కూడా ఉన్నాయి. బిజెపినేత నరేంద్రకౌశిక్ బహదూర్‌ఘర్ మున్సిపల్ కార్పొరేషన్ ఛైర్మన్ సరోజ్‌రాథీ ముగ్గురు బంధువులు కూడా నిందితుల్లో ఉన్నారు. హత్య, నేరపూరిత కుట్ర వంటి సెక్షన్ల నమోదుచేసారు. అలాగే ఆయుధచట్టంకూడా ప్రయోగించి వారిపై కేసు రిజిస్టరు చేసారు.

ఈసందర్భంగా రాథికుమారుడు జితేంద్ర మాట్లాడుతూ తమకు ప్రాణహాని ఉందన్న హెచ్చరికలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. తానుసైతం నిఘాలోనే ఉన్నాయని, జిమ్‌కు వెళ్లడం కూడా మానుకున్నానని, నాసోదరులు కూడా ఉన్నారని, అనేకసార్లు తన తండ్రిపై హత్యాయత్నంచేస్తే రక్షించుకున్నామని అయితే హంతకులకు ఛాన్స్ వచ్చి బుల్లెట్లతో కాల్చిచంపారని ఆవేశంగా చెప్పాడు. తనకు సెక్యూరిటీని పెంచాలని రాథీ ఎస్‌పి, ముఖ్యమంత్రి ఖట్టర్‌నుకూడా కలిసారని, లిఖితపూర్వక దరఖాస్తులు డిజిపి, సిఐడి, ప్రిన్సిపల్ సెక్రటరీ, హోం మంత్రిత్వశాఖకు పంపించారని అయితే వారు తిరస్కరిస్తూ వచ్చారన్నారు.

తండ్రి హత్యలో స్థానిక బిజెపి నాయకుల హస్తం కూడా ఉందని, అంతేకాకుండా వారు అధునాతన ఆయుధాలు వాడారని ఇందుకుగాను హంతకులకు నిధులు అందాయన్నారు. బహదూర్ ఘర్‌లోని ఆయన ఇంటికి ఎస్‌యువిలో వస్తుండగా రైల్వే క్రాసింగ్ వద్ద ఆగిన సమయం చూసుకుని హంతకులు మరోకారులో వచ్చి బుల్లెట్లవర్షంకురిపించారు. దీనితో రాథీతోపాటు ఆయన అనుచరుడు ఒకరు చనిపోగా మిగిలిన అందరూ తీవ్ర గాయాలపాలయ్యారు.



## ప్రముఖ గజల్ గాయకుడు పంకజ్ ఉదాస్ కన్నుమూత

**ముంబై, ఫిబ్రవరి 26:** బాలీవుడ్‌లో గజల్, ప్లేబ్యాక్ సింగర్‌గా విశిష్ట గుర్తింపు తెచ్చుకున్న పంకజ్ ఉదాస్ సోమవారం కన్ను మూశారు. 72 ఏళ్ల వయసున్న ఆయన చాలా కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు ఒక నోట్‌ను విడుదల చేశారు. పంకజ్ ఉదాస్ కూతురు నయాబ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పద్మశ్రీ పంకజ్ ఉదాస్ ఫిబ్రవరి 26న కన్ను మూశారు. చాలా భారమైన హృదయంతో ఈ విషయాన్ని మీకు తెలియజెస్తున్నాం. ఇట్లు ఉదాస్ ఫ్యామిలీ' అని ప్రకటనలో పేర్కొన్నారు. కాగా పంకజ్ ఉదాస్ తన గాత్రంతో తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. బాగా పాపులారిటీ సంపాదించిన పాటల్లో 'చిట్టి అయీహై', 'చండీ జైసా రంగ్ తేరా', 'తోడి తోడి పియా కరో','ఎక్ త రఫ్ ఉస్కా ఘర్', 'ఆజ్ జింకే కరీబ్ హోతే హై' వంటి సాంగ్స్ ఉన్నాయి. పంకజ్ ఉదాస్ మరణవార్త విని అభిమానులు, పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ ప్లేబ్లాక్ సింగర్ సోనూ నిగమ్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సంతాపం తెలియ జేశారు. 'నా బాల్యంలో అత్యంత ముఖ్యమైన భాగం ఈ రోజు కోల్పోయాను. పంకజ్ ఉదాస్ గారిని కోల్పోతున్నాను. మీరు లేరని తెలిసి నా హృదయం విలపిస్తోంది. ఓం శాంతి' అంటూ రాసుకొచ్చారు.

## ఇడి విచారణకు కేజ్రివాల్ మరోసారి డుమ్మా

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) వి చారణకు ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోసారి డుమ్మా కొట్టారు. కేజ్రీవాల్ ఈడీ విచారణకు గైర్హాజర్ అవడం ఇది వరుసగా ఏడవసారి కావడం గమనార్హం. కాగా కేజ్రీవాల్ గైర్హాజరీపై ఆప్ నేతలు తమదైన శైలిలో ఘాటుగా స్పందించారు. ఈడీ పదే పదే తమ నేతకు సమన్లు జారీచేసే బదులు ఈ విషయమై సుప్రీం కోర్టులో జరుగుతున్న విచారణ గురించి తెలుసుకోవడం మంచిదని, దీనిపై న్యాయస్థానం నుంచి తుది నిర్ణయం వెలువడే వరకు వేచి చూడడం సరైనదని చెప్పారు. వచ్చే మార్చి నెల 16వ తేదీన సుప్రీం కోర్టులో దీ నిపై విచారణ జరగనున్నందున అప్పటి వరకు ఇడి ఎలాంటి సమన్లు జారీ చేయక పోవడం మంచిదని వారు వెల్లడించారు. గత ఏడాది నవంబర్ రెండవ తేదీన మొదటిసారి, డిసెంబర్ 21వ తేదీన రెండవసారి, ఈ ఏడాది జనవరి మూడవ తేదీన మూడవసారి, జనవరి 13వ తేదీన నాలుగవసారి, దీని తరువాత జనవరి 31వ తేదీన ఐదవసారి, ఫిబ్రవరి 14వ తేదీన ఐదవసారి, ఫిబ్రవ రి 22వ తేదీన ఏడవసారి ఇడి అధికారులు కేజ్రివాల్‌కు తాఖీదులు జారీ చేయడం తెలిసిందే. అయితే ఏ విచారణకు ఆయన హాజరు కాలేదు. ఈడీ తనకు నోటీసులు జారీ చేయడం అక్రమమని ఆయన కొట్టివేశారు.

## బుర్కినాఫాసోలో చర్చిపై ఉగ్రవాదుల దాడి

### 15 మంది మృత్యువాత

**ఊగడౌగా (బుర్కినాఫాసో), ఫిబ్రవరి 26:** పశ్చిమ ఆఫ్రికా దేశమైన బుర్కినా ఫాసోలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఓ కేథలిక్ చర్చిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రార్థనలకోసం చర్చికి వచ్చారు. ఆ సమయంలో చర్చిని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

## తొలి వేద గడియారం సిద్ధం

### త్వరలో అందుబాటులోకి..



**భోపాల్,ఫిబ్రవరి 26:** ప్రపంచంలోనే మొట్ట మొదటి వేద గడియారం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో రూపొందింది. దీనిని మార్చ్ ఒకటిన ప్రధాని నరేంద్ర మోడీ, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ సంయుక్తంగా కాళిదాస్ అకాడమీలో ప్రారంభించనున్నారు. వేద గడియారానికి సంబంధించిన ఇన్‌స్టలేషన్, టెస్టింగ్ వర్క్ పూర్తయింది. భారత ప్రామాణిక సమయాన్ని ఈ వేద గడియారంలో చూడవచ్చు. ఈ గడియారంలో ఒక గంట 48 నిమిషాలు.. ఈ గడియారం వేద సమయంతోపాటు వివిధ ముహుర్తాలను కూడా చూపిస్తుంది. ఉజ్జయినిలో క్రేన్ సాయంతో దాదాపు 80 అడుగుల ఎత్తులో వాచ్ టవర్‌పై దీనిని అమర్చారు. దీనిని ప్రధాన నరేంద్ర మోడీ మార్చి ఒకటిన ప్రారంభించనున్నారు. ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి డిజిటల్ వాచ్ కానుంది. ఇది భారతీయ ప్రామాణిక సమయం, గ్రీన్‌విచ్ మీన్‌టైమ్ మాత్రమే కాకుండా పంచాగంతో పాటు ముహుర్తాల గురించిన సమాచారాన్ని అందిస్తుంది. సూర్యోదయం, సూర్యాస్తమయాలే కాకుండా సూర్య, చంద్ర గ్రహణాల గురించి కూడా తెలియజేస్తుంది. కాగా వేద క్లాక్ రీడింగ్ కోసం మొబైల్ యాప్ రూపొందించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిని స్మార్ట్‌ఫోన్ కంప్యూట్, టెలివిజన్ తదితర పరికరాలను వినియోగించే అవకాశం త్వరలో అందుబాటులోకి రానుంది. ఈ వేద గడియారాన్ని వ్యవస్థాపించేందుకు ఉజ్జయినిలోని జివాజీ అబ్జర్వేటరీ సమీపంలో 85 అడుగుల ఎత్తైన టవర్‌ను నిర్మించారు.

## గాజా, వెస్ట్‌బ్యాంకులో హింస తీవ్రం

### పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా



**జెరూసలేం, ఫిబ్రవరి 26:** పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా చేశారు. గాజాతోపాటు వెస్ట్‌బ్యాంకులో హింస తీవ్రతరమవుతోన్న నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు మొహమూద్ అబ్బాస్‌కు రాజీనామా లేఖ అందజేశారు. 'గాజా స్ట్రిప్‌పై దురాక్రమణకు సంబంధించి చోటుచేసుకుంటున్నపరిణామాలు, వెస్ట్‌బ్యాంక్, జెరూసలేంలలో హింసాత్మక ఘటనలు తీవ్రతరమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నా. రాజీనామాను అధ్యక్షుడికి అందజేశాను' అని పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే పేర్కొన్నారు. హమాస్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరు ముగిసినతర్వాత .. ఇక్కడ రాజకీయ ఏర్పాట్ల గురించి పాలస్తీని యన్లలో ఒక ఏకాభిప్రాయం ఏర్పడటానికి వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. అయితే, రాజీనామా ఆమోదంపై అధ్యక్షుడి నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. పాలస్తీనా ఇన్వెస్టిమెంట్ ఫండ్ ఛైర్మన్‌గా ఉన్న మొహమ్మద్ ముస్తఫాను నూతన ప్రధానిగా నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది.

యుద్ధం ముగిసిన తర్వాత గాజా ప్రాంతాన్ని పాలించే రాజకీయ వ్యవస్థ నిర్మాణంపై ఇప్పటికే ప్రయత్నాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందు కోసం పాలస్తీనా అథారిటీని పునర్వ్యవస్థీకరించాలని అమెరికా భావిస్తోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే అంశంపై పాలస్తీనా అధ్యక్షుడిపై అగ్రరాజ్యం నుంచి తీవ్ర ఒత్తిడి ఉందనే వాదన ఉంది. పాలస్తీనా అథారిటీలో సంస్కరణలు చేపట్టాలంటే అనేక అడ్డంకులు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ప్రధాని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయండి

### కలకత్తా హైకోర్టు ఆదేశాలు



**కోల్‌కతా, ఫిబ్రవరి 26:** పశ్చిబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో మహిళపై గూండాలు లైంగికవేధింపులు పాల్పడ్డారని, వారి భూములను ఆక్రమించారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో కలకత్తా హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన తృణమూల్ కాంగ్రెస్ నేత షాజహాన్ షేక్‌ను అరెస్ట్ చేయకూడదని తాము ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని స్పష్టం చేసింది. అతడిని అరెస్టు చేసి తీరాల్సిందేనని పోలీసులను ఆదేశించింది. సందేశ్‌ఖాలీ వ్యవహారంపై టిఎంసి ఎంపి అభిషేక్ బెనర్జీ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో పోలీసులు చేతులను కోర్టు కట్టేసింది. అందుకే షాజహాన్‌ను అరెస్టు చేయలేకపోతున్నాం అని అన్నారు. సోమవారం ఈకేసు కలకత్తా హైకోర్టులో విచారణకు రాగా అభిషేక్ వ్యాఖ్యలను అమికస్ క్యూరీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అరెస్టు నిలుపుదలచేశారా? లేదా అన్నదానిపై స్పష్టతనివ్వాలని కోరారు.

దీనికి ధర్మాసనం స్పందిస్తూ మేం అరెస్టుపై ఎలాంటి స్టే విధించ లేదు. ఎఫ్ఐఆర్ నమోదైంది. అతడు నిందితుడిగా ఉన్నాడు. అలాంటప్పుడు అతడిని అరెస్టు చేయాల్సిందే అని స్పష్టం చేసింది. సందేశ్‌ఖాలీ వ్యవహారాన్ని హైకోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో షాజహాన్ షేక్, ఇడి, సిబిఐ, రాష్ట్ర హోం సెక్రటరీని పార్టీలుగా ఇంప్లీడ్ చేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. దీనిపై పబ్లిక్ నోటీస్ ఇవ్వాలని రిజిస్ట్రీని ఆదేశించింది. అతడిపై న్యాయపరమైన చర్యలు చేపట్టినట్లు ఆ నోటీసుల్లో పేర్కొనాలంది. అనంతరం తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

## భారత్‌లో పేదిరికం 5 శాతమే: నీతిఆయోగ్ వెల్లడి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్‌లో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతి ఆయోగ్ సిఇఒ బివిఆర్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు. 2022,23 మధ్య కాలంలో చేపట్టిన గృహ వినియోగ వ్యయ సర్వేను ఉటంకిస్తూ ఈ విషయాన్ని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల ఆదాయం పెరిగిందని నీతి ఆయోగ్ చేపట్టిన సర్వే తెలిపింది. 2011,12 నుంచి పోల్చి చూస్తే పట్టణాల్లో నెలవారీ సగటుఖర్చు 33.5శాతం పెరిగి రూ.3,510గా ఉందని, గ్రామాల్లో నెలవారీ ఖర్చు 40.42 శాతం పెరిగి రూ.2,008గా ఉందని స్పష్టం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆహారం కోసం తమ ఆదాయంలో 50 శాతం కంటే తక్కువ ఖర్చు చేస్తున్నట్లు సర్వే తెలిపింది. 2004,05లో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు చేసే ఖర్చుల్లో 91 శాతం వ్యత్యాసం ఉండేదని, ఇప్పుడది 71 శాతానికి తగ్గిపోయిందని నివేదిక వెల్లడించింది. ఇది అసమానతల తగ్గింపును సూచిస్తుందని సర్వే పేర్కొంది. ప్రజల్లో ప్రాసెస్డ్ ఫుడ్, పానీయాలు, పండ్లు, పాల వినియోగం విపరీతంగా పెరిగింది. ఇది సమతుల్య ఆహార వినియోగానికి సూచన అని సుబ్రహ్మణ్యం చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆరోగ్య సంరక్షణ, ఉచిత విద్య వంటి ప్రయోజనాలను సర్వేలో చేర్చలేదని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

## వాయనాడులో సిపిఐ రాజా సతీమణి అన్నీరాజా పోటీ



**తిరువనంతపురం, ఫిబ్రవరి 26:** భారత కమ్యూనిస్టుపార్టీ ఈసారి సార్వత్రిక ఎన్ని కల్లో కేరళలోని వాయనాడు లోక్‌సభ స్థానంనుంచి సిపిఐ అభ్యర్థిగా అన్నీ రాజాను పోటీకి దించుతోంది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బినయ్ విశ్వం ఈమేరకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. తిరువనంతపురంలో పార్టీ కార్య నిర్వా హక కమిటీ సమావేశం పూర్తయిన తర్వాత వివరాలను వెల్లడించారు. కేరళ లోని ఎల్డీఎఫ్‌లో సిపిఐ సిపిఎం మిత్రపక్షంగా కొనసాగుతున్న సంగతి తెలి సిందే. మొత్తం 20 లోక్‌సభ స్థానాల్లో సిపిఐ నాలుగుస్థానాల్లో పోటీచేస్తోంది. తిరువనంతపురం పరంగా కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ 2009 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిపిఐ సీనియర్ పార్టీ నాయకుడు పన్నియన్ రవీంద్రన్‌ను ఈస్థానంలో పోటీకి దించుతోంది. ఇక త్రిస్సూరులో బిజెపి సెలబ్రిటీ నేత సురేష్‌గోపి పోటీచేస్తారని తెలుస్తోంది. ఈస్థానంలో సిపిఐ అభ్య ర్థిగా మాజీమంత్రి విఎస్ సునీల్‌కుమార్ పోటీచేస్తారు. నాలుగో నియోజకవర్గం మావెలిక్కరలో సిపిఐ అభ్యర్థిగా సిఎ అరుణ్ కుమార్ పోటీలో ఉంటారని రాష్ట్ర కార్యదర్శి వెల్లడించారు. కన్నూరులోని ఇరిట్టి నివాసి అయిన ప్రముఖ మహిళా నాయకురాలు అన్నీరాజా వామపక్ష భావాలున్న క్రిస్టియన్ కుటుంబంనుంచి వచ్చారు. ప్రస్తుతం జాతీయ మహిళాసమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుత సిపిఐ ప్రధాన కార్యదర్శి డిరాజాకు సతీమణి కావడంవిశేషం. అంతే కాకుండా జాతీయ మండలిసభ్యురాలు. సిపిఐ ఎఐఎస్ఎఫ్ సభ్యురాలిగా ఆమె వామపక్ష రాజకీయాల్లో ప్రవేశించారు. గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ఇదే నియోజకవర్గంనుంచి 4.31 లక్షల ఓట్లతో గెలిచారు. సిపిఐ అభ్యర్థి పిపి సునీర్‌పై గెలిచారు. ఇటీవలే సీపిఐ రాహుల్‌కు వ్యతిరేకంగా వాయనాడులో పోటీ చేయాలని నిర్ణయించింది.



## జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో పూజలు

### జిల్లా కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు

**లక్నో, ఫిబ్రవరి 26:** ఉత్తరప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు కేసులో వారణాసి జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును సోమవారం అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఈ ప్రార్థనా మందిరం సెల్లార్లో పూజలు చేసుకునేందుకు హిందువులను అనుమతించేలా జిల్లా న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

ఉత్తరప్రదేశ్‌లో వారణాసిలో గల కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలో ఉన్న జ్ఞానవాపి ప్రార్థనా మందిరం విషయంలో యాజమాన్య హక్కుల కోసం కొన్నేళ్లుగా వివాదంజరుగుతున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే మసీదు ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులను ఆరాధించడానికి అనుమతివ్వాలంటూ కొంతమంది మహిళలు ఇటీవల కోర్టును ఆశ్రయించిన విషయం విదితమే. దీనిపై గతంలో విచారణ జరిపిన వారణాసి కోర్టు, మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అనంతరం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, సీల్ చేసిన వాజూఖానా మినహా, మసీదు ప్రాంగణమంతా కార్బన్ డేటింగ్, ఇతర పద్ధతులతో భారత పురావస్తు విభాగం (ఎఎస్ఐ) సర్వే చేసిన విషయం విదితమే.

ఈ సర్వేలో కీలక విషయాలు బయటపడినట్లు హిందువుల తరపు న్యాయవాది విష్ణు శంకర్ జైన్ ఇటీవల తెలిపారు. మసీదు కింద హిందూ ఆలయానికి సంబంధించిన అవశేషాలున్నట్లు నివేదిక పేర్కొందన్నారు. ఈ నేపథ్యంలో ప్రార్థనా మందిరంలో సీల్ చేసిన బేస్‌మెంట్‌లో పూజలు చేసుకునేందుకు కొద్దివారాల క్రితం వారణాసి కోర్టు అనుమతినిచ్చింది. కాశీ విశ్వనాథ ఆలయానికి చెందిన అర్చకులతో పూజలు చేయించాలని కోర్టు సూచించినట్లు హిందూ మహిళల తరపు న్యాయవాది విష్ణు వెల్లడించారు.

## అమెరికాలో భారత సంతతి వ్యక్తికి ప్రతిష్టాత్మక అవార్డు!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 26:** భారత సంతతికి చెందిన రీసెర్చర్ కంప్యూటర్ ఇంజనీర్‌ను అమెరికా ప్రతిష్టాత్మక వరించింది. టెక్సాస్‌లో అత్యున్నత అకడమిక అవార్డుగా పేరొందిన ఎడిత్ అండ్ పీటర్ ఓ డన్నెల్ అవార్డును ప్రొఫెసర్ అశోక్ వీరరాఘవన్‌కు అందచేశారు. ఈ అవార్డును ద టెక్సాస్ అకాడమీ ఆఫ్ మెడిసిన్, ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ యేటా అత్యుత్తమ పరిశోధనలు చేసిన వారికి ప్రతి యేటా అందిస్తుంది. అశోక్ వీర రాఘవన్ హూస్టన్‌లోని రైస్ యూనివర్సిటీకిచెందిన జార్జ్ ఆర్ బ్రౌన్‌స్కూల్‌లో ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇమేజింగ్ టెక్నాలజీలో చేసిన పరిశోధనలకు గాను వీరరాఘవన్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా వీర రాఘవన్ మాట్లాడుతూ అవార్డు అందుకున్నందుకు సంతోషంగా ఉంది. ప్రస్తుత ఇమేజింగ్ టెక్నాలజీలో చాలా సమస్యలున్నాయి. కాంతి ప్రసరించకుండా అడ్డంకులున్నచోట మనకు కావాల్సిన వాటిని చూడలేకపోతున్నాం. దీనిని అధిగమించేందుకు మేం చేసిన పరిశోధనలు చాలా వరకు పరిష్కారాన్ని కనుగొన్నాయి. ఉదాహరణకు కారు నడుపుతుంటే పొగమంచు వల్ల కాంతి పడకపోవడంతో ఎక్కువ దూరం రోడ్డును చూడలేకపోతున్నాం. విజిబిలిటీకి సంబంధించి ఇలాంటి సమస్యలు ఇక ముందు ఉండకపోవచ్చు అని తెలిపారు. అశోక్ వీరరాఘవన్ తన బాల్యాన్ని తమిళనాడులోని చెన్నైలో గడిపారు.

## సింహాలకు అక్బర్, సీత పేర్లు

### అధికారిపై వేటు

**అగర్తల, ఫిబ్రవరి 26:** పశ్చిమ బెంగాల్‌లోని శిలిగుడి సఫారీ పార్కులో అక్బర్, సీత పేర్లు కలిగిన మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడం ఇటీవల తీవ్ర వివాదానికి దారితీసిన విషయం విదితమే. వాటికి ఆ పేర్లు పెట్టడంపై కోల్‌కత్తా హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కాస్తా దుమారం రేపడంతో త్రిపుర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. రాష్ట్ర అటవీ వ్యవహారాల ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ప్రబిన్ లాల్ అగర్వాల్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. జంతువుల మార్పిడి కార్యక్రమం కింద బెంగాల్ అధికారులు ఫిబ్రవరి 12న త్రిపురలోని సిపాహీజలా జూపార్క్ నుంచి రెండు సింహాలను శిలిగుడి సఫారీ పార్కుకు తీసుకొచ్చారు. 'అక్బర్', 'సీత' పేర్లు కలిగిన ఆ మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచారు. దీనిపై విశ్వహిందూ పరిషత్ కోల్‌కత్తా హైకోర్టును ఆశ్రయించింది. రాష్ట్ర అటవీశాఖ అధికారులే వాటికి ఆ పేర్లు పెట్టారని, అవి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపించింది. వెంటనే ఆడ సింహం పేరు మార్చాలని డిమాండ్ చేసింది. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం, సింహాలకు ఆ పేర్లు పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది. అనవసర వివాదాలు ఎందుకు సృష్టిస్తారని ప్రశ్నించింది. వెంటనే వాటికి వారే పేర్లు పెట్టారని ఆదేశించింది.

దీనిపై బెంగాల్ ప్రభుత్వం స్పందిస్తూ త్రిపుర నుంచి తీసుకొచ్చేటప్పటికే వాటికి ఆ పేర్లు ఉన్నాయని, వాటిని మారుస్తామని కోర్టుకు తెలిపింది. ఈ వ్యవహారం వివాదాస్పదమవడంతో త్రిపుర ప్రభుత్వం చర్యలకు దిగింది. రాష్ట్ర వైల్డ్‌లైఫ్ చీఫ్‌గా ఉన్న అగర్వాల్‌ను వివరణ కోరగా, తాను ఆ పేర్లు పెట్టలేదని చెప్పారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా, బెంగాల్‌కు అప్పగించే సమయంలో డిస్పాచ్ రిజిస్టర్‌లో ఆయనే ఆ సింహాల పేర్లను అక్బర్, సీతగా నమోదు చేసినట్లు తెలిసింది. దీంతో అగర్వాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

## జయలలిత అక్రమాస్తుల కేసులో రూ. 100 కోట్ల జరిమానా

### బంగారు నగలు, ఆస్తుల విక్రయం ద్వారా చెల్లింపు

**చెన్నై, ఫిబ్రవరి 26:** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన 28 కిలోల బంగారు ఆభరణాలు వేలం వేసేందుకు రంగం సిద్ధమైంది. అక్రమాస్తుల కేసులో జయలలితకు బెంగళూరు ప్రత్యేక కోర్టు 2014లో నాలుగేళ్ల జైలుశిక్షతో పాటు రూ.100 కోట్ల జరిమానా విధించింది. జయలలిత మరణించి ఆరేళ్లు అయినా ఆమెకు విధించిన జరిమానా కట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఈ నేపథ్యంలో ఆమె ఆస్తులు విక్రయించి జరిమానా చెల్లించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆమె ఇంట్లోంచి అవినీతి నిరోధకశాఖ స్వాధీనం చేసుకున్న 28 కిలోల బంగారు నగలు, 800 కిలోల వెండి, వజ్రాల నగలు కోర్టుకు అప్పగించారు. వీటిని వేలం వేసి వచ్చిన సొమ్ము నుంచి జరిమానా చెల్లించాలని నిర్ణయించారు. ఇందు కోసం ఆ నగలను వచ్చే నెల ఆరేడు తేదీల్లో తమిళనాడు తీసుకొచ్చి హోంశాఖ కార్యదర్శికి అప్పగిస్తారు. వీటివిలువ దాదాపు రూ.40 కోట్ల వరకు ఉంటుందని అంచనా. మిగతా రూ.60 కోట్లను స్థిరాస్తులను వేలం వేయడం ద్వారా సమకూర్చనున్నారు. దీంతోపాటు కేసు ఖర్చు రూ.5 కోట్లను కూడా ఆస్తుల వేలం ద్వారా కర్ణాటక ప్రభుత్వానికి చెల్లించనున్నారు.

## అగ్నిపథ్‌తో యువతకు అన్యాయం

### రాష్ట్రపతి ఖర్గే లేఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** సైనిక దళాల్లో నియామకాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే విమర్శలు గుప్పించారు. ఈ పథకంతో దేశ యువతకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు ఆయన సోమవారం లేఖ రాశారు.

సాయుధ దళాల్లో శాశ్వత ఉపాధి కోరుకునే యువతకు అగ్నిపథ్‌తో అన్యాయం జరుగుతోందని ఖర్గే పేర్కొన్నారు. వారికి న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేఖలో కోరారు. సాయుధ బలగాల్లో శాశ్వత నియామ కాలను నిలిపివేయడంతో దాదాపు 2 లక్షల మంది యువత భవిష్యత్తులో అనిశ్చితి నెలకొందన్నారు. ఇది అనేక ఆత్మహత్యలకు దారితీసిందని ఖర్గే ఆరోపించారు. యువత సమస్యలు ఎదుర్కొంటుంటే చూస్తూ ఊరుకోలేమన్నారు. వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతి ముర్మును కోరారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే.. అగ్నిపథ్ విధానం రద్దు చేస్తామని ఖర్గే పేర్కొన్నారు. దాని స్థానంలో పాత నియామక పద్ధతిని పునరుద్ధరిస్తామన్నారు.

# దేశాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధాని మోడీ

## రూ.10.26 కోట్లతో ఆదోని రైల్వేస్టేషన్ అభివృద్ధి

### వర్చువల్ పద్ధతిలో బటన్ నొక్కి శిలాఫలకం ఆవిష్కరణ

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** దేశాభివృద్ధికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు రాజకీయ నేతలు, రైల్వే అధికారులు కొనియాడారు. ఈ నేపథ్యంలో సోమవారం దేశవ్యాప్తంలో భాగంగా ఆదోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో నూతన అభివృద్ధికి రూ.10.26 కోట్లతో కొత్త రైల్వే స్టేషన్, 3 లిఫ్టులు, ప్రయాణీకుల సౌకర్యార్థం మెరుగైన సౌకర్యాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ భారీ ప్రోగ్రాంలో పలువురు రాజకీయ నేతలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బిజెపి నాయకులు, రైల్వే అధికారులు

ఆదోని రైల్వే స్టేషన్ ఆధునీకీకరణ, నిర్మాణానికి ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో లైవ్‌లో బటన నొక్కి శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ అమృత్‌భారత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఆదోని రైల్వే స్టేషన్ మాట్లాడారు. రైల్వే ప్రయాణికుల సంక్షేమమే ప్రధాని ధ్యేయ మన్నారు. ప్రధాని ఆశయాన్ని గుర్తు చేశారు. రాబోయే కాలంలో విమానాలకు ధీటుగా రైల్వేల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇందుకు నిదర్శనమే వందేభారత్ రైలు అని పలువురు నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయశాంత, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, బీజేపీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, ప్రముఖ పారిశ్రామికవేత్త విట్టా రమేష్, ఆదోని రైల్వే స్టేషన్ సభ్యులు విజయ్‌కృష్ణ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ నాగరాజుగౌడ్, టీడీపీ భూపాల్‌చౌదరి, ఆదోని సబ్‌కలెక్టర్ శివ నారాయణశర్మ, డీయస్పీ శివనారాయణ, రైల్వే అధికారులు, గుంతకల్ డివిజన్ సీనియర్ డీఈ క్రిష్టప్ప, చీఫ్ ట్రావెలింగ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ ప్రహ్లాద, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎస్ఎం బాషా, సూపర్‌వైజర్ త్రిభువన్, ఇంజనీర్లు తేజేశ్వరరెడ్డి, రైల్వే ఎస్ఐ గోపాల్, ఆర్‌పీఎఫ్ ఎస్ఐ లక్ష్మణ్, రైల్వే సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన ఎపియుడబ్ల్యూజె ప్రతినిధులు

### - సమస్యలపై వినతిపత్రం అందచేసిన జర్నలిస్టులు



సోమవారం ఉండవల్లిలో చంద్రబాబును కలిసిన ప్రతినిధులు

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీయూడబ్ల్యూజె (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్) ప్రతినిధులు సోమవారం టిడిపి అధినేత చంద్రబాబును కలిశారు. జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందించారు. అందులోని అంశాలను మేనిఫెస్టోలో చేర్చాలని కోరారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జరనలిస్టులందరికీ అక్రిడిటేషన్, వెల్ఫేర్ ఫండ్ పునరుద్ధరణ, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై , మీడియా సంస్థలపై దాడులు అరికట్టాలని మహారాష్ట్ర తరహాలో ప్రత్యేక చట్టం, వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా, నామమాత్రపు ధరకు ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డుల పథకం పటిష్టత వంటి సుమారు 15 అంశాలతోకూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గత టిడిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను పునరుద్ధరించాలని కోరారు...జర్నలిస్టు యూనియన్ ప్రతినిధుల సమస్యలు విన్న చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.. వైకాపా ప్రభుత్వం జర్నలిస్టులకు రద్దుచేసిన పథకాలను మళ్లీ ప్రవేశపెడతామని అన్నారు.. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యూజె అధ్యక్షుడు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఐజెయు జాతీయ కార్యదర్శి సోమసుందర్, చావా రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు పద్య వైభవాన్ని చాటిచెప్పిన 'మాడుగుల'

### - శ్రీ దుర్గా సౌందర్యలహరి మహా శతావధానం కార్యక్రమంలో వక్తల ప్రశంసలు
### - అలవోకగా పూరణలందిస్తూ మన్ననలందుకున్న ద్విసహస్రావధాని మాడుగుల

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 26, ప్రభాత'వార్త' :** తెలుగుభాషకు స్వంతమైన అవధాన ప్రక్రియలో బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ తనదైన శైలిలో తెలుగు పద్యాన్ని, కవిత్వాన్ని కీర్తిపతాకగా నిలుపుతున్నారని వక్తలు ప్రశంసలందించారు. సోమవారం విజయవాడలో శ్రీ కనక దుర్గామల్లేశ్వర దేవస్థానం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ సంయుక్త నిర్వహణలో తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రారంభించిన శ్రీ దుర్గా సౌందర్యలహరి మహా శతావధానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్ ప్రసంగిస్తూ తెలుగుభాషకు స్వంతమైన ప్రక్రియ అవధానం అని అటువంటి అవధాన విద్యకు బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ కీర్తిపతాకంగా నిలుస్తున్నారంటూ కొనియాడారు. తెలుగు పద్యాన్ని, కవిత్వాన్ని రంగరిస్తూ నాగఫణిశర్మ చేసిన అవధానం తెలుగు పద్యాన్ని అమృతమయం చేస్తుందంటూ శ్లాఘించారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ నాగఫణిశర్మ పద్యాలు తేనెల వాన కురిపిస్తాయన్నారు. సాహితీ విన్యాసంగా కాకుండా యువతరానికి వ్యక్తిత్వ వికాస సాధనంగా అవధానం ఉపయోగిస్తుందన్నారు. ప్రత్యేకించి యువతరం ఇటువంటి కార్యక్రమంలో పాల్గొని స్ఫూర్తి పొందాలని సూచించారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నాగఫణిశర్మ మహాశతావధానం ద్వారా విజయవాడ సాంస్కృతిక రాజధాని అనే పేరు శాశ్వతమవుతుందన్నారు. దేవస్థానం పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు మాట్లాడుతూ ఇంద్రకీలాద్రిపై అమ్మవారికి పూజచేస్తున్న తీరులో ఐదు రోజులపాటు ఈ అవధాన సాహిత్య నివేదన ప్రక్రియ సాగుతుందన్నారు. ఈవో కెఎస్ రామారావు మాట్లాడుతూ అవధాన వాగ్గేయకారుడిగా నాగఫణిశర్మను వర్ణించారు. శతావధాని డా.పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, ప్రముఖ జర్నలిస్ట్ మా శర్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రారంభమైన అవధానంలో 30 మంది పృశ్చకులు అడిగిన దత్తపదులు, 15 మంది అడిగిన సమస్యలకు అవధాని అద్భుతమైన పూరణలు చేసి ఆహుతుల మన్ననలందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్యనీరాజనంలో కళాకారిణిలు ప్రదర్శించిన నృత్యాలు వీక్షకులను అలరించాయి.




సహస్రావధానంలో పృశ్చకుల ప్రశ్నలకు పూరణలందిస్తున్న బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ

కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్ పాల్గొని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ ఆశీస్సులందుకున్నారు.

**- శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర ఆలయంలో మహాశివరాత్రి కళ్యాణోత్సవం :** ఇంద్రకీలాద్రి దిగువ భాగమున మార్చి 8 నుండి 13 వరకు ధర్మరాజు ప్రతిష్ఠిత శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివార్ల (పాత శివాలయం) ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి కళ్యాణోత్సవంలో మార్చి 8న మహాశివరాత్రి, 9న రథం ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

# సార్వత్రిక మానవత్వాన్ని పెంపొందించుకోవాలి

### -ఆస్ట్రేలియాలోని ఫ్లిన్డర్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జిలియన్ డూలే

### - విసి ప్రొఫెసర్ రాజశేఖర్ అధ్యక్షతన ప్రారంభమైన మూడు రోజుల గ్లోబల్ సదస్సు




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు పెంపొందించుకునేలా సార్వత్రిక మానవత్వాన్ని చూపాలని ఆస్ట్రేలియాలోని ఫ్లిన్ డర్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జిలియన్ డూలే అన్నారు. వర్సిటీ లోని సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో యూజిసి సహకారంతో మార్జినాలిటీ అండ్ మల్టికల్చరల్ లిటరరీ లాండ్ స్కేప్ నరేటివ్స్ ఫ్రమ్ ఆస్ట్రేలియా అండ్ ఇండియా" అనే అంశంపై మూడు రోజుల గ్లోబల్ సదస్సు సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది.ప్రారంభ కార్యక్రమానికి సదస్సు డైరెక్టర్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య రాజశేఖర్ అధ్యక్షత వహించారు.ముఖ్యవక్త ప్రొఫెసర్ డూలే మాట్లాడుతూ సమాజంలో విద్వేషాలు,మారణకాండలు,జాతిపరంగా అనేక హింసలు జరుగుతూనే ఉన్నాయని వాటిని తొలగించి మానవత్వాన్న చూపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు.మరో కీలక వక్త అమెరికాలోని ఈస్ట్ కరోలైన యూనివర్సిటీ ప్రొఫెసర్ సియోడియల్ ఫ్రాంక్ హెచ్‌డిన మాట్లాడుతు బహుళ సాంస్కృతిక సమిళిత సమాజాన్ని పెంపొందించడడానికి సంగీతం,డ్యాన్స్,కీలకపాత్ర పోషిస్తాయని వాటిల్లోకి నేడు క్రీడలు కూడా వచ్చాయన్నారు.సదస్సు డైరెక్టర్,విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రతి దేశంలో ఏదో ఒక ప్రాంతంలో అణగారిన వారు అణగదొక్కబడుతూనే ఉన్నారన్నారు.ఇందులో భారతదేశంలోని దళితులు,ఆస్ట్రేలియాలోని అబార్జినల్స్,న్యూజిలాండ్ లోని మావోరీస్,అమెరికాలోని నల్లజాతీయులు ఇలా చాలామంది వివక్షకు గురవుతూనే ఉన్నారన్నారు.ఢిల్లీ వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఆర్కే ధావన్ మాట్లాడుతూ ఆస్ట్రేలియన్,ఇండియన్ సంస్కృతులు వారి జీవన విధానాల మధ్య సంక్లిష్టమైన సంబంధాన్ని వివరించారు.తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతూ రెండు దేశాల జీవవైవిధ్యం,సహజ వనరులపై మరింత లోతైన అధ్యాయనాలు జరగాలని,ప్రోత్సహకాలు బలపడాలని సూచించారు. సిఓ2 ఉద్గారాలను తగ్గించడానికి పర్యావరణం,ఓజోన్ క్షీణత ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి పరస్పర సహకార ప్రయత్నాలు వివరించారు.మరో వక్తగా పాల్గొన్న కలకత్తాలోని యూనివర్సిటీ ఆఫ్ బుర్ద్వాన్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ అంషుమన్ కర్ మాట్లాడుతూ ఆస్ట్రేలియా అధ్యయనాల పరిధిని విస్తృతం చేసేలా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడిస్ చేస్తున్న పరిశోధనలు అభినందనీయమన్నారు.రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ,ఇంగ్లీష్ విభాగాధిపతి ప్రొపెసర్ జి.చెన్నారెడ్డి తదితరుల మాట్లాడారు.

# ఖడ్గవలసలో వందతులాల బంగారం చోరీ!

**గరుగుబిల్లి, ఫిబ్రవరి 26 (పార్వతీపురం మన్యం జిల్లా) ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండల పరిధిలోని ఖడ్గవలస కూడలి వద్ద భారీ దొంగతనం జరిగింది.ఇక్కడి మెయిన్



రోడ్డుకు ఆనుకుని ఉన్న రైస్ మిల్లు యజమాని కిమిడి శ్రీరామూర్తి ఇంటిలో తెల్లవారు ఝామున ఉదయం ఐదు గంటల సమయంలో చొరబడి దొంగతనం చేశారు. ఐదుగురు దుండగులు ఇంటిలో ప్రవేశించి సీసీ కెమెరాలను కట్ చేసి డివిఆర్ బాక్స్‌ను దొంగిలించి ఇంటిలో ఉన్న భార్యాభర్తలపై తెగబడ్డారు. ఇంటి యజమాని శ్రీరామ్మూర్తిని రెండు కోట్ల రూపాయలు ఇస్తావా లేదా అని, లేకపోతే నీ మిల్లు క్లోజ్ చేయమంటావా బెదిరించారు.అంతటితో ఆగకుండా వారి వద్ద నుంచి బీరువా తాళాలు లాక్కొన్ని బార్యా భర్తల నోటికి ప్లాస్టర్ అంటించడంతో పాటు పిడిగుద్దుల వర్షం కురిపించారు. శ్రీరామమూర్తి భార్య భాగ్యరత్నం దగ్గర ఇద్దరు దుండగులు, అలాగే కిమిడి శ్రీరామ్ మూర్తి దగ్గర ఒక దుండగుడు కాపలా ఉండి మిగిలిన ఇద్దరూ తాళాలుతో బీరువా తెరచి వంద తులాల బంగారం, యాభై వేల రూపాయల నగదును దొంగిలించి పరారయ్యారు.

ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు విచారణ ప్రారంభించారు. పాలకొండ డిఎస్పీ జీవి కృష్ణారావు ఆధ్వర్యంలో ఆరు బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. సినీ ఫక్కీలో జరిగిన ఈ సంఘటనతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ సంఘటనకు సంబంధించిన కేసులో సిఐ కె.మురళీధర్‌తో పాటు గరుగుబిల్లి ఎస్.ఐ వైఅమ్మన్నరావుతో మరికొంత మంది పోలీసు సిబ్బంది దర్యాప్తు వేగవంతం చేశారు.

# ఎపిపిఎస్సి గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష కీ విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష కీ ని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సోమవారం విడుదల చేసింది.897 గ్రూప్-2 పోస్టు ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఈ ప్రాథమిక కీ ని విడుదల చేసారు.నిన్న రాష్ట్ర వ్యాప్తంగా 1327 కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వఇంచారు.పరీక్షలకు 4,63,517 మంది హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు.వారిలో 4,04,037 మంది అంటే 87.17శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో ఎస్‌బిఐ పోవోస్ మెయిన్స్‌కు హాజరు కావాల్సివుంది..వారికి ఎస్‌బిఐ మార్చి మొదటివారంలో జరిగే మెయిన్స్‌కు హాజరయ్యేందుకు అవకాశం కల్పించినట్లు సమాచారం.ఈ క్రమంలో 24గంటల లోపు వ్యవధిలోనే గ్రూస్-2 ప్రిలిమనరీ కీని ఏపీపీఎస్సీ విడుదల చేసింది. స్క్రీనింగ్ పరీక్షా ఫలితాలను ఐదు నుంచి ఎనిమిది వారాల్లో ప్రకటించే అవకాశం ఉందని ఏపీపీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్ పరీక్షను జూన్,జూలై నెలల్లో నిర్వహించ అవకాశం ఉంది.ఈ ప్రాథమిక కీపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి27 నుంచి 29 వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాలని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. పోస్టు/వాట్సప్/ ఎస్ఎంఎస్/ ఫోన్/ వ్యక్తిగతంగా సమర్పిస్తే పరిగణనలోక తీసుకోమని ఏపీపీఎస్సీ స్పష్టీకరించింది.

# శ్రీకాళహస్తిలో శివరాత్రి తిరునాళ్లకు ముస్తాబులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మహాశివరాత్రి తిరునాళ్ళకు ముస్తాబౌతుంది. ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాల పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగుతున్నాయి.ఇప్పటికే దేవస్థానం అధికారులు పనుల నిర్వహణలో తలమునకలై ఉన్నారు.ఇప్పటికే పనుల నిర్వహణ, ఇప్పటి వరకు జరిగిన పనులు చేపట్టాల్సిన పనులకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలితో కలసి సమావేశం నిర్వహించి సూచించారు.కాగా జిల్లా కలెక్టర్, ఎస్‌పిలు సమీక్షించనున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన మాత్రమే ఆలయంలో దర్శనాలు. మిగిలిన 12 రోజులు గ్రామోత్సవాలకే ప్రాధాన్యత. ఈ ఏడాది మహాశివరాత్రికి అధికారులందరూ కొత్త వారే. ఆలయ ఇఒ నాగేశ్వరరావు రెవెన్యూశాఖ నుంచి వచ్చారు. ఇక డివైయస్‌పి ఉమామహేశ్వరరెడ్డి కొత్తే. ఇక శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ నరసింహారావు కొత్తవారే.జిల్లాలో పరిస్థితి పరిశీలిస్తే జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ. ఎస్‌పి మల్లికా ఖార్గే కూడా కొత్తవారే.మహాశివరాత్రి అంటే అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తే విజయవంతం అవుతుంది.ఇప్పటికే జిల్లా, స్థానిక అధికారులతో సమీక్షలు జరిపి ఉండాలి.కానీ మరో మూడు రోజుల్లో సమావేశాలుంటాయని చెబుతున్నారు.



కొత్తగా రూపుదిద్దుకుంటున్న ధూర్జటి కళాప్రాంగణం

**ఏర్పాట్లతో తలమునకలు:** ఈ మేరకు ఆలయ ఇఒ వియస్ నాగేశ్వరరావు కొత్తగా వచ్చారు. వచ్చినప్పటి నుంచి ఆయన మహాశివరాత్రి ఏర్పాట్లును తమ సిబ్బందితో అమలు చేస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కొత్త అయినా ఆయనా రేయింబవళ్ళు నిద్రాహారాలు మాని పరుగులు తీస్తున్నారు. పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులు పరుగులు తీస్తున్నారు. భక్తుల బస సదుపాయాలకు, సాంస్కృతిక వేదిక రూపకల్పనతో పాటు పార్కింగ్, సిసి కెమెరాల ఏర్పాటు, స్వర్ణముఖి నదిలో భక్తులకు స్నానాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పనుల్లో వేగం పెరిగింది. ఇప్పటికే దాదాపు పనులు సగం పూర్తి కావచ్చాయి. గతంలో పని చేసిన ఇఒల హాయం కన్నా ప్రస్తుత ఇఒ హయాంలో ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది వేగంగా పనుల నిర్వహణలో చొరవ చూపుతున్నారు. ఓ వైపు దాతలతో చర్చించుకుంటూ పనులు చేస్తున్నారు. 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు చురుగ్గా సన్నాహాలు చేపట్టారు. : శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్లో ఈ ఏడాది కొత్తదనంగా ఉండాలని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో కసరత్తు చేస్తున్నారు. ఆలయంలో ఉత్సవాల నిర్వహణలో ఎంతో ఆపార అనుభవం ఉన్న ఎఇఒలతో పర్యవేక్షిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటులో కొత్త కళాకారుల్ని ఆహ్వానించుటకు తీర్మానించారు.ఉత్సవంలో ప్రధాన ఐదురోజుల్లో పంచవాయిద్యాలు, హైదరాబాదు బ్యాండు మేళాలు, ఇంద్రజాల ప్రదర్శనలు,బుట్టబొమ్మలు, కీలు గుర్రాలు, కరగాటం,గోవిందం గొడుగులు, భజన బృందాలు,పందరి భజనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు.

# సుప్రీంకోర్టులో చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్ విచారణ వాయిదా !

**విజయవాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు సుప్రీం కోర్టు సోమవారం స్వల్ప ఊరటను కల్పించింది. ఈ కేసులో చంద్రబాబుకు మంజూరు చేసిన బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ సీఐడీ వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బేలా ఎం.త్రివేది,జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ఎన్నికల వ్యవహారాల్లో ఫుల్‌బిజీగా ఉన్న చంద్రబాబుకు విచారణ వాయిదా పడటం ఈ సమయంలో కొంత మేరకు ఊరటగా నిలిచిందంటున్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును నిందితునిగా ఏపీ సీఐడీ పేర్కొంది.గత ఏడాది సెప్టెంబర్‌లో చంద్రబాబును అరెస్ట్ చేసారు.ఆ తరువాత చంద్రబాబుకు విజయవాడలోని ఏసీబీ కోర్టు రాజమండ్రి కేంద్ర కారాగారంలో జ్యూడిషియల్ రిమాండ్‌ను విధించింది. ఈ క్రమంలో ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఇదే సమయంలో ఆయన బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ క్రమంలో తొలుత హైకోర్టు ఆయన బెయిల్ మంజూరు చేయలేదు.తదుపరి ఆయన ఆరోగ్య కారణాలతో బెయిల్ ఇవ్వాలని హైకోర్టును తన న్యాయవాదులను అభ్యర్ధించరు.దాంతో ఆయనకు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసారు.తరువాత హైకోర్టు ఆయనకు రెగ్యూలర్ బెయిల్‌గా మార్చింది. దీంతో చంద్రబాబు బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఏపీ సీఐడీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది.దీనిపై ఇప్పటికి పలు మార్లు విచారణ వాయిదా పడుతూ వచ్చింది.నేడు దీనిపై తుది విచారణ జరుగుతుందని భావించినప్పటికి సుప్రీం కోర్టు మూడు వారాలు విచారణను వాయిదా వేసింది.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు రైతులు దుర్మరణం

### మిర్చి అమ్ముకోవడానికి వెళుతూ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త** మండల పరిధిలో నాగలాపురం గ్రామానికి చెందిన రైతులు ఆదివారం తమ పొలాల్లో పండించిన బ్యాడిగి మిర్చిని అమ్మేందుకు టెంపోలో తీసుకెళ్లారు. అర్ధరాత్రి దాటిన తర్వాత దావనగేరి సమీపంలో టెంపో బోల్తా పడడంతో టెంపోలో ఉన్న రైతులు మస్తాన్,పెద్ద యంకన్న,ఆటో ఈరన్నలు మిర్చిసంచుల కింద పడి ఊపిరి ఆడక తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరు రైతులు తీవ్ర గాయాలతో బయటపడగా వారిని హుటాహుటిన దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. ఏడాది అంతా కష్టపడి అప్పులు చేసి పంటను కంటికి రెప్పలా కాచుకుని తీరా కోతకొచ్చిన సమయంలో చేనులో పండిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్‌కు వెళ్లే సమయంలో ఇలా ఘోర రోడ్డు ప్రమాదం జరగడంతో రైతుల కుటుంబ సభ్యులు బోరున విలపించారు. గంటల వ్యవధిలోనే కళ్లెదుట ఉన్న తమ కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంపై మృతుల బంధువులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ ప్రమాదంలో గ్రామంలో ముగ్గురు రైతులు అక్కడికక్కడే మృతిచెందడమే కాకుండ మరో ఇద్దరు రైతులు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలు కావడం పట్ల గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. భూమినే నమ్ముకున్న రైతులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం పట్ల వైసిపి,టిడిపి నాయకులు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సిఎం రెండు హెలికాప్టర్లను నిలుపుదల చేయాలి

### టిడిపి నేత అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్ ఎన్నికల ప్రచారం కోసం రెండు హెలికాప్టర్‌లను అద్దెకు తీసుకోవటాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాశారు.. ఒక్కో హెలికాప్టర్‌కు నెలకు రూ.1.92 కోట్లు చొప్పున రెండింటికీ రూ.3.84 కోట్లు ఖర్చు ప్రజాధనం వృధా చేస్తారా? అని పేర్కొన్నారు.. 2024 సాధారణ ఎన్నికల్లో జగన్‌రెడ్డి తన పార్టీ ప్రచారం కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటం దుర్మార్గం అని తెలిపారు..

ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే ఎన్నికల నియమావళి అమలులోకి వస్తుందన్నారు.. ఎన్నికల నియమాళిని అధికారంలో ఉన్న ఆపద్ధర్మ ప్రభుత్వం నిబద్ధతతో అమలు పర్చాలన్నారు.. ఎన్నికల నియమావళి ప్రకారం వాడరాదని తెలిపారు.

# చేసేదేమీ లేక చంద్రబాబుపై జగన్ విమర్శలు

### -టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు 14ఏళ్ల సిఎంగా చిత్తూరు జిల్లాకు ఏంచేశారన్నది ప్రజలందరికీ తెలుసు అని, కుప్పం ప్రజలు చంద్రబాబును 35ఏళ్ల ఓట్లు వేసి గెలిపించారంటే ఎంత అభివృద్ధి చేశారన్నది అర్థం చేసుకోవాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు.. చంద్రబాబు వయస్సుకు కూడాగౌరవం ఇవ్వకుండా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కుప్పంపర్యటనలో మాట్లాడటం సబబు కాదని అన్నారు. తెదేపా హయాంలోన కుప్పం ప్రాంతానికి నీళ్ల వచ్చేలా 90శాతం హంద్రీనీవా పనులు పూర్తిచేశారన్నారు. మిగిలిన పదిశాతం పనులు పూర్తిచేయటానికి వైకాపా ప్రభుత్వానికి ఐదేళ్ల పట్టిందన్నారు.. కుప్పంకే కాదు, పులివెందులకు కూడా నీళ్ల ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు.

# ఎన్నికల స్టంట్‌లో భాగమే కుప్పంలో జగన్‌రెడ్డి తిప్పలు

### టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా



**అమరావతి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధి:** కుప్పంలో జగన్‌రెడ్డి అబద్ధాలు, అసత్యాలతో బడాయి ప్రకటనలు చేస్తున్నారని, కుప్పంకు నీళ్లు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అనానవరు.. 672 కి.ఈమ హంద్రీనీవా పనులు చేశానని సిగ్గులేకుండా జగన్‌రెడ్డి ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు..సోమవారం టిడిపి జాతీయ కార్యాలయంలో దేవినేని మీడియాతో మాట్లాడారు.. 13శాతం పెండింగ్ పనులు చేయటానికి 57 నెలల కాలం పట్టిందా? అని ప్రశ్నించారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ మీద రూ.30 కోట్లు పనులు చేసి డబ్బా కబుర్లు చెబుతున్నారని దుయ్యబట్టారు.. కుప్పం బ్రాంచ్ కెనాల్ చంద్రబాబు హయాంలో 87శాతం పనులు పూర్తిచేస్తే, మిగిలిన పనులు పూర్తిచేయలేని అసమర్థ సిఎం జగన్ అని అన్నారు.. రూ.3వేల కోట్లకు ఖర్చుచేసి అవుకు టన్నెల్ పనులు పూర్తిచేసి పులివెందులకు నీళ్లిస్తాననే హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడుని తిట్టాలనే ఉద్దేశ్యంతో కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు 57నెలలు పక్కనపెట్టారన్నారు.. పనులు చేసిన కాంట్రాక్టర్, ఏజెన్సీలపై కక్షపూరితంగా వ్యవహరించారని అన్నారు. ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలనే ప్రయత్నంలో భాంగా హంద్రీనీవా కాలువకు నీళ్ల తేవటం చేతగాక, కర్నూలు, అనంతపురం, చిత్తూరు తాగటానికి హంద్రీనీవా నీళ్ల తేలేని సిఎం జగన్ అని అన్నారు.అయిదేళ్ల టిడిపి హయాంలో రూ.68,293 కోట్లు జీతభత్యాలు, పెండింగ్ బిల్లులు రూ.3వేల కోట్లు పోతే, రూ.22,106కోట్లు మాత్రమే ఖర్చుచేశారన్నారు.

# ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

**విజయివాడ,ఫిబ్రవరి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్పీకరు తమ్మినేని సీతారామ్ 8మంది ఎంఎల్‌ఏలపై అనర్హత పిటిషన్ తీసుకున్నట్లు సమాచారం వైకాంగ్రెస్ ఫిర్యాదుపై ఉండవల్లి శ్రీదేవి,ఆనం రామనారాయణరెడ్డి.కొటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి భాస్కరరెడ్డిలపై సమగ్ర విచారణ,వారిపై చీఫ్‌విఫ్ ఇచ్చిన ఫిర్యాదులోని అంశాల ఆధారంగా స్పీకరు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

అదే విధంగా టీడీపీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరణం బలరామం..వల్లభనేని వంశీ, మద్దాలగిరి,. వాసుపల్లి గణేష్ అనర్హత వేటు వేసినట్లు సమాచారం.ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన ఈ రాత్రికే విడుదల కావొచ్చు అంటున్నారు.



## రాజీవ్ గృహకల్ప నివాస సముదాయాలకు నిర్మించిన మంచినీటి ట్యాంకును ప్రారంభించిన అడారి



**91 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ**

8లో



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు, విశాఖ పార్లమెంట్ ఇన్చార్జి శ్రీభరత్

## ప్రజావాణిను ఉపయోగిద్దాం- నగర కాలుష్యాన్ని అరికడదాం


**నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ**



8లో

## అమృతభారత్ పథకంలో యలమంచిలి స్టేషన్ అభివృద్ధి..

**కేంద్రం ప్రకటించిన విశాఖ రైల్వే జోన్ ఏమైంది..? -ప్రశ్నించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు**



యలమంచిలి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా ప్రజల సౌకర్యాం రైల్వే స్టేషన్ ఆధునికరణ రైల్వే అండర్ గ్రౌండ్ ఆంధ్రప్రదేశ్‌లోని 3150కోట్లు వెచ్చించి సుందరంగా తయారు చేసింది అని స్థానిక శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజ అన్నారు. విశాఖపట్నం, రైల్వే జోన్ ప్రకటించారని కానీ అంతవరకు అది కార్యరూపం దాల్చలేదని విశాఖపట్నం రైల్వే పరిధిలో వస్తున్న ఆదాయమంత వరసకు వెళ్ళిపోతుందని ఎప్పటికైనా ప్రధానమంత్రి రైల్వే అధికారులు వెంటనే రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని ఎలమంచిలి రానున్న రోజుల్లో నగరంగా తయారవుతుందని చుట్టుపక్కల అచ్చుతాపురం ప్రాంతంలో భారీ వర్షం లో ఉన్నాయని రాబోయే రోజుల్లో ఇంకా పెరుగుతాయని రాబోయే రోజుల్లో ఇంకా పెరుగుతాయని వాటి ని ఘనంగా ఎలమంచిలి పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎలమంచిలి పట్ ణానికి ఇప్పటికే పలుమార్లు రైల్వే అధికారులు వెంటనే రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని ఎలమంచిలి రానున్న రోజుల్లో మహానగరంగా తయారవుతుందని చుట్టపక్కల అచు ్చతాపురం ప్రాంతంలో భారీ వర్షం లో ఉన్నాయని రాబోయే రోజుల్లో ఇంకా పెరుగుతాయని వాటి ఘనంగా ఎలమంచిలి పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎలమంచిలి పట్టణానికి ఇప్పటికే పలుమార్లు రైల్వే అధికారులకు ఎంపీ ద్వారా వినతి పత్రాలు సమర్పించామని రైలు కొన్నిమిగతా 8లో

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు



10లో

# ఈ ఎన్నికలు దోపిడీ దొంగలకు సామాన్యులకు మధ్యజరిగే యుద్ధం

**భావితరాల భవిష్యత్ బాగుండాలంటే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వమే మళ్లీరావాలి -భరత్‌ను గెలిపించే బాధ్యత అందరూ తీసుకోవాలి -జగన్మోహన్‌రెడ్డికి అత్యంత అభిమానపాత్రుడు అమర్నాథ్ -అనకాపల్లి సిద్ధం సభలో వైసిపి ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి వెల్లడి**



8లో



## బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టిన లోకల్ లీడర్స్ ఏపీలో కూడా అదే జరిగిందా....!

**వాలంటీర్లకు ఇచ్చిన గౌరవం కూడా మాకు ఇవ్వడం లేదు.. -ఈ రోజు గుర్తు వచ్చామా -మా వాళ్లే ఓట్లు వేయిస్తారు - వేయించుకోండి..**

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఆసక్తిగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు పని చేస్తున్నాయి. తాజాగా టీడీపీ- జనసేన పార్టీలు పొత్తులో భాగంగా 118 స్థానాల అభ్యర్థుల ఫస్ట్ లిస్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. టీడీపీకి 94, జనసేనకు 24 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు నాయకుల లిస్ట్ విడుదల చేశారు. దీంతో వైసీపీ పార్టీకి టెన్షన్ మొదలైందని పొలిటికల్ సర్కిల్లో చర్చనీయాంశంగా మారింది.

**వైసీపీ అప్రమత్తం...**

టీడీపీ-జనసేన ఫస్ట్ లిస్టు విడుదల చేయడంతో వైసీపీ పార్టీ అప్రమత్తమైంది. ఎందుకంటే వైసీపీ పార్టీలో లోకల్ టెన్షన్ మొదలైంది. స్థానిక నేతలు ఓట్లు ఎవరికి వేయిస్తారనే అనుమానం వైసీపీకి మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నాయకులను వైసీపీ ప్రభుత్వం వచ్చాక పట్టించుకోలేదని తాము పెట్టిన వాలంటీర్లకు ఇచ్చిన గౌరవం కూడా తమకు ఇవ్వలేదని వైసీపీ నాయకులు లో లోపల మదనపడుతున్నట్లుగా తెలుస్తుంది అలానే వాలంటీరీ వ్యవస్థను కూడా లోకల్ నాయకత్వంలో పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని కొంతమంది వైసీపీ నాయకులు బాహాటంగానే మిగతా 11లో

## ప్రభుత్వ పాలనకు, ప్రజలకు మధ్య వారధులు వాలంటీర్లు : ముత్తంశెట్టి



8లో

## పార్లమెంట్ బీసీ సెల్ మీటింగ్ నిర్వహణ





తెదెపా విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు : పార్లమెంట్ కన్వీనర్ శ్రీభరత్

8లో

క్రికెట్ టోర్నీలో పాల్గొని క్రీడాకారులను అభినందించి

## బహుమతులు ప్రధానం

**తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త, ఎంపీ ఎంవివి**



విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

వాల్తేరు లయన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3రోజుల నుంచి క్రికెట్ లీగ్ పోటీలు పెదవాల్తేరు ఆంధ్రయూనివర్సిటీ మైదానంలో తుది దశకు చేరుకున్నాయి ఆంధ్రయూనివర్సిటీ మిగతా 8లో

ప్రముఖ సినీ నటి రేష్మి గౌతమ్‌చే సీఎంఆర్ ఫ్యాషన్స్‌లో

## రినీ కాస్మెటిక్స్ ప్రొడక్టు ఆవిష్కరణ




8లో

## వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్‌గా ఎస్.చంద్రమౌళి



విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (వీఎంఆర్‌డీఏ) చైర్‌పర్సన్‌గా ఎస్ చంద్రమౌళి నియమితులయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎం సెక్రటరీ కె ధనుంజయ్యరెడ్డి చంద్రమౌళిని చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రమౌళి గతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జిగా పనిచేశారు. విశాఖలో బిల్డర్‌గా ఆయనకు మంచి పేరుంది.

యాదవ భవన శంకుస్థాపనకు

## చైర్మన్‌ను పిలవలేదేం..?

**యాదవకులకు ఒడిపోయే సీట్లే ఇచ్చిన వైసీపీ : జనసేన విశాఖ ఇన్‌చార్జి వంశీకృష్ణ**



పీలాకు టికెట్ ఇవ్వకుంటే

## మూకుమ్మడి రాజీనామా



విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కు అనకాపల్లి అసెంబ్లీ టికెట్ ఇవ్వకుంటే మూకమ్మడి రాజీనామా చేస్తామని టీడీపీ నేతలు కార్యకర్తలు స్పష్టం చేశారు. ఆదివారం కశింకోట గ్రామంలో కాండ్రేగుల సతీష్ ఇంటి వద్ద టీడీపీ మండల స్థాయి నాయకులు విలేకర్లుతోమిగతా 8లో

## రూ.100కోట్లతో గీతం 'మూర్తి' పరిశోధనా కేంద్రాలు

**వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం**




8లో

## పంచాయితీల హక్కులను కాల రాయెుద్దు



అనకాపల్లి కలెక్టరేట్ వద్ద సర్పంచ్‌ల సంఘం ధర్నా -ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి అమరన్నాథ్‌లకు వినతి

8లో

## అరాచక శక్తులతో పోరాటానికి సిద్ధం

**ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి**



10లో

## ప్రజారవాణాను ఉపయోగిద్దాం-నగర కాలుష్యాన్ని అరికడదాం

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

వారంలో ఒక్కరోజు ప్రజారవాణాను ఉపయోగించి విశాఖ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి. జీవీఎంసీకి ప్రజా రవాణా అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో మేయర్ ప్రయాణించారు. నగర జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తమ క్యాంప్ కార్యాలయం నుంచి సైకిల్ పై జీవీఎంసీకి చేరుకొని అందరికీ స్ఫూర్తి నిచ్చారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసీ యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించే నిర్ణయం మేరకు జివిఎంసీ ఉద్యోగులతో పాటు అందరము ప్రజా రవాణాలఉపయోగిస్తామన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు కళాశాలలు యాజమాన్యం పరిశ్రమల యాజమాన్యాలు స్వచ్ఛంద సంస్థలు నగరప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజారవాణాను వ్యవస్థను ఉపయోగించడంవలన విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణను పూర్తిగా నియంత్రించుటకు అందరూ సహకరించాలని కోరారు.

## రాజీవ్ గృహకల్ప నివాస సముదాయాలకు నిర్మించిన మంచినీటి ట్యాంకును ప్రారంభించిన ఆడారి

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

సోమవారం ఉదయం 57వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ ఆధ్వర్యంలో ఆశావాణి పాలెం లోని రాజీవ్ గృహకల్ప నివాస సముదాయాలకు 29 లక్షల రూపాయలతో నిర్మించిన మంచినీటి పైపులైను నిర్మాణాన్ని శిలాఫలకం ఆవిష్కరించి వైయస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ప్రారంభించారు. అదేవిధంగా 91మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి పైపులైను నిర్మించడం జరిగిందన్నారు. విద్య వైద్య ఆరోగ్యం రంగాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుం దన్నారు. నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కనిపించడం జరిగిందని ఇంకా మిగిలి ఉన్న పనులు కూడా త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని ప్రజలకు స్పష్టం చేశారు. అవినీతికి పరాకాష్ట చంద్రబాబునాయుడు అని ఆయన విమర్శించారు. ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే గెలిపిస్తే అభివృద్ధి ఏంటనేది చూపిస్తానని ఆయన అన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను ప్రశంస పత్రాలు అందించి సత్కరించారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పిన్నింటి అప్పలరాజు, ఇన్చార్జి సిహెచ్ శ్రీనివాసరావు క్లస్టర్ ఇంచార్జి పల్ల ఎర్ని కుమార్ బాకీ శ్యాం కుమార్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్లు, రాము దశావంతారం, బుజ్జమ్మ, భోగేశు, రాజు యాదవ్ సుధాకర్, సూర్యనారాయణ ఆర్పీలు, మంగా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలనకు ప్రజలకు మధ్య వారదులు వాలంటీర్లు అంటున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నడిపిస్తున్న 1,2, 3, 4 వార్డులకు సంబంధించిన వాలంటీర్లుకు సేవా పురస్కారాలు అందించే కార్యక్రమంలో తగరపువలస బంతాట మైదానంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ను సేవాలను కుల మత వర్గ లింగ రాజకీయ అనుబంధాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుల ఇంటి ముంగిటకు నవ రత్నాలు రూపంలో చేయివేసి ప్రజల జీవన ప్రమాణాలున పెంపొందించెలా చేసే వారిది ఈ వాలంటీర్లు అంటున్న కొప్పల ప్రభావతి కార్యక్రమంలో భాగంగా అవంతి కరోనా సమయంలో కూడా నిరంతరం సేవలు అందించిన వాలంటీర్లు ను అభినందించి మీ సేవలు ఎనలేనివని కొనియాడారు. అక్కరమాని రామానాయుడు అనంతరం కార్యక్రమం ను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది తమ తమ పరిధిలో ఉన్న 50ఇళ్ళులో గడపగడపకు వెళ్ళి విశిష్ట సేవలు అందిస్తున్న వాలంటీర్లు పని తీరును అభినందిస్తూ ప్రతీ ఏడాది వారిని సనా ్మనించి వారికి పురష్కారాలు అందించడం చాలా సంతోషించదగ్గ విషయం అని గ్రామాలే మన దేశానికి పట్టు కొమ్మలు రైతు బాగుంటెనే దేశం బాగుంటుంది దేశం బాగుంటేనే దేశం బాగుంటుంది. దేశం బాగుంటేనే రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలు బాగుంటారనే ధృడమైన సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన పాదయాత్రలో 13జిల్లాల్లో ప్రజలు పడే సమస్యలు ఇబ్బందులు నేరుగా తెలుసుకొని ప్రతీ ఒక్కరికీ గడప గడపకు వెళ్లి ఎలాంటి వివక్షకు అవినీతికి ప్రాంతాలు పార్టీలు, కులాలు మతాలు, అనేది ఏదీ తావు లేకుండా ప్రతి పథకం ప్రతీ సేవ అందించాలని గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం అనెడి సచివాలయాలు నిర్మాణాలు చేపట్టి వాలంటీర్లు ను ఏర్పాటు చేసి ప్రజలు ఆశించిన ఉత్తమమైన సేవలు అందించటం జరుగుతుంది అని గత ప్రభుత్వాలు లో ఏ పథకం కోసమైనా ఎలాంటి అవసరమైనా ప్రభుత్వం అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి ని మార్చి ప్రభుత్వ పాలననే ప్రనజలు వద్దకు తెచ్చిందే ఈ వాలంటీర్లు వ్యవస్థ అని కరోనా సమమంలో కూడా ఒకరిని ఒకరు చూసుకోలేని పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలు కు తెగించి ఎంతో మంది జీవితాల్లో ప్రాణాలు కాపాడి వెలుగులు నింపిన స్వచ్ఛంద సేవకలు జగనన్న నియమించిన వాలంటీర్లు వీరికి ఈరోజు జరుగుతున్న ఈ సన్మానాలు కు అవార్డులు కు వీరు నిజమైన అర్హులు అని జగనన్న వాలంటీర్లు అయిన మిమ్మల్నే నమ్ముకున్నారని మీరంతా ఆయన మానసిక పుత్రికలు పుత్రులు మీరే ఆయన ధైర్యం నమ్మకం మీరంతా ఆయన అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ రాష్ట్రంలో మంచి పాలనకు మీవంతు పాటు పడాలని పిలుపునిచ్చారు. అనంతరం అక్కరమాని రామానాయుడు చేతుల మీదుగా మున్సిపల్ కార్పొరేషన్ డంపింగ్ యార్డ్ వాహనం ను ప్రారంబించడం జరిగింది. అనంతరం 1నుంచి 4వ వార్డులలో 410మంది వాలంటీర్లుకు గాను సేవా వజ్ర 2 మందికి సేవా రత్న 6మందికి సేవా మిత్ర 385 మందికి గాజు 60లక్షల 45వేలు రూపాయలు ముత్తంశెట్టి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు 1నుంచి 4వ వార్డు వైసీపీ శ్రేణులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## యాదవ భవన శంకుస్థాపనకు..

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

యాదవుల కోసం ఎంతో ఘనంగా భవనం నిర్మిస్తున్నామని చెబుతున్న వైసీపీ నేతలు ఆ కార్యక్రమానికి యాదవ కార్పొరేషన్ చైర్మన్‌ను ఎందుకు పిలవలేదో చెప్పాలని ఎమ్మెల్సీ జనసేన పార్టీ విశాఖ ఇన్‌చార్జి వంశీకృష్ణ ప్రశ్నించారు. చైర్మన్ పదవులు మాత్రమే ఇచ్చి వైసీపీ యాదవులను మోసం చేసి చేయి చూపించడం లేదని అన్నారు. ఆయన విశాఖ స్వగృహంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్ బిల్డింగ్ శంకుస్థాపన విషయంలో వైసీపీ మంత్రి బీసీలకి ఏదో చేశాం అని చెప్పడం విడ్డూరంగా ఉందని యాదవులకు ఒడిపోయే సీట్లు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. యాదవ సమాజానికి ఎంపీ ఎంవివి సత్యనారాయణ కోటి రూపాయలు ఇస్తున్నారని అతను ఇచ్చినా ఆ సొమ్ము యాదవులు తీసికోరని వంశీ తేల్చి చెప్పారు. ఈనెల 29వ తర్వాత సీట్ల సర్దుబాట్లు పూర్తి స్పష్టత వస్తుందన్నారు. 40రోజుల్లో వైసీపీ నాకులు చెల్లిపోతాయి కేవలం 40రోజుల్లోనే వైసీపీ నాకులు చెల్లిపోతాయని వంశీ ఆరోపించారు. టీడీపీ జనసేన అభ్యర్థుల ప్రకటనతో తాడేపల్లిలో ప్యాలెస్‌లో ప్రకంపనలు ప్రారంభమయ్యాయని కొంతమంది మంత్రులు తమ పోతులపై భయపడుతున్నారన్నారు. కాపులు అమాయకులనే ఓ మంత్రి చెబుతున్నారని త్వరలోనే వారితో చూపిస్తారని హెచ్చరికలు జారీ చేశారు. తన్నులు సీట్లు వస్తాయని కామెంట్స్ చేస్తున్నారని సీట్లపై పవన్ క్లారిటీ ఉందని స్పష్టం చేశారు. అసలు వైసీపీ ప్రభుత్వం కాపు కార్పొరేషన్‌కి ఎన్ని నిధులిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలకు పెద్ద పీట వేశామని చెప్పడం దారుణమన్నారు. 56కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి అయినా విదిల్చారా అని నిలదీశారు. సమావేశంలో జనసేన కార్పొరేటర్ కందుల నాగరాజు, ఆ పార్టీ ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీలో పాల్గొని క్రీడాకారులను అభినందించి...

7వ పేజీ తరువాయి..

ఇంజనీరింగ్ మైదానంలో ప్లే ఆఫ్ జరిగిన వైభవంలో ఎంవివి సత్యనారాయణ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులను అభినందించారు ఎంపీ తెలియజేసి ఎంవి వి చేతులమీదుగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు ముమ్మల లక్ష్మి, సురేష్ వార్డు వైసీపీ అధ్యక్షుడు రవికిరణ్‌రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

వార్త
రిపోర్టర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టపరుచుటకు చేయూతనందించుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తిగల యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా సదవకాశం కల్పిస్తోంది.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
– 35 ఏళ్ల లోపు వయస్సు – స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ – ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు
ఎస్ రాయవరం, మాడుగుల, బుచ్చిపేట,
కె కోటపాడు, కోటవురట్ల
అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి, దుర్గా గణపతి టెంపుల్ ప్రక్కన రోడ్డు, జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం-16, ఫోన్ నెం. 9848306312

## యలమంచిలి స్టేషన్ అభివృద్ధి..

7వ పేజీ తరువాయి..

స్టేషన్లో ఆల్టో కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇంకా కార్యరూపం దాల్చలేదని అన్నారు. సోమవారం నాడు దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా జరుగుతున్న రైల్వే స్టేసన్ల అభివృద్ధి జాతికి అంకితం చేస్తున్న సందర్భంలో ఎలమంచిలి రైల్వే స్టేషన్ లో 13కోట్లతో జరుగుతున్న పనులను ప్రారంభించి ప్రధాన లైవ్ ప్రోగ్రాంలో వీక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పాల్గొని కేంద్రం చేస్తున్న అభివృద్ధిన కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థలకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో స్టేషన్లో సూపర్ ఫాస్ట్ ట్రైన్లను హాల్టింలను కల్పించాలని కోరుతూ డైలీ ప్యాసింజర్స్ అసోసియేషన్, మరో వినతిపత్రం అందజేశారు. ఈ అమృత భారత కార్యక్రమంలో విజయవాడ డివిజన్ కమర్షియల్ మేనేజర్ మహమ్మద్ అలీ ఖాన్ ప్రజాప్రతినిధులు జనసేన పార్టీ ఇంచార్జి సుందరపు విజయ్‌కుమార్ బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ గోవిందు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్రయ్యా దొర మున్సిపల్ వైస్ ఛైర్మన్ లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా కమిషనర్ కొండలరావు, పప్పు ఈశ్వరరావు పిట్టా దాసు డైలీ ప్యాసింజర్స్ అసోసియేషన్ వారు ఫెంక్టినర్స్ అసోసియేషన్ వారు రైల్వే అధికారలు రిల్వేపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.100కోట్లతో గీతం 'మూర్తి' పరిశోధనా కేంద్రాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

విజ్ఞానశాస్త్ర పరిశోధనలను బలోపేతం చేయడానికి, అంతర్జాతీయ స్థాయిలో ర్యాంకింగ్‌ను సాధించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రూ.100కోట్ల రూపాయలతో విశాఖ, హైదరాబాద్, బెంగుళూరు ప్రాంగణాలలో మల్టీ డిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చి ఆన్ ట్రాన్స్‌లేషనల్ ఇనిషియేటివ్స (మూర్తి) పరిశోధనా కేంద్రాలను అభివృద్ధి చేస్తోందని విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ దయానందసిద్ధవట్టం పేర్కొన్నారు. గీతంమూర్తి పరిశోధన కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. భోదనతో పాటు పరిశోధనలలోను విశ్వవిద్యాఆయాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి ప్రణాళికాయుతంగా కృషిచేస్తున్నామని ఆయన తెలిపారు. అత్యున్నత స్థాయి పరిశోదనలను నిర్వహించడానికి వీలుగా వివిధ కేంద్ర పరిశోధన సంస్థలలో కీలకస్థానాలలో పనిచేసిన వారిని డీన్‌లుగా, విశిష్టప్రొఫెసర్‌లుగా అలాగే పరిశోధనలలో గుర్తింపు పొందిన పోస్ట్ డాక్టోరల్ పరిశోధకులను గత ఏడాది నుంచి గీతం ప్రాంగణాలలో నియమిస్తూ వచ్చామని ఆయన వెల్లడించారు. గీతంలో పరిశోధకులుగా (పిహెచ్‌డి) ప్రవేశం పొందే వారిలో ప్రతిభ గలవారిని గుర్తించి మూర్తి ఫెలోషిప్‌ను సహితం అందచేస్తున్నామని తెలిపారు.

### ఫిబ్రవరి 28న గీతం బెంగళూరుప్రాంగణంలో గీతంమూర్తి పరిశోధన కేంద్రం ప్రారంభం

ఈనెల 28వ తేదీన గీతం బెంగళూరు ప్రాంగణంలో మూర్తి పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్టు వైస్‌చాన్స్‌లర్ వెల్లడించారు. వివిధ పరిశ్రమలు గీతం ప్రారంగణం చుట్టూ తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయని, ఈ నేపథ్యంలో గీతం మూర్తి పరిశోధశన కేంద్రం పరిశ్రమలతో కలిసి వారి అవసరాలకు అనుగుణంగా 13 అంశాలపై పెద్దఎత్తున పరిశోధన ప్రయోగశాలలు నెలకొల్పుతుందని తెలిపారు. వీటిలో డ్రోన్ టెక్నాలజీ ల్యాబ్, సాయిల్ రీసెర్చిల్యాబ్, జిలాయో-స్పేషియల్‌రీసుక్చిలా ్యబ్, స్మార్ట్ ఎగ్రికల్చర్ రీసెర్చిల్యాబ్, నానో సెన్సార్, ఫోటోనిక్స్, బయోసెన్సార్ రీసెర్చి ల్యాబ్‌లు, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికల్ రీసెర్చిల్యాబ్, అప్లయ్‌డ్ ఎలక్ట్రోమాగ్నటిక్ రీసెర్చిల్యాబ్, 3డి ప్రింటింగ డిజైన్ రీసెర్చి ల్యాబ్, ఆల్జీబ్రా, జియోమెట్రీ రీసెర్చి ల్యాబ్,కా ్వంటమ్ ఇన్ఫోకామ్ రీసెర్చి ల్యాబ్, నెక్ట్స్ జనరేషన్ కెనెక్టివిటీ రీసెర్చిల్యాబ్‌లకు సంబంధించి పరిశోధనలు చేపట్టనున్నట్టు వైస్‌చాన్సలర్ తెలిపారు. దీనికోసం పరిశ్రమలతో చర్చిస్తున్నామని వెల్లడించారు.

## ఈ ఎన్నికలు దోపిడీ దొంగలకు సామాన్యులకు మధ్యజరిగే యుద్ధం

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

రానున్న ఎన్నికలు దోపిడీ దొంగలకు సామాన్యులకు మధ్య జరగనున్నాయని వైసిసిఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక రావుగోపాలరావు కళాక్షేత్రంలో అనకాపల్లి సిద్ధం సభ, నియోజకవర్గ వైసిపి కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైవిసుబ్బారెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిపాలనలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలు ఎంతపెద్దఎత్తున జరిగాయో ప్రజలు గమనించారని, ప్రతిపక్షాలు వాళ్ళు అధికారులకు వస్తే ఇంతకన్నా పెద్దఎత్తున పథకాలను అమలుచేస్తామని ఎలా చెబుతున్నారని సుబ్బారెడ్డి ప్రశ్నించారు. ప్రజలను ఏదోవిధంగా మభ్యపెట్టిఓట్లు రాపట్టుకోవాలని చూస్తున్న ప్రతిపక్షాల ఆటలుసాగవని తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఇందుకు పార్టీశ్రేణులన్నీ శ్రమించాలని ఆయన సూచించారు. స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో నిధులను స్వాహా చేసి జైలుకు వెళ్ళిన చంద్రబాబును ప్రజలు నమ్మరని ఆయనఅన్నారు. పేదల జీవితాలు బాగుపడాలంటే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకొనసాగాలని సుబ్బారెడ్డి సూచించారు. జగన్మోహన్‌రెడ్డి యువతను ప్రోత్సహిస్తూ వచ్చారని, వారికి వివిధరాజకీయ పదవులు అప్పగించారని సుబ్బారెడ్డి తెలియచేసారు. రాష్ట్రంలో విద్య, వైద్యరంగాన్ని పూర్తిస్థాయిలో మెరుగుపరిచిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందనిచెప్పారు. రానున్న ఎన్నికల్లో అనకాపల్లి నియోజకవర్గం నుంచి భరత్‌ను అత్యధిక మెజార్టితో గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేసారు.

### మంత్రి అమర్నాథ్‌కు తగిన గౌరవమే లభిస్తుంది....

పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను వైవి సుబ్బారెడ్డి ప్రశంసలతో ముంచెత్తారు. అమర్నాథ్ అంటే జగన్మోహనరెడ్డికి అత్యంత ఇష్టమని, 2014లో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీచేయమనిప్రోత్సహించింది జగన్మోహనరెడ్డి అని, 2019లో అనకాపల్లి నియోజకవర్గం నుంచి పోటీచేసే అవకాశం కల్పించడంతోపాటు మంత్రిని చేసి, అమర్నాథ్‌పట్ల ఉన అభిమానాన్ని చాటుకున్నారని సుబ్బారెడ్డి చెప్పారు. జగన్మోహన్‌రెడ్డికి అత్యంత అభిమానపాత్రుడైన అమర్నాథ్‌కు డిప్యూటీ పదవి ఇచ్చి అభ్యర్థులను గెలిపించే భాధ్యతను అమర్నాద్‌కు అప్పగించారంటే ఆయనపై జగన్మోహనరెడ్డికి ఉన్న నమ్మకం ఏమిటో అర్థంచేసుకోవచ్చున్నారు. అమర్నాత్‌ను జగన్ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారని ఆయన సముచితస్థానమే లభిస్తుందని సుబ్బారెడ్డి స్పష్టంచేసారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ భీమిలి,దెందులూరు, రాప్తాడు సిద్ధం సభలకు వచ్చిన జనాని చూసి ప్రతిపక్షాలకు మతిభ్రమించిందని, ఈసభల ద్వారా పార్టీశ్రేణులంతా ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానిన తిరిగి అధికారంలోకి తీసుకువస్తామంటూ భరోసా కల్పించారని అన్నారు. రానున్న ఎన్నికలు పెత్తందారులకు, పేదవాడికి మధ్య జరిగే యుద్ధమి ఈ యుద్ధంలో ప్రజలు జగన్మోహన్‌రెడ్డిపక్షాన నిలవాలనివిజ్ఞప్తి చేసారు. టిడిపి పార్టీరపధానకార్యదర్శి లోకేష్ అనకాపల్లిలో సభ నిర్వహించలేక నాగులపల్లిలో ఏర్పాటు చేసుకున్నాడు అంటే ఆ పార్టీ ఎంత దయనీయ పరిస్తితిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అమర్నాథ్ వాఖ్యనించారు. ఫ్యాన్ ఇంట్లో ఉండాలి, గ్లాస్ సింక్‌లో ఉండాలని, అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్మహనరెడ్డి ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యాలని అమర్నాథ్ విజ్ఞప్తిచేసారు. ఎమ్మెల్యే గొల్లబాబురావు మాట్లాడుతూ నావంటి సామాన్యుడికి రాజ్యసభలో స్థానం కల్పించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చంద్రబాబునాయుడు ఎప్పుడైనా ఇటువంటిసాహసం చేయగలిగారా; అని ఆయనప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో జనసేన టిడిపి పార్టీలకు డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేసారు. అనకాపల్లి ఎంపి బీశెట్టి వెంకటసత్యవతి మాట్లాడుతూ ఎన్నికలు ఎంత వేగంగా వస్తాయోనని ప్రజలు, పార్టీశ్రేణులు ఎదురుచూస్తున్నారని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్ళీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆరాటపడుతున్నారన్నారు. వవివిధ పార్టీలో పొత్తుపెట్టుకున్న చంద్రబాబునాయుడు ధైర్యంగా అభ్యర్థులు జాబితాను ప్రకటించలేకపోతున్నాడని అదే జగన్మహన్‌రెడ్డి ఒంటరిగా ఎన్నికల బరిలో ఉంటు అభ్యర్థుల జాబితానుధైర్యంగా ప్రకటించారని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ కార ్యక్రమాలు విస్తృతంగా చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని , ప్రజలంతా వైసిపి పక్షాన ఉన్నారని ఆమె అన్నారు. రాష్ట్ర ఇన్‌ల్యాండ్ వాటర్ అధారిటీ చైర్మన్‌దంతులూరి దిలీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిపక్షాలన్నీ ఏకమై జగన్మోహన్‌రెడ్డిపై దండయాత్ర చేస్తున్నాయని, వాళ్ళు ఎన్ని కుట్రలు పన్నినా జగన్మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తారని స్పష్టంచేసారు. ఎటువంటి లంచాలు లేకుండా ప్రబుత ్వం పథకాలను ఇంటింటికి చేరవేస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రబుత్వాన్ని ప్రజలు మళ్లీ ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని కోరారు. అంతేకాకుండా ఆయనప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని దిలీప్‌కుమార్ కోరారు. అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త భరత్ మాట్లాడుతూ తనను నియోజకవ్గ ఇన్‌చార్జిగా నియమించిన తర్వాత నియోజకవర్గంలోని పలుగ్రామాలో పర్యటించారని, అక్కడ ప్రజల కళ్ళల్లో ఆనందం చేశానని అన్నారు. జగన్మోహన్‌రెడ్డిప్రభుత్వం అందిస్తున్న పథకాలతో తాముఆర్థికంగా బలపడ్డామని, ఆయన మా గుండెల్లో ఉన్నారని ప్రజలు చెప్పడాన్ని చూస్తుంటే మళ్ళీ ఈ ఎన్నికల్లో వైసిపి విజయ ధంగకా మోగిస్తుందని చెప్పటంలో ఏ మాత్రం సందేహం లేదులే అన్నారు. పార్టీ కార్యకర్తలకు తాను అన్ని వేళలా అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను చూసుకుంటానని భరత్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకీరామరాజు అధ్యక్షత వహించగా, వైఎస్ఆర్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ఈ సమావేశాన్ని ప్రారంభించారు.

## పంచాయితీల హక్కులను కాల రాయొద్దు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

గ్రామ పంచాయితీల నిధులను వాటి హక్కులు నిధులను కాలరాయడం ద్వారా పంచాయితీలు సర్పంచ్‌లను హక్కులను కాలరాయద్దు అని పంచాయితీరాజ్ ఛాంబర్ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు వై వి బాబూ రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. సోమవారం అనకాపల్లి కలెక్టరేట్ వద్ద సర్పంచ్‌లు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పంచాయితీరాజ్ చాంబర్ సర్పంచులు సంఘం అధ్యక్షులు వైవిబాబూ రాజేంద్రప్రసాద్ వానపల్లి లక్ష్మి ముత్యాలరావు పిలుపు మేరకు గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా 73, 74, రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 243జి 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29అంశాలలోని నిధులు విధులు అధికారాలను స్థానిక సంస్థ ప్రజా ప్రతినిధులైన సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటీసీ ఎంపిపీ జిల్లా పరిషత్ చైర్మన్‌లకు బదలాయించి గ్రామ పంచాయితీ మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులను బలోపేతం చేయాలని న్యాయబద్ధమైన 16డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీబీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం పంపిన 14, 15, ఆర్థిక సంఘం నిధులు వేలకోట్లు నిధులు రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటుందని నిధులను వెంటనే సర్పంచ్ ల పీఎఫ్ఎంఎస్ జమ చేయాలని డిమాండ్ చేశారు అనంతరం జిల్లా కలెక్టర్‌కు రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి, పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ లకు వినతిపత్రం అందజేశారు ఈకార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు రాష్ట్ర పంచాయితీరాజ్ వైస్ పంచాయితీ ఛాంబర్ వై. వినోదరాజ్ ఏపీ సర్పంచ్ సంఘం ఉపాధ్యక్షులు మోటూరి సన్యాసినాయుడు దాడి ఎరుకునాయుడు, గొర్రిపాటి వెంకటలక్ష్మి సన్యాసినాయుడు, పెద్ద ఎత్తున సర్పంచ్ లు పాల్గొన్నారు.

## అరాచక శక్తులతో పోరాటానికి సిద్ధం

### ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవి.సుబ్బారెడ్డి

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

అరాచక శక్తులతో పోరాటానికి సిద్ధంగా ఉండాలని, రానున్న ఎన్నికల్లో విజయాడంకా మోగించాలని రీజనల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అడ్డురోడ్డు తిమ్మాపురంలో జరిగిన సిద్ధం సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అని, రాష్ట్ర చరిత్రలో పేద ప్రజలకు తన పాలనలో పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైకాపా ప్రభుత్వానిదని, పేద ప్రజలకు జగనన్న ఇళ్లు, పేద పిల్లలకు జగనన్న విద్యాదీవెన, రైతులకు రైతుభరోసా లాంటి అనేక పథకాలను పెట్టి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఒకే ఒక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు.. రానున్న ఎన్నికల్లో పెత్తందారులకు, ప్రజల బిడ్డకు ఈ ఎన్నికల సమరం జరుగుతుందని ఈ ఎన్నికల్లో తెదేపా, జనసేన పార్టీలను మట్టి కరిపించి తిరిగి వైకాపా పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, ఇక్కడ ఎమ్మెల్యే గా పనిచేసిన గొల్లబాబురావు ఇప్పుడు రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికైన వ్యక్తి అని, ఒక దళితుడికి గొప్ప స్థానం ఇచ్చిన పార్టీ వైకాపా అని, ఇప్పటివరకు ఏ పార్టీ కూడా ఇటువంటి అవకాశం ఏ దళితుడికి ఇవ్వలేదని, ఒక్కసారి నమ్మితే గుండెల్లో పెట్టుకుని ఇచ్చిన హామీ నిలబెట్టుకునే వ్యక్తి మన జగనన్న ఇప్పుడు ఇదే పాయకరావుపేట నియోజకవర్గంలో రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ ఇక్కడి పార్టీ కార్యకర్తలను చూస్తుంటే చాలా ఆనందం కలుగుతుందని వైకాపా పార్టీకి పాయకరావుపేట నియోజకవర్గం ఒక కంచుకోట అని అటువంటి కంచుకోటలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక మహిళా నేత మా నాయకుడు జగనన్నను, భారతమ్మను ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నదని ఆ మహిళా నేత మరెవరో కాదు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అని ఆమెకి ఆమె నాయకులు చంద్రబాబు, లోకేష్‌కి చెప్తున్నాం మీరు యుద్ధం అంటూ దత్తపుత్రుడిని వెంటేసుకుని ఏదో చేద్దామని, మళ్ళీ అధికారంలోకి వద్దామని ఆశ పడుతున్నారని, కానీ అవి కేవలం పగటి కలలు అవుతాయని, ముద్దపప్పు అయినా లోకేష్ రెడ్ బుక్ చూపిస్తూ ఏదేదో మాట్లాడుతున్నాడని, ఆ లోకేష్‌కి తెదేపా నాయకులకు ఒకటే చెప్తున్నామని మీకు అవకాశం కావాలేమో మాకు మా కార్యకర్తలకు ఒక కనుసైగ చాలు అని, రోడ్లమీద పరిగెత్తించి, వెంటపడి తరుముతామని, ఇప్పటికైనా పగటికలలు మానుకోవాలని హెచ్చరించారు. మళ్ళీ అధికారంలోకి వచ్చేది వైకాపా ప్రభత్వమేనని, మళ్ళీ పేద ప్రజల నాయకుడు జగన్మోహనరెడ్డి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఇటీవల రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికైన పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని నాయకుడు మన జగనన్న అని, అందుకు సజీవ సాక్ష్యం నేనే అని రాజ్యసభ సీటు అంటే కోట్ల రూపాయలకు అమ్ముకునే రాజకీయనాయకులు ఉన్న ఈరోజుల్లో ఒక దళితుడు అయిన నన్ను ఇచ్చిన మాట కోసం రాజ్యసభ సభ్యుడిగా నియమించిన ఘనత జగనన్నదేనని ఆయన తెలిపారు. ఈ నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించినట్టే సోదరుడు కంబాల జోగులను అత్యధిక మెజార్టీతో గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణ రాజు,మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ చిక్కాల రామారావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి గోవిందరావు, జెడ్పిటిసి కాకర దేవి, నియోజకవర్గ ఎంపిటిసిలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### పోలియోపై నిరంతర విజయం : జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలను ప్రతిసారీ వేయించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఆయన మార్చి 3న పోలియో ఆదివారాన్ని పురష్కరించుకుని ప్రచురించిన ప్రతిసారి రెండుచుక్కలు గోడపత్రికను ఆవిష్కరించారు. కలెక్టరు మాట్లాడుతూ పోలియో మోతాదును ప్రతిసారీ తప్పక వేయించి పోలియోపై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, డి.ఆర్.ఓ. బి.దయానిధి, డిఎల్ డివో మంజులవాణి, భూసర్వే సహాయ సంచాలకులు గోపాలరాజా జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ ఏ.హేమంత్, డిప్యూటి డిఎంఅండ్ హెచ్ఓ డా.కిషోర్ కుమార్, నర్సీపట్నం వైద్యాధికారి డా.ప్రజ్ఞావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వరం బ్యాంకు విద్యారుణం : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ఉన్నత విద్యల కొరకు బ్యాంకులు ఇచ్చే విద్యారుణం విద్యార్థులకు ఒక వరమని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి చెప్పారు. సోమవారం ఆయన కలెక్టరు కార్యాలయంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు వారి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత, అవసరం వున్న విద్యార్థులు తమకు కేవలం బ్యాంకు ఖాతా ఉన్నట్లయితే విద్యారుణం పొందవచ్చున్నారు. రూ.4లక్షల వరకు తీసుకునే రుణానికి ఎటువంటి తాకట్టు ఉండదని చెప్పారు. కోర్సు పూర్తయిన ఒక సంవత్సరం తరువాత తిరిగి చెల్లింపులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అవంతి చేతుల మీదుగా...ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ అందజేత

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



ఆనందపురం మండలం శొంట్యాం పంచాయితీకి చెందిన యంపిటిసి పల్ల రమణ లివర్ సిరోసిస్ సమస్యతో బాధపడుతుండటంతో వైద్య ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం చేయాలని శాషనసభ్యులు శ్రీనివాసరావు కోరడంతో ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్స్ చేసి సోమవారం 10లక్షలు రూ. చెక్కును పల్ల రమణ కుమారుడైన పల్ల దుర్గాప్రసాద్‌కి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా అందివ్వడం జరిగింది సమస్య చెప్పిన వెంటనే సకాలంలో స్పందించి సహాయం అందేలా చేసిన ముత్తంశెట్టికి రమణ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో విశాఖ అగ్రి అడ్వైజరీ చైర్మన్ దాట్ల పెదబాబు వైస్ యంపిపి బోని బంగారు నాయుడు ఆనందపురం మండలం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు తర్లువాడ సర్పంచ్ బిఆర్బి నాయుడు, వైస్ యంపిపి పాండ్రంగి శ్రీను, లంక రాంబాబు, ముసలినాయుడు పాల్గొన్నారు.

## పార్లమెంట్ బీసీ సెల్ మీటింగ్ నిర్వహణ..

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త




తెలుగుదేశం పార్టీ విశాఖపట్నం బీసీ సెల్ ఆధ్వర్యంలో సోమవారం తెదెపా విశాఖ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తెదెపా విశాఖ పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మి విజయకుమార్ ప్రధాన కార్యదర్శి అనసూరి మధుసూదన రావు ఆధ్వర్యంలో పార్లమెంట్ బీసీ సెల్ మీటింగ్ కార్యక్రమానికి తెదెపా విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు విశాఖ పార్టమెంటరీ కన్వీనర్ శ్రీభరత్, దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి కోరాడ రాజబాబు ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి చిక్కాల విజయబాబు జోన్ 1 బీదసీ సెల్ కన్వీనర్ పూతి కోటేశ్వరరావు రాష్ట్ర సాధికారత విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు గొడి నరసింహచారి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాజమం డ్రి నారాయణ రాష్ట్ర బీసీ సెల్ అధికారప్రతినిధి గాని సన్యాసిరావు, ఉపాధ్యక్షులు కొయలాడ వెంకటేష్ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి బుద్ధ త్రినాద్, రమేష్, వీరారావు రాష్ర తటవెలమ సాధికారత బిసి కులాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పీలాకు టికెట్ ఇవ్వకుంటే ..

7వ పేజీ తరువాయి..

మాట్లాడుతూ ముక్కు ముఖం తెలియకపోయినా పీలా గోవిందను ఎమ్మెల్యేని చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కేడర్‌దేనన్నారు. ఈసారి జనసేన తెలుగుదేశం పార్టీ పొత్తుల్లో పీలా గోవింద సత్యనారాయణకు ఎమ్మెల్యే సీటు ఇస్తానని అధినేత చంద్రబాబు ఎప్పటినుంచో భరోసా ఇస్తూ వస్తున్నారని చివరకు జనసేన కండువా వేసుకోకపోయినా కొణతాల రామకృష్ణకు సీటు ఇవ్వడం సరికాదన్నారు. రాష్ట్రంలో 40వేల మెజార్టీతో గెలిచే అవకాశం ఉన్నసీట్లలో ఒకటైన అనకాపల్లి జనసేనకు ఇవ్వడం సరికాదని దీనిపై పునరోలోచించి చంద్రబాబు మనుసు మార్చుకొని పీలా గోవింద సత్యనారాయణకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని రోడ్డుపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి వేగ గోపికృష్ణ, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, మల్ల రామకృష్ణ, ఎన్‌కె బాబార్ తాకాశీ కృష్ణ బుద్ధరెడ్డి గంగయ్య కలగా సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సినీ నటి రష్మి గౌతమ్‌చే సిఎంఆర్ ఫ్యాషన్స్‌లో...

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

మద్దిలపాలెం సిఎంఆర్ సెంట్రల్ మాల్ లో సోమవారం ఉదయం సిఎం ఆర్ ఫ్యాషన్స్ నందు మొదటి అంతస్తులో కాస్మెటిక్స్ విభాగంలో రినీ కాస్మెటిక్స్ ప్రాడక్ట్సును సినీనటి రష్మి గౌతమ్ మాట్లాడుతూ రినీ కాస్మెటిక్స్ ప్రొడక్ట్సును తను కూడా వినియోగిస్తున్నట్లు చెప్పారు. మన ప్రాంతీయ వాతావరణానికి భారతీయ మహిళలకు సరిపడే స్కిన్‌టోన్‌కు అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుని తయారు చేసినందుకు, ఈ ప్రాడక్ట్ మన విశాఖపట్నం సిఎంఆర్ సెంట్రల్‌లో సిఎంఆర్ ఫ్యాషన్స్‌లో ప్రారంభించినందుకు రినీ కాస్మెటిక్స్ వారికి కృతజ ్తతలు తెలిపారు. రినీ కాస్మెటిక్స్ సౌత్ జోనల్ సేల్స్ హెడ్ గురురాజ్,ఏరియా సేల్స్ మేనేజర్ హనుమాన్ నిర్వాహకులు కళా, సిఎంఆర్ జిఎం నూలులింగమూర్తి, కాస్మెటిక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యాదవుల ఓట్ల కోసమే యాదవ భవనం శంకుస్థాపన

## యాదవ సంఘం ఐక్యవేదిక



ఆరిలోవ, ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ఉన్న యాదవుల ఓట్ల కోసమే యాదవ భవనం శంకుస్థాపన చేశారని యాదవ సంఘం ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక 10వ వార్డు తోటగరువు రాధాకృష్ణ కళ్యాణ మండపం వద్ద యాదవ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు కోడిబోయిన బాబ్జి మాట్లాడుతూ రాష్ట్రంలోనే అధిక శాతం జనాభా ఉన్న యాదవ జాతిని అన్ని రాజకీయ పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని, ఖచ్చితంగా విశాఖ తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ స్థానాన్ని యాదవులకే కేటాయించాలని లేని పక్షంలో యాదవ సంఘం ఐక్యవేదిక పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని హెచ్చరించారు. తోటగరువు యాదవ సంఘం అధ్యక్షులు ఓమి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో విశాఖ -2లో ఎప్పుడు యాదవులు గెలిచేవారని అటువంటి తూర్పులో అన్ని రాజకీయ పార్టీలు ఇతర కులాలు సీటు కేటాయించటం విశాఖ జిల్లా సంఘీభావ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఖ్యంగా విశాఖ తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ స్థానాన్ని యాదవులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం కన్వీనర్ భాగ్యానంద్, సభ్యులు బమ్మిడి ఎల్లాజీ, నక్క సావిత్రి, కోన జయలక్ష్మి, యశోద, కోడిబోయిన చిరంజీవి, రమణ పాల్గొన్నారు.

# బిసిలకు సముచిత స్థానం టిడిపితోనే..

## పార్లమెంట్ టిడిపి నాయకులు -బిసిలే రాష్ట్రానికి వెన్నుముక దక్షిణ నియోజకవర్గం గండిబాబ్జి

జ్ఞానాపురం, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

తెలుగుదేశం ప్రభుత్వం బిసిలకు పెద్దపీట వేసిందని విశాఖపార్లమెంట్ నాయకులు తెలిపారు. వైఎస్సార్ ప్రభుత్వం బిసిలకు ఒనగూరే ప్రయోజనాలు చేయకుండా చేసినట్లు ప్రకటనలు గుప్పించి మోసం చేస్తున్నట్లు దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ గండి బాబ్జి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో బిసిల సదస్సును పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండిబాబ్జి మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలను చంద్రబాబు వెన్నుముక లాంటివారన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి అభ్యున్నతికి ఎనలేని సేవ చేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎంపి అభ్యర్థి భరత్ మాట్లాడుతూ ప్రతి నాయకుడు వంద మంది బిసిలతో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయించాలన్నారు. కష్టపడి పార్టీ కోసం పనిచేసిన బిసి నాయకులకు ఉన్నత పదవులు కూరోబెట్టే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. కార్యకర్తలు నిర్వహించే ప్రతి పనిని పార్టీ గమనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వేలాదిమంది బిసిలను ఉన్నత శిఖరాల్లో నిలిపిందన్నారు. వైసిపి ప్రభుత్వం బిసిలకు పదవులు ఇచ్చినట్లు చూపిస్తునే వారికి ఎలాంటి అధికారాలు లేకుండా చేసిందన్నారు, కనీసం కుర్చీ కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పార్టీ కోసం అహర్నిశలు పాటుపడాలని కోరారు. ప్రతి బిసి నాయకులు పార్టీ గెలుపు కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. త్వరలో ఉత్తరాంధ్ర వేదికగా జాతీ బిసి సదస్సును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆ సదస్సులో బిసిలకు మేలుచేసే అనేక పథకాలు ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి అభ్యున్నతికి పార్టీ కేడర్ అంతా నిర్విరంగా ఉన్నట్లు సంఘీభావం ప్రకటించారు. అలాగే టిడిపి ఆరు హామీల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ఉన్నత శ్రేణి నాయకులు, కార్పొరేటర్లు, వివిధ కేడర్‌లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం చేసిన వారికే ఓటు

## ఎఐఆర్‌టిడబ్ల్యు ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య



విశాఖసిటీ, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)

రోడ్డు రవాణా డ్రైవర్లకు సామాజిక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని, ఉత్తరాది వంటి సెక్షన్ 106 ,మోటారు ట్రాన్స్‌పోర్టు సవరణ చట్టం 2019,జీవో నెం 21ని రద్దు చేయాలని ఓలా, ఉబర్,ఆర్టిసి ప్రత్యామ్నాయ యాప్ కె ంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని , పెట్రోల్ డీజిల్ లో పన్ను మినహాయింపు ఇవ్వాలని చెప్పిన పార్టీలు మాత్రం డ్రైవర్ ఓటు అడిగే హక్కు ఉంటుందని సిఐటియు జగదాంబ ఆఫీస్‌లో సదస్సులో ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ బి.జగన్,అధ్యక్ష,కార్యదర్శులు శివ, అప్పలరాజు,క్యాబ్ యూనియన్ నాయకులు శ్రీనివాస్,పోలినాయుడు,ఆటో రిక్షా కార్మిక సంఘం ప్రధానకార్యదర్శి కె.సత్యనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మోటారు ట్రాన్స్‌పోర్టు చట్టం సెక్షన్ 106అనేక చాటలు చేస్తున్నారు. రవాణా రంగంలో అత్యధిక మంది ప్రయాణికులకు సేవలందించే వారిలో రోడ్డు రవాణా డ్రైవర్లది కీలకస్థానం కలిగిందని చెప్పారు.

# శీతల్ స్వర్ ఈవెంట్స్ సాంస్కృతిక సంస్థ ప్రారంభం



జగదాంబ, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

నగరానికి చెందిన గాయనీమణి బి.లక్ష్మీ స్వరూప సారథ్యంలో 'శీతల్ స్వర్ ఈవెంట్స్' పేరిట నూతన సంగీత సంస్థ సోమవారం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ప్రారంభమయ్యింది. కార్యక్రమాన్ని విశాఖ గాయని, గాయకుల సాంస్కృతిక సంఘం అధ్యక్షులు భయ్యాశ్రీనివాస్ ,ముఖ్యఅతిథిగా సనమూర్తి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. గాయకులు లోకేష్, వెంకట్, అప్పారావు, బాబ్జి, అలిపిల్లి నరసింగరావు, శ్రీదేవి, నాయుడు రమణి, మాధురి, సత్యవతి, లక్ష్మణ్, రాజారావు, భయ్యాశ్రీనివాస్, బొట్టానాగేశ్వరరావు తదితరులు వివిధ పాత కొత్త సినీ గీతాలతో తమ గళ మాధుర్యంతో అలరించారు.

# జర్నలిస్టు క్రికెట్ క్రీడాకారులకు సీతంరాజు సుధాకర్ ఆర్థిక సహాయం



జగదాంబ, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

విశాఖపట్టం దక్షిణ నియోజకవర్గం నాయకులు సీతంరాజుసుధాకర్ ఆర్థిక సహాయం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్‌జర్నలిస్ట్స్ యూనియన్ అనంతపురం ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి స్టేటలెవెల్ జర్నలిస్ట్ యూనిటీ కప్-2024 క్రికెట్ పోటీలు ప్రారంభం అవుతున్న సందర్భంగా పురస్కరించుకుని విశాఖపట్నం నుంచి 14 మంది జర్నలిస్టు క్రికెట్ క్రీడాకారులు ఈ టోర్నీకి సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా దక్షిణ నియోజకవర్గ నాయకులు సీతమ్‌రాజు సుధాకర్‌ను కలవగా, అనంతపురం వెళ్తున్న క్రికెట్ క్రీడాకారులకు ఆర్థికసహాయం అందజేశారు. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ ఈశ్వర్ సీతమ్మరాజు సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు క్రీడాకారులు బంగారురాజు, దాలి రాజు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సంగీత సంస్థ సాత్విక మెలోడీస్ ప్రారంభం



జగదాంబ, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

నూతన సాంస్కృతిక సంగీత సంస్థ 'సాత్విక మెలోడీస్'ను ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో వై.వరప్రసాద్ లక్ష్మీ సాత్వికల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సినీ సంగీత సాంస్కృతిక మెలోడీస్ గాయనీ లోక్ష్మ సాత్విక తల్లిదండ్రులు ఎన్ దేవుడు, కనకమహాలక్ష్మి దంపతులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంచెరాజశేఖర్ సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కళాకారులను గాయని, గాయకులను ప్రోత్సహించే దిశగా ఏర్పాటుచేసిన సాత్విక మెలోడీస్ సంస్థ కళాభిమానుల ప్రోత్సాహంతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సంస్థ ప్రారంభించిన లక్ష్మీసాత్వికను అభినందించారు. వై.వరప్రసాద్ లక్ష్మీ సాత్విక నిర్వాహణలో గాయని, గాయకులు శైలజ, సుజాత, కవిత, మాధురి, స్వర్ణ, మెలోడీల సత్యనారాయణ, వి.ప్రభాకర్, ఎంఎస్ మాధవ్, భయ్యాశ్రీనివాస్ రామనరసింహం లక్ష్మీసాత్వికతో పలు తెలుగు చలనచిత్రాల గీతాలను శ్రావ్యంగా ఆలపించి అందరి మన్ననలు పొందారు. ఈకార్యక్రమంలో చెన్నాతిరుమలరావు, గంటిమురళీ, చీరాల ఉష నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అరేబియా సముద్రంలో మిలాన్-24 విన్యాసాలు

విశాఖసిటీ, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)



మిలాన్ 24 లో భాగంగా భారత నౌకాదళం అరేబియా సముద్రం మీదుగా వైమానిక విన్యాసాలు నిర్వహిస్తున్నారు. గల్ఫ్ ఆఫ్ అడెన్ ,అరేబియా సముద్రంలో నిర్వహించిన సాహసం సముద్ర భద్రతా ఏవిధంగా ఉంటుందో తెలిపారు. సముద్రంలో ముప్పు ను నావికులు ,వైమానిక దళాలు ఏవిధంగా నివారిస్తారో సీ-130 విమానాల నుండి గాలిలో కూడిన క్రాఫ్ట్‌లు, మార్కోలను పారాడ్రాప్ చేయడం ద్వారా ప్రత్యేక దళాలను చూపించారు.

# అత్యంత వైభవంగా మహాశివరాత్రి మహోత్సవ వేడుకలు

## పోస్టర్ ఆవిష్కరించిన నిర్వాహకులు



పాడేరు, ఫిబ్రవరి26, (ప్రభాతవార్త)

పాడేరు పట్టణంలో ఉన్న అతిపురాతన శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రతి ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించేలా మహా శివరాత్రి వేడుకలను ఈఏడాది కూడా ఘనంగా నిర్వహించడానికి ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తీర్మానించారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఆలయం ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, సభ్యులు ఆవిష్కరించారు. వచ్చే నెల మార్చి 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకూ మహాశివరాత్రి మహోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుళ్లి రామారావు, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, ఆలయ అర్చకులు రామం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం



పాడేరు, ఫిబ్రవరి26, (ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, కమిషన్ సభ్యులు గొండు సీతారాం సోమవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో చైర్మన్ అప్పారావు ,సభ్యులు సీతారాంలను గర్భగుడిలోకి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యంశర్మ తీసుకువెళ్లి వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుళ్లి రామారావు చైర్మన్ అప్పారావు, సభ్యులు సీతారాం లకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎక్కడుందో 'తేడా'?..గురుకులమంతా 'జల్లెడ'..!


## విద్యార్థిమృతితో అధికారుల అప్రమత్తం -డిఎంఒ, ఎటిడబ్ల్యుఓ పరిశీలన



కొయ్యూరు, ఫిబ్రవరి26, (ప్రభాతవార్త)

కొయ్యూరు గురుకులపాఠశాలలో ఐదురురు విద్యార్థులు వింతజ్వరాలబారిన పడటం, అందులో ఒక విద్యార్థి మృతిచెందడంతో అధికా రులు అప్రమత్తమయ్యారు. పాడేరు ఐటిడిఏపిఒ అభిషేక్ ఆదేశాలతో ఇప్పటికే టిడబ్ల్యుడిడి కొండలరావు, డిఎంహెచ్ఒ జమీల్ భాషా ఆదివారం కొయ్యూరు గిరిజనసంక్షేమ పాఠశాల ను సందర్శించి వెళ్లగా, సోమవారం జిల్లామలేరియా అధికారి పిఎసిఎస్ ప్రసాద్, ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్ పాఠశాలను సందర్శించారు. అసలు వింతరోగం సోకడానికిగల కారణమేమిటి? లోపం ఎక్కడుందో? తెలుసుకునేందుకు పాఠశాల ఆవరణం తా జల్లెడపట్టినట్లుగా తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని, వంటశాల పరిసరాలను, డ్రైనేజీని, డార్మెంటరీలను పరిశీలించారు. పాఠశాలలో రాజేంద్రపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి డా.సంపత్‌బాబు, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని సందర్శించి తగుసూచనలు సలహాలు అందించారు. ప్రిన్సిపాల్ మోహన్ ,పాఠశాలసిబ్బందితో మాట్లాడి, పాఠశాల ఆవరణలో పటిష్టపారిశుధ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా డిఎంఒ. ప్రసాద్, ఎటిడబ్ల్యుఓ క్రాంతికుమార్ వేర్వే రుగా మాట్లాడుతూ -పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యపరిరక్షణకు పటిష్టచర్యలు తీసుకుంటున్నామని, మలేరియా, డెంగ్యూనివారణకు నిర్వహిస్తున్నట్లు, ప్రస్తుత పరిస్థితిదృష్ట్యా మరికొన్నిరోజులు పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా జ్వరాల విషయమై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనచెందవద్దంటూ కోరారు.

# చినరాచపల్లిలో అడవిరాజులు నూతన ఆలయం ప్రారంభం



మాకవరపాలెం ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)

మాకవరపాలెం మండలం చినరాచపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ అడవిరాజులు నూతన ఆలయం నిర్మాణంతో పాటు ప్రత్యేక విగ్రహాలు ఏర్పాటుచేసారు. ఈమేరకు సోమవారం చినరాచపల్లి గ్రామ సమీపంలో ఊటగెడ్డ రిజర్వాయర్ దిగువ ప్రాంతంలో గ్రామ ఇలవేల్పుగా నిలిచిన అడవిరాజులు అంటే చినరాచపల్లి గ్రామస్తులు ఎంతో ఇష్టమైన దేవునిగా భావిస్తారు. దీనిలో భాగంగా గ్రామంలో పెద్దలు గ్రామస్తులు సహకారంతో సుమారు రూ.5లక్షలు వ్యయంతో అడవిరాజులు గుడి నిర్మాణం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. దీనిలో భాగంగా నూతన గుడిలో ప్రత్యేకంగా తయారుచేసిన రామలక్ష్మణ-ఆక్షనమేత విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ-ప్రతిష్టకు ముందు గ్రామస్తులు అందరూ తీసుకువచ్చిన పూజా ద్రవ్యాలతో వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ గుడిప్రాంతమంతా ఆధ్యాత్మికత పెల్ల బికింది. ముఖ్యంగా ఉదయం నుంచి చినరాచపల్లి గ్రామానికి చెందిన మహిళలు ఆత్మీయంగా ప్రసాదాలు పూజల సామాగ్రితో వచ్చిమరీ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని ప్రత్యేక వండుగగా భావించే అడవిరాజులు నూతన గుడి నిర్మాణంతోపాటు ప్రత్యేకంగా తయారు చేసిన విగ్రహాలు దర్శించుకొని ప్రజలు తన్మయత్వం చెందారు.

# పాడేరు శ్రీఉమానీలకంఠేశ్వర స్వామి

## మూలవిరాట్‌ను తాకిన సూర్యకిరణాలు .. తన్మయం చెందిన భక్తులు



పాడేరు, ఫిబ్రవరి26, (ప్రభాతవార్త)

అల్లూరి జిల్లా పాడేరు పట్టణంలో అతిపురాతన శ్రీఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో సూర్యకిరణాలు తెల్లవారు జామున తాకాయి. దీంతో భక్తులు తన్మయం చెందుతూ స్వామి వారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి మూలవిరాట్ కు తెల్లవారు జామున సూర్యకిరణాలు తాకడంతో ఒక్కసారిగా గర్భగుడి అంతా కాంతులతో మిలమిలలాడింది. గర్భగుడిలో ఉన్న శివ లింగాన్ని సూర్యకిరణాలు తాకాయి. దీంతో ఆలయ ప్రధాన అర్చకులు రామం ప్రత్యేక పూజలు శివుని పేరిట నిర్వహించారు. శివలింగానికి సూర్యకిరణాలు తాకాయని వార్త తెలిసిన వెంటనే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తిలకించి తన్మయం చెందుతూ శ్రీ ఉమానీలకంఠేశ్వరుని మహిమా అంటూ భక్తులు దర్శించుకున్నారు.

# భారత బౌద్ధ సంఘం నూతన కేంద్ర కమిటి ఎన్నిక

జగదాంబ, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)



విశాఖనగరంలోని రామాటాకీస్ సమీపంలో గల అంబేద్కర్ భవన్‌లో భారత బౌద్ధ సంఘం నూతన కేంద్రకమిటి ఎన్నిక సోమవారం జరిగింది. చంద్రిల్ ధీపాటిల్ టిబిఎస్ఐ ట్రస్టీగా జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. టికె.బరేవ్ ట్రస్టీగా జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. శంకరరావు దొంగరె ట్రస్టీ, కోశాధికారిగా ఎన్నికయ్యారు. మిగిలిన కమిటీ అతి త్వరలో ఎన్నిక చేస్తారని కమిటి తెలిపింది.

# సెలబ్రిటీ వాయిస్ ఫీచర్ కోసం నటుడు మహేష్‌బాబును రంగంలో దించిన ఫోన్‌పే

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

టాలీవుడ్ సూపర్‌స్టార్ నటుడు మహేష్‌బాబు తో కలిసి తన స్మార్ట్ స్పీకర్లలో మొట్టమొదటిసారిగా సెలబ్రిటీ వాయిస్ ఫీచర్‌ను ప్రారంభించినట్లు ఫోన్‌పే నేడు ప్రకటించింది. ఈ కొత్త ఫీచర్ భారతదేశం నలుమూలలా తెలుగు ఇంగ్లీష్ రెండు భాషల్లోను ఏపీ సిని పరిశ్రమలో సుప్రసిద్ధ నటుడుగా వెలుగొందుతున్న విభిన్న స్వరంలో కస్టమర్ పేమెంట్లను ధృవీకరించడానికి అనుమతిస్తుంది. దేశంలోని 90శాతం పోస్టల్ కోడ్ల తో ఉన్న మర్చంట్ భాగస్వాములు 4.8మిలియన్లకు పైగా పరికరాలను ఉపయోగించారు. ఈ ఆఫర్‌పై ఫోన్‌పే మర్చంట్ బిజినెస్ విభాగం చీఫ్ బిజినెస్ ఆఫీసర్ యువరాజ్ సింగ్ షెకావత్ మాట్లాడుతూ 3.8కోట్ల కోట్ల మందికి పైగా మర్చంట్లతో విస్తృతమైన నెట్‌వర్క్ వివిధ ప్రాంతాలకు విస్తరించింది. ఈ యాప్‌ను అవలంబించాల్సిన పద్ధతిపై దశలవారీ మార్గదర్శం సూచించింది. ఫోన్‌పే వినియోగంలోకి 2016లో ప్రారంభించింది. డిజిటల్ చెల్లింపులు అంగీకరించే నెట్‌వర్క పరిధిలో ఉన్న 3.8కోట్లకు పైగా రిజిస్టర్ వినియోదారుల పేమెంటు యాప్‌గా ఎదిగింది. ప్రతి భారతీయుడు నగదు చలామణికి దారులు తెరిచి సేవలను అందుకునేలా చేయడం ద్వారా వారి పురోగతిని వేగవంతం చేసుకునే రీతిలో సమాన అవకాశాన్ని అందించాలనే కంపెనీ దార్శనికతకు అనుగుణంగా ముందుకు సాగుతోందని మరిన్ని వివరాలకు కోసం సంప్రదించండి అని మీడియాఎడిటర్‌ఇఫ్ఫోన్‌పే.కమ్ లో చూడాలని కోరారు.

## ఏపిఎస్ఎస్‌డిసి, ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్ సంయుక్త ఆధ్వర్యంలో

# ఈనెల 28న జాబ్ మేళా

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

విశాఖపట్నం, లోన కంచరపాలెంలో ఉపాధి కార్యాలయంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో ఈనెల 28న జాబ్ మేళా నిర్వహించనున్నారని ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సుబ్బిరెడ్డి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయి కృష్ణ చైతన్య తెలిపారు. బుధవారం ఉదయం 10గంటలకు పది ప్రముఖ కంపెనీలు సుమారు 600పోస్టుల భర్తీ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కార్యాలయం అధికారి సుబ్బిరెడ్డి జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయి కృష్ణ చైతన్య ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. విశాఖ తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చని టెన్త్ ఇంటర్, డిగ్రీ ఎంబీఏ, బీటెక్ ఐటిఐతో డిప్లమో బి/డి/ఎం ఫార్మసీ పూర్తి చేసిన వారంతా ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చున్నారు. ఎంపికైన అభ్యర్థులకు అర్హతల ఆధారంగా రూ.10వేల నుంచి రూ.35వేల వరకు జీత భత్యాలుంటాయని విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, తుని ప్రాంతాల్లో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని తెలిపారు. 18నుంచి 35ఏళ్ల మధ్య వయస్సున్న వారంతా హాజరు కావచ్చని మరిన్ని వివరాలకు 8555868681 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు స్కిలల్ యూనివర్సిటీ డాట్ ఏపీ ఎస్ ఎస్ డి సి అనే వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకుని అడ్మిట్ కార్డు అటెండ్ అవ్వాలని స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు అని సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# జిపిఐ కంపెనీ ఆధ్వర్యంలో లంక పొగాకు కొనుగోళ్ళు ప్రారంభం



కూనవరం, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)


విలీన మండలాలైన కూనవరం, విఆర్‌పురం మండలాల్లో అధికంగా రైతులు సాగుచేసే లంక పొగాకు (నాటు పొగాకు) కొనుగోళ్ళు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది నూతనంగా జిపిఐ (గాడ్ ఫ్రెఫిలిప్స్ ఇండియా) కంపెనీ లిమిటెడ్ రైతుల నుండి నేరుగా లంక పొగాకు కొనుగోళ్ళను సోమవారం విఆర్‌పురంలో ప్రారంభించారు. కెజి పొగాకు ధరను 173 రూపాయల ధరను నిర్ధారించి కొనుగోళ్ళు ప్రారంభించడం జరిగింది. తొలిరోజు సుమారు 7 టన్నుల పొగాకు కొనుగోలు చేయడం జరిగిందని కంపెనీ వర్గాలు తెలిపాయి. రైతుల నుండి కొనుగోలు చేసిన పొగాకుకు సంబంధించిన సొమ్మును కేవలం నాలుగు రోజులలోనే వారి బ్యాంక్ ఎకౌంట్‌కు జమ చేయడం జరుగుతుందని కంపెనీ మేనేజర్ రమేష్ రాజు తెలిపారు. చెక్కు రూపంలో పొగాకును కొనుగోలు చేయడం జరుగుతుందని నాలుగు నెలల పాటు కొనుగోళ్ళు జరుపుతామని కూడా తెలిపారు. ఎంత పొగాకు కైనా కొనుగోలు చేయుటకు కంపెనీ సిద్ధంగా ఉందని, తమ కంపెనీకి ఇతర దేశాలకు ఎగుమతులున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. బాండ్లు ఇచ్చిన రైతుల నుండే కాక అందరి రైతుల నుంచి కూడా పొగాకును కొనుగోలు చేస్తామని కంపెనీ వర్గాలు తెలిపారు. రాబోయే సంవత్సరం నుంచి తమకు పొగాకు అమ్మే రైతులకు రుణాలను, ఎరువులను కూడా సరఫరా చేస్తామని అన్నారు. పొగాకు కొనుగోళ్ళ ప్రారంభ కార్యక్రమంలో మేనేజర్ రమేష్‌రాజు, వీరారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆదిశేషు రైతు నాయకులు మారిరెడ్డి సత్తిబాబు, సీతారామయ్య, రాంబాబు, శ్రీనివాసరావు, పలువురు రైతులు పాల్గొన్నారు. కంపెనీ కొనుగోలు చేసే రేటు ఆశాజనకంగా ఉందని చిన్న సన్నకారు రైతులు అంటున్నారు. ఇదిలా ఉండగా ప్రతి ఏడాది రైతుల వద్ద లంక పొగాకును తూర్పుగోదావరి జిల్లా నుండి వచ్చే వ్యాపారులు కొనుగోలు చేయడం ఆనవాయితీ. ఆ వ్యాపారులు తక్కువ రేటుకు కొనుగోలు చేస్తారని డబ్బు కూడా రెండు నెలల తర్వాత ఇస్తారని రైతులు తెలిపారు. ఇప్పుడు కంపెనీకి అమ్మటం వలన సొమ్ము నాలుగు రోజులలోనే బ్యాంక్ అకౌంట్‌కు జమకానున్నదని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు



కశింకోట, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన కశింకోట జాతీయ రహదారి 16లో సోమవారం ఉదయం టాటాఏస్ వాహనాన్ని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి .కశింకోట పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం దిబిలివీధికి చెందిన కుటుంబ సభ్యులు అన్నవరం దైవ దర్శనం నిమిత్తం టాటాఏస్ వాహనంలో వామనాల చక్రపాణి, అమనాల భాగ్యరేఖ, నరకలబత్త పావని తదితరులు బయలుదేరారు. అనకాపల్లి జిల్లా కశింకోట సెంటర్‌కు వచ్చేసరికి సెంటర్లో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి సడన్‌బ్రేక్ వేసి ఆగిపోవడంతో టాటాఏస్ వాహనం కూడా బ్రేక్ వేయడంతో వెనుక నుండి లారీ ఢీకొట్టడంతో వ్యాన్ ముందుభాగం నుజ్జు నుజ్జు అయింది. వాహనంలో ప్రయాణిస్తున్న వీరికి తీవ్రగాయాలయ్యాయి. డ్రైవరు శ్రీనుకి కాలికి గాయమయింది. ప్రమాదస్థలానికి హైవే మొబైల్ ఎస్ఐ దొర చేరుకొని క్షతగాత్రులను 108 వాహనంలో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు కశింకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# స్పందన అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి



విశాఖపట్నం, ఫిబ్రవరి 26, (ప్రభాతవార్త)

స్పందన కార్యక్రమంలో సమర్పించే దరఖాస్తులు ఫిర్యాదులు, మరింత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు .సోమవారం కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ అర్జీలను త్రిప్పి పంపే దరఖాస్తు లేదా ఫిర్యాదుపై తిరస్కరణ గుర్తి వివరంగా తెలియజేయాలన్నారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎమ్ జాహ్నవి డిఆర్‌ఓ డిఎల్‌వో మంజుల వాణి భూసర్వే సహాయ సంచాలకులు ఎస్ గోపాలరాజు దరఖాస్తులు స్వీకరించారు ఈ కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఒ డాక్టర్ ఏ హేమంత్ బిజిఆర్ సుజల ప్రవంతి, ఎన్డిసి కె రమామణి, డిటిఓ లక్ష్మీనుహాసిని, సిపిఓజిరా మారావు, విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పిఆర్ఈఈ మీరానాయుడు, డిఎస్‌ఓ కె వి ఎల్ ఎన్ మూర్తి జిల్లా విద్యాశాఖాధికారి మహాలక్ష్మమ్మ సంక్షేమ శాఖ డిడిలు కె రాజేశ్వరి అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వాల్తేరు డివిజన్‌పై వందేభారత్ కోసం ప్రధానమంత్రి శంకుస్థాపన



విశాఖసిటీ, ఫిబ్రవరి 26 (ప్రభాతవార్త)

వాల్తేరు డివిజన్‌లో 12 స్టేషన్‌లలో పునరభివృద్ధి చేసేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోది సోమవారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అమృత్ భారత్ పథకం కింద 554 స్టేషన్‌లలో పునరాభివృద్ధికి 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు అండర్ పాస్‌లకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరబ్ ప్రసాద్ సూచనలతో సింహాచలం, అరకు, పార్వతీపురం, బొబ్బిలి, కొత్తవలస, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్డు, నౌపడాస్టేషన్ పునరాభివృద్ధి చెందుతున్నాయి. ఒడిశా ప్రాంతం లోని పర్లాకిమిడి, జైపూర్, రాయగడ, కోరాపుట్ స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్‌లో అభివృద్ధి చేస్తారు .వాలా కాలంగా డిమాండ్ ఉన్న విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో నాలుగు రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు నిర్మించబడతాయి. ఇది వ్యాపార, వాణిజ్యాన్ని మెరుగుపరచడానికి ఆరేళ్ల గ్రామాలు, టౌన్‌షిప్‌లను కనెక్టివిటిని అందిస్తుంది. సింహాచలం వద్ద ఎంపీ ,జెడ్ఆర్‌యుసిసి సభ్యులు జీవిఎల్ నరసింహారావు, ఎమ్మెల్యే గణబాబు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కె.సూర్యారావు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ తోపాటు డీఆర్ఎం సౌరబ్‌ప్రసాద్ పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

**PERSONAL**

★ Home Made Food, Available On Order Basis, Soft Wheat Chapati, All Variety Of Samosa, Sandwiches, Aloo/ Kheema Petis, Kheema Cutlet, Etc, Please Contact: Whats Up For Bulk Order: 9985655980/ 9700817227

(Ro.No. 51447)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభోత్సవంలో ప్రజాప్రతినిధులు



నక్కపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం సీతం పాలెం గ్రామం నుండి జాతీయ రహదారి మార్గంలో వున్న నూతనంగా నిర్మించిన లేవిల్ క్రాసింగ్ అండర్ పాస్ వే నంబర్ 460ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో అమృత భారత్ స్టేషన్ పునరాభివృద్ధిలో భాగంగా సోమవారం జాతికి అంకితం చేసే కార్యక్రమంలో భాగంగా ఘనంగా వర్చువల్ ద్వారా ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ముందుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రధానంగా రైల్వే సంబంధించి పనులు విషయమై సౌత్ సెంట్రల్ రైల్వే సమన్వయకర్త అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్ శ్రీనాథ్ ప్రజాప్రతితులకు వివరించారు. అనంతరం జెడ్పి టిసి గోసల కాసులమ్మ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, సర్పంచ్ నాగ అప్పలరాజు, ఎంపిటిసి గొర్ల గోవిందరావు, మాజీ ఎంపిటిసి గోనగాల రామకృష్ణ, బిజెపి నాయకులు ఈగల వెంకటేశ్వరరావులతోపాటు పలువురు చేతులు మీదుగా రైల్వే అధికారులు సమక్షంలో ఘనంగా మోదీ వర్చువల్ ప్రారంభోత్సములో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా నక్కపల్లి గురుకుల పాఠశాల, సీతంపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థినులు పాల్గొన్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ మేరకు రైల్వే అధికారి శ్రీనాథ్‌కు గ్రామంలో వున్న మరొక మార్గంలో నాయంపూడి మార్గంలో ఉన్న అండర్ బిడ్జి పనులు చేపట్టాలని, అనేక గ్రామాల రాకపోకలు ఇబ్బంది లేకుండా ఉంటుంది మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ, ఎంపిటిసి సభ్యులు గొర్ల గోవిందు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు వినతి పత్రం అందజేశారు.

## దోనివాని లక్ష్మీపురం గ్రామంలో సర్వే నెం.85లో సాగులో ఉన్న పేదలకు నష్టపరిహారం చెల్లించాలి



నక్కపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం దోనివాని లక్ష్మీ పురం గ్రామం సర్వే నెం.85లో గత ముప్పై సంవత్సరాలుగా జీడి మామిడి తోటలు వేసి సాగు చేసుకుంటున్న పేదలు భూములను ప్రభుత్వం వారు వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ ఏర్పాటుకు సేకరిస్తున్నారు. కావున ఈ భూములకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి కోరుతూ ఈరోజు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేసి, అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, దోనివాని లక్ష్మీపురం గ్రామం మాజీ ఎంపీటీసీ గింజాల వెంకటరమణ, సాగు దార్లు కిల్లాడి వరహాలు, గింజాల సింహాద్రి, పల్లామరినియ్య, సిరిపల్లి జగమణి, యేడిద చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ సిపాయికి ఘన నివాళులు..



నక్కపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఆర్మీ సిపాయి గజ్జల వెంకటేష్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మండలం లోని గుల్లిపాడు శివారు జానకాయమ్మ పేటలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పాల్గొని నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## సుధారాజును సత్కరించిన ఆలయ పెద్దలు



నక్కపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

నక్కపల్లి జాతీయ రహదారి ఆనుకొని ఉన్న ప్రతిష్టాత్మక నిర్మించిన విఘ్నేశ్వర ఆలయ నిర్మాణానికి సంబంధించి సహకరించిన పాయకరావుపేటకు చెందిన ఇందుకూరి సుధారాజును మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో ఆలయ పెద్దలు ఘనంగా సత్కరించారు. నానాజీ సమక్షంలో ఇందుకూరు సుధాకర్ రాజు నక్కపల్లి వీవర్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ విఘ్నేశ్వర ఆలయం నకు పూజా సామాగ్రి నిమిత్తం లక్ష ఐదు వేల రూపాయలు (1,05,000) స్వామి సోమవారం విరాళంగా అందజేశారు. ఆయనతోపాటు వార్డు సభ్యులు గొడుగుల బంగారాజు ఉన్నారు.

## అట్టహాసంగా రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభం



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా జరుగుతున్న రైల్వే అండర్ బ్రిడ్జిల ప్రారంభోత్సవంలో భాగంగా మండలం లోని భీమవరం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. సోమవారం ఉదయం భీమవరం ఏటి కొప్పాక గ్రామాల మధ్య రైల్వే గేటు ప్రాంతంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఆహుతులను అలరించేందుకు చినగుమ్ములూరు విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా దేశ ప్రధాని మోదీ రైల్వే అండర్ బ్రిడ్జిలను ప్రారంభించారు. ప్రమాద రహిత, సుఖమయం, వేగవంతమైన ప్రయాణానికై రైల్వేలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ప్రధాని తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా 554 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణతో పాటు 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లు నిర్మించడం జరిగిందన్నారు. ఈ రోజున వాటిని జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటికొప్పాక గ్రామానికి చెందిన హస్తకళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత సి.వెంకటపతిరాజు, నర్సీపట్నం బిజెపి మండల కన్వీనర్ ఎర్రం నాయ్డు, దార్లపూడి గ్రామ సర్పంచ్ ఎం.సుభాషిణి, మండ బిజెపి నాయకులు, రైల్వే సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుండి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కెకె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుండి సంబంధిత వినతి పత్రాలు, దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనేపరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## వైద్య ఆరోగ్యశాఖలో 27న ప్రత్యేక ఫిర్యాదుల దినం



పీఎం పాలెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు తెలియచేస్తూ విశాఖపట్నంలో గల వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అందరు సమయానికి ప్రతినెలా జీతాలు అందని ఎడల రేపు 27న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 వరకు ఉద్యోగస్తులు నేరుగా ఫిర్యాదులు చేయవలసిందిగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వైద్య ఆరోగ్యశాఖలో 27న ప్రత్యేక ఫిర్యాదుల దినంగా తెలిపారు. కనుక ఈ అవకాశాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

## సన్యాసమ్మ చెరువు అభివృద్ధి

### ముందుకు వచ్చిన విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్



యలమంచిలి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గల సన్యాసమ్మ చెరువును అభివృద్ధి చేయుటకు ముందుకు వచ్చిన విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ మున్సిపాలిటీ పరిధిలో గల సన్యాసమ్మ చెరువును మార్నింగ్ వాకింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేశారు. దీనికి చుట్టూ ఫెన్సింగ్ మధ్యలో ఫౌంటెన్ లైట్లు ఆహారకరమైన వాతావరణం కల్పించేందుకు వీలుగా విశాఖ డైరీ ఆధ్వర్యంలో చైర్మన్ ఆనంద్ కుమార్ అభివృద్ధి చేయుటకు గాను 29న భూమి పూజ చేస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి తెలిపారు. విశాఖ డైరీ సొంత నిధులతో ఈ పనులను చేపడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ వీరయ్య ఏఈ గణపతి రావు విశాఖ డైరీ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభోత్సవ సందర్భంగా పెద్ద దొడ్డి గక్కు శివారు సీతంపాలెం వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వ్యాసరచన, వక్తృత్వం, పోటీలలో సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ చూపిన చిన్నారులకు ప్రముఖులు చేతులమీదుగా జ్ఞాపికలను, ప్రశంసాపత్రములను అందిస్తున్న దృశ్యాలు (నక్కపల్లి, ప్రభాతవార్త)

## వ్యాపార సంస్థలు ఈనెల 29లోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### సహాయ కార్మిక కమిషనర్ కె.వసంతరావు



అనకాపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని వ్యాపార సంస్థలు అనకాపల్లి, నర్సీపట్నం, చోడవరం ప్రాంతాల పరిధిలో గల దుకాణాలు, సంస్థలు రిజిస్ట్రేషన్ లైసెన్స్ తప్పనిసరిగా పొందాలని సహాయ కార్మిక కమిషనర్ కె.వసంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లెసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వ్యాపార యాజమాన్యం వారి సమీప గ్రామ సచివాలయంలో లేదా మీసేవ కేంద్రంలో ఈనెల 29 వ తేదీ లోగా వ్యాపారులు విధిగా కొత్త రిజిస్ట్రేషన్, రెన్యువల్ లెసెన్స్ తీసుకోవాలని, ఆయన సూచించారు.

## 8 మంది పోలీసులకు సన్మానం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి పోలీస్ స్టేషన్‌లో విధులను నిర్వహించి మైదాన ప్రాంతాలకు బదిలీలపై వెళ్లిన 8 మంది పోలీసులకు సన్మాన కార్యక్రమం సోమవారం జడ్డంగి ఎస్.ఐ టి.రఘునాథరావు ఆధ్వర్యంలో సి.ఐ సన్యాసినాయుడు సన్మానించారు. ఏఎస్.ఐ సత్తిబాబు, హెడ్ కానిస్టేబుల్స్ కిషోర్, మదన్, కేశవ్, కానిస్టేబుల్స్ గంగాధర్, లీలాకృష్ణ, కరుణ కుమార్, శివరామకృష్ణలను శాలువాలు కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఉద్యోగులకు బదిలీలు సహజమని సి.ఐ సన్యాసినాయుడు అన్నారు. అనంతరం ఆత్మీయ విందు జరిగింది. ఈకార్యక్రమంలో జడ్డంగి ఎస్.ఐ రఘునాథరావు, రాజవొమ్మంగి ఆడిషనల్ ఎస్.ఐ జాన్ కుమార్, జడ్డంగి పోలీసులు పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా జరిగిన ప్రమాదం ఏ పి.ఎంకు గాయాలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండల వెలుగు ఏ.పి.ఎం ఆదినారాయణ రంపచోడవరం నుండి రాజవొమ్మంగి వచ్చే ప్రయత్నంలో జరిగిన ప్రమాదంలో కుడిచేయికి గాయాలు అయ్యాయి. వైద్యసేవలు పొందుతూ రంపచోడవరం ప్రధాన కార్యాలయానికి హాజరు అవుతున్నారు.

## స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వద్దు



నర్సీపట్నం, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రద ర్శించ వద్దని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించి వినతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, పదేపదే సమస్యలపై రైతులను తిప్పడం సరికాదన్నారు. నిర్ణీత వ్యవధిలో సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. మీ పరిధిలో పరిష్కారం కానీ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

## బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గోడ పత్రికల ఆవిష్కరణ



నర్సీపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

బహుజన్ సమాజ్ పార్టీ అధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం పార్టీ కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. నర్సీపట్నం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొట్టా నాగ రాజు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజక వర్గంలో బహుజనులందరు బిఎస్పి పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. బహుజన సమాజ్ పార్టీని గెలిపించి నర్సీపట్నంలో అభివృద్ధికి తోడ్పడాలన్నారు. నర్సీపట్నంలో ఇప్పటివరకు గెలిచిన ఎమ్మెల్యేలు ఎవరూ కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. నర్సీపట్నంలో కనీస వసతులు కూడా లేవని దుయ్యబట్టారు. ఎన్ని సమస్యలు ఉన్నా ప్రజాప్రతినిధులు మాత్రం నిమ్మకు సరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అగ్రకుల పార్టీల అభ్యర్థులకు ఓటు వేయకుండా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ కన్వీనర్ కొల్లు గంగాధర్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ వాడపల్లి, ఎన్.అప్పారావు, సిహెచ్. రాజు, సిహెచ్. అప్పలనాయుడు, సూరిబాబు, ఈగల అశోకు, నూకరాజు, రాజ్ కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో వరుస విద్యార్థి మరణాలు కేవలం గిరిజన సంక్షేమ శాఖ నిర్లక్ష్యమే

### ఇవన్నీ ప్రభుత్వ హత్యలే : గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ప్రభు



పాడేరు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో వరుస విద్యార్థి మరణాలు కేవలం గిరిజన సంక్షేమ శాఖ నిర్లక్ష్యమే కారణమని,అదే కాకుండా ఈ మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అంటూ విద్యార్థుల కోసం స్పందించి, కొయ్యూరు మండలం గురుకుల పాఠశాల విష జ్వరాలతో బాధపడుతూ విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి బాధతో ప్రభుత్వాన్ని గిరిజన సంక్షేమ శాఖ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతోందని గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ప్రభు డిమాండ్ చేశారు. ఐటీడీఏ ఎదురుగా అనేకమార్లు ధర్నాలు, ర్యాలీలు రాస్తారోకులు విద్యార్థులకు పౌష్టికాహారం అందజేస్తూ వసతి గృహాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని పోస్ట్ మాట్రిక్, ఆశ్రమ, గురుకుల వసతి గృహాలలో హెల్త్ అసిస్టెంట్లను భర్తీ చేయాలని దాదాపుగా 42 రోజులు దీక్ష నిర్వహించామని అయినా సరే గిరిజన సంక్షేమ అధికారులకు గిరిజన విద్యార్థులపై లేకపోవడం మరింత బాధాకరమని అధికారులపై మండిపడ్డారు. గత రెండు వారాల నుండి వివో వి.అభిషేక్ తెలియజేసినప్పటి నుండి వైద్యాధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు హుటాహుటిన హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు కల్లోబోలా చేస్తున్నారని, ప్రతి మండలంలో పిహెచ్ సిలు ఉంటే కచ్చితంగా స్టూడెంట్ సెల్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు ప్రాణాలతో చెలగాటం ఆడ వద్దని డిమాండ్ చేస్తూ విమర్శించారు.అల్లూరి జిల్లా ఏజెన్సీ 11 మండలాల్లో వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు మెనూ సక్రమంగా అందడం లేదని, అనేక మార్లు డిడిని, పిఓని వినతిపత్రం రూపంలో అందజేశామని తెలియజేశారు. అయినను కూడా విద్యార్థుల కోసం అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోపోవడం ఇంతకన్నా దుర్మార్గమని ఉంటుందని అధికారులను హెచ్చించారు. అందు నిమిత్తమే గిరిజన సంక్షేమ అధికారుల నిర్లక్ష్యమే విద్యార్థుల మరణాలకు కారణమని, ఇవన్నీ కూడా ప్రభుత్వ హత్యలేనంటూ తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు పాపారావు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మద్యపానం నిషేధించకుండా సొంత కొత్త బ్రాండ్లను తెచ్చి ప్రజల ఆరోగ్యం నాశనం

### వైసిపి ప్రభుత్వంపై జిల్లా అధికారి ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు ధ్వజం



పాడేరు,ఫిబ్రవరి26, ప్రభాతవార్త

పాడేరు నియోజకవర్గం పాడేరు మండలంలో బడిమల పంచాయతీ బడిమల కాలనీ, వల్లై, ఇసుకగరు, కొలంబో, సాగు పొట్టు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికారి ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికారి ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ 2018-19లో 6220 కోట్లు ఉన్నా మద్యం ఆదాయం, 2023-24లో 18 వేల కోట్ల ఆదాయం ఎలా వచ్చింది? ఇదేనా మద్యపానం నిషేధం అని ఎద్దేవా చేశారు. మద్యపానం నిషేధించకుండా పాత బ్రాండ్లను నిషేధించి, మీ సొంత కొత్త బ్రాండ్లను తెచ్చి ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేయడమే మద్యపానం నిషేధమా, అని జగన్మోహన్ రెడ్డిని ఈ సభ ముఖంగా ప్రశ్నిస్తున్నాం.. ఆనాడు మద్యపానం నిషేధం చేస్తానని చెయ్యకుంటే వచ్చే ఎన్నికల్లో ఓటు అడగను అని ఫేక్ మాటలు చెప్పి మర్చిపోయావా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని అని ఓట్లు అడుగుతున్నారు. ఇదేనా మీ విశ్వసనీయత దీనికి సమాధానం చెప్పండని సభాముఖంగా ప్రశ్నించారు. ఈ మద్యపానం వల్ల క్రైం రేట్ కూడా చాలా పెరగడం దారుణం అని వాపోయారు. రేపు మన గిరిజన మనుగడ గ్రామాల్లో భవిష్యత్తు మనుగడ ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని, ఈ ఎన్నికలు తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం గెలిపించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావిత్రమ్మ, రమణమూర్తి, మాజీ సర్పంచ్ గొండలి నారాయణ, కించే సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ వర్తన పిన్ని దొర, కించే రమణ, కిలో భాస్కర్, కిల్లో శ్రీను, తెలుగు యువత రంజిత్, తెలుగు మహిళలు యువతి యువకులు పాల్గొన్నారు.

## ఏకాగ్రతతో పరీక్షలు రాస్తే విజయం తథ్యం



గాజువాక, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

విద్యార్థులు ఏకాగ్రత, ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తే విజయం తథ్య మని శిష్టకరణ యువత రాష్ట్ర అధ్యక్షుడు మానాపురం సురేష్కుమార్ అన్నారు. కూర్మన్నపాలెం అసోసియేషన్ కార్యాలయంలో పరీక్షలు రాసే పది, ఇంటర్ విద్యార్థులకు పరీక్ష మెటీరీయల్ సోమవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జీవితంలో లక్ష్యం గుర్తు చేసుకొని ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. తల్లితండ్రులకు మంచి పేరుతెచ్చే విధంగా విద్యార్థులు ఫలితాలు సాధించి ఉన్నత చదువులు చదవాలన్నారు. ఉక్కు రిటైర్డ్ ఉద్యోగి ఎం.సత్యనారాయణ ప్రస్తుత కాలం నుంచే విద్యార్థులు తమ లక్ష్యం నెర వేర్చుకోవాలన్నారు. కూర్మన్నపాలెం శాఖ కార్యదర్శి డి.సత్యారావు, అధ్యక్షుడు పీఎస్వీఎన్.గోపాల్, కోశాధికారి గురునాథం, యువత రాష్ట్ర కార్యదర్శి రవికాంతం, ఉపాధ్యక్షుడు నరసింహారావు, ఎస్.వర లక్ష్మి, కె.రవీంద్ర, పీవీఎన్. మూర్తి, కె.రామచంద్రరావు, టిటీ.ప్రసాద్, ఎస్.శంకర్, బీఎస్ఎన్.పాత్రుడు, జీవీఎ న్.మౌళి, జె.రమేష్, డి.ప్రసాద్రావు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నివారణకు పటిష్ట చర్యలు

### గిరిజన ప్రాంతాలలో బాల్య వివాహాల నివారణకు కృషి -బాల్య వివాహాలను బాలికలు వ్యతిరేకించాలి : బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు



పాడేరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

బాల్య వివాహల నివారణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు స్పష్టం చేసారు. స్థానిక కాఫీ హౌస్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు ఎన్.సూర్యలక్ష్మి అధ్యక్షతన బాల్య వివాహాల నివారణపై నిర్వహించిన అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా అతిధులు చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ అప్పారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో బాల్య వివాహాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాలికా విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్య దోహద పడుతోందన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలకు, దుర అలవాట్లకు యువత దూరంగా ఉండాలన్నారు. తలిదండ్రులు కాయకష్టం చేసి చదివిస్తున్నారని ఉన్నతంగా చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినీ, విద్యార్థులు ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్, గ్రూప్-1 వంటి కొలువులు సాధిస్తున్నారని చెప్పారు. వృద్ధాప్యంలో తలిదండ్రులను ఆడపిల్లలే ఆదరిస్తున్నారని అన్నారు. టీనేజ్ పిల్లలు జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. వసతి గృహాలలో చదువుకుంటున్న పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. డ్రాపౌట్లు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని చెప్పారు. యూనివర్సిటీ విద్యాభ్యాసం అనంతరం సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నామన్నారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బాలికల హక్కులను కాపాడవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గిరిజన ప్రాంతాలలో బాలింతలు, గర్భవతులకు, చిన్న పిల్లలకు సంపూర్ణ ప్లస్ పోషకాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా చేస్తున్నారని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు రాలేని వారి ఇళ్లకే పోషకారాన్ని సరఫరా చేయడం జరుగుతోందన్నారు. పిసిఎన్ పిడిటి చట్టం సమర్ధవంతంగా అమలుచేస్తున్నారని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు రాలేని వారి ఇళ్లకే పోషకారాన్ని సరఫరా చేయడం జరుగుతోందన్నారు. పిసిపి అండ్ డిటి చట్టం సమర్ధవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా పోలీస్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిన తరువాత బాల్య వివాహాలను అరి కడుతున్నామని అన్నారు. ప్రతి చిన్నారి 10 వ తరగతి వరకు చదువుకోవాలనే లక్ష్యంతో పై ఎస్సార్ కల్యాణ మస్తు పథకానికి పదవ తరగతి అర్హతగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రతీ విద్యార్థి కనీసం డిగ్రీ వరకు చదువు కోవాలని బాలికా విద్య సమాజ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లడుతూ బేటి బచావో, బేటీ పడావో గురించి వివరించారు.టేటీ బచావో, బేటీ పడావో అంటే ఏంటని విద్యార్థులను ప్రశించారు. ఆడపిల్లలను కాపాడాలని, ఆడ పిల్లలను చదివించాలని సూచించారు. చదువే వెలుగని ఆడపిల్లల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. 21 సంత్సరాలకు చదువు పూర్తవుతుందని, 21 నిండిన తరువాతే వివాహం చేసుకోవాన్నారు. తలిదండ్రులు బలవంతంగా బాల్య వివాహాలు చేస్తే వ్యతిరేకించాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తే సచివాలయం సిబ్బందికి, మహిళా పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. చదువుకుంటే హక్కులు తెలుస్తాయని, చదువే ఆస్తని అన్నారు. అదనపు ఎస్పీ కె.ధీరజ్ మాట్లాడుతూ 20 ఏళ్లు కష్ట పడి చదివితే 60 ఏళ్లు సుఖ పడతారని పేర్కొన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. లక్ష్యం సాధించాకే వివాహం చేసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబరు గొండు సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బాలల హక్కులను తీసుకుని ప్రజల్లోకి వెళుతున్నామన్నారు. బాల్య వివాహాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థి దశ భవిష్యత్తుకు కీలకమని అన్నారు. విద్యకు ప్రభుత్వం వేలాది కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. విద్యా సదుపాయాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. భ్రూణ హత్యలు, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే సెంటర్లపై టాస్క్ ఫోర్సు కమిటీ ఏర్పాటు చేసి పటిష్టమైన నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. వారపు సంతల్లో చిన్న పిల్లలను విక్రయించే చర్యలు తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, డి.ఇ.ఓ బ్రహ్మాజీ, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపరిండెంట్ మూర్తి, మహిళలు, వివిధ పాఠశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతా పోస్టర్ ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ భావనా పశిష్ట



పాడేరు, ఫిబ్రవరి26,ప్రభాతవార్త

ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలను చైతన్యవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ భావనా పశిష్ట అన్నారు. సోమవారం ఆమె కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాల పోస్టరు ఆవిష్కరించారు. ఈనెల 27న హుకుంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యతా కార్యక్రమం నిర్వహించి బ్యాంకింగ్ కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహ కల్పిస్తామని ఎల్.డి.ఎం ఎన్.రవితేజ వివరిచారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ. ఛీఫ్ మేనేజర్ టి.కిషోర్ కుమార్, పాడేరు యూనియన్ బ్యాంకు బ్రాంచి మేనేజర్ ఎ.భానుశేఖర్ పాల్గొన్నారు.

## విద్యార్థుల మరణాల నివారణకు చర్యలు: ఐటిడిఏ పిఓ వి.అభిషేక్

పాడేరు,ఫిబ్రవరి26,ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో విద్యార్థుల మరణాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ సోమవారం తెలియజేసారు. గిరిజన విద్యార్థుల వరుస మరణాలపై సోమవారం వివిద పత్రికలలో వచ్చిన ఇంటర్వ్యాలపై ఆయన స్పందించారు. విద్యార్థులకు జ్వరం సోకిన వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించడం జరుగుతోందన్నారు. ఆసుపత్రిలో వైద్యుల సూచనల మేరకు స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పటల్ తరలించడం జరుగుతోందని అక్కడ తగ్గక పోతే విశాఖ పట్నం కెజిహెచ్‌కు తరలించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్స్, డిప్యూటీ వార్డెన్లు, హెచ్‌డబ్ల్యూఓలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి విద్యార్థులకు అందించవలసిన వైద్య సేవలు, మెనూ అమలు తగిన విధంగా ఆదేశాలు చేయడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుని దగ్గర ఉండి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. విద్యార్థులకు కెజిహెచ్‌లో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ట్రైబల్ సెల్ వైద్యులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు అవసరమైన మందులు కొరత లేకుండా మాస్తున్నామన్నారు. విద్యార్థులకు రక్తం అవసరమైన ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ నుండి రక్తం సరఫరా చేయడం జరుగుతోందని చెప్పారు. జువైనల్ జస్టిస్ ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాలలకు, గురుకులాల లోపలకు బయట వ్యక్తులకు అనుమంతించడం లేదన్నారు. గిరిజన సంక్షేమాధికారులు నిరంతరం ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతున్నారని అన్నారు.

## నేడు బోరవానిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

27న మంగళవారం ఉదయం 9నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మారికవలస సబ్ స్టేషన్ నందు గల 11కేవి జెకె లేఅవుట్ ఫీడర్, 11కేవి ఇండస్ట్రియల్ ఫీడర్లపై మరమ్మత్తుల నిమిత్తం బోరవానిపాలెం, పాత పరదేశిపాలెం, కొత్త పరదేశిపాలెం మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా వుండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు కరపత్రం ఆవిష్కరణ



గాజువాక, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

జీవీఎంసీ 75వ వార్డు పెదగంట్యాడ కాండిపిల్లి వారి వీధిలో వెలసిన శ్రీ శ్రీశ్రీ విజయ దుర్గా దేవి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవాలు వచ్చే నెల 6.7.8 తేదీల్లో జరగనున్న సందర్భంగా సోమవారం కరపత్రికను బిజెపి గాజువాక కన్వీనర్ కరణం రెడ్డి నరసింగరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది లాగానే ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం అభినందనీయం అని అన్నారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ కనివిని ఎరగని రీతిలో గత 11సం.గా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది మహాశివరాత్రి సందర్భంగా గ్రామదేవత కుంచుమాంబ అమ్మవారికి 10గంటలకు సారి ఊరేగింపుగా వెళ్లి మరల విజయ దుర్గదేవి ఆలయంనకు రావడం జరుగుతుందని, అదేవిధంగా సాయంత్రం 108 అఖండ జ్యోతులతో ఊరేగింపు, రాత్రి 10గం.కు భవాని భక్తులచే అగ్నిగుండం ప్రదర్శన, మొదలుకొని రాత్రి వరకు సంబరాలు తిలకించి స్వామి అమ్మవారి ప్రసాదాలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు కండిపిల్లి వెంకటరమణ, సప్ప రాంబాబు, కండిపిల్లి సత్యనారాయణ,కండిపిల్లి రమణ వడ్డీలు, కండిపిల్లి జోగారావు, బసరమాని శంకర్రావు,కండిపిల్లి సురేష్, ధర్మాల రామ్మూర్తి,నాగల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లు పంపిణీ



గాజువాక, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త

జీవీఎంసీ 76వ వార్డు బాల చెరువు శివాలయం ఆర్చ్ వద్ద వార్డు అధ్యక్షులు జిలకర్ర రమణ, భువనేశ్వరిల ఆధ్వర్యంలో ఉజ్వల పథకం ద్వారా 25 మంది మహిళలకు ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లు నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొండా యల్లాజీరావు, కట్టా పద్మ, ములకలపల్లి ప్రకాష్, శశిధరన్ పిల్లై, సియ్యాద్రి అప్పలరాజు, రవికుమార్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసును ఛేదించిన మోతుగూడెం పోలీసులు

## ఎస్సై గోపాలరావు సిఐ గజేంద్రకుమార్‌లను అభినందించిన ఉన్నతాధికారులు -నలుగురు వ్యక్తుల అరెస్టు

మోతుగూడెం, ఫిబ్రవరి26, ప్రభాతవార్త



మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపి జెన్‌కో సంస్థకు చెందిన ఐఎన్‌టియుసి 327 యూనియన్ కార్మిక సంఘం కార్యాలయంలో దొరికిన 5.3 కేజీల గంజాయి కేసును పోలీసులు ఛేదించారు. ఈ మేరకు మోతుగూడెం పోలీస్ స్టేషన్లో సీఐ గజేంద్ర కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్వ విషయాలు వివరించారు. ఈ నెల ఫిబ్రవరి 23న 1104 యూనియన్‌కు చెందిన సూరినీడు నాయుడు మోతుగుడెం ఎస్సైనీ కలిసి 327 యూనియన్ ఆఫీసులో గంజాయి ఉన్నదని సమాచారం ఇవ్వడంతో మోతుగూడెం ఎస్ఐ 327 యూనియన్ ఆఫీసును చెక్‌చేసి 5.3 కేజీలు గంజాయిని పట్టుకున్నారని తెలిపారు. ఈ విషయంపై 23న క్రైమ్ నెంబర్ 15/2024 యు/ఎస్ 8 (సి) ఆర్/డబ్ల్యూ20 (బి) (2) (బి) ఆఫ్ ఎన్డిపీఎస్ యాక్ట్ కేసు నమోదు చేయగా ఎస్పి తుహిన్ షిన్హా ఏఎస్పి మహేశ్వరరెడ్డి రాహుల్ మీనా సూచనల మేరకు సీఐ దర్యాప్తును ప్రారంభించారని తెలిపారు. ఈ దర్యాప్తులో భాగంగా చింతూరు సీఐ పలు విషయాలను వెలికి తీశారు. 1104 యూనియన్‌కి చెందిన సూరినీడు నాయుడుకు 327 యూనియన్‌కు చెందిన రీజనల్ సెక్రటరీ అయిన పి.ఆనందబాబుతో పలు విషయములలో వివాదాలు ఉన్నాయి. సురినిడు నాయుడును 2020లో ఒక ఎస్టీ ఎస్సీ కేసులో ఆనంద్, వారి యూనియన్ వ్యక్తులు ఇరికించారని, 2019-2020 మధ్య సూరినిడు నాయుడు విద్యా అర్హతలు మీద డిపార్ట్మెంటల్ ఎంక్వైరీ వేయించి 3 ఇంక్రిమెంట్స్ పోయేట్టు చేశారని తెలిపారు. అలాగే ఆరు నెలల క్రితం సురినిడి నాయుడును మోతుగూడెం నుండి ఫోర్ బే డివిజన్‌కి ట్రాన్స్‌ఫర్ చేపించడంలో కూడా ఆనంద్, అతని అనుచరులు పాత్ర ఉందని అనుమానంతో సూరినిడు నాయుడు 327 యూనియన్ వ్యక్తుల మీద ద్వేషం పెంచుకున్నాడు. అలాగే 1104 యూనియన్‌కి చెందిన బండారు రాజేష్ గతంలో 327 యూనియన్‌లో ఉండేటప్పుడు రీజనల్ సెక్రటరీ పదవి నుండి ఆనంద్, అతని అనుచరులు వలనే తొలగింపబడ్డారని వారి మీద ద్వేషం పెంచుకున్నారు. 327 యూనియన్‌కి చెందిన కాళ్ల రామకృష్ణకి కూడా వారి యూనియన్‌కి చెందిన వ్యక్తులయిన ఆనంద్, అతని అనుచరుల మీద పలు విషయాలలో అభిప్రాయభేదాలు ఉన్నాయనీ అన్నారు. ఈ విషయాలు వల్ల సూరి నీడు నాయుడు, బండారు రాజేష్, రామకృష్ణలు ఆనంద్ అతని అనుచరుల మీద పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుని 327 యూనియన్ ఆఫీస్‌లో గంజాయి పెట్టి సదరు సమాచారం పోలీసులకు ఇచ్చి వారిని పోలీసు కేసులో ఇరికించాలని పన్నాగం పన్నారని. ఈ క్రమంలో ఈ నెల 11న కాళ్ళరామకృష్ణ 327 యూనియన్ ఆఫీస్ తాళాలు పి.శ్రీను దగ్గర తీసుకొని బండారు రాజేష్‌కి ఇచ్చాడని బండారు రాజేష్ ఆ తాళాలను సూరినిడు నాయుడుకు ఇచ్చాడని నాయుడు పోల్లూరుకు చెందిన పుట్టపల్లి రవి దగ్గర సుమారు 5 కేజీల గంజాయిని నాలుగు వేల రూపాయలకు కొని ఆ గంజాయిని 327 యూనియన్ ఆఫీసులో పెట్టి సదరు సమాచారంను పోలీసులకు 23న సమాచారం ఇచ్చాడని ఆ తరువాత పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా కుట్రను ఛేదించి కారకులైన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినారని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ గజేంద్ర కుమార్, మోతుగూడెం ఎస్ఐ గోపాలరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమృతభారత్ పథకంలో 13.13 కోట్లతో యలమంచిలి స్టేషన్ అభివృద్ధి

## కేంద్రం ప్రకటించిన విశాఖపట్నం రైల్వే జోన్ ఏమైంది -ప్రశ్నించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు

అరకులోయ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా ప్రజల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ అధునికరణ రైల్వే అండర్ గ్రౌండ్ ఆంధ్రప్రదేశ్‌లోని 3150 కోట్లు వెచ్చించి సుందరంగా తయారు చేసిందని స్థానిక శాసనసభ్యులు యువి రమణ మూర్తి రాజు అన్నారు. విశాఖపట్నం రైల్వే జోన్ ప్రకటించారని కానీ ఇంత వరకు అది కార్యరూపం దాల్చలేదని విశాఖపట్నం రైల్వే పరిధిలో వస్తున్న ఆదాయమంత ఒరిస్సాకు వెళ్ళిపోతుందని ఇప్పటికైనా ప్రధానమంత్రి, రైల్వే అధికారులు వెంటనే రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని అన్నారు. యలమంచిలి రానున్న రోజుల్లో మహానగరంగా తయారవు తుందని చుట్టుపక్కల అచ్చుతాపురం ప్రాంతంలో భారీ పరిశ్రమలు ఉన్నాయని రాబోయే రోజుల్లో ఇంకా పెరుగుతాయని, యలమంచిలి పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఇప్పటికే పలుమార్లు రైల్వే అధికారులకు ఎంపీ ద్వారా వినతి పత్రాలు సమర్పించామని ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు స్టేషన్లో ఆల్టో కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇంకా కార్యరూపం దాల్చలేదని అన్నారు. సోమవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా జరుగుతున్న రైల్వే స్టేషన్ల అభివృద్ధి, జాతికి అంకితం చేస్తున్న సందర్భంలో ఎలమంచిలి రైల్వే స్టేషన్‌లో 13 కోట్లతో జరుగుతున్న పనులను ప్రారంభించి, ప్రధాని లైవ్ ప్రోగ్రాంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పాల్గొని కేంద్రం చేస్తున్న అభివృద్ధిని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సమీపంలో గల పెద్దపల్లి గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని, రామ్‌నగర్ టిడ్కో గ్రూప్ హౌస్‌ల సంక్షేమ సంఘం వారు, పెద్దపల్లి పెద్దలు, ఏపీ గ్రామాల ప్రజలు రైల్వే ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. అలాగే రైల్వేస్టేషన్‌లో సూపర్ ఫాస్ట్ ట్రైన్లను హాల్టింగు కల్పించాలని కోరుతూ డైలీ ప్యాసింజర్ అసోసియేషన్, అసోసియేషన్ వారు మరో వినతిపత్రం అందజేశారు. ఈ అమృత భారత కార్యక్రమంలో విజయవాడ డివిజన్ డివిజన్ కమర్షియల్ మేనేజర్ మహమ్మద్ అలీ ఖాన్, ప్రజాప్రతినిధులు జనసేన పార్టీ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ గోవిందు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్రాయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు [illegible] నాగేశ్వరరావు, గుప్తా, కమిషనర్ కొండలరావు, పప్పు ఈశ్వరరావు, పిట్టా దాసు, డైలీ ప్యాసింజర్లు అసోసియేషన్ వారు, ఫెండ్షిప్ అసోసియేషన్ వారు రైల్వే అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

యలమంచిలి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

యలమంచిలి జాతీయ రహదారి పురుషోత్తం సమీపంలో అనకాపల్లి నుండి తుని వెళ్తున్న ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీకొని వ్యక్తి ప్రమాద స్థలంలోనే మృతి. ఒరిస్సా గంజాం జిల్లాకు చెందిన జగన్నాథం (26) తెలంగాణలో ఒక ప్రైవేట్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నారు. ఒరిస్సా నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరి తెలంగాణ వెళుతున్న సమయంలో యలమంచిలి జాతీయ రహదారి పురుషోత్తపురం సమీపంలో డివైడర్‌ను ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందారు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

## ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు

యలమంచిలి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమానికి పూర్తి భరోసా ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని యల మంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు నియోజక వర్గంలోని వివిధ మండలాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సుమారు తొమ్మిది లక్షల 92,000 ఈ 13 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేద ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం విద్య సీఎం జగన్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవలసిన అవసరం లేదని ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. యలమంచిలి మున్సిపాలిటీ పరిధి పట్టణ పరిధిలో గల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ, ఎంపీపీ బొద్దు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త కొఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి రేగుపాలెం సర్పంచ్ రాజాన మహాలక్ష్మి వైసిపి నాయకులు శ్రీనాథ్, శేఖర్, గోపి, పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను దూరం చేసి... బాలికలను రక్షిద్దాం

## కళాజాత బృందంచే అవగాహన కార్యక్రమం

గొలుగొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మేజర్ పంచాయితీ ఏఎల్ పురంలో కళాజాత బృందం బాల్యవివాహాలపై ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏఎల్ పురం సెక్టార్ పరిధిలో సూపర్ వైజర్ సత్యశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సోమవారం ఏఎల్ పురం సంతలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ లోచల సుజాత మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల బాలికలు ఎదుర్కొనే సమస్యలను తెలియజేశారు. బాల్యవివాహాలపై విస్తృత ప్రచారం చేసి పూర్తిగా నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఈ వివాహాలపై ఎక్కువ చర్చ జరగాలని మూఢనమ్మకాలను దూరం చేసి ప్రస్తుత కాలంలో పూర్తి అవగాహనతో వ్యవహరించి అమ్మాయిలను సిద్ధం చేయాలన్నారు. సరియైన పెండ్లి వయసు వచ్చిన నాడే వివాహానికి తలవాలని బాలికల తల్లిదండ్రులు ఆలోచన చేయాలని సూచించారు. తక్కువ వయసులో పెళ్లి చేయడం వలన బాలిక భవిష్యత్తు పాడవడమే కాకుండా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొనాల్సిన పరిస్థితి వస్తుందని ఆమె అన్నారు. అనంతరం కళాజాత బృందం బుర్రకథ రూపంలో ఈ బాల్య వివాహాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఏ ఎల్ పురం సెక్టార్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ నిధులు సర్పంచుల ఖాతాలో జమ చేయాలి

## డిఆర్ఓకు సర్పంచులు వినతిపత్రం

పాడేరు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా 15,16వ ఆర్థిక సంఘం గ్రామ పంచాయతీ నిధులు వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించడంతో రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు, సర్పంచులు కలిసి అల్లూరి జిల్లా రెవెన్యూ అధికారి కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చ సర్పంచులకు నిధులు విధులు లేకుండా గ్రామాలలో అభివృద్ధి లేకుండా చేసిందని కనీసం పంచాయతీ నిధులు కూడా వైసీపీ ప్రభుత్వం దోచుకోవడం చాలా దుర్మారంగమని గ్రామ పంచాయితీలో కనీసం సర్పంచులకు విలువలు లేకుండా చేసిన వైసీపీ ప్రభుత్వమని తక్షణమే సర్పంచుల నిధులను పంచాయతీ ఖాతాలో జమ చేయాలని లేని పక్షాన రాష్టంలో సర్పంచులు ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్ళి సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, పాడేరు సర్పంచ్ కొట్టగుళ్ళి ఉష రాణి, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ మట్టం సర్పంచ్ శాంతి కుమారి, కిండంగి సర్పంచ్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# రెన్యువల్ చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

## మార్చి, ఏప్రిల్ నెలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి -పాడేరు ఐ.టి.డి.ఏ వద్ద 24 గంటల ధర్నాలో పి.అప్పలనర్స డిమాండ్

పాడేరు,ఫిబ్రవరి26, ప్రభాతవార్త



ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటర్లను మార్చి ఏప్రిల్ నెలకు రెన్యువల్ చేయక పోతే ఉద్యమాల ఉధృతం చేస్తామని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పాడేరు ఐ.టి.డి.ఏ వద్ద 24 గంటల ధర్నాను ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స ప్రారంభించారు. అనంతరం పి.అప్పలనర్స మాట్లాడుతూ ప్రతీ ఏడాదీ రెన్యువల్ కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని ఎన్నికలు సమీపిస్తున్న వేళ కూడ రెన్యువల్ చేయాలని ఉద్యమం ప్రారంభించడం దారుణమని మార్చి ఏప్రిల్ నెలకు రెన్యువల్ చేయకపోతే ఉద్యమం ఉధృతం చేయవలని సమయం ఆసనం అయ్యిందని అన్నారు. గత 4 నెలల నుండి రెన్యువల్ చేయాలని, జీతాలు పెంచాలని అధికార్లకు వినతి పత్రాన్ని సమర్పించిన ప్రభుత్వంలో కనీసం చలనం లేకుండా పోయిందని గత్యంతరం లేక శాంతి యుతంగా నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత పెంచడం,హా నైపుణ్యత సాధించడంలో ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటీర్లు పాత్ర కీలకం మని అన్నారు. వీరిని రెన్యువల్ కోసం విద్య సంవత్సరానికి సరిపడా నిధులు మంజూరు చేయకుండ అరకొర నిధులు తో విద్య అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని 1400 పాఠశాలల్లో మాతృ భాష విద్య బోధన ప్రారంభించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరి వల్ల సుమారు 50 వేలమంది ఆదివాసీ చిన్నారులకు విద్య అందని ద్రాక్షగా మారుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 1327 మందిని 2023-24 విద్యా సంవత్సరంకు గాను పాఠశాల విద్య కమిటీ ద్వారా నియమించింది. నేడు బాధ్యత రహితంగా వ్యహరిస్తుందని అయన అన్నారు. ఫిబ్రవరీ 29 వరకే కాల పరిమితం చేశారని ఆయన మండిపడ్డారు. తక్షణమే మార్చి ఏప్రిల్ నెలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి రెన్యువల్ చేయకపోతే 1400 మంది ఆదివాసీ యువత నిరుద్యోగులుగా మారుతారని మండిపడ్డారు. ఉన్నత విద్య వంతుల చేత ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తుందని మాతృ భాష నేటివ్‌హా స్పీకర్స్ కు జీతాలు పెంచాలని కోరారు. 5వ షెడ్యూల్డ్ అయినా ఏజెన్సీ ప్రాంతంలో పివిటిజి తెగకు చెందిన కోదు, కొండ, ఆదివాసీ మొదలగు అల్లూరి జిల్లా పరిధిలో ప్రాంతంలో మాతృభాష బహుభాష ఆధారిత విద్యా బోధకులు నేటివ్ స్పీకర్ను కేంద్ర ప్రభుత్వం శాశ్వతంగా విధుల్లో కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.హా వచ్చే ఏడాది 2024 -25 స్కూల్స్ రీ ఓపెనింగ్ జూన్ నెల నుండి కంటిన్యూ రెన్యువల్ చేయాలనీ అన్నారు. వీరిని రెన్యువల్ చేయకపోతే పాడేరు ఏజెన్సీ ప్రాంతాల్లో సుమారు 200 పాఠశాలలు మూతపడే అవకాశం ఉందని అన్నారు. ఆదివాసీపై నిర్లక్ష్యానికి నిరసన అవసరమైతే ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తా మని అప్పలనర్స హెచ్చరించారు. ఆదివాసీ మాతృ భాష విద్య వాలంటీర్లు సంఘం జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి పి.శ్రీను, చిట్టిబాబు మాట్లాడుతూ 24 గంటల ధర్నా రేపటి వరకు కొనసాగుతుందని అందరూ విధిగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చంద్రయ్య, వీరయ్య, గణస్, కుమారి, రమేష్, జగన్, చిన్ని, సతీష్, నాగేంద్ర, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టిన లోకల్ లీడర్స్! ఏపీలో కూడా అదే జరిగిందా?

7వ పేజీ తరువాయి...

మాట్లాడుతున్నారు. వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు తమకు గ్రామాలలో ఎలాంటి అధికారం ఇవ్వకపోవడంతో అసహనంతో వారు మరో పార్టీకి జంప్ అవుతారా? లేక వైపీపీలోనే ఉంటు వేరే పార్టీలకు ఓటు వేయిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

## స్థానిక నేతలు ఝలక్ ఇస్తారనే ఆందోళన ..

చెప్పి చెప్పి వైసిపి అధిష్టానానికి తలనొప్పి వస్తుందని లోకల్‌గా ఉండే నాయకత్వాన్ని పట్టించుకోకపోతే పార్టీకి తీవ్రంగా దెబ్బ తగులుతుందని పార్టీ సీనియర్ నాయకులు చెబుతున్నప్పటికీ ఎన్నికలవేళ స్థానిక నేతలు ఝలక్ ఇస్తారనే ఆందోళన వైసీపీ అధిష్టానానికి మొదలైంది. స్థానిక నేతలను గ్రిప్‌లో పెట్టుకోవడానికి వైసీపీ వ్యూహాలు రచిస్తుంది. దీంతో శ్రేణులను వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం చేయనున్నారు. ఈ నెల 27న వైసీపీ కీలక సమావేశం నిర్వహించనున్నారు. సీఎం జగన్ అధ్యక్షతన తాడేపల్లి సీకే కన్వెన్షన్‌లో మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. 175 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి నేతల హాజరవుతారు.

## బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టిన లోకల్ లీడర్స్!

సుమారు 2 వేలకు పైగా మండల స్థాయి నేతలు ఈ మీటింగ్‌లో పాల్గొంటారని సమాచరం. అయితే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్‌తో ఫ్రెండ్లీ పార్టీ అయిన వైసీపీని కూడా అదే తీరులో ఓడిస్తామని ఏపీ ప్రతిపక్ష నేతలు అంటున్నారు. దీంతో వైసీపీ పార్టీ అప్రమత్తమైంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని లోకల్ లీడర్స్ దెబ్బకొట్టారనే వాదన గతంలో వచ్చింది. దీంతో ఏపీలో కూడా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో చేసిన పొరపాట్లు తమ పార్టీలో కూడా ఇలా రిపీట్ కావొద్దని వైసీపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే లోకల్ లీడర్స్‌ను తమ వైపు తిప్పు కునేలా వైసీపీ ప్లాన్ చేసింది. ఈ క్రమంలోనే మీటింగ్ ఏర్పాటు చేసి స్థానిక నేతలకు అధినేత జగన్ దిశానిర్దేశం చేయనున్నారు.

# ఉప తహశీల్దారు శ్యామ్ కుమార్‌కు ఘనసన్మానం

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండల ఉపతహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్యాంకుమార్‌కు ఘన సన్మానం జరిగింది. సోమవారం సాయంత్రం మండల తహశీల్దారు కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో బదిలీపై నర్సీపట్నం తహశీల్దారు కార్యాలయానికి వెళ్ళిన శ్యామ్ కుమార్‌ను వీఆర్వో సంఘ సభ్యులు, రేషన్ డీలర్ల సంఘసభ్యులు చిరు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వీఆర్వో సంఘం అధ్యక్షుడు నూకరాజు మాట్లాడుతూ శ్యామ్ కుమార్ ఉపతహశీల్దారుగా, ఇంఛార్జ్ తహశీల్దారుగా పని చేసిన తీరు మండల ప్రజలు, నాయకులు అధికారులు మెచ్చేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, ఈవోపిఆర్డీ సత్యన్నారాయణ, మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు, డీలర్లు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సుజనకోట గ్రామ సచివాలయ నూతన భవనం ప్రారంభం

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందని విశాఖ ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్‌పర్సన్‌జ ల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలో గల సుజనకోట పంచాయితీ కేంద్రంలో ఎంజిఎన్ ఆర్‌ఈజీఎస్ నిధులు 43 లక్షల 60వేలతో నూతనం గా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని సోమవారం జెడ్పీ చైర్‌పర్సన్ ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం సచివాలయాల ద్వారా దేశానికే ఆదర్శమేనని ప్రజల పాలనను అందిస్తుందని అన్నారు. మండల కేంద్రాలకు ప్రజలు తిరగకుండా పంచాయితీ స్థాయిలోనే అధికారులకు ఉంచి, సంక్షేమ పరిపాలన చేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఇబ్బందులు పడ్డా ప్రజలకు నేడు గడప గడప వద్దకే పథకాలు వచ్చి చేరుతున్నాయని నవరత్నాలు పారదర్శకంగా అమలు చేస్తూ దేశం మెచ్చేనాయకులుగా జగనన్న ప్రజల గుండెలో నిలుస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ వైస్ ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్ రమేష్, ఎంపీటీటీ సుబ్బలక్ష్మి, ఎంపీడీవో కిరణ్‌కుమార్ వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, నేతలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# చోడవరం గవర్నమెంట్ హైస్కూల్‌కు 25 లక్షల నిధులు మంజూరు : ఎమ్మెల్యే ధర్మశ్రీ



చోడవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

చోడవరం మండలం గాంధీ గ్రామపంచాయితీలో ఉన్న గవర్నమెంట్ హై స్కూల్‌కు డైనింగ్ హాల్ నిమిత్తం రూ.25 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ప్రభుత్వ విప్పు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని హైదరాబాద్ ఎంపీ రాజ్యసభ సభ్యుడు వి.విజయేంద్ర ప్రసాద్ నిధుల నుండి డైనింగ్ హాల్‌కు నిధుల మంజూరు చేశారు. గాంధీ గ్రామ సర్పంచ్ గాడి అప్పారావు హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు ఎమ్మెల్యే ధర్మశ్రీకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గుడివాడ హైస్కూల్‌కి ప్రింటర్ బహుకరణ

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



మండలంలోని గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ ఉపాధ్యాయిని దంపతులు ప్రింటర్ బహుమానంగా అందించినట్లు ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగన్న దొర తెలిపారు. సోమవారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఆంగ్ల ఉపాధ్యాయురాలుపనిచేసి టి.కమల, ఎమ్.వి.కొండలరావు దంపతులు పాఠశాలకు అత్యంత అవసరమై యున్న రూ.15వేలు విలువ చేసే హెచ్‌పి లేజర్ ప్రింటర్‌ను బహుకరించారు. పాఠశాలలో పనిచేసి ఇటీవలే ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయిని కమల పాఠశాల అవసరంను గుర్తించి తన వంతు సహకారంగా ప్రింటర్‌ను అందించడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ ధూళి శ్రీనివాసరావు ప్రసంశించారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆర్.నాగన్నదొర అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుందూరు రాజు, మహేశ్వరీ, సుధాలక్ష్మి, సుబ్బలక్ష్మి, పద్మావతి, భవాని, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# జాతికి అంకితం చేసిన రైల్వే అండర్ బ్రిడ్జి పనులు..

నక్కపల్లి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



అమృత్ భారత్, సాకార భారత్ కార్యక్రమంలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ ప్రారంభోత్సవంలో భాగంగా రైల్వేఅండర్ బ్రిడ్జి 462ఎను ఎం.పి.పి. వై.రత్నం, కాపు కార్పొరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ, నక్కపల్లి సర్పంచ్ నేతల జయరత్న కుమారి, బి.జె.పి.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.అప్పారావు పాల్గొన్న సందర్భంలో విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే సమన్వయకర్త పి.శ్రీనాథ్, రైల్వే విభాగాధి పతులు తాతారావు, సంతోష్, వర్మ, రమేష్ ఎలక్ట్రికల్ శ్రీనువాసరావు, రామకృష్ణ అభివృద్ధి పనులు వివరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దేశంలో అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 1500 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు,అండర్ పాస్‌లు ప్రారంభించడం ఒక వరమని అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్ రైల్వే విభాగాధిపతి పి.శ్రీనాథ్ అన్నారు. దీనిలో భాగంగా సోమవారం పెదబోదుగల్లం రైల్వే అండర్ బ్రిడ్జిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమృత్ భారత్ క్రింద నర్సీపట్నం ఎన్.హెచ్.16 కలుపుతూ ప్రధాని వర్చువల్ మోడ్‌లో జాతికి అంకితం చేయడం ఇక్కడ ప్రజలకు ఒక అదృష్టం అని అన్నారు. దీనికి సంబంధించిన ఒక షార్ట్ ఫిల్మ్ ప్రజలకు ప్రదర్శించారు.రైల్ సామర్థ్యాల అభివృద్ధిపై దృష్టి సారించి రైల్వే లెవెల్ క్రాసింగ్ తొలగింపునకు చర్యలు చేపట్టి నేడు ప్రజల కల సాకారమయ్యేలా చేశారన్నారు.రైల్వే క్రాసింగ్‌ల స్థానంలో అండర్ బ్రిడ్జిలు నిర్మించడం వినియోగదారుల భద్రతకు ఎంతగానో తోడ్పడతా యన్నారు. ఆనంతరం కాపుకార్పోరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ భారత రైల్వే పరివర్తన గమనంలో నేడు చారిత్రాత్మకమైన రోజుగా అభివర్ణించారు. భారతదేశం అగ్రగామిగా ఎదగడానికి మోడీగారు చేస్తున్న కృషి ప్రశంషనీయమన్నారు. రైల్వే సంస్థ ప్రగతిపథంలో నడుస్తుందనడానికి ఇది గొప్ప నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పీ. వై.రత్నం, నక్కపల్లి గ్రామ సర్పంచ్ నేతల జయ రత్న కుమారి, మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్, జిల్లా ప్రధానకార్యదర్శి రైల్వే విభాగం ఎ.అప్పారావు, హెచ్.ఎం.సి.హెచ్.సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఫల్గుణరావు ఎ.వి.ఎల్. ఎన్.కుమారి, రైల్వే సిబ్బంది కె.సంతోష్, పి.రమేష్, వర్మ, కామేష్, తదితరులు హాజరయ్యారు. ముందుగా పెదబోదుగల్లం హైస్కూలు విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురునల రించాయి. గత నెలలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభచూపిన వారందరికీ రైల్వే ఎ.పి.వో. శ్రీనాథ్, కాపుకార్పోరేషన్ డైరక్టర్ వీసం రామకృష్ణ, ఎం.పీ.పీ. వై.రత్నం చేతులమీదుగా జ్ఞాపికలు, ప్రశంసాపత్రములు అందజేశారు.

# కన్నంపాలెంలో శ్రీకృష్ణ ఆలయం ప్రారంభం

## పాల్గొన్న కరణం ధర్మశ్రీ

చోడవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



కన్నంపాలెంలో శ్రీకృష్ణ ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ధర్మశ్రీ మాట్లాడుతూ మానవత్వంలో దైవత్వాన్ని చూపించింది కృష్ణావతారమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొ నటం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. యుగయుగాలుగా శ్రీకృష్ణుడి తత్వం, జీవితం మానవ జీవితాన్ని విశేషంగా ప్రభావితం చేస్తోందన్నారు. కష్టాలను, భయాలను, విఘ్నాలను తొలగించి విజయ పథంలో శ్రీకృష్ణ నామం నడిపిస్తుందన్నారు. శాంతి, పురోగతితో ప్రజలు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షిం చారు. స్థానిక భక్తులు, దాతలుసమిష్టిగా ఈ ఆలయాన్ని నిర్మించతపెట్టడం అభినందనీయమన్నారు. స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులుతో పాటు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త

ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండల కేంద్రంలో సోమవారం 50 శాతం రాయితీలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చోడిపిండి మర మిల్లులను జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర చేతుల మీదగా రైతులకు పంపిణీ చేశారు. అనంతరం అరకు ఎంపీ మాధవి ఎంపీ లాడ్స్ నిధులతో 365 ఎల్‌ఈడీ లైట్లును సైతం పంచాయితీల సర్పంచ్, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులకు అందజేశారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వాలంటీర్ల సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మండలంలో 299 మంది గ్రామ వాలంటీర్లతో పాటు, సేవ రత్న అవార్డు పొందిన 5 గురు వాలంటీర్లకు సన్మానం చేశారు. అనంతరం మహిళలకు 4వ విడత వైఎస్సార్ ఆసరా చెక్కులను సైతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, రైతుల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామ వాలంటీర్ల వల్ల ప్రజలకు ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని, ప్రభుత్వ ప్రజా సేవలో వాలంటీర్ల ముఖ్య భూమిక పోషిస్తున్నారని వాలంటీర్ల వ్యవస్థ వల్ల ప్రజలు గతంలో పడే అవస్థలు తీరాయని ఆమె అన్నారు. గ్రామాల్లో ఎంపీ లాడ్స్ ద్వారా ఎల్‌ఈడీ లైట్లు పంచాయితీలకు రావడం చాలా సంతోషించాల్సిన విషయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఏవో శ్రీనివాస్ బాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, వైఎస్సార్‌సీపీజిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, కమల, పార్వతమ్మ, మండల వైఎస్సార్‌సీపీ నేతలు కొండల రావు, జయదేవ్, జగన్నాథం, పద్మరావు, రాంప్రసాద్, తిరుపతి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# పిల్లల చదువు దేశానికి వెలుగు : ఎన్ఎస్ఎస్‌పిఓ డా.పోలా

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా శిబిరం ఆధ్వర్యంలో యూనిట్ 4నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ పి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెల్లి వీధిలో సోషల్ సర్వే నిర్వహించారు. ఇంట్లో ఉన్న పిల్లలతో పాటు ప్రతి ఒక్కరు కూడా చదవు నేర్చుకోవాలని తద్వారా మంచిభవిష్యత్తు పొందవచ్చని పిల్లలను ప్రతిరోజు స్కూలుకు పంపించాలని వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి తెలియజేశారు త్రాగే నీరు తినే ఆహారం తినే పళ్ళు కూరగాయాల పరిసరాల పరిశుభ్రత మొదలగు అన్ని విషయాలపై వారికి అవగాహన కల్పించారు.

27-2pg7exHMNWJQE.qxd:27-2pg7exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1



# జిహెచ్ఎంసిని సందర్శించిన కేరళ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, చైర్మన్ల బృందం


కేరళ బృందంతో మాట్లాడుతున్న కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** హైదరాబాద్‌నగరానికి గ్రీన్అండ్ క్లీన్‌సిటీగా రూపొందించ డానికి ప్రత్యేక దృష్టిసారించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. కేరళా రాష్ట్రం మున్సిపల్ మేయర్లు, మున్సిపల్ చైర్మన్‌లు మొత్తం 58మంది బృందం జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేయడానికి సోమవారం హైదరాబాద్ వచ్చారు. ఈసందర్భంగా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను మర్యాదపూర్వంగా కలిశారు. జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భగా మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర అభివృద్ధికి పారిశుద్ధ్యం నిర్వహాణతోపాటు పచ్చధనాన్ని పెంచడం, టౌన్‌ప్లానింగ్, క్లీన్అండ్ గ్రీన్ సిటీగా రూపొందించే దిశగా చర్యలు చేపట్టి అందులో సత్పలితాలు సాధిస్తున్నామన్నారు. ఈసందర్భంగా నగర అభివృద్ధికి చేపట్టిన కార్యామాలతోపాటు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెకనస్ట నిర్వాహణ, ఇంటింటికి చెతనత సేకరణ, సిఅండ్‌డి వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ,వేస్ట్ రీసైక్లింగ్ మెటిరియల్ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

# సముద్రంలోకి వెళ్లి పూజలుచేసే మోడీకి మణిపూర్ వెళ్లడానికి సమయం లేదా? : విహెచ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సముద్రంలోకి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైంలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు విమర్శించారు. గాంధీభవన్‌లో సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేవుడిపేరుతో ఓట్లు సంపాదించాలని బిజెపి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మోదీ మణిపూర్ వెళ్లి అక్కడ జరిగిన మారణహోమం పరి శీలించి బాధితులను ఆదుకోవాలి, బాధ్యులను శిక్షించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలలో ఖమ్మం నుంచి పోటీచేసి తీరుతానని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హను మంతరావు ప్రకటించారు. నాకంటే ఎక్కువ కష్టపడ్డవాళ్లు ఉన్నారా? రేవంత్‌పై నాకు నమ్మకం ఉంది. నేనేం తప్పుచేశాను నన్ను ఎందుకు పక్కనపెట్టారని ప్రశ్నిస్తున్నారు. కొత్తగా వచ్చినవాళ్ళు టికెట్టు అడిగితే నాలాంటి సీనియర్ల పరిస్థితి ఏమిటని ఆయన గళమెత్తారు.

# ముగ్గురు ఐపిఎస్‌ల బదలీ

**మల్టీ జోన్-1 ఐజిగా రంగనాథ్, ఆర్గనైజేషన్స్ ఐజిగా విశ్వప్రసాద్, టి.నాబ్ ఎస్‌పిగా శరత్‌చంద్ర పవార్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ సోమవారం ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ నగర పోలీ సు విభాగంలో ట్రాఫిక్ చీఫ్‌గా వున్న విశ్వప్రసాద్‌ను డిజిపి కార్యాలయంలో ఆర్గనైజేషన్స్ ఐజిగా బదిలీ చేశారు. దీంతో పాటు సిటీ పోలీసు విభాగంలో క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్‌గా వున్న ఏ.వి రంగనాథ్‌ను మల్టీ జోన్ 1 ఐజిగా నియమించారు. ఈ పోస్టు రెండు నెలలుగా ఖాళీగా వుంది. ఇంతకు ముందు ఇక్కడ పని చేసిన షా నవాజ్ ఖాసీం సిఎం రేవంత్ రెడ్డి పేషీకి బదిలీ అయిన తరువాత ఎవరినీ నియమించలేదు. మల్టీ జోన్ 2 ఐజిగా వున్న సుధీర్ బాబు ఈ బాధ్యతలను నిర వ్హహించసాగారు. కాగా టి.నాబ్ ఎస్‌పిగా నగర పోలీసు విభాగంలోని సెంట్రల్ జోన్ డిసిపిగా వున్న శరత్‌చంద్ర పవార్‌ను నియమించారు. సిటీ ట్రాఫిక్ చీఫ్‌గా వున్న వి శ్వప్రసాద్, క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్ రంగనాథ్, సెంట్రల్ జోన్ డిసిపి శరత్‌చంద్ర పవార్‌లు రెండు నెలల క్రితమే నియమితులు కాగా అంతలోనే వా రిని సర్కారు బదిలీ చేసింది. ఎన్నికల నిబంధనల మేరకు రంగనాథ్, విశ్వప్రసాద్‌లు చాలాకాలంగా హైదరాబాద్‌లో పనిచేస్తుండడంతో బదిలీ అయినట్లుగా తెలిసింది. అయితే పవార్ హైదరాబాద్‌లో తొలిసారిగా వచ్చారు. ఆయన బదిలీ వెనుక కారణాలు తెలియరావడం లేదు. కాగా విశ్వప్రసాద్, రంగనాథ్, శరత్‌చంద్ర పవార్ స్థానాల్లో ఇంకా ఎవరినీ నియమించలేదు.

# మెడికల్ వాల్యూ టూరిజం కేంద్రంగా హైదరాబాద్

## మెడికల్, పారామెడికల్ పూర్తిచేసిన అభ్యర్థులకు వెస్టన్ ఆస్ట్రేలియాలో ఉద్యోగ అవకాశాలు

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం మెడికల్ వ్యాల్యూ టూరిజం డెస్టినేషన్‌గా ప్రసిద్ధి చెందిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ అండ్ పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు వెస్టన్ ఆస్ట్రేలియాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా.. గవర్నమెంట్ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా హెల్త్ మినిష్టర్ అంబర్- జడ్ సందర్సన్‌తో చర్చలు జరిపినట్టు మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించిన చర్చలు సోమవారం హైదరాబాద్‌లో జరిగినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఇ అధ్వర్యంలో డాక్టర్ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఏటా 8515 మెడికల్ గ్రాడ్యుయేట్, 6880 మంది నర్సింగ్ గ్రాడ్యుయేట్స్‌తోపాటు 22,970 మంది పారామెడికల్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిటిటెడ్(టామ్‌కామ్) ద్వారా నర్సింగ్, పారామెడికలన కోర్సులు పూర్తి చేసిన వారికి



ప్రొఫెషనల్స్‌గా శిక్షణ ఇచ్చి వరు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడానికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

# మోడీ, అమిత్‌షా ముద్దులబిడ్డ కెసిఆర్!

**ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తగినవాడు.. ఆయన చేతిలోనే నా భవిష్యత్**

**బిఆర్ఎస్, బిజెపి డ్రామాలకు అంతమే లేదు**

**కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మోడీ అమిత్‌షాల ముద్దుల బిడ్డ కెసిఆర్ అని తెలంగాణకు ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి తగిన వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్ అన్నారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాలో మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి రెండు పార్టీల డ్రామాలకు అంతంలేకుండా పోతున్నదని ఆయన ఆరోపించారు. లిక్కర్ డ్రామాతో బిజెపి లబ్దిపొందాలని చూస్తున్నదని ఆయన అన్నారు.కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న పార్టీలపై బిజెపి దాడి చేస్తుందని దయాకర్ మండి పడ్డారు. ప్రతిది తమకు అనుకూలంగా మార్చుకోవాలనే ప్రయత్నంలోబిజెపితో జోడి కట్టి బిఆర్ఎస్ అంతర్ధానం అయ్యే పరిస్థితి వచ్చిందని దయాకర్ తెలిపారు. కవిత రూపంలో బిఆర్ఎస్‌ను బిజెపి బెదిరిస్తున్నదని ఆయన అన్నారు. కవితను నోటిసులు ఇస్తున్నారు కరెక్టేనని ఎందుకు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కేసు నుంచి తప్పించారన్నారు. మా అలయెన్స్‌ను విచ్చినం చేసే కుట్ర బిజెపి చేస్తోందని ఆయన ఆవేదన చెందారు. కవితకు నోటిసులుఇచ్చారని అయితే కేజ్రీవాల్‌ను టార్గెట్ చేస్తున్నారన్నారు. బిజెపి బిఆర్ఎస్ బలపడేందుకు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. కవిత అరెస్టు పేరుతో గతంలో హైడ్రామ చేశారన్నారు. కిషన్‌రెడ్డి కెసిఆర్‌కు అనుకూలంగా ఉంటారనిఆయన అన్నారు. అందుకే బండి సంజయ్‌ను మార్చారన్నారు. హేమంత్‌సోరెన్ కూడా దర్యాప్తు సంస్థలకు లేఖ రాశారని సోనియా రాహుల్ లను కూడా దర్యాప్తు సంస్థలు వదలలేదన్నారు. కవిత లేఖరాయగానే కవితకు ఎలా సాధ్యం అవుతుందని,నిజమైన అవినీతి పరులను బిజెపి నేతలు దాస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.కెసిఆర్‌ను కాపాడింది బిజెపి అని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు తుంగతుర్తి టికెట్టు అడిగానని మళ్ళీ పార్టీనినేను ఏమీ అడగలేదని పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యమని దయాకర్ అన్నారు. కాంగ్రెస్ అమ్ములపొదలో దయాకర్ అనే ఒక ఆయుధం ఉందని పార్టీ ఎలా వినియోగించుకోవాలో ఎప్పుడు వినియోగించుకోవాలో తెలుసఅని నాకు మంచి అవకాశం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి ఏఐసిసి అదిష్ఠానం చేతిలో నా భవిష్యత్ ఉందని ఆయన చెప్పుకొని సమాధానపరుచుకున్నారు.

# దేశంలో రెండు, మూడుకులాల చేతుల్లోనే ప్రజాస్వామ్యం

## బహుజనులు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యం

## ఎసిబి రిటైర్డ్ డిజి, బిఎస్పీ ఎపి కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** దేశంలో రెండు, మూడు కులాల చేతుల్లోనే ప్రజాస్వామ్యం బందీ అయిందని అన్ని రంగాల్లో ఆయా కులాలదే పెత్తనం నడుస్తుందని ఏసిబి రిటైర్డ్ డైరెక్టర్ జనరల్, బిఎస్పీ ఏపీ కోఆర్డినేటర్ పూర్ణచందర్‌రావు అన్నారు. మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసిసమాజ్-మహాత్మాజ్యోతిభాపూలే ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శాలీవాహన (కుమ్మర) రాజకీయ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. దీనికి పూర్ణచంద్రరావు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులందరూ ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. దేశ జనాభాలో నూటికి 80శాతం ఉన్నప్పటికీ అందరం వేర్వేరు కులాల పేరుతో ఉండటం వల్ల ఐక్యత సాధించలేకపోతున్నామన్నారు. దేశంలని రెండుమూడు కులాలను ప్రజాస్వామ్యాన్ని తమ పట్టులో పెట్టుకున్నాయని ఎస్సీ,ఎస్టీ,బిసిల పాస్‌వర్డ్, పిన్‌నెంబరున్న వారి చేతుల్లోనే ఉన్నాయన్నారు. ఉత్పత్తి కులాలైన ఎస్సీ,ఎస్టీ ,బిసి వర్గాల పేరిట వచ్చే వేలాది కోట్ల నిధులు దోచుకుతింటున్నారని ఇక నుంచి మన ఓటుబ్యాంకును మనవే వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యం బాగుపడాలంటే పాలన బహుజనుల చేతుల్లోకి రావాలని అప్పుడే రాజ్యాధికారం కల సాధ్యమవుతుందన్నారు. తాను చదువుకుని డిజిస్థాయికి ఎదిగానంటే మహాత్మాజ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ స్ఫూర్తినే కారణమన్నారు. బహుజనులందిరినీ ఐక్యం చేయాలన్న ఉద్దేశ్యంతోనే తాను బిఎస్పీలో చేరానని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి రెండు రాష్ట్రాల్లో పర్యటించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈసందర్భంగా బిసిసమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు, మహాత్మాజ్యోతిభాపూలే ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవిశంకర్‌ల ఆధ్వర్యంలో పూర్ణచంద్రారావును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిసి కళామండలి అధ్యక్షులు రామలింగం, శ్రీశైలం అన్నదాన సంత్రం అధ్యక్షులు బండారఉ బిక్షపతి, మల్లె రఘునాథం తదితరులు పాల్గొన్నారు.

# 25వేల టీచర్ పోస్టులకు మెగాడిఎస్సీ ప్రకటించాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

## విద్యా శాఖ కమిషనరేట్‌ను ముట్టడించిన నిరుద్యోగులు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అలాగే టెట్‌కు పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది నిరుద్యోగులు సోమవారం సైఫాబాద్‌లోని విద్యా శాఖ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. రాష్ట్ర నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన


ముట్టడి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

నిరుద్యోగులు పాల్గొన్నారు. ఆ ఆందోళనకు జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెగా డిఎస్సీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కాని టెట్‌కు కూడా నోటిఫికేషన్ విడుదల చేయాలని, టీచర్ పోస్టుల సంఖ్య విషయంలో అధికారులపై ఆధారపడకుండా నిరుద్యోగ సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు చేపట్టాలని, మెగా డిఎస్సీ ప్రకటించక ముందే వారితో చర్చలు జరపాలని కోరారు. 10, 11 వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని అధికారులు ప్రకటిస్తున్నారని, కాని ఇది సరికాదని, పిఆర్‌సి కమిటి రిపోర్టులో పేర్కొన్న విధంగా 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని, అలాగే పది వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్ల పోస్టులు భర్తీ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్కూల్స్‌లో టీచర్లు లేక ఖాళీ కుర్చీలు వెక్కిరిస్తున్నాయని, పిల్లలకు పాఠాలు చెప్పె టీచర్లు కరువైనారని, ఇలా అయితే రాష్ట్రం విద్యలో ఎలా అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశ్నించారు. తక్షణమే మెగా డిఎస్సీని ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ముట్టడి కార్య క్రమంలో నీల వెంకటేశ్‌తోపాటు బిసి నాయకులు రాజేందర్, అనంతయ్య, పి.సుధాకర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లంకె బిందెల్లాంటి తెలంగాణ అప్పులకుప్ప

**మతితప్పి మాట్లాడుతున్న కెటిఆర్ : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్‌నేతలకు కర్రుకాల్చి వాత పెట్టినా బుద్ధిరాలేదు లంకెబిందెలాంటి తెలంగాణు అప్పల కుప్పగా చేశారు అని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం అసెంబ్లీ మీడియా పైంట్ వద్ద ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కెటిఆర్ వ్యాఖలు ఆయన ఖండించారు.రైతు బిడ్డ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కెటిఆర్ జీర్ణించు కోలేపోతున్నారు. ఆయన తీరు మార్చుకోకపోతే ప్రజలు తరిమికొడుతారని హెచ్చరించారు. పదేళ్ళు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని అనేక హామిలు అమలు చేయలేదని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను సరిచేసేందుకు నాటి ప్రధాని పివినర్సిహారావులా అహర్నిశలు కష్టపడుతున్నారని చెప్పారు. కెటిఆర్ ఉనికి కాపాడుకోవడానికి సిఎంపై విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు కృష్ణా జలాలు రాయలసీమకు ధారదత్తం చేసిన పాపం మీదికాదా కెఆర్ఎంబికి అప్పగించాలనే కుట్ర మీదికాదా అన్ని ప్రశ్నించారు. కాళేశ్వరంలో భారీ అవినీతి జరిగింది అందుకే కూలిపోయింది ఇంకోసారి అవినీతిపరులైన మీరు రేవంత్‌రెడ్డిపై అవాకులు చెవాకులు విసిరితే తాట తీస్తామని హెచ్చరించారు.

# అటవీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

## మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** స్వచ్ఛత కలిగి ఉండే అటవీ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అటవీ కళాశాల, పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో శాస్త్రీయంగా పెంచుతున్న తేనెటీగల కేంద్రంలో తయారు చేసిన ఆర్గానిక్ తేనెను మంత్రి కొండా సోమవారం అరణ్య భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సేంద్రీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతులకు తేనెటీగల పెంపకం, ఆదాయ అభివృద్ధిపై శిక్షణను ఇచ్చేందుకు హైదరాబాద్ శివారు ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీలో ప్రత్యేక తేనెటీగల పెంపకం, ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. రైతులతో పాటు ఔత్సాహిక వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, మహిళలకు తేనెటీగల పెంపకంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమాలను ఫారెస్ట్ కాలేజీ అందిస్తున్నది. ఈ సెంటర్ ఆధ్వర్యంలో పూర్తి సేంద్రీయ పద్దతులలో అభివృద్ధి చేసిన తేనెను వైల్డ్ ఫ్లేవర్స్ బ్రాండ్




పేరుతో ఫారెస్ట్ కాలేజీ అందుబాటులోకి తెస్తున్నది. ములుగు ఫారెస్ట్ కాలేజీలో త్వరలో ఒక తేనె విక్రయ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు డీన్ ప్రియాంక వర్గీస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, పీసీసీఎఫ్ డోబ్రియాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అణిచివేతకు పాల్పడుతోన్న మోడీ సర్కారు

**సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆరోపణ**

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తమ పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై మోదీ ప్రభుత్వం క్రూరమైన అణిచివేతకు పాల్పడుతున్నదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల బాధలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు నిరసనగా మోదీ ప్రభుత్వం, భారీ పోలీసులు, సైనిక అణిచివేతను నిరసిస్తూ సోమవారం ఆనేక మంది సిపిఐ కార్యకర్తలు లిబర్టి చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వరకు భారీగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ నారాయణ, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ప్రసంగిస్తూ రైతుల ఆందోళనలను అణిచివేయాలని మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నదని, పోలీసులతో పాశవికంగా దాడులు చేయిస్తూ హత్యాకాండలకు పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. పంజాబ్-హర్యానా రాష్ట్రాల సరిహద్దులలో నిరసన తెలుపుతున్న రైతులపై జరిగిన పోలీసు కాల్పులలో యువ రైతు శుభకరణ్‌సింగ్ మృతి ఘటనపై కేంద్ర ప్రభుత్వంపై హత్యాకేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులు అధాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని తప్పుడు వాగ్ధానాలు చేసి రైతులను ముంచారని, రైతు వ్యతిరేక చట్టాలను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.టి.నర్సింహా, పశ్య పద్మ, శంకర్, బాలమల్లేష్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, నాయకులు జంగయ్య, కమతం యాదగిరి, బి.స్టాలిన్, నెర్లకంటి శ్రీకాంత్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న డా.కె.నారాయణ. చిత్రంలో చాడ వెంకట్‌రెడ్డి తదితరులు

# రేవంత్ సిఎం అని ప్రకటిస్తే

## కెసిఆర్, కెటిఆర్, హరీశ్ కూడా ఓడిపోయేవారు!

## ఆశావహుల జాబితాలో నాగర్‌కర్నూల్ నుంచి 26 మంది ఉన్నాం: ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అని అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రకటిస్తే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు కెటిఆర్ హరీష్‌రావులు కూడా ఓటమి పాలయ్యేవారని జోస్యం చెప్పారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరు ఎంత సింగారించుకొంటారో మీ లిక్కర్ చెల్లిని అడుగు సంపత్ సలహా ఇచ్చారు. గత ఎన్నికలలో బిఆర్ఎస్ నాయకులు చిత్తుగా ఓడిపోయి బెంబేలెత్తిపోతున్నారని అన్నారు. పది సంవత్సరాలు యురాజుగా కెటిఆర్ కొనసాగి ఆర్థిక దోపిడిచేశారని ఆరోపించారు. ఎవరు బుడ్డరఖానో ఎవరు తిస్మార్‌ఖానో ప్రజలు తేల్చిచెబుతారని ఆయన వివరించారు. అంతరిక్షంలోకి పిలిచినా వస్తా అని కెటిఆర్ అంటున్నారు ఆయనను ఎవరు పిలుస్తారు అని సంపత్ ఎద్దేవా చేశారు. 24 సంవత్సరాలు మీ కారు షెడ్‌కు పరిమితమై పోతుందని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌లో లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక ఒక ప్రాసెస్ ప్రకారం జరుగుతోంది. ఆశావహుల లిస్టులో మల్లురవి మాత్రమే ఉన్నారని చెప్పు కున్నారని కానీ నేను మల్లురవి తోపాటు 26 మందిమి ఆశావాహుల్లో ఉన్నామని అన్నారు. సరైన సమయంలో సరైన అభ్యర్థులను పార్టీ ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో అనేక అవమానాలు ఎదుర్కొన్నవారు ఉన్నారన ఆయన అన్నారు.

# తెలంగాణలో 17 సీట్లు గెలిపించి రాహుల్‌ను ప్రధాని చేస్తాం

## బిజెపివి గాడ్సే పాలిటిక్స్.. రాహుల్‌వి పబ్లిక్ పాలిటిక్స్

## తండ్రిచాటు కొడుకు కెటిఆర్: మీడియా సమావేశంలో జగ్గారెడ్డి



సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలలో కాంగ్రెస్ ఎంపిలను గెలిపించి రాహుల్‌గాంధీని దేశ ప్రధానిని చేస్తామని ఆయన పాలనలో పెట్రోల్ డిజిల్ ధరలు తగ్గుతాయని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో సోమవారం ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్రతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకున్నారని ఇప్పుడు న్యాయయాత్ర కొనసాగుతోన్నదని ఆయన గుర్తుచేశారు. రాహుల్‌గాంధీ పాలనలో దేశప్రజలు తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని జగ్గారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ ఎప్పుడు మతరాజకీయం చేయరు బిజెపి మాత్రం మతాన్ని రెచ్చగొట్టుతుందని ఆవేదన చెందారు.బిజెపి పుట్టిన తరువాత దేవుళ్ళను మొక్కుతున్నారనట్టు ఒక భావన సృష్ఠించారని ఆయన ఎద్దేవా చేశారు. గుడి కట్టి దేవుడి గుడి కూడా రాజకీయానికి వాడుకోవాలని బిజెపి దిగజారుడు రాజకీయం చేస్తోందని ఆయన తెలిపారు.దేవుడి గురించి ఎమోషనల్ ప్రాలిటిక్స్ చేస్తున్న బిజెపి దేవుడి గురించి మాట్లాడే బిజెపి నేతలు పెట్రోల్‌డిజిల్ నిత్యవరస దరల గురించి మాట్లాడరు అని ఆయన అన్నారు. ధరలపెరుగుదలపై మాట్లాడే ధైర్యం తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కి లేదని దుయ్యబట్టారు. ప్రజలకు మోసం చేసే మాటలు బిజెపి చెబతుందని ప్రజలు గమనించి వచ్చే ఎన్నికలలో రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ఓటు వేయాలని ఆయన కోరారు. మైనార్టీ సోదరులకు విజ్ఞప్తి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటు వేసి హైదరాబాద్‌లో కూడా కాంగ్రెస్‌ను గెలిపించాలి అని ఆయన కోరారు. రాముడు, హనుమంతుడు అంటూ ఎమోషన్స్ చెపుతుంది కానీ యువతకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత బిజెపి విస్మరించిందని ఆయన విమర్శించారు. దేవుళ్ళు,గుడి,మతం పేరు చెప్పే ప్రధానమంత్రిని ప్రజలు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. బిజెపి గాడ్సే పాలిటిక్స్ చేసుంది రాహుల్‌గాంధీ పబ్లిక్ పాలిటిక్స్ చేస్తారు. ధనవంతుల జేబులు నింపే ఎజెండా బిజెపిది పేదల కడుపు నింపే ఎజెండా కాంగ్రెస్‌ది అని ఆయన అన్నారు. బిజెపి పుట్టకముందు నేను పుట్టిన బిజెపి నేతలు షార్ట్ కట్ లీడర్లు గుడి ప్రారంభంకూడా ఎన్నికల ముందు పెట్టారు ఓట్లకోసం రామమందిరం కట్టారు. తొమ్మిదిఏళ్ళలో మోడీ ఏంచేశారు కనీసం 400 ఉద్యోగాలు ఇచ్చారా ఎలా నాలుగువందల సీట్లు వస్తాయనని అనుకుంటున్నారు. 420 బిజెపి పార్టీ దానిపై చీటింగ్‌కేసలు పెట్టాలని ఆయన నిందించారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ముందే ప్రకటించే సాంప్రదాయం లేని పార్టీ అని గెలిచిన ఎమ్మెల్యేలు మాత్రమే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని ప్రజాస్వామ్యం తెలియని తండ్రిచాటు బిడ్డ కెటిఆర్ అని జగ్గారెడ్డిసానుభూతి వ్యక్తంచేశారు. మాజీ సిఎం కొడుకుకు అంతకంటే మించి ఏమీతెలియదని అన్నారు.

## బోరు బావులను ప్రారంభించిన వైస్ ఎంపిపి సుధారాజు

శృంగవరపుకోట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



మండలంలోని సీతారాంపురం గ్రామంలోని కోటమ్మల్లి ఆలయం అలాగే కళ్ళాలు వద్ద రెండు బోరుబావులను వైస్‌ఎంపిపి సుధారాజు సోమవారం ప్రారంభించారు. అవసరం మేరకు మంచినీటిని ఉపయోగించుకోవాలని వృదా చేయకూడదని ఆమె ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, సర్పంచ్ ఎం.చిన్నంనాయుడు, వార్డుమెంబర్ ఆర్. వెంకటగణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసరావును గెలిపించాలి

దత్తిరాజేరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



దత్తిరాజేరు తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా కొండపల్లి శ్రీనివాసరావును గెలిపించాలని మండలంలోని విజయరాంపురం, షికారుగంజి, రామచంద్రపురం, చింతలవలస, పాచలవలస పది గ్రామాల నాయకు లను కార్యకర్తలను సోమవారం కలిసి గెలుపు విజయానికి కృషి చేయాలని నాయకులను కోరారు. గ్రామంలోని శ్రీనివాసరావుకి అభిమానులు జేజేలు కొట్టారు. బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీపై సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేయాలని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలకి ఎప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీకి కష్టపడి పని చేసి విజయకేతనం ఎగురవేయాలని శ్రేణులు కోరారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగల అవకాశాలు కల ఇపస్తారని ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు చొప్పున తల్లికి అందజేస్తారని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ఇంటింటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ప్రతి మహిళకు నెలకు 15వందల రూపాయలు చొప్పున అందజేస్తామని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్, సాధికారిక కొప్పల వెలమ కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు, పార్టీ నాయకులు జగన్ సత్యారావు, వేణు, రవి, రమేష్ పాల్గొన్నారు.

## బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం

పాచిపెంట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మారుమూల ఏజెన్సీ గిరిజన గ్రామాలు గల కొండకోనల్లో తెలుగుదేశంపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ప్రజల భవిష్యత్‌కు బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణికి గిరిజన మహిళలతో పాటు వృద్దులు యువకులు ఘన స్వాగతం పలికి హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పిన్నింటి ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తుమరావిలి, మిలియాకంచూరు పంచాయతీల నుంచి 300 మంది మహిళలు పురుషులు యువకులు దేశంపార్టీ అధ్యక్షుడు ఆధ్వంలో గ్రామ నాయకులు సమక్షంలో గుమ్మడి సంధ్యారాణి పార్టీ జెండాలు వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ చిన్నయ్య, బొడ్డయ్య, సింహాద్రులు వీరిలో ఉన్నారు. యువత మాట్లాడుతూ ప్రస్తుత గిరిజన శాఖామంత్రి రాజన్న దొరగారు అధికారంలోకి వచ్చి మమ్మల్ని పట్టించుకోవడం లేదని, గిరిజన బిడ్డని చెప్పి రోడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిస్తానని చెప్పి నేటికీ కార్యరూపం దాల్చకుండా మా గిరిజనులను మోసం చేస్తున్నారని తెలిపారు. గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ ధరలు అందుబాటులో ఉంటాయన్నారు. లబ్ధిదారులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈమె వెం మాతమూరావు మాజీ ఎంపిటిసి సభ్యులు సూర్యనారాయణ. మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు డి. మోహనరావు, మిరివలస సర్పంచ్ ప్రతినిధి కె.పోలినాయుడు, మండల జనసేన నాయకులు జి.జగదీష్ పలువురు మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మా స్మశాన వాటికకు రహదారి నిర్మించరూ

గజపతినగరం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండలంలోని మధుపాడ గ్రామానికి చెందిన ఎస్.సి కాలనీ వాసులు తమ స్మశాన వాటికకు రహదారి నిర్మించాలని అలాగే స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని వేడుకుంటున్నారు. ఈ మేరకు ఈ కాలనీకి చెందిన నరవ అసిరినాయుడు, మరికొందరు సోమవారం ఒక ప్రకటనలో తమ ఆవేదనను వెళ్లగక్కారు. గత 50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న తమ 65 కుటుంబాలు స్మశాన వాటికకు వెళ్ళే మార్గం సరిగా లేక నానా అవస్థలకు గురవుతున్నామని పేర్కొన్నారు. ఈ సమస్యను ఎన్ని పర్యాయాలు గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు దృష్టికి తీసుకొచ్చిన పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో స్పందన ద్వారా ఫిర్యాదు చేశామని, ఈ మేరకు జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాలను కూడా గ్రామ పంచాయతీ అధికారులు తుంగలోకి తొక్కారని ఆరోపించారు. రహదారి సౌకర్యం లేక మృతదేహాలు తీసుకెళ్లేటప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. స్మశాన వాటికలో షెడ్ నిర్మించి, బోరుబావి ఏర్పాటు చేయాలని తద్వారా తమ సమస్యను పరిష్కరించాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## చంద్రబాబునాయుడును సీఎంను చేయడమే ధ్యేయం : టీడీపీ, జనసేన నాయకులు

అదితిగజపతిరాజు, యసిశ్విని

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :



రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేనపార్టీలు పని చేస్తాయని ఆ పార్టీ నాయకులు అదితిగజపతిరాజు, యశస్విని అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ ఆఫీసుబంగ్లాలో వారివురు సంయుక్తంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన అభ్యర్థులను ప్రకటించడం ఎంతైనా అభినందనీయమన్నారు. విజయనగరం నియోజకవర్గం అదితిగజపతిరాజుకే సీటు కేటాయించడం ముందుగా ధన్యవాదాలు తెలుపుతూ ఆమె గెలుపుకు జనసైనికులు, వీరమహిళలు ఖచ్చితంగా పని చేస్తామని జనసేన యశస్విని అన్నారు. ఈ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పాలనను అంతమొందించేందుకు జనసేన, టీడీపీ పార్టీ నాయకులు కలిసి ప్రయాణం చేస్తున్నారని రాష్ట్రంలో మళ్ళీ అన్ని రంగాలను కూడా పునరుద్ధరించేందుకు టీడీపీ, జనసేననేతలు చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. విజయనగరం మహారాజుల చరిత్ర ఎంతో ఉందని వారి మొత్తం ఆస్తిని విద్యకు దారాదత్తం చేసిన మహానీయులని, విజయనగరంలో ప్రజలు వారిని ఆదరించి అభిమానిస్తారని అందువలన ఈ సారి అదితిగజపతిరాజు గెలుపు తథ్యమన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశంపార్టీ పార్లమెంటరీ ప్రదాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, మండల పార్టీ అధ్యక్షుడు బొద్దల నర్సింగరావు, బీసీ సెల్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కంది మురళీనాయుడు, లక్ష్మి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన శస్త్ర చికిత్స

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



జిల్లా కేంద్రమైన విజయనగరంలో ఉన్న తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చిన్న పిల్లల గుండె శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించామని ఆసుపత్రి మేనేజింట్ డైరెక్టర్ డాక్టర్ తిరుమలప్రసాద్ తెలిపార. ఈ మేరకు సోమవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఆసుపత్రిలో పెద్దవారికి మాత్రమే గుండె శస్త్రచికిత్సలు నిర్వహించామని, ప్రస్తుతం పదేళ్ళలోపు ఆధునిక పరిజ్ఞానంతో కుట్టు, కోత లేకుండా గుండె శస్త్రచికిత్సలను నిర్వహిస్తున్నామన్నారు. కార్డియాలజీ డాక్టర్ అశోక్‌రాజు ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాలోని మెంటాడ మండలానికి చెందిన శబ్బిశెట్టి శ్రావణి, గరివిడి మండలానికి చెందిన ద్రాక్షయణి అనే బాలబాలికలకు ఆధునిక లెప్రోస్కోపిక్ విధానం ద్వారా విజయవంతంగా గుండె శస్త్ర చికిత్సలను నిర్వహించామన్నారు. పదేళ్ళలోపు వయస్సు కలిగిన వీరు శస్త్రచికిత్స జరిగి నడవడం జరిగిందన్నారు. ఇప్పుడు కొత్త విధానం ద్వారా కేవలం రెండు రోజుల్లో మనిషి కోలుకుని నడవడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీలో కూడా చిన్న పిల్లలు గుండె శస్త్ర చికిత్సలు వైద్య సౌకర్యం ఉందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మహేశ్వరరావు, ఆసుపత్రి సెంట్రల్ ప్రతినిధి పద్మకుమారి, డాక్టర్ పి.ఎస్.వి.రామారావు, కార్డియాలజిస్టు శరత్‌కుమార్ పాత్రో పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం ఇల్లు ముట్టడి ఎస్‌ఎఫ్ఐ

సాలూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మరణాలపై సమగ్ర విచారణ జరపాలని సోమవారం ఉదయం ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజు, పండు ఆధ్వర్యంలో విద్యార్థులు డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఇంటిని ముట్టడించారు. ముందుగా బోసుబొమ్మ సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయం జాతీయ రహదారి గుండా డిప్యూటీ సీఎం ఇంటికి చేరుకుని అక్కడ బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం రాజన్నదొర లేకపోవడంతో ఆయన పిఎకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజు, పండు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి ఆశ్రమ పాఠశాల, సంక్షేమ వసతి గృహాలలో 17 మంది విద్యార్థులు మరణించడం బాధకరమని, వీరి మరణాలపై డిప్యుటీ సీఎం ఐటిడిఎ అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు వెంటనే ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అలాగే ఎఎన్‌ఎంలను నియమించారని, మరణాలపై దర్యాప్తు చేసి చర్యలు చేపట్టాలని లేదంటే ఎస్‌ఎఫ్ఐ పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందనని హెచ్చరించారు. నాయకులు గంగారాం, అఖిల్, సింహచలం కమిటీ సభ్యులు లోకేష్, రింజిత్, సింహచలం, రామకృష్ణ, రమేష్, శ్రీను పెద్ద ఎత్తున విద్యార్లుఉ పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల మరణాలపై సమగ్ర విచారణ జరపాలి

కురుపాం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



గిరిజన విద్యార్థుల మరణాలపై విశ్రాంత ఐఎఎస్ అధికారితో కమిటీ వేసి సమగ్ర విచారణ చేపట్టాలని ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర, జిల్లా అధ్యఓఉడు రోబ్బ లోవరాజు, ఇంటికుప్పల రామకృష్ణ కోరారు. పార్వతీపురం మన్యం జిల్లాలో గత పది రోజులుగా వరసగా గిరిజన విద్యార్థులు మరణాలు జరుగుతున్న కనీసం విచారణ చేయకపోగా, కిందిస్థాయి అధికారులును సస్పెండ్ చేయడంతో సరిపెట్టుడం అనేది చాలా అన్యామన్నారు. ఈ రాష్ట్రంలో చూసుకున్నట్లయితే కేవలం గిరిజన విద్యార్థులు మాత్రమే ఎక్కువగా మరణించడం జరుగుతుందని, దీనిపై వెంటనే ఒక విశ్రాంతి ఐఎఎస్ ఆఫీసరతో ఒక కమిటీ వేసి సమగ్ర విచారణ చేసి దీనిలో ఉన్నటువంటి లోపాలను గుర్తించి ప్రభుత్వం వెంటనే దానిపై చర్య తీసుకోవాలని కోరారు. అలాగే ఆశ్రమ పాఠశాలోనూ కళాశాల వసతి గృహాల్లో ఖచ్చితంగా హెల్త్ వాలంటరీలని నయిమించాలని కోరారు. మరణించి విద్యార్థులు కుటుంబాలకి ఒక ప్రభుత్వ ఉద్యోగం పది లక్షల ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టించుకుని భవిష్యత్‌లో ఇటువంటి గిరిజన విద్యార్థి మరణాలు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రైతులను వేదిస్తున్న లోవోల్జేజి సమస్య

రామభద్రపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండలలోని 22 పంచాయతీలకు పంపుసెట్లు ఉన్నాయి. అందరూ రైతులు లోవోల్టేజి వల్ల సమస్యని చవిచూస్తున్నామని రైతులు అంటున్నారు. ముఖ్యకారణం ట్రాన్స్‌ఫార్మర్‌లు మార్చని కారణం వల్ల రైతులు ఎంత గోడు పెట్టుకున్న మండల స్థాయి అధికారికి లెక్కలేదని రైతులందరూ వాపోతున్నారు. ప్రజలకు రైతులకు కన్నీళ్లు తుడుస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు పత్తా లేకుండా పోతుందన్నారు. ఈ పరిస్థితిని రైతులు ఎన్నాళ్ళు అనుభవిస్తామంటున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు ప్రతి గ్రామంలో పంపుసెట్లు, రైతులు ఆవేదన పర్యవేక్షణ చేసి లోపం ఎవరిది ఆరా తీయాలని రైతులు అంటున్నారు.

## గజపతినగరం అసెంబ్లీ టిక్కెట్ కె.ఎ.నాయుడుకే ఇవ్వాలి



దత్తిరాజేరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

దత్తిరాజేరు వైసిపి ఎమ్మెల్యేకు దీటైన అభ్యర్థి కొండపల్లి అప్పలనాయుడు మాత్రమేనని మండల క్రియాశీలక కార్యకర్తలు అన్నారు. మండలంలోని పెదకాద గ్రామంలో టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి 35 గ్రామ పంచాయతీలు నుంచి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మా నాయకుడు కె.ఎ.నాయుడు 2014నుంచి 2019 వరకు మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి 2019 అదికారం కోల్పోయిన తరువాత కార్యకర్లకు అండగా ఉంటూ పార్టీ నిర్దేశించిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేశారని ఎన్నికలకు సిద్ధమైన వేళలో ఇటువంటి మార్పులు ఇబ్బందికరంగా ఉన్నాయన్నారు. ప్రజారాజ్యం వైఎస్సాఆర్ పార్టీ మారి బొత్స అనుచరులుగా ఉంటూ కార్యకర్తలను ఇబ్బంఇ పెట్టిన వారికి టిక్కెట్ ఇవ్వడం బాధకరమన్నారు. మరోసారి సర్వే జరిపించి డాక్టర్ కె.ఎ.నాయుడు అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని తీర్మానం చేశారు. అభ్యర్థిగా కె.ఎ.నాయుడుని ప్రకటిస్తే బారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెద్దింటి మహేష్, జగన్ వివధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

## గాంధీరామ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశయాలు గొప్పవి

### నగర పంచాయితీ వైస్ చైర్మన్ రామారావు ఉత్తమ అధికారులకు, ఉద్యోగులకు ఘన సత్కారం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త




గాంధీరామ్ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆశయాలు గొప్ప వని నగర పంచా యతీ వైస్ చైర్మన్ సముద్రపు రామా రావు అన్నారు. నగర పంచాయితీ లోని జరజాపుపేటలో ఆ గ్రామానికి చెందిన సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నలుగురు ఉత్తమ అధికారులు, ఉద్యోగులకు ఘన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సముద్రపు రామారావు, మరో అతిది,మొయిద విజయరాంపురం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బేతా మహాలక్ష్మి, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసుల చేతుల మీదుగా ఇదే గ్రామానికి చెందిన గరివిడి ఎంఇఓ, ఉత్తమ అధికారి అవార్డు గ్రహీత పోలుబోతు రామారావు,పదోన్నతిపై మెరకముడిదాం ఎంఇఓగా నియమితులైన మాత చంద్రశేఖర్,జిఎల్ఐ కార్యాలయ సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొందిన ధనుంజయరావు, స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన కాళ్ల రాధలను, జరజాపుపేట మౌలిక సదుపాయాల కల్పనకకు తోడ్పడిన కా ంట్రాక్టర్ బుగత శ్రీనులను ఘనంగా సత్కరించారు.ఈ సభలో వైస్ చైర్మన్ సముద్రపు రామారావు మాట్లాడుతూ గాంధీరామ్ సొసైటిని ఏర్పాటుచేసిన ఉపాధ్యాయుడు మద్దిల సన్యాసిరావును అభినందించారు. సన్యాసిరావు మాస్టారు తన సోదరుడు స్వర్గీయ మద్దిల రాము పేరిట జరజాపుపేటలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, అనంతర కాలంలో గాంధీరామ్ పేరిట ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ని ఏర్పాటుచేసి ఉత్తమ ఉద్యోగులను సత్కరించడం అభినందనీయమని అన్నారు. అవార్డులు పొందిన గ్రామస్తులను గుర్తించడం, వారిని సత్కరించడం ద్వారా మరింత ప్రోత్సహించడం మంచి సాంప్రదాయమని అన్నారు.ఈ తరహా కార్యక్రమాలు ఇక ముందుకూడా కొనసాగించాలని సూచించారు. తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఉద్యోగుల ఉత్తమ సేవలతో జిల్లా స్థాయిలో జరజాపుపేట కీర్తిప్రతిష్టలు మరింత పెరిగాయని ఆయన పేరొ ్కన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకుడు, సొసైటీ వ్యవస్థాపకుడు మద్దిల సన్యాసిరావుతో పాటు గ్రామ పెద్దలు పోలుబోతు నారాయణమూర్తి, నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, తుమ్ము వెంకటరమణ, అవనాపు సత్యనారాయణ, తాలాడ సన్నిబాబు, గుర్ల ఎంఇఓ సప్పా భానుప్రకాష్, గజపతినగరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిప్పాడ రమేష్‌కుమార్,డైట్ లెకి ్చరర్ మాత రామకృష్ణ, హెచ్‌ఎం బేతా మహాలక్ష్మి,ఉపాధ్యాయులు మద్దిల మురళీమోహన్, కడలి సత్యసాయి గణేష్,తాలాడ మహేష్, సుంకరి మోహనరావు, కొండపల్లి జైరామ్, కొండపల్లి జయశంకరరావు, మద్దిల సత్యనారాయణ,హరి మోహనరావు,కాళ్ల కృష్ణ, గర్భాపు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## టిడిపి టిక్కెట్ పై కొనసాగుతున్న నిరసనలు

### మరో పక్క ప్రచారానికి శ్రీకారం చుట్టిన అభ్యర్థి శ్రీనివాస్-రసకందాయంలో టిడిపి రాజకీయం

గజపతినగరం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



గజపతినగరం నియోజక వర్గం టిడిపిలో రసకందాయం నడుస్తోంది.టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఈ నియోజక వర్గం నుంచి టిడిపి అభ్యర్థికి అవకాశమిచ్చారు. అయితే రెండు రోజుల క్రితం టిడిపి అభ్యర్థిగా కొండపల్లి శ్రీనివాస్ పేరును పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఖరారు చేయడంతో పార్టీలో ఆగ్రహావేశాలు, నిరసనలు పెల్లుబుకుతున్నాయి. ఈ నియోజక వర్గం నుంచి పార్టీ టిక్కెట్‌ను ఆశించిన మాజీ ఎంఎల్ఎ డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడుతో పాటు మరో సీనియర్ నాయకుడు కరణం శివరామకృష్ణ చంద్రబాబునాయుడు నిర్ణయంతో షాక్‌కు గురయ్యారు. ఈ ఇద్దరు నాయకులు గత ఐదేళ్ల కాలంగా పోటా పోటీగా కార్యక్రమాలు నిర్వహించి అధిష్టానం వద్ద గుర్తింపును పొందేందుకు విశ్వప్రయత్నాలుచేశారు. అభ్యర్థుల పేర్లు వస్తాయని తెలుసుకుని గత వారం రోజుల నుంచి ఆ ఇద్దరు నాయకులతో పాటు వారి అనుచరులు కూడా కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురుచూశారు. ఇద్దరిలో ఈ సారి ఎవరికి ఛాన్స్ దొరుకుతుందోననే ఉత్కంఠ, ఉద్విగ్నంతో ఎదురుచూశారు. తీరా చంద్రబాబు ఈ ఇద్దరి ఆశల్లో నీళ్లు పోస్తూ కొత్త వ్యక్తి కొండపల్లి శ్రీనివాస్‌కు అవకాశం ఇవ్వడంతో డామిట్ కధ అడ్డం తిరిగినట్లయింది. అధిష్టానం నిర్ణయంతో అటు కొండపల్లి అప్పలనాయుడు అనుచరులతో పాటు ఇటు కరణం శివరామకృష్ణ వర్గీయులు కూడా అధిష్టానంపై ఆగ్రహావేశాలువ్యక్తం చేశారు. ఇంతటితో ఆగకుండా ఆదివారం ఎవరికి వారు భారీ స్థాయిలో నిరసన ర్యాలీలు, సభలు నిర్వహించి అధిష్టానం నిర్ణయాన్ని తప్పు పట్టారు. అధిష్టానం తన నిర్ణయంపై పునరాలోచన చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు అనుచరులు, అభిమానులు మరో అడుగు ముందుకు వేసి సోమవారం గంట్యాడ మండలంలోనూ, దత్తిరాజేరు మండలంలోనూ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుని చర్చించుకున్నారు. ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచన చేయాలని, డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడుకు అవకాశం ఇస్తే గెలిపించి తీసుకువస్తామని తెగేసి చెప్పారు. నెల రోజుల ముందు వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోనికి వచ్చిన కొండపల్లి శ్రీనివాస్‌కు ఏ అర్హతతో టిక్కెట్ ఇచ్చారని రెండు వర్గాలు ప్రశ్నిస్తున్నారు.వీరి ఆగ్రహాలను చల్లార్చేందుకు అటు అధిష్టానం గాని, ఇటు జిల్లా నాయకత్వం గాని ఇంత వరకు ఎలాంటి బుజ్జగింపులు ప్రారంభించలేదు. టిక్కెట్ ఆశించి భంగపడిన డాక్టర్ అప్పలనాయుడు, ఇటు కరణం శివరామకృష్ణకు చంద్రబాబునుంచి ఫోన్ వచ్చినట్లు చెబుతున్నారు. తక్షణమే అమరావతిలోని పార్టీ కార్యాలయానికి రావాల్సిందిగా పిలుపు వచ్చినట్లు తెలుస్తున్నది. చంద్రబాబు సూచనలకు నాయకులకు తలవంచే పరిస్థితి ఉన్నా క్యాడర్ మాత్రమే తలవంచే పరిస్థితి కనబడలేదు. క్యాడర్ నిర్ణయాలు, భవిష్యత్తు కార్యాచరణ మున్ముందు రోజుల్లో ఎలా మారుతాయో వేచి చూడాలి. ఇదిలా ఉండగా టిడిపి సీటును దక్కించుకున్న కొండపల్లి శ్రీనివాస్ ఇవేమీ పట్టించుకోకుండా తన పని తాను చేసుకునేందుకు శ్రీకారం చుట్టారు. ప్రచారం కార్యక్రమాల్లో భాగంగా సోమవారం గజపతినగరం నియోజక వర్గంలోని దత్తిరాజేరు మండలం విజయరాంపురంలో శ్రీనివాస్ ప్రచారాన్ని ప్రారంభించారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ అభ్యర్థి ఎంపికపై నిరసనలు, అసంతృప్తిలు కొనసాగుతుండగా టిక్కెట్ సాధించిన అభ్యర్థి శ్రీనివాస్ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ముందుకు వెళ్తుండడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



## జరజాపుపేట రాజబంగారమ్మ ఆలయ

### ప్రతిష్టామహోత్సవాలకు నేటి నుంచి శ్రీకారం మూడు రోజులు జరుగునున్న పూజా కార్యక్రమాలు

నెల్లిమర్ల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేట ముఖద్వారంగా ఉన్న గ్రామ దేవత, రాజబంగారమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేసుకుని ప్రతిష్టా మహోత్సవాలకు సిద్దమయింది. దశాబ్దాల కాలంగా అతి చిన్నదిగా ఉన్న ఈ ఆలయాన్ని గ్రామానికి చెందిన చినమద్దిల కుటుంబీకులు ప్రతిష్టా త్మకంగా తీసుకుని అధిక సొమ్ము వెచ్చించి భారీ స్థాయిలో ఆలయాన్ని నిర్మించి ప్రతిష్టామహోత్సవాలకు రంగం సిద్దంచేశారు. ఇందులో భాగంగా ఈ నెల 27 నుంచి ప్రతిష్టా మహోత్సవాలు మూడు రోజుల పాటు జరుగునున్నాయి. ఈనెల 27వ తేదీ మంగళవారం ఉదయం 8.10 గంటలకు గణపతి పూజతో ఈ ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. అనంతరం పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, రక్షాధారణ,రుత్విక్‌పూరణ, ధీక్షా ధారణ, యాగశాల ప్రవేశ పూజ జరుగుతాయి. మధ్యాహ్నం వాస్తు యోగిని క్షేత్ర బాల నవగ్రహ సర్వతో బద్రమండప ఆరాధన పూజ, అగ్ని ప్రతిష్ట, లక్ష్మీగణపతి పూరి ్వక దుర్గా సూక్తసహిత మూల మంత్ర హోమం, నీరాజన మంత్రపుష్పాలు, చతుర్వేవ స్వస్తి కార్యక్రమాలుజరుగునున్నాయి. 28న బుధవారం ఉదయం మండప పున: పూజలు, చండీహోమం, ధాన్యాదివాసం, మద్యాహ్నం గ్రామ ఉత్సవ విగ్రహం, శిఖర పూర్వకంగా దేవతామూర్తి తిరువీధిల్లో ఊరేగింపు, సాయంత్రం తిరువీధి ఊరేగింపు, క్షీరాదివాసం, జలాది, పుష్పాది, సయాదివాసాలు, చతుర్వేద స్వస్తి నీరాజన మంత్రపుష్పం కార్యక్రమాలు జరుగునున్నాయి. ఈ నెల 29న గురువారం ఉదయం 8.10 గంటలకు మండప పున:పూజలు, సువాసనీ పూజ, ఉదయం 11.25 గంటలకు యంత్ర సహిత విగ్రహ ప్రతిష్ట కళావాహన పూజ, దేవీ దర్శనం, పూర్ణాహుతి అనంతం భారీ స్థాయిలో అన్నసమారాధన జరుగునున్నాయి. ప్రతిష్టామహోత్సవాలకు సంబంధించిన పూజా కార్యక్రమాలు మల్లాజోష్యుల సన్యాసిరావు వర్మ పర్యవేక్షణలో కందుకూరి బాలసుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో వేదుల కామేశ్వర శర్మ (వంశీ పంతులు) బ్రహ్మత్వంలో జరుగుతాయని ఆలయ నిర్మాణ కమిటి ప్రతినిధులు తెలిపారు.ఈ మహోత్సవాలకు జరజాపుపేటతో పాటు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

## ప్రొఫెసర్ శాంతమ్మ అందరికీ ఆదర్శప్రాయురాలు

### సెంచూరియన్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజుశాంతమ్మకు లయన్స్‌క్లబ్ సత్కారం



నెల్లిమర్ల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ప్రొఫెసర్ శాంతమ్మ అందరికీ ఆదర్శ ప్రాయురాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సెంచూరియన్ యూనివర్శిటీలో పశ్చిమగోదావరి జిల్లా జీలకర్ర గూడెం లయన్స్ క్లబ్, తాడేపల్లి గూడెంలోని డైమండ్స్ లయన్స్‌క్లబ్ సంయుక్తంగా ప్రొఫెసర్ శాంతమ్మకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న చాన్సలర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ శాంతమ్మ వివిధ రంగాల్లో అనేక మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. 96 ఏళ్ల వయసులో ఇప్పటికీ ఆమె చురుగ్గా పనిచేస్తున్నారని కొనియాడారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి మాట్లాడుతూ ఆమె ఇక్కడ సేవలు అందించడం తమ అదృష్టమని అన్నారు.లయన్స్‌క్లబ్ జోనల్ చైర్‌పర్సన్ ఆర్ఆర్ రత్నకుమారి మాట్లాడుతూ డాటర్ ఆఫ్ సైన్స్ ఇన్ ఫిజిక్స్‌లో చేరిన మొట్టమొదటి మహిళగా బ్రిటిష్ రాయల్ సొసైటీ ఆమెకు గుర్తింపునిచ్చిందని అన్నారు. ఆమెను సత్కరించుకోవడం తమ అధృష్టంగా భావిస్తున్నామని అన్నారు. మరో జోన్ చైర్మన్ పి.మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ మాట్లాడుతూ అత్యున్నత స్థాయిలోఉన్న మహిళలకు సత్కరించడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ఆమె సరస్వతి పుత్రికగా పేర్కొన్నారు. అనంతరం శాంతమ్మకు శాలువతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.అనంతరం ఆమె పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాంతమ్మ మాట్లాడుతూ మరో నాలుగేళ్లలో ఇదే విశ్వవిద్యాలయంలో తన శత జన్మదినోత్సవ వేడుకలను కూడా జరుకపుకుంటానని అన్నారు. ప్రత్యేక అతిధులుగా లయన్ ఆర్ఆర్ గంగరాజు, రేణుక, మురళీకృష్ణ, ఇందిర ప్రభ పాల్గొన్నారు.గ్రామ్ తరంగ్ ఎంప్లాయ్‌మెంటు అండ్ ట్రయినింగ్ సిఇఒ బాబు శంకర్, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు,డీన్ డాక్టర్ సన్నిడియోల్ తో పాలు పలువురు విద్యార్దులు పాల్గొన్నారు

# పవన్ 'ఓజీ'పై బ్యూటీ కామెంట్



పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ క్రేజీ ప్రాజెక్టుల్లో 'ఓజీ' ఒకటి. ప్రముఖ దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్నారు. ఈసినిమాలో క్యూట్ బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా గురించి అమ్మడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'చాలా మంది ఓజీ గురించి ఎదురుచూస్తున్నా రు. వారు అంతా కూడ ఆశిస్తున్నట్టు 'ఓజీ' అద్భుతంగా వస్తుంది..' అంటూ చెప్పుకొచ్చింది.. కచ్చితంగా స్క్రీన్‌పై చూస్తున్న సమయంలో అద్భుతమైన ఫీల్ పొందుతారని తెలిపింది.. ఈమాటలు పవర్‌స్టార్ అభిమానులకు మంచి కిక్ ఇచ్చాయి.అంతేకాదు పవర్‌స్టార్ గురించి మాట్లాడుతూ, పవన్ గొప్ప వ్యక్తి.. ఆయన గ్రేట్ లీడర్, లెజెండ్ అంటూ పేర్కొంది. ఇదిలా ఉండగా, ప్రస్తుతం పవన్ రాజకీయాల్లో బిజీగా ఎన్నికల హడావుడిలో ఉన్నారనే సంగతి తెలిసిందే. అది పూర్తవ్వగానే మొదటి 'ఓజీ' కంప్లీట్ చేసి, ఇదే ఏడాదిలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా'కు మంచి స్పందన.....

విలక్షణ డైలాగ్ డెలివరీతోనటుడిగా ఓమార్క్ క్రియేట్ చేసుకున్న అభినవ్ గోమఠం హీరోగా, వైశాలి రాజ్ హీరోయిన్‌గా రూపొందిన చిత్రం 'మస్తు షేడ్స్ ఉన్నాయ్‌రా'.. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, అరెమ్‌రెడ్డి, ప్రశాంత్.వి నిర్మించారు.. ఈనెల 23న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది... క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ప్రేక్షకుల ఆదరణ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ థాంక్స్ మీట్



నిర్వహించింది.. చిన్న సినిమా విడుదల కావాలంటే నేడు ఎంతోకష్టమని, ఈసినిమా గురించి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని, , నేడు సినిమా విడుదలై ప్రేక్షకుల ఆదరణతో విజయవంతంగా ఆడుతోందని నిర్మాత భవాని కాసుల అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, మా చిన్న సినిమాకు అందరి సహకారం మరువలేనిదన్నారు. రోజురోజుకీ ప్రేక్షకుల ఆదరణ పెరుగుతోందని తెలిపారు.. కార్యక్రమంలో నటుడు అభినవ్ గోమఠం మాట్లాడుతూ, టీం అందరి శ్రమకు తగిన ప్రతిఫలం లభించిందని అన్నారు. హీరోయిన్ వైశాలి, రచయిత రాధాకృష్ణ, నటులు రోహన్‌రాయ్, మొయిన్ తదితరులు మాట్లాడారు.

# 'కలియుగం పట్టణం' సాంగ్ రిలీజ్

టాలీవుడ్‌లో ప్రస్తుతం న్యూ ఏజ్ ఫిల్మ్ మేకింగ్ కన్పిస్తోంది. కొత్తగా వస్తున్న టీం విభిన్న కథలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. కొత్త దర్శక,నిర్మాతలు, హీరోలు డిఫరెంట్ కాన్సెప్ట్‌లను ఎంచుకుంటున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తీక్, ఆయూషి పటేల్ హీరో,హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'కలియుగం పట్టణంలో'... అనే డిఫరెంట్ మూవీ రాబోతోంది.. కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిసునతన్నారు. ఈచిత్రానికి



కథ, డైలాగులు, దర్శకత్వం అన్ని బాధనయతలు రమాకాంత్‌రెడ్డి నిర్వహిస్తున్నారు. రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ, డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి.మహేశ్వరరెడ్డి, కాటం రమేష్ కలిసి సంయుక్తంగా ఈమూవీని నిర్మిస్తున్నారు.. మార్చి 22న ఈచిత్రం రాబోతోంది.. ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రలోనటిస్తున్నారు. టాలీవుడ్‌లో ఇది వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో సినిమాలు రాలేదు.. సరికొత్త పాయింట్‌తో మంచి సందేశాన్ని ఇస్తూ కటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా రూపొందించారు. రీసెంట్‌గా మార్చి 22న విడుదల చేస్తున్నామని యూనిట్ రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక తాజాగా రిలీజ్ చేసిన జోజో లాలీ అమ్మ.. అనే పాటతో మదర్ సెంటిమెంట్ ఉంటుందని మేకర్స్ చెప్పేశారు.. ఈపాటను ప్రముఖ దర్శకుడు వశిష్ట విడుదల చేసి, ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు.. భాస్కరభట్ల సాహిత్యం , అనురాగ్ కులకర్ణి గాత్రం, అజయ్ అరసాద వినసొంపైన బాణీ ఇలా అన్నీ కలిపి మరో ట్రెండ్ సెట్టర్‌గా ఈ పాట వచ్చినట్టుగా అన్పిస్తోంది... ఈ మూవీ షూటింగ్ పూర్తయింది.. కడప జిల్లాలోనే షూటింగ్‌ను పూర్తిచేశారు. 45 రోజుల వ్యవధిలో సినిమా షూటింగ్ పూర్తయింది... ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. మార్చి 22న ఈచిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# మన సైనికులకు సెల్యూట్ చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది



మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'.. శక్తిప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు. గాడ్‌బ్లెస్ ఎంటర్‌టైన్మెంట్ (కవీల్ ఖాన్), నందకుమార్ అబ్బినేని సహ నిర్మాతలు.. టీజర్, ట్రైలర్ ప్రమోషన్ కంటెంట్‌కు మంచిస్పందన వచ్చింది . ఈ చిత్రంమార్చి1న తెలుగు, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. .ఈ

## మెగాస్టార్ చిరంజీవి

నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత, మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మెగాస్టార్ మాట్లాడుతూ, అభిమానులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ వేడుకకు రావటం చాలా గర్వంగా ఉందన్నారు. సరిహద్దుల్లో ఉంటూ మనల్ని కాపాడే వారియర్స్ గురించిచెప్పటం నాకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అన్నారు. పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందారని, అది గుర్తొచ్చినపుడల్లా మనసు హృదయవిదారకంగా ఉంటుందన్నారు. ఆ దాడిలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళి అర్పించేలా, దానికి కారణమైన శత్రువులపై ప్రతీకారం తీర్చుకునేందుకు మన భారత వైమానిక దళం చేసిన సాహసోపేతమైన యుద్ధమే ఈ సినిమా అన్నారు. ఫిబ్రవరి 14న ఈ సర్జికల్ స్ట్రయిక్స్ చోటు చేసుకుంది కాబట్టి సినిమా పరంగా పెట్టిన పేరు ఆపరేషన్ వాలెంటైన్ అని వరుణ్ చెప్పినపుడు చాలా సెన్సిబుల్‌గా ఉందని పించిందన్నారు.. దర్శకుడు ఈకంటెంట్‌ను అద్భుతంగా తీశాడని అన్నారు. సినిమా అద్భుతంగా వచ్చిందని చెబుతుంటే చలా ఆనందంగా అన్పించిందని, ఇలాంటి సినిమాలు ఆడాలని, ముఖ్యంగా యూత్ చూడాలని అన్నారు. ఇలాంటి సినిమాలు చూస్తున్నపుడు దేశభక్తి ఉప్పొంగుతుందని అన్నారు. రియల్ హీరోస్‌కు ఒక సెల్యూట్‌గా ఈసినిమాను మనమంతా చూసి తీరాలన్నారు. టీంకు ఆల్ దిబెస్ట్ విషెస్ అని అన్నారు. కార్యక్ర మంలో హీరో వరుణ్‌తేజ్ మాట్లా డుతూ, అభిమానుల ప్రోత్సా హానికి, ప్రేమకు రుణ పడి ఉంటానని అన్నారు. దర్శకుడు ఈచిత్రాన్ని ఓ అద్భుతమైన కాన్సెప్ట్‌తో మన దేశ వైమానిక దళ వీరుల త్యాగాల్ని, గొప్పతనాన్ని చాలేలా ఎంతో గొప్పగా తెరకెక్కిం చారని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, తాను చిరంజీవిగారి అభిమానినని, నాకు తెలిసింది ఆయనే అని, ఆయన స్ఫూర్తి తోనే సినిమాల్లోకి వచ్చా నని తెలిపారు. వరుణ్ నా సోల్‌మేట్ అని అన్నారు. ఈసినిమా కోసం ఆయనచేసిన సపోర్ట్ మర్చిపోలేనిదని తెలిపారు. కార్య క్రమంలో చిత్ర దర్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ, చిరం జీవి గారు వచ్చి మమ్మల్ని బ్లెస్ చేయటం గౌరవంగా ఉందని, చాలా బలాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో నాగేంద్రబాబు, ప్రముఖ దర్శకుడు సాగర్‌కె.చంద్ర, దర్శకుడు కరుణకుమార్ మాట్లాడారు.



న్యూ ఫోటో లుక్: నిధి అగర్వాల్

# ప్రేక్షకులకు ధన్యవాదాలు

## 'సిద్ధార్థ్‌రాయ్' బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్‌లో టీం

యంగ్‌హీరో దీపక్ సరోజ్ హీరోగా అరంగేట్రం చేసిన చిత్రం 'సిద్ధార్థ్‌రాయ్'. వి.యశస్వీ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. తన్వినేగి హీరోయిన్‌గా నటించింది.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్, విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మించారు.. ఫిబ్రవరి 23న ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా టీం సక్సెస్‌మీట్ నిర్వహించింది..



దర్శకుడు మాట్లాడుతూ, ఈసినిమాను ఆరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు.అన్ని ప్రాంతాల నుంచి పాజిటివ్ టాక్ వచ్చిందన్నారు. ఈ వీకెండ్ మా సినిమా మరింతగా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని భావిస్తున్నామని తెలిపారు. సినిమాకు చాలా మంచిస్పందన వస్తోందన్నారు. యూత్ బాగా కనెక్ట్ అయ్యారని తెలిపారు. ఒక యూనిక్ బ్లెండ్‌తో సినిమా ఉందన్నారు. మా సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు. హీరో దీపక్ సరోజ్ మాట్లాడుతూ, దర్శకుడి విజన్‌కు ప్రేక్షకులు బాగా ఇష్టపడ్డారని తెలిపారు. ఇది రెగ్యులర్ సినిమా కాదని, ఒకొత్త కథను చూడాలనుకునే ప్రేక్షకులను అద్భుతంగా అలరిస్తుందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ తన్వి నేగి,సహనిర్మాత ప్రదీప్ పూడి తదితరులు మాట్లాడారు.

# 'మా ఊరి రాజారెడ్డి' ట్రైలర్ రిలీజ్



నిహాస్, వైష్ణవి కాంబినేషన్‌లో రవి బాసర దర్శకత్వంలో ఆర్‌ఎస్ మూవీ మేకర్స్‌పై రజిత రవీందర్ ఎర్ర , సునీత వెంకటరమణ అయిత నిర్మాతలుగా నిర్మి స్తున్న చిత్రం 'మా ఊరి రాజారెడ్డి' . ఈసినిమాకు సంబంధించి విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌కుమంచి స్పందన వచ్చింది. సోమవారం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. మార్చి 1న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. మా ఊరి రాజారెడ్డి అనే సినిమా దివంగత రాజారెడ్డిని గుర్తుకు చేసేలా ఉంటుందన్నారు. ఆయన అంచెలంచెలుగా రాజకీయాల్లో ఒక నిష్ణాతుడుగా ఎదిగిన కథను మన ముం దుకు తీసుకొస్తున్నారని తెలిపారు. ఆయన మంచితనానికి నిదర్శనంగా ఈ చిత్రాన్ని నిర్మించటం ఆనదంగా ఉందన్నారు. ఈచిత్రంలో నటించిన వారికి, సాంకేతిక నిపుణులు అందరూ నిర్మల్ ప్రాంతానికి చెందినవారు కావటం ఆనందదాయక మన్నారు. కార్యక్రమంలో నిర్మాత వెంకటరమణ, హీరో నిహాస్, హీరోయిన్ వైష్ణవి, కో డైరెక్టర్ రవీంద్ర సిద్ధాం ప్రసంగించారు.



# బలమైన పాత్ర చేశా: రాశిసింగ్

**శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్దం భాస్కర్.. నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది... స్నేహాల్, శశిధర్,కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహించారు.. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్ ఆకట్టుకుంది.. మార్చి 1న ఈచిత్రం విడుదలకానుంది.. ఈనేపథ్యంలో చిత్రంలో హీరోయిన్‌గా నటించిన రాశిసింగ్ మీడియాతో మాట్లాడారు.**

**మీకు సినిమాలపై ఆసక్తి ఎపుడు కలిగింది?**

మాది రాయ్‌పూర్ .. ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకున్నాను.. ఇండస్ట్రీలోకి వచ్చే ముందు ఏడాదిపాటు ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగం చేశాను.. అయితే చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేది... చిన్నపుడే హీరోయిన్ అయిపోవాలని బలంగా కోరుకున్నాను (నవ్వుతూ). చాలా హార్డ్ వర్క్ చేసి సినిమాల్లోకి వచ్చాను.. సంతోష్ శోభన్‌తో నటించిన ప్రేమ్‌కుమార్ గత ఏడాది విడుదలైంది.. ఆహాలో పాపం పసివాడు చేశాను. ఇపుడు శివ కందుకూరిగారితో భూతద్దం భాస్కర్ నారాయణ చిత్రంలో నటించాను.. మేం మొదట్లో ముంబైలో ఉండేవాళ్లం... .ఇపుడు హైదరాబాద్‌కు షిఫ్ట్ అయిపోయాం... టాలీవుడ్ ఇండస్ట్రీ, హైదరాబాద్ నాకు చాలా నచ్చింది.. తెలుగులో మాట్లాడటం కూడ నేర్చుకున్నా.

**భూతద్దం భాస్కర్ నారాయణ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఈసినిమా హీరోయిన్‌కోసం చాలా కాలంగా అన్వేషిస్తున్నారు.. తెలుగు రావటంతోపాటు ఓ కొత్త అమ్మాయి కోసం ప్రయత్నిస్తున్నారు.. అలాంటి సమయంలో అనుకోకుండా ఈసినిమా ఆడిషన్‌కి వెళ్లా... డైరెక్టర్‌గారు అనుకున్న పాత్రలో నన్ను పర్ఫెక్ట్ ఛాయిస్‌గా అనుకున్నారు.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర పేరు లక్ష్మి... చాలా నాచురల్‌గా ఉంటుంది.. ఈ కథ విన్నపుడు షాకింగ్‌గా



అన్పించింది.. చాలా బలమైన పాత్ర నాది.. ఇందులో సస్పెన్స్, రొమాన్స్, పాటలు అన్నీ ఉన్నాయి.. ఇందులో రిపోర్టర్‌గా కన్పిస్తాను.. తర్వాత ఏం జరుగుతుందనే సస్పెన్స్ ఇందులో ఆద్యంతం ఉంటుంది.. క్లైమాక్స్ చివరి వరకూ ఎవరూ గెస్ చేయలేరు.. శ్రీచరణ్ మంచి పాటలు అందించారు.. ఇలాంటి మంచి ప్రాజెక్టు చేసినందుకు చాలా గర్వంగా ఉంది.

**శివ కందుకూరితో వర్క్ చేయటం ఎలా అన్పించింది?**

శివ చాలా గొప్ప వ్యక్తిత్వం ఉన్న హీరో... చాలా వినయంగా, ఓపికగా ఉంటారు.. వాళ్ల నాన్నగారు పరిశ్రమలో ప్రముఖ నిర్మాత అయినా, ఏ రోజు ఆయనలో ఆ యాటిట్యూడ్ కన్పించలేదు.. అందరినీ సమానంగా చూస్తారు. ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారు. తప్పకుండా ఈసినిమా మాకు మంచి విజయాన్ని ఇస్తుందనే నమ్మకం ఉంది.

**నిర్మాతల గురించి చెప్పండి?**

చాలా యంగ్ ప్రొడ్యూసర్స్,,సినిమా అంటే పాషన్ ఉంది.. చాలా సపోర్ట్‌చేశారు.. రాజీపడకుండా ఖర్చు చేసి గ్రాండ్‌గా ఈచిత్రాన్ని నిర్మించారు.

**ఎలాంటి పాత్రలు చేయటానికి ఇష్టపడతారు?**

వైవిధ్యమైన పాత్రలు చేయాలని ఉంటుంది. ఇప్పటివరకూ, నేనుచేసిన పాత్రకు భిన్నమైంది.. రాబోయే ప్రసన్నవదనం సినిమాలో కూడ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.. అన్నిరకాల పఆత్రుల చేసి మెప్పించాలని ఉంది.. మంచి ఎమోషనల్ లవ్‌స్టోరీ చేయాలని కూడా ఉంది.. కథ నచ్చితే గ్లామరస్ రోల్స్ చేయటానికి నేను సిద్ధమే.

శ్రీకాకుళం వార్త



# రాష్ట్ర సమగ్రాభివృద్ధి జగనన్న పాలనలోనే సాధ్యం

పాతపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మండలంలోని బోరుభద్ర గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పని ప్రదేశాన్ని సందర్శించి అక్కడ పనులు చేస్తున్న ఉపాధి హామీ వేతనదారులను కలిసి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని కాసేపువారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జనరంజక పాలనలో ప్రజలకు అందజేసిన సంక్షేమ ఫలాలు, రాష్ట్రాభివృద్ధి గూర్చి సుధీర్ఘంగా వివరించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా జగనన్న పాలనలో పారదర్శంకగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని వారికి తెలియజేశారు. మన భావితరాల భవిష్యత్తు కోసం 2024 జనరల్ ఎలక్షన్‌లో మన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని అన్నారు. 2024 ఎన్నికల్లోనూ మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టినప్పుడే మనకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని, మన రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోగలమని ఆమె అన్నారు.

# రైల్వేస్టేషన్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలి

ఆముదాలవలస, పిబ్రవరి 26 ప్రభాతవార్త



శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేసే విధంగా అన్ని హంగులు ఏర్పాటు చేయాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. అమృత భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా ఆమదాలవలస, దూసి, నౌపడ, ఇచ్ఛాపురం స్టేషన్లను అభివృద్ధికి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా సోమవారం ఆమదాలవలసలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రూ.25 కోట్లతో ఆమదాలవలస వంతెన పనులతో పాటు మూడో లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. దేశ వ్యాప్తంగా 554 అండర్ పాసెజ్‌లు, టన్నెల్ పనులకు శంకుస్థాపనలు జరుగుతుంటే అందులో ఒక్క మన జిల్లాలోని మూడుస్టేషన్‌లలో ఆధునీకరణకు ప్రారంభోత్సవాలు జరగడం శుభ పరిణామం అన్నారు. రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి, మౌళిక సదుపాయాలు కల్పన, ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల వంటి అంశాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేసే విధంగా అధికారులు పనులు చేపట్టాలని కోరారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలన్నారు. నరేంద్రమోడీ 41వేల కోట్లతో 1500 రైల్వేస్టేషన్లను అభివృద్ధికి చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గతంలో పలుమార్లు స్టేషన్ పరిసర ప్రాంతాల అభివృద్ధి ఎలక్ట్రిఫికేషన్ వంటి అంశాల పనులు పూర్తి చేసి అభివృద్ధికి అంకితమై పని చేయాలన్నారు. జిల్లా కేంద్రంలోని ఆమదాలవలస స్టేషన్ కావడంతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందాలంటే తాను చేసిన ప్రతిపాదనలను పూర్తి చేయాలని అన్నారు. సింహద్వారాన్ని ఏర్పాటు చేస్తే రైల్వేస్టేషన్‌కి ప్రత్యేక ఆకర్షణ వస్తుందన్నారు. బిజెపి జిల్లా నాయకులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వ్యవస్థలో అభివృద్ధి చెందాలంటే ప్రధానమంత్రి నరేంద్రమోడీ మంచి సంకల్పంతో రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేసి ప్రజలను తన కుటుంబ సభ్యులుగా అభివర్ణించారని తెలిపారు. ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశ ంతో ప్రధానమంత్రి రైల్వేస్టేషన్ అభివృద్ధికి వేలకోట్ల రూపాయల ఖర్చు చేశారని వివరించారు. వికసిత భారత్ ద్వారా అనేక కార్యక్రమాలు చేసి 80 కోట్ల మంది ప్రజానీకానికి మేలు జరిగేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రైల్వే ఎడిఆర్ఎం సుధీర్‌కుమార్ గుప్తా, రైల్వే ఉన్నతాధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రైతాంగానికి చేయూతగా నిలుస్తున్న సీఎం జగన్

## పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ఆముదాలవలస (సరుబుజ్జిలి), ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందజేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సరుబుజ్జిలి మండలం కొత్తకోట వద్ద సుమారు 60లక్షలు నిధులతో పనులు పూర్తి చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనాన్ని సోమవారం స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలకు అనుసంధానంగా రైతు భరోసా కేంద్రాలను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి రైతాంగానికి చేదోడుగా నిలుస్తుందన్నారు. ఈ-క్రాప్ చేసుకున్న ప్రతి రైతు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తామన్నారు. రైతులు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. దళారులు, మధ్యవర్తుల చేతిలో రైతులు నష్టపోకూడదని గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రైతుకి సంబంధించిన విత్తు నుంచి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. రైతులు తాను పండించిన పంటను కనీసం మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ కెవిజి సత్యన్నారాయణ, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ శివానందబాబు, జిల్లా బీసీ సెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ, ఎస్సీ సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, స్థానిక ఎంపీటీసీ సురవరపు సింహాచలం, తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పార్వతి కళ్యాణం చేద్దాం సహకరించండి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



జీవించు జీవితాన్నివ్వు అనే నినాదంతో సంతబొమ్మాళి మండలం బడే కుప్పన్నపేటకి చెందిన స్పందన ఫౌండేషన్ సభ్యులు పోలాకి మండలం సొండిపేట గ్రామానికి చెందిన అనాథ బాలిక సింహాద్రి పార్వతి వివాహానికి సాయం అందించారు. ఈ మేరకు సోమవారం పార్వతి ఇంటికి వెళ్లి తమ వంతు సాయంగా 15వేలు రూపాయలు అందించారు. పార్వతి అమ్మ నాన్న చిన్నప్పుడే చనిపోగా మామయ్య ఇంత వరకు బాగోగులు చూశాడు. తనకుకూడా ఇద్దరు అమ్మాయిలు కావడంతో పార్వతి వివాహంకి ఏవైనా స్వచ్ఛంద సంస్థలు సాయం చేయాలని కోరగా స్పందన ఫౌండేషన్‌వారు ఇంటికి వెళ్లి తమ వంతు సాయంగా 15వేలు అందించింది. ఈ పుణ్యకార్యంలో ఇంకా ఎవరైనా పాల్గొని సాయం అందించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షన్ముఖరావు, నర్సాపురం సర్పంచ్ భూషణ్‌రెరడ్డి, ఫల్గుణరెడ్డి, విశ్వనాధ్, స్వామి పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



చదువులమ్మ ఒడిలో కలిసి చదువుకున్న పూర్వపు విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత తిరిగి అదే పాఠశాలలో కలుసుకున్న సంఘటన సంతబొమ్మాళి మండలం మర్రిపాడులో జరిగింది. ఒకరి కొకరు కలుసుకుని యో గ క్షేమా లు అడిగి ఆత్మీయ అలింగనం చేసుకున్నారు. అప్పటి తరగతి గదులను తనివి తీరా చూసుకుని జ్ఞాపకాలను మరోసారి గుర్తు చేసుకున్నారు. మండలం మర్రిపాడు ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 సంవత్సరాల్లో చదివిన పదోతరగతి విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. అప్పటి గురువులకు సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురు శిష్యుల సంబంధం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం అన్నాజీరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్, పూర్వపు విద్యార్థులు వాడరేవు రవి, తదితరులు పాల్గొన్నారు.



కంచిలి మండలం ఎంఎస్‌పల్లి గ్రామ సచివాలయం దాలేశ్వరం గ్రామ యువత కోరిక మేరకు వాలీబాల్ కిట్‌ను అందజేస్తున్న సందర్భంలో... ప్రభాతవార్త-కంచిలి

# శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

కొత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో జిల్లాకు చెందిన శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొత్తూరు నివగాం ప్రధాన రహదారి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో సోమవారం కొత్తూరు మరియు చుట్టుప్రక్కల మండల గ్రామాలకు చెందిన 87 మందికి కంటి పరీక్షలు జరిపినట్లు ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు 23 మందికి అంతర కుసుమాలు ఉన్నట్లు గుర్తించారు. కంటి శుక్లాల సమస్యలతో బాధ పడుతున్న 23 మందికి ప్రత్యేక బస్సులో జిల్లాకేంద్రంలోని శంకర్ ఫౌండేషన్‌కు చికిత్సలు నిమిత్తం తరలించాలమని తెలిపారు. వీరందరికీ అత్యంత ఖరీదైన ఐఓఎల్ ఆపరేషన్ అందిస్తున్నట్లు వివరించారు. రోగులకు ఉచిత భోజన వసతితో పాటు ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ క్యాంపు కోఆర్డినేటర్ తెంబ రామారావు, కంటి రోగులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన టీడీపీ సీనియర్ కార్యకర్త దేవరాజు

కంచిలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలం డీజీపురం పంచాయతీ రేఖాదేవిపురం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త కర్తలి దేవరాజు సోమవారం ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, ఎఎబి చైర్మన్ లడ్డు కశవపాత్రోల చేతుల మీదుగా వైఎస్సార్ సీపీ కండువా వేయించుకుని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బెల్లుపడ సర ్పంచ్ ఆయుధం జయరాం, కొల్లూరు సర్పంచ్ పైల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ బర్రి బాబూరావు, వైస్ సర్పంచ్ కాళ్ల వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటస్థలం అభివృద్ధి చేసేందుకు భూమిపూజ

కంచిలి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలంలోని ఎంఎస్‌పల్లి జెడ్పీహెచ్ స్కూల్‌ను ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాణ్యమైన విద్య అందించే దిశగా మన బడి నాడు నేడు పథకం ద్వారా సుమారు 80 లక్షల వ్యయంతో పాఠశాల అభివృద్ధి పనులు నిర్మాణ దశ కొనసాగుతున్నప్పటికి, అదే బాటలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పీఎంశ్రీ పథకం ప్రవేశపెట్టారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంఎస్ పల్లి జెడ్పీహెచ్ పాఠశాలను ఎంపిక చేసి ప్రప్రధమంగా 5 లక్షల వ్యయంతో కొల్లూరు రెవెన్యూలో గల ఆటస్థలాన్ని అభివృద్ధి చేసేందుకు పాఠశాల హెచ్ఎం భాస్కరరావు రౌళో, స్థానిక సర్పంచ్‌లు కొనపల సురేష్, పైల రేఖ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ బుడ్డెపు విశ్వనాథంరెడ్డిల ఆధ్వర్యంలో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, ఎఎబి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, పైల మోహన్‌రెడ్డి, వైస్ సర్పంచ్ బుడ్డెపు ఆనంద్, గోకర్ల దామోదర్, కాయ నూకయ్య, బిసు గౌడో, పాఠశాల సిబ్బంది, ఎంఎస్‌పల్లి, కొల్లూరు గ్రామ పెద్దలు, యువకులు, వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల ప్రజల మధ్యలో ముఖాముఖి చర్చ

పాతపట్నం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బ్రెడ్స్ ఆధ్వర్యంలో మండలస్థాయిలో ఇంటర్ఫేస్ సమావేశం మండలస్థాయి అధికారులు మరియు బ్రెడ్స్ ఆధ్వర్యంలో అజింప్రేమ్ ఫౌండేషన్ సహకారంతో మండలంలోని ఏపీపీఐ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో వున్న సుమారు 24 గిరిజన గ్రామాల ప్రజల మధ్యలో ముఖాముఖి చర్చ జరిగిందని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జెవి.రమణ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన కుటుంబాలకు అందని ప్రభుత్వ పథకాలు అందించుట మరియు సచివాలయం స్థాయిలో లేని పథకం మండలస్థాయికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఏపీఓ ఎన్ఆర్ఈజీఎస్, ఎంఈఓ, వ్యవసాయ విస్తరణాధికారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఈఓపిఆర్‌డి, సచివాలయ సెక్రటరీలు, పిఆర్ఐ మెంబర్లు, గిరిజనులు పాల్గొన్నారు. బ్రెడ్స్ ప్రెసిడెంట్ వి.ఎస్.మూర్తి, కోఆర్డినేటర్ రామకృష్ణ, రామచంద్రరావు, ప్రసాద్ పాల్గొన్నట్లు ఎపిపిఐ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె.వి.రమణ తెలిపారు.

# మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

సంతకవిటి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త




మండలంలో సోమవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.రామకృష్ణ మండలంలో అన్ని శాఖలకు సంబంధించిన ఆర్జీలను తెలుసుకుని ఆర్జీదారులు సంతృప్తి పొందే విధంగా చర్యలుతీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల మధ్య సమన్వ యంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి, అన్ని శాఖలకు సంబంధించిన మండలస్థాయి అధికారులు సోమవారం మండల అభివృద్ధి అధికారి పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్‌పిఐ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయవల్సి ఉంది. అలాగే పంచాయతీ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో మనం ఇదివరకే సేకరించిన 19 శాఖలకు సంబంధించిన వాటిని అప్‌లోడ్ చేయవల్సి ఉంది. ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ, ఆరోగ్యశ్రీ అప్‌లోడ్ సంఖ్యను పెంచాల్సి ఉంది. గ్రామ స్వరాజ్ పోర్టల్ జెపిడిపి ప్లాన్‌ను వెంటనే అప్‌లోడ్ చేయవల్సి ఉంది. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి, ఈఓఆర్‌డి ఉన్నారు.

# అమ్మవారి కాలనీవాసులు కమిషనర్‌కు ఫిర్యాదు... చర్యలు చేపడతామని హామీ

రాజాం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అమ్మవారు కాలనీ 7వ వీధిలో సరైన డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు లేకపోవడంతో రోడ్లంతా బురదమయంగా మారడం, రాత్రిసమయంలో విషసర్పాలు, దోమలు వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నామని సోమవారం కాలనీ వాసులు స్థానిక మున్సిపల్ కమిషనర్ జె.రామప్పలనాయుడుకు వినతిపత్రం సమర్పించారు. గతంలో కూడా ఈ సమస్యపై మునుపటి కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఎటువంటి పురోగతి కనిపించలేదని వాపోతున్నారు. కావున మా సమస్యపై దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపాలిటీ స్థలం కబ్జా!

రాజాం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీలో బొబ్బిలి రోడ్డులో ఉన్న రాజాం మున్సిపాలిటీకి చెందిన ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేటు వ్యక్తులు రాత్రికి రాత్రే కబ్జా చేశారు. ఒకప్పుడు ఈ ప్రభుత్వ స్థలంలో వాటర్ పంపింగ్ జరిగేది. ఈ స్థలం విషయం ఎవరికి తెలియకపోవడంతో కొందరు ప్రైవేటు వ్యక్తుల కన్ను పడడంతో వెంటనే కబ్జాకు పూనుకున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి ఆయా ప్రభుత్వ భూమిలో ఎటువంటి నిర్మాణాలు జరగకుండా నిషేదిత హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.



పాతపట్నం మండలంలోని సీది సర్పంచ్ అన్నపూర్ణమ్మ భర్త మాజీ సర్పంచ్ బోను చిన్నప్పన్న కాలం చేసినందున వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రెడ్డి శాంతి నాయకులతో కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభాతవార్త-పాతపట్నం:

# నారా చంద్రబాబునాయుడును వేర్వేరుగా కలిసిన 'కలమట' 'మామిడి'

కొత్తూరు, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త





తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జిల్లా కేంద్రంలో రా.. కదలి రా బహిరంగ సభకు విచ్చేసిన సందర్భంగా పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత పాతపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణ మూర్తి, అలాగే పాతపట్నం నియోజకవర్గ తెదేపా సీనియర్ నేత, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు ఇరువురు వేర్వేరుగా హెలీప్యాడ్ వద్దకు చేరుకుని ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

# రా కదలి రా సభకు కదిలిన పసుపు దండు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీకాకుళంలో రా కదలి రా భారీ బహిరంగ సభకు హాజరైన నేపథ్యంలో టెక్కలి నియోజ కవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నా యుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడుల ఆధ్వర్యంలో టెక్కలి నియోజకవర్గంలోని పసుపుదండు వేలాదిగా ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా తరలి వెళ్లారు. అధినాయకుడు బహిరంగ సభ విజయవంతం చేయడానికి స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయం నుంచి మధ్యాహ్నం బయలుదేరారు. టీడీపీ కార్యాలయం నుంచి సుమారు ఒక కిలోమీటరు పొడుగున ద్విచక్ర వాహనాలుర్యాలీతో రోడ్డంతా పసుపుమయం అయ్యింది. టెక్కలి నియోజకవర్గంలోని టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నందిగాం మండలాలకు చెందిన క్యాడరంతా స్థానిక ఎన్‌టిఆర్ భవన్‌కు చేరుకున్నారు. అనంతరం సమైఖ్యంగా ముందుకు సాగారు. అచ్చెన్నాయుడుకు, రామ్మోహన్‌నాయుడుకు ఇది ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించవచ్చు. అచ్చెన్నాయుడు ద్విచక్ర వాహనంపై వెనుక రామ్మోహన్‌నాయుడు జెండా పట్టుకుని కూర్చోవడం ఈ ర్యాలీకి ఒక ప్రత్యేక ఆకర్షణ, ఈ ర్యాలీలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, మండలపార్టీ అధ్యక్షుడు శేషు, బోయిన రమేష్, జీరు భీమారావు, పినకానఅజయ్‌కుమార్, భారీ ఎత్తున తరలి వెళ్లారు.

# ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలి

హిరమండలం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



ప్రతి ఒక్క విద్యార్థి ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఈశ్వర సత్యన్నారాయణ పట్నాయక్ అన్నారు. సోమవారం జూనియర్ కళాశాల హిరమండలంలో ఇంటర్మీడియెట్ రెండో సంవత్సర విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంను జూనియర్ ఇంటర్ విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈఎస్ఎన్ పట్నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని సందేశాన్ని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సెల్‌ఫోన్‌కు ప్రతి విద్యార్థి దూరంగా ఉండాలని ఎంతో కష్టపడి విద్యార్థుల తల్లిదండ్రులు చదివిస్తున్నారని, ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకుని తల్లిదండ్రులకు కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి ఆశయంతో ముందుకు సాగాలని మార్చి 1 నుంచి జరుగనున్న ఇంటర్ పరీక్షలకు మెలకువలు సలహాలు, సూచనలు ప్రిన్సిపాల్ చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిరమండలం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.అరుణ, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాకివలసలో పడకేసిన పారిశుధ్యం

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



మండలం కురుడు పంచాయతీ పరిధి పాకివలస గ్రామంలో గత కొన్ని రోజులుగా పారిశుధ్యం పడకేసింది. కాలువల్లో పేరుకుపోయిన మురికి చెత్తా చెదారం అంతా నిండిపోగా దోమల బెడద ఎక్కువైంది. దోమలు కారణంగా పలువురు గ్రామస్తులు రోగాల బారిన పడ్డారు. ఇలాంటి పరిస్థితులు నెలకొనడం విచారమని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షించి పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సర్పంచ్‌లు కూడా బాధ్యతయుతంగా సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. కాలువలు చెత్తతో నిండిపోవడంతో కంపు కొడుతుందన్నారు. సత్వరం సమస్య పరిష్కరించకపోతే మరింత మంది ప్రజలు రోగాల బారిన పడే అవకాశముందని ప్రజలు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని అన్నారు.

# ఈ నెలాఖరు కల్లా రిజిస్ట్రేషన్లు రెన్యువల్ చేసుకోవాలి

రాజాం, పిబ్రవరి 26 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గంలో నాలుగు మండలాకు సంబంధించి వాణిజ్య, వ్యాపార, కార్మిక సంఘాలు కాంట్రాక్టర్లు, మోటార్ యూనియన్ సంఘాలు, అంతర్రాష్ట్ర, రాష్ట్ర కార్మికులు, మొదలగు అన్ని రిజిస్ట్రేషన్లను నెలాఖరు కల్లా రిజిస్ట్రేషన్లు రెన్యువల్ చేసుకోవాలని ఉప లేబర్ కమిషనర్ బి.కొండలరావు తెలిపారు. గతంలో విడివిడిగా కాకుండా 2015 లేబర్ చట్టం ప్రకారం ప్రస్తుతం ఒకేసారి అన్ని రిజిస్ట్రేషన్లు చేసుకునే వీలుగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్లు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సదుపాయాన్ని అన్ని యూనియన్లు సద్వినియోగం చేసుకోవాలని ఏమైనా సమస్యలు ఉన్నట్లుయితే కార్యాలయం పని వేళల్లో సంప్రదించవల్సిందిగా కోరారు.

# ముఖ్యమంత్రి పాలనే వారిని గెలిపిస్తుంది



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్య క్రమాలే వైసీపీ శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్‌కు టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌లను గెలిపి స్తాయని మండలం చిట్టి వలస పంచాయతీ సర్పంచ్ సంపతిరావు వెంకటర మణమూర్తి అన్నారు. సోమ వారం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో టెక్కలి నియోజకవర్గం శ్రీకాకుళం జిల్లాలో కనివినీ ఎరుగని అభివృద్ధి జరిగిందన్నారు. గ్రామాల్లోనే సచివాలయాల ఏర్పాటు, ప్రజలకు అందవల్సిన సేవలు అందుబాటులో ఉండడం, అన్ని వర్గాల ప్రజలకు ప్రోత్సాహం, విద్య, వైద్యం, వ్యవసాయరంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగిందన్నారు. నాడు నేడు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థులు దారాళంగా అంగ్లంలో ప్రసంగిస్తున్నారన్నారు. ఏది ఏమైనప్పటికి వైసీపీకి, ముఖ్యమంత్రికి ప్రజలు ఆదరించడం ఖాయమన్నారు.

27-2pg10exHMNWJQEBPRC.qxd OK:27-2pg10exHMNWJQEBPRC.qxd 1/1/02 5:47 AM Page 1



# సిరీస్ స్వీప్‌చేసిన టీమిండియా



## 192 పరుగుల టార్గెట్ ఛేదించి 3-1తో ఐదు టెస్టుల సిరీస్

**రాంచి:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే టీమిండియా కైవసంచేసుకుంది. నాలుగో టెస్టులో 192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యం ఛేదించింది. విజయానికి మరో 70 పరుగులు అవసరమైన దశలో ఐదు వికెట్లు కోల్పోయిన భారత్‌ను శుభ్‌మన్‌గిల్, ధ్రువ్‌జురెల్‌ను ఆదుకున్నారు. మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడి జట్టుకు విజయం అందించారు. దీనితో ఐదు మ్యాచ్‌లు సిరీస్‌లో భారత్ నాలుగు మ్యాచ్‌లు ముగిసేస రికి 3-1తో ఆధిక్యంలో నిలిచింది. చివరి మ్యాచ్‌లో భారత్ గెలిచినా, ఓడినా, డ్రాచేసుకున్నా సిరీస్ వశమైనట్లే. నాలుగో టెస్టులో బాధ్యతాయుతంగా ఆడిజట్టు విజయంలో కీలకపాత్రపోషించినయ ఉవవ ఆటగాడు వికెట్‌కీపర్‌ధ్రువ్ జురేల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఓవర్‌నైట్ స్కోరు 40 తో నాలుగోరోజు ఆటప్రారంభించిన టీమిండియా ఒకదశలో 84/0తో నిలిచింది. స్వల్ప వ్యవధిలో రోహిత్‌శర్మ 55, యశస్విజైస్వాల్ 37, రజత్‌పటీదార్, రవీంద్రజడేజా నాలుగు, సర్ఫరాజ్‌ఖాన్‌లు పరుగులే లేకుండా ఔట్ కావడంతో 120 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. స్పెషలిస్టు బ్యాటర్లు శుభ్‌మన్‌గిల్; ధ్రువ్ జురెల్‌లు మాత్రమే ఉన్నారు.

దీనితో వీరిద్దరిన ఔట్‌చేసి మ్యాచ్ లాగేయాలని ఇంగ్లండ్ చూసింది. కానీ ఇంగ్లండ్ స్పిన్నర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ జోడీ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. అబేధ్యమైన ఆరవ వికెట్‌కు 72 పరుగులుజోడించిన ఈ యంగ్ బ్యాటర్లు టీమిండియాకు సిరీస్ విజయాన్ని అందించారు. శుభ్‌మన్‌గిల్ 52, ధ్రువ్‌ఝురెల్ 39పరుగులతోనాటౌట్‌లు గా నిలిచారు. సిరీస్‌లో చివరిదైన ఐదో టెస్టుమార్చి ఏడునుంచి ధర్మశాల వేదికగా జరుగుతుంది. ఇప్పటికే సిరీస్‌లో భారత్ 3-1తో ఆధిక్యంలో ఉంది. దీనితో ఆమ్యాచ్‌ఫలితంతో సంబంధంలేకుండా సిరీస్‌ను టీమిండియా దక్కించుకుంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్‌ఖ్స 353 ఆలౌట్, భారత్ తొలి ఇన్నింగ్స్ 307 ఆలౌట్, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ 145కే ఆలౌట్‌కాగా భారత్ రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు నష్టానికి 192 పరుగులచేసి టార్గెట్‌ఛేదించి సిరీస్ గెలిచింది.



## అంచనాలను మించిన యువ ఆటగాళ్లు

### -రోహిత్

**రాంచి:** యువ ఆటగాళ్లతోకూడిన టీమిండియా టెస్టు సిరీస్‌లో అదరగొట్టింది. దూకుడుమీదున్న ఇంగ్లండ్‌ను నేలకు దించి వరుసవిజయాలు సాధించింది. యశస్విజౌస్వాల్ సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్ జురేల్ వంటి యంగ్‌ప్లేయర్లు అంచనాలకు మించి రాణించారు. నాలుగో టెస్టు విజయం అనంతరం రోహిత్‌శర్మ జట్టుకూర్పుగురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసాడు. సీనియర్లు తిరిగి వచ్చినా జట్టు కూర్పుపరంగా ఒత్తిడికి లోనుకాబోమని రోహిత్ అన్నాడు. కఠినమైన టెస్టు సిరీస్‌లో మాప్రదర్శనపట్ల సంతృప్తిగా ఉన్నామని మాకుర్రాళ్లు సత్తా చాటారని, ఇంగ్లండ్‌నుంచి ఎదురైన సవాళ్లను తట్టుకుని గెలవడం చాలా సంతోషంగా ఉందని, మేం ఎలా ఆడాలని అనుకున్నామో అలాగే ఆడామని, కొత్తగా జట్టులోకి వచ్చిన ఆటగాళ్లు అంచనాలకు మించి రాణించారని, కోచ్‌రాహుల్‌ద్రవిడ్ చేసిందొకటే వాళ్లకు స్వేచ్ఛనిచ్చి వాళ్ల ఆట వాళ్లను ఆడనిచ్చాం. వారు ఒత్తిడికి గురికాకుండాచూసుకోవడమే మా బాధ్యత అనుకున్నానని రోహిత్ అన్నాడు. ధ్రువ్ జురేల్ ఈమ్యాచ్‌ను మావైపు తిప్పాడన్నాడు. గిల్ తిరిగి ఫామ్‌లోకి వచ్చాడని యశస్వి అంచనాలకు మించి రాణించాడని రోహిత్ అన్నాడు. యువ ఆటగాళ్లతో టీమిండియా నిండిపోయింది. కోహ్లీ సహా ఇతర సీనియర్లు వచ్చినా మాకేం ఇబ్బందిలేదు. జట్టులో మార్పుల గురించి మాపై ఎలాంటి ఒత్తిడి ఉండదు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగానిర్ణయాలు తీసుకుంటామని చివరి మ్యాచ్‌లో కూడా ఇదే ఉత్సా హంతో బరిలోకి దిగుతామని రోహిత్‌అన్నాడు.

## థాంక్యూ రోహిత్ భయ్యా.. రాహుల్‌సర్!

### -ధ్రువ్‌జురేల్ భావోద్వేగం

**రాంచి:** ఇంగ్లండ్‌తోజ రిగిన టెస్టుసిరీస్‌లో రాంచి టెస్టులో ధ్రువ్‌జురేల్ భావోద్వేగానికి లోనయ్యాడు. తనపై నమ్మకం ఉంచినందుకు కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌లకు ధన్యవాదాలు తెలిపాడు. ఇంగ్లండ్‌తోమూడో టెస్టు సందర్భంగా రాజ్‌కోట్ వేదికగా అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాఉ. వికెట్‌కీపర్ బ్యాటర్‌గా తుదిజట్టులో చోటు దక్కించుకున్న యూపీ ఆటగాడు అరంగేట్రంలోనే



పర్వాలేదనిపించాడు. రాజ్‌కోట్‌లో కీపింగ్ నైపుణ్యంతోపాటు బ్యాటింగ్ మెరుపులనూ చూపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులతో మెరిసి రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ అవసరమే లేకుండా సహచరులు జట్టును గెలిపించారు. అర్థశతకానికి నాలుగుపరుగుల దూరంలోనిలిచిన ధ్రువ్ నాలుగో టెస్టులోమాత్రం అద్భుతప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 90 పరుగులుసాధించాడు. సెంచరీ చేజారినా అంతకంటే గొప్ప ఇన్నింగ్సే ఆడాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్‌గిల్ 52 నాటౌట్‌తోకలిసి జట్టుకు విజయం తెచ్చాడు. 39 పరుగులతో అజేయంగా నిలిచాడు. తద్వారా టీమిండియాను గెలిపించి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ ఆవార్డు అందుకున్నాడు. ఈసందర్భంగా ఎక్స్ వేదికగా ఆనందం పంచుకుంటూ రోహిత్‌భయ్యా, రాహుల్‌సర్ ఈ కుర్రాడిని నమ్మినందుకు మీకు ధననయవాదాలు అంటూ వాళ్లిద్దరినీ ఆత్మీయంగా ఆలింగనంచేసుకున్న ఫోటోలు పంచుకున్నాడు.ధ్రువ్ జురేల్ తండ్రి కార్గిల్‌యుద్ధంలో పాల్గొన్నారు.

## డబ్ల్యుటిసి రికార్డుల్లో మెరుగుపడిన భారత్

**న్యూఢిల్లీ:** నాలుగో టెస్టులో ఇంగ్లండ్‌ను చిత్తుచేసిన భారత్‌ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023'25 సీజన్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్‌ను సమీపించింది. భారత్‌స్థానంలో మార్పులు లేనప్పటికీ విజయాల శాతంలో మాత్రం వృద్ధినమోదయింది. ప్రస్తుతం భారత్‌రెండోస్థానంలో 64.58 శాతంతో కొనసాగుతోంది. ఈ టెస్టుకుముందు టీమిండియా



విజయాలశాతం 59.52గా ఉండేది. పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ 75శాతంతో అగ్రస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా 55, బంగ్లాదేశ్ 50, పాకిస్థాన్ 36.66శాతంతో తొలి ఐదుస్థానాల్లో నిలిచాయి. భారత్‌చేతిలో సిరీస్‌ను కోల్పోయిన ఇంగ్లండ్‌స్థానం మరింత పతనమైంది. ప్రస్తుతం 19.44శాతంతో ఎనిమిదోస్థానానికి పడిపోయింది. ఇక రాంచీ టెస్టులో భారత్ 200 కంటే తక్కువ స్కోరును ఛేదించి గెలవడం 30వ సారి. మొత్తం 33 మ్యాచ్‌ల్లోమూడింటిని డ్రాచేసుకుంది. ఒక్క మ్యాచ్‌ను కూడా కోల్పోలేదు. పదేళ్లలో స్వదేశం వేదికగా భారత్ 150ప్లస్ టార్గెట్‌ను ఛేదించడం ఇదే తొలిసారి. చివరిసారిగా 2013లో ఢిల్లీలోజరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది. భారత్ 0-1తేడాతో వెనకబడి సిరీస్‌ను సొంతంచేసుకోడం ఏడోసారి. ఇందులో ఇంగ్లండ్‌పై మూడు సిరీస్‌లు ఉండటం విశేషం. ఇక భారత్‌లో వరుసగా 17వ ద్వైపాక్షిక సిరీస్‌ను గెలుచుకుంది. బెన్‌స్టోక్స్ బ్రెండన్ మెక్‌కల్లమ్ నేతృత్వంలో తొలిసారి ఇంగ్లండ్ సిరీస్‌ను కోల్పోయింది. వరుసగా మూడు టెస్టుల్లో ఓడిపోవడమూ ఇదే మొదటిసారి. ఈ సిరీస్‌లో ఇప్పటివరకూ అశ్విన్ 17 వికెట్లు తీసాడు. నాలుగోటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లప్రదర్శనచేసాడు. టెస్టుల్లో ఇలా అత్యధికసార్లు చేసిన బౌలర్‌గా అశ్విన్ నిలిచాడు. కుంబ్లేకూడా వికెట్లుతీసినా 132 టెస్టులపట్టాయి. స్వదేశంలో అత్యధిక వికెట్లుతీసిన బౌలర్‌గా అశ్విన్ 354, అనిల్‌కుంబ్లేను 350 వికెట్లపరంగా అధిగమించాడు.



## ప్రొఫెషనల్ క్రికెట్‌లోకి పాండ్యా రీఎంట్రీ!

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ సందర్భంగా గాయపడిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా నాలుగునెలల విరామం తర్వాత మళ్లీ ప్రొఫెషనల్ క్రికెట్ ఆడుతున్నాడు. ఐపిఎల్ 2024 ఆరంభానికి ముందు ఆతడు ముంబై వేదికగా జరుగుతున్న డివై పాటిల్ టి20 కప్ 2024లో రీఎంట్రీ ఇచ్చాడు. వన్డే వరల్డ్‌కప్‌లో పూణే వేదికగా బంగ్లాతోజరిగిన మ్యాచ్‌లో బౌలింగ్‌చేస్తూ కాలికి గాయమైన హార్ధిక్ కీలక సిరీస్‌లన్నింటికీ దూరం అయ్యాడు. ఎడమ కాలిమడమకు గాయం కావడంతో కొన్నాళ్లు విశ్రాంతి తీసుకున్న పాండ్యా కొద్దిరోజులపాటు బరోడాలోని కిరణ్‌మోరే అకాడమీలో శిక్షణ తీసుకన్నాడు. అక్కడ అన్న కృనాల్ పాండ్య,ఇషాన్ కిషన్‌లతో కలిసిశిక్షణ పొందాడు. బెంగళూరులోని ఎన్సీలో చేరి రిషబ్ పంత్‌తోకలిసి వార్మప్ మ్యాచ్‌లు ఆడాడు. జాతీయ జట్టులోకి రావాలన్నా, ఐపిఎల్‌లు ఆడాలన్నా దేశవాళీలు తప్పనిసరి అని బిసిసిఐ ఆదేశించడంతో పాండ్యా డీవై పాటిల్ టి20 కప్‌లో ఆడుతున్నాడు. ఈటోర్నీలో రిలయన్స్‌వన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్ధిక్ పాండ్యా టీమ్‌లో తిలక్‌వర్మ, నేహాల్ వధేరా, పియూష్ చావ్లా, ఆకాశ్‌మధ్వాల్, విష్ణువినోద్‌లు ఉన్నారు. వీళ్లంతా ఐపిఎల్‌లోముంబయి ఇండియన్స్‌కు ఆడేవారే. తొలిమ్యాచ్‌లో బిపిసిఎల్‌తో తలపుడుతోంది.

## ఆంధ్ర క్రికెట్‌కు ఇకపై ఆడేది లేదు

### -హానుమ విహారి



అమరావతి: ఆంధ్రక్రికెట్ జట్టుకు ఇక భవిష్యత్తులో ఆడబోనని క్రికెటర్ హానుమ విహారి స్పష్టంచేసాడు. క్రికెట్‌లో ఏపీ రాజకీయ నాయకుని జోక్యం ఉందని మనస్తాపం వ్యక్తంచేస్తూ ఇన్‌స్టాలో విహారిపోస్టుచేసాడు. ఆత్మాభిమానం దెబ్బతిన్న చోట ఉండలేనని తెలిపాడు. రాజకీయ నేత కుమారడికోసం నన్ను కెప్టెన్సీనుంచి తప్పించారని, రంజీ మ్యాచ్ సందర్భంగా 17వ ఆటగాడిపై ఆటపరంగా అరిచాను. ఆతడు నాపై రాజకీయ నేత అయిన తన తండ్రికి చెప్పాడు. ఆయన నాపై చర్యలకోసం ఆంధ్రక్రికెట్ అసోసియేషన్‌పై ఒత్తిడిచేసాడు. ఆ ఒత్తిడితోనే నన్ను కెప్టెన్సీనుంచి తప్పించారు.వ్యక్తిగతంగా తాను ఎవ్వరినీ ఏమీ అనలేదని అన్నాడు. రంజీట్రోఫీలో టైటిల్‌కోసం మేం ఎంతోసపోరాడామని, ఆంధ్ర జట్టుతరపున మరో క్వార్టర్స్‌ఓడిపోవడం చాలా బాధగా ఉందని, నేను చేసే ఈపోస్టుతో కొన్ని వాస్తవాలు మీకు చెపుతున్నానని హానుమ విహారి అన్నాడు. బెంగాల్‌తో ఆడిన ఫస్ట్‌మ్యాచ్‌కు నేనే కెప్టెన్‌గాఉన్నానని,మ్యాచ్‌సమయంలో తాను 17వ ఆటగాడిపై అరిచానని దానితో కోపంచెందిన ఆతడి తండ్రి ఏసిఏపై ఒత్తిడి తెచ్చాడని, అందువల్లనే ఎలాంటి తప్పులేకపోయినా కెప్టెన్సీ తొలగించారన్నాడు.

# వాణిజ్యం

## పేటిఎం షేర్ల ర్యాలీ


**ముంబై, ఫిబ్రవరి 26:** బ్యాంకింగ్ రెగ్యులేటరీ ఆర్‌బిఐ ఇటీవల తీసుకున్న కఠిన నిర్ణయాలు పేటిఎం కంపెనీని ఒక్కసారిగా పాతాళానికి పడిపోయేలా చేశాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారులు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. అయితే సోమవారం పేటిఎం షేర్లు తిరిగి పుంజుకున్నాయి. దాదాపు 5శాతం అప్పర్ సర్క్యూట్ తాకడంతో ఇన్వెస్టర్లలో కొత్త జోష్ నెలకొంది. పేలవ ప్రదర్శన నుంచి పేలుడు పెరుగుదలకు ఒక వార్త కారణంగా తెలుస్తోంది. వాస్తవానికి యుపిఐ చెల్లింపుల కోసం థర్డ్ పార్టీ అప్లికేషన్‌గా వ్యవహరించడానికి అనుమతించమని పేటిఎం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాని అభ్యర్థించిన విషయం విదితమే. ఈ విషయంలో పేటిఎం అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని ఎన్‌పిసిఐకి సూచించినట్లు రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. నిబంధనల ప్రకారం పేటిఎం యుపిఐ కోసం థర్డ్ పార్టీ యాప్‌గా పనిచేయవచ్చో లేదో పరిశీలించాలని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. పేటిఎం



పేమెంట్స్ యుపిఐ చెల్లింపుల కోసం పేటిఎం ఎన్‌పిసిఐ నుంచి అనుమతి పొంది నట్లయితే, అది వారికి గొప్ప ఉపశమనాన్నిచ్చే వార్త అవుతుంది. అయితే దీనికోసం వారు కొత్త బ్యాంకును గుర్తించాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో యుపిఐ చెల్లింపులు నిర్వహించేందు కు వీలుగా ఉన్న 4-5 బ్యాంకుల వివరాలను పేటిఎం ఎన్పీసిఐకిఅందించాలని రిజర్వ్‌బ్యాంకు వెల్లడించింది. ఈ వ్యవహారంలో పేటిఎం ఎన్‌పిసిఐ నిర్ణయం కోసం వేచి ఉంది. ఇది పేటిఎంకు అనుకూలంగా వస్తుందో లేదో చూడాలి. అయితే మొత్తానికి వార్త సానుకూలమైనది కావడంతో సోమవారం షేర్లు 5శాతం లాభంతో రూ.428.10 వద్ద మార్కెట్లో కొనసాగింది.

## చిప్‌తయారీ రంగానికి 21 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత్ సెమీ కండక్టర్ల తయారీకి ఉన్న ప్రాధాన్యతను గుర్తించిన విదేశీ కంపెనీలు ఇపుడిపుడే భారత్‌లో చిప్‌తయారీ కంపెనీల ఏర్పాటుకు సిద్ధం అవుతు న్నాయి. మొత్తంగాచూస్తే 21 బిలియన్ డాలర్ల సెమికండక్టర్ తయారీ యూనిట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. వీటి లో ఇజ్రాయిల్‌కు చెందిన టవర్‌సెమికండక్టర్ యూనిట్ తొమ్మిది బిలియన్ డాలర్ల ప్లాంట్‌ను




ఏర్పాటుచేస్తోంది. టాటాగ్రూప్ 8 బిలియన్ చిఫ్ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ఏర్పాటుచేస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సొంత రాష్ట్రం అయిన గుజరాత్‌లోనే ఈరెండు ప్లాంట్లు వస్తున్నాయి. దేశీయ సామర్థ్యాలను పెంచుకుంటూ పోతుంటే ఇపుడు అమెరికా, జపాన్, చైనా దేశాలు ఈ సెమికండక్టర్ తయారీ రంగానికి ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నా యి. దీనితో ఇపుడు చిప్‌ల తయారీలో భారత్ గ్లోబల్ ఉత్పత్తిహబ్‌గా మారు తోంది. అంతర్జాతీయ చిప్ తయారీదారులు దేశంలోనికి ఎక్కువ మంది వస్తున్నారు. ఈరంగాన్ని తమ గ్రిప్‌లో ఉంచుకునేందుకుగాను ఎక్కువ పెట్టుబడులు కూడా పెడుతున్నారు. చిప్ తయారీ రంగంలో ప్రభుత్వం ఎక్కువ సబ్సిడీలు రాయితీలు ఇస్తోంది. ఈ రంగంలో వచ్చి పెట్టుబడుల్లో సగం వరకూ ముందు ప్రభుత్వపరంగా భరిస్తుంది. ఇందుకోసం ప్రాథమికంగా పది బిలియన్ డాలర్ల బడ్జెట్‌ను కూడా కేటాయించింది. ప్రపంచంలోనే వర్థమాన దేశంగా వర్థిల్లుతూ అభివృద్ధి చెందిన దేశంగా వేగంగా ముందుకు పోతున్న భారత్ ఇపుడు ఈ రంగం పై ఎక్కువ ఫోకస్ పెంచింది. ఇందుకోసం ప్రోత్సాహకాలను కూడా భారీగా ఇస్తోంది. వేదాంత రిసోర్సెస్‌తో విదేశీ కంపెనీలు టైఅప్‌కు వస్తున్నాయి. తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ టెక్నాలజీగ్రూప్ భారత భాగస్వాములను అన్వేషి స్తోంది. చిప్ డిజైన్ టెక్నాలజీలో భారత్‌తో టైఅప్‌తోనే నడుస్తుందని అంచనా. యాపిల్ ఇంక్ కంపెనీ ఐఫోన్‌లలో ఎక్కువ పెట్టుబడులు పెట్టి ఎగుమతులు చేస్తోంది. సెమికండక్టర్ ఫండ్ అమెరికా మెమెరీ మేకర్‌మైనరకాన్ టెక్నాలజీ ఇంక్‌కు 2.75 బిలియన్ డాలర్లతో కూడిన అసెంబ్లీ టెస్టింగ్ కేంద్రం గుజరాత్‌లో ఏర్పాటు చేస్తోంది.

## టాటా గ్రూప్ నుంచి మరో ఐపిఒ!

**ముంబై, ఫిబ్రవరి 26:** టాటాగ్రూప్ మరో ఐపిఒ కి సన్నద్ధమవుతున్నట్లు తెలిసిం ది. విద్యుత్తు వాహన తయారీ కంపెనీ 'టాటా ప్యాసింజర్ ఎలక్ట్రికల్ మొబిలిటీ లిమిటెడ్'ను పబ్లిక్ ఇష్యూకు తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోం ది. దీని ద్వారా 1-2 బిలియన్ డాలర్ల వరకు సమీకరించొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకి స్తూ ఒక సంస్థ వెల్లడించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం లేదా 2025-26 తొలినాళ్లలో ఐపిఒ ఉండొచ్చని తెలిసింది. టాటా మోటార్స్‌కు అనుబంధంగా పని చేస్తున్న టిపిఇఎం దేశంలో అతి పెద్ద విద్యుత్తు వాహన తయారీ సంస్థగా కొనసాగుతోంది.నెక్సన్, టియాగో వంటి వాటిల్లో ఈవీ మోడళ్లను విక్రయిస్తోంది. ప్రస్తుతానికి ప్రయాణికుల వాహన విభాగంలో దేశీయంగా ఈ కంపెనీదే 80 శాతం మార్కెట్ వాటా. 2023 జనవరిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ ఈక్విటీ కంపెనీ



టిపిజి నుంచి టిపిఇఎం ఒక బిలియన్ డాలర్ల నిధులను సమీకరించిందఇ. అప్పటికి కంపెనీ విలువ 9.5-10 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. 2026 నాటికి రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే లక్ష్యంలో భాగంగా ఈ మొత్తం సమకూర్చుకుంది. 2023-24లో టాటా మోటార్స్ 53వేల విద్యుత్తు కార్లను విక్రయించింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో లక్ష వాహనాల వరకు అమ్ముడవుతాయని అంచనా. 2024 జనవరిలో కంపెనీ విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 69శాతం పుంజుకొని 6,979 యూనిట్లకు చేరాయి. వచ్చే 3-4 యేళ్లలో మొత్తం 10 విద్యుత్తు కార్లను తీసుకురావాలని యోచిస్తోంది. టాటా నెక్సాన్. ఎలక్ట్రిక్ కార్ల ధర ఇప్పుడు రూ.14.49 లక్షల నుంచి ప్రారంభమవుతోంది. టియాగో ఎలక్ట్రిక్ వాహనాలు రూ.7.9 లక్షల నుంచి లభిస్తోంది. నెక్సాన్‌పై రూ.1.2 లక్షల వరకు తగ్గగా, టియాగోపై రూ.70వేల వరకు రాయితీ ఇస్తోంది. గత యేడాది టాటా టెక్ ఐపిఒకి వచ్చిన విషయం విదితమే. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ గ్రూప్ నుంచి వచ్చిన పబ్లిక్ ఇష్యూ ఇది. అంతా ఊహించినట్లుగానే దీనికి భారీ స్పందన లభించింది. రూ.3,042 కోట్లు సమీకరించేందుకు వచ్చిన ఈ ఇష్యూలో 4.5 కోట్ల షేర్లు సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా, 69.4 రెట్ల స్పందన లభించింది. ఒక్కో షేరు ఇష్యూ ధరను రూ.500గా నిర్ణయించగా, స్టాక్ ఎక్స్ఛేంజీల్లో రూ.1,200 దగ్గర లిస్టయింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.